

చెన్నపట్టణము, మార్చి ౧౯౨౪

సంపుటము ౧. రుధిరోద్గారి సంవత్సరము ఫాల్గుణమాసము సంఖ్య 3.

గాంధి శతకము

మంగిపూడి వేంకటశర్మ గారు

క. ఇటఁ బెండ్లి యైనసతి స
చ్చట మరలన్ బెండ్లిగాక సరిగాదట యీ
యటమటలు మిక్కుటంబుగఁ
గటువులుగద వినుటకైన గాంధిమహాత్మా.

సీ విట్టి యాగడంబుల
నేవిధమున నైన మాన్ప నెంచి ప్రభులతో
ధముల మొరలిడి పని
ంచితి విసువులేక గాంధిమహాత్మా.

క. మనరాజప్రతినిధితోఁ
మనవిని గావించి యచటిమన యవమానా
లను మాన్పఁగ యత్నంబులు
ఘనముగ నొనరించినావు గాంధిమహాత్మా.

క. మొరలాలకింపకున్నన్
సరకారు నెదుర్పఁ దలఁచి శాంతముతో సో
దరులఁ గలసి యాందోళనఁ
గర మొప్పఁగఁ జేసినావు గాంధిమహాత్మా.

భూవరులను దిట్టితనుచుఁ బోరాటంబున్
గావింప వత్తువనుచున్
గావలు లంపిరఁట వార్త గాంధిమహాత్మా.

క. పోగఁ దోడ నెక్కి పోవఁగ
దిగనీయక యడ్డి రచటి తెంపరులు నినున్
దెగటార్పఁజూడ బ్రతుకుటె
గగనం బయ్యెనుగదన్న గాంధిమహాత్మా.

క. వమ్మయ్యె నెల్లయత్నము [చున్
లిమ్మెయి సత్యాగ్రహంబె యిఁక గతియను
సమ్మె యొనర్పఁగఁ జేసితి
గమ్మన హైందవులచేత గాంధిమహాత్మా.

క. కట్టునడిమోఁ బనులెల్లన్
వట్టము దిట్టముగఁ దెల్లవారికి వచ్చెన్
కట్టలుకన్ బట్టిరి నిను
గట్టడికిని మూలమంచు గాంధిమహాత్మా

క. శిక్షించిరి నిన్నును నీ
పక్షపునాయకులనెల్ల బహుసహచరులన్
లక్షింపక న్యాయంబును
గక్షఁ బ్రధానంబుఁ జేసి గాంధిమహాత్మా.

క. నీకొమరుల నీసతిని న
నేకులబిడ్డలను స్త్రీల నిలిచిరి చెఱలన్
పాకీపని చేయించిరి
కాకన్ నీచేతఁగూడ గాంధిమహాత్మా.

క. ఎన్నికడగండ్లఁ బెట్టిన
జన్నపుదీక్షవలె నోర్చి జయలక్ష్మిని జే
కొన్నావు శాంతరణము జ
గన్నుతమగునరణినడిపి గాంధిమహాత్మా.

యావహామగుప్లేగు రేఁగినప్పుడు ప్రజలన్
సేవించితి నీవు పేదలఁ
గావా సమదర్శి నీవు గాంధిమహాత్మా.

క. బోయరుయుద్ధములో నాం
గ్లేయులభటులున్నచోటికేగి చోరవమై
సాయపడవె బృందముతో
గాయపడినవారికెల్ల గాంధిమహాత్మా.

క. ఈదేశమునకు వచ్చిన
మీఁదన్ స్థితిగతులు తెలియ మెలఁగితివీహిం
దూదేశమెల్లఁ జూచితి
గాదగునాయకులనెల్ల గాంధిమహాత్మా.

క. రహినిలిపి సబర్మతితట [ని
మహి నొకసత్యాగ్రహాశ్రమము నింద్రియ
గ్రహ మూదిశిష్యుల కను
గ్రహమున బోధించినావు గాంధిమహా...

క. పంట మొదలంట చెడి యా
కంటికి సంకటముపడెడు ఖైరాప్రజలన్
దంటతనంబునఁ బ్రోచితి
కంటకమగుపన్ను మాన్పి గాంధిమహాత్మా

క. కూలి తగినట్లిడక యం
త్రాలయములవా రహమ్మదాబాదునఁగూ
లీల నలఁప మాన్పితి ది
క్కాలురడలనుపవసించి గాంధిమహా...

క. ద్విజవరచాంప్రాన్ తోఁటల
యజమానులుకూలిజనుల నలయింపఁగ న
క్కజముగఁ గలహము దీరిచి
నిజబిజమాన్పించినావు గాంధిమ...

క. జర్మని చెలరేఁగి వడిన్
మార్మసఁగడు వేళ మిత్రమండలివహిం స
ద్ధర్మమని తోడ్పడవె స
త్కర్మరత, కరుణామృతాత్మ గాంధిమహాత్మా.

క. రౌలట్టుచట్టమును బరి
పాలకులానరింప వద్దు వద్దని శుభలాం
దోళనమును గావింపవె
కాలజ్ఞుఁడవై ననీవు గాంధిమహాత్మా.

క. జర్మనుల కడ్డుపడితివి [లో
కూర్మిని నాంగ్లులకు జయముఁగూర్చితి వని
మార్మ్లలు రౌలటువ్యనె
కర్మముఁ దప్పింపఁగలమె గాంధిమహాత్మా.

క. రాజప్రతినిధి నిన్నున్
దాఁ జేరికఁగొనకపోయెఁ దగదిఁకఁ జాగన్
యోజన సత్యాగ్రహాకో
...నకిఁ దలఁపడితివయ్య గాంధిమహాత్మా.

భారతులకీర్తి ...
ఘోరపుఁజట్టము కళంకగునుగావున స్త్రీ
పూరుషులెల్ల రసంగీ
కారముఁ దెల్పవలెనన వే గాంధిమహాత్మా.

హిందువులు ముసల్మానులుఁ [వా
బొందుగఁ బార్సీలు క్రైస్తవులు మున్నగు
...ందఱికిని నుపవాసముఁ
...ందుగ నీవాజ్ఞనిడవె గాంధిమహాత్మా

...కము సూచించెడుగతి
నేకార్యముసేయఁగూడ దీకృత్యమె మీ
... విడుమని ప్ర
...యాజ్ఞనిడవె గాంధిమహాత్మా.

క. నీయాదేశముచొప్పున
నీయార్యావర్తమెల్లనొక హర్తదినమున్
జేయదె యత్యద్భుతముం
గా యోగిజనాగ్రగేయ గాంధిమహాత్మా.

క. సరకారులు నీదుప్రభా
భరమున వెరగంది నిన్ను బంధించిరి దు
ర్భరముగు సత్యాగ్రహా
కరులన్ గావించ నరుల గాంధిమహాత్మా.

క. హరితాళోత్సవములలో
జరిగెనుఘూర్ణాలుకొన్ని జనులకునర్కాక్
నరులకు నొక్కొకచోట ము
ష్కరపుఁబనులు నంధపించె గాంధిమహాత్మా

క. అత్యంతము మదిఁ జింతిలి
సత్యాగ్రహదీక్ష నిలుప శాసించితి వా
ధత్యము నెల్ల నికతమున
గత్యంతరమేమిలేక గాంధిమహాత్మా.

క. నినుబంధించిన కారణ
మునఁగద యీఘోరకృత్యములు పుట్ట
చును విడిచి రంతనంతట [నటం
కున శాంతమునిండుకొనియెగాంధిమహాత్మా

క. జరిగినగత్తరలో పలు
గురైదుగురు తెల్లవారు కూలిరనుచు
యుద్ధుఁడు నిరపరాధుల ని
ష్కరుణను వేటాడినాఁడు గాంధిమహాత్మా.

క. ఆవేట సభావిషమునఁ
గావించుటకతన బాలకాంతావృద్ధుల్
వేవురు చచ్చిరి నొచ్చిరి
కావన్ గతిగాన లేక గాంధిమహాత్మా.

క. అసాధువధలు జరిగిన
వాసరమున నుండి యాంగ్లపాలకులెడ వి
శ్వాసము పోయెను నీయెడ
గాసిల్లెను చింకవంత గాంధిమహాత్మా.

క. పాలనవిధిలోఁ గల లో
పాలను సవరింపుమనుచుఁ బ్రార్థించిన వా
రాలన పాలన సేయక
కాలంబును గడపినారు గాంధిమహాత్మా.

క. నైరంకుశాధికారుల
ఘోరప్రవర్తనముఁ జూచి కోపించి మహో
దారుఁడవు సహాయనిర
స్కారము శాసించినావు గాంధిమహాత్మా.

క. రాటమున నూలు వడుకుచు
నీటుగఁ జేమగ్గములను నేసిన బట్టల్
పాటింపఁగవలెననియు
ద్ఘాటించితి వెల్లరకును గాంధిమహాత్మా.

క. చరకమె చక్రము, సూత్రుల [శాం
నురిమెను "యంగిండియా" మెయురు శంఖము
తరసంబగద యహింసయె
కరవాలం బిపుడు నీకు గాంధిమహాత్మా.

క. మరయేఁడ రాటమెక్కడఁ
దరమే రాటములు మరల ధాటికి నిల్వన్
సరిసరియని నినునవ్విరి
కరమరుదుగ నెల్లవారు గాంధిమహాత్మా.

క. శాసనసభలను విద్యా [గ్రెస్
వాసంబులు కోర్టుకల్లు వదలుఁడు కాం
శాసించినట్లు నడుపుఁడు
గాసి వదలునంటిగాదె గాంధిమహాత్మా.

రాగభయము

నోరి నరసింహశాస్త్రి గారు, బి. ఏ. [సాహితీసమితి]

నీ ఎదుట నిల్వగనె
నా ఎడద దడదడను
మనసు భయ విహ్వలత మైక మొత్తెడిని.

నీ నాలుక కదల్ప
నానాల్క తడియారు
గొంతులోనే స్వరము కుంఠించి పోవు.

కేలింప కేల్ కేల, కేలు వడవడ వడకు
[illegible] తానమాగెడిని.

ఇక నీవు ముద్దియు, సకట! యట భగ్నమ[illegible]
సురసురా చర్మమట, మాడిపోవునురా.

కవ్వగింట చేస్తివి, శివ మెత్తి అరచితివి
కనులు బొట బొట నీరు, కార నేడ్చితివి

చిరునవ్వు నవ్వితివి, గరిపారె నా పెదవి
ముఖము వెల్వెల్లనై, ముడుచుకొని పోయె.

ఈడిన నిటు నాకు, ఆదరించుట ప[illegible]
బాధించు టది ఏల?, భయపెట్టు[illegible]

కళింగమండలి ఆంధ్రులు

బుర్రా శేషగిరిరావు గారు, ఎమ్. ఏ., ఎల్. టి.

ఆంధ్రు లుత్తరదేశపు క్షత్రియు లనియు దక్షిణదేశపు పడమటిభాగములకు వలస వచ్చి "దక్షిణాపథపతి"త్వమును చేకూర్చుకొని రనియు పలువురు చరిత్రకారు లూహింతురు. ఈయూహల కాధారములు పురాణములందు గల ఆంధ్రవంశపురాజుల చరిత్రలు, శతకర్ణి వంశపురాజులశాసనములు, ఆవంశపురాజుల శాసనములు దొరకినస్థలములు. ఈ ఆంధ్ర వంశపురాజులకు క్రీ॥ శ॥ ౧, ౨, శతాబ్దములలో ఇప్పటి ఆంధ్రదేశమున గుంటూరు ప్రాంతపుధరణికోటయు, బొంబయిరాజధాని ని పైఠాణ్ అనబడు ప్రతిష్ఠానపురమును ఖ్యస్థానములుగా నుండెను. చరిత్రకారులలో కొందరు ధాన్యకటకమే అసలు ఆంధ్ర వంశపుకోనవారికి ముఖ్యస్థానమనియు, కొందరు ప్రతిష్ఠానమే ముఖ్యస్థానమనియు మత దము కల్పించినారు. ప్రయోజన మేమనగా;— .ధరణికోటయే ముఖ్యస్థానమైతే ఆంధ్రవంశము దక్షిణాపథమున తూర్పునుండి మటికి విస్తరించిన దనవలసివచ్చును; ప్రతి నమే ముఖ్యస్థానమైనయెడల పడమటినుండి ర్పునకు విస్తరించిన దనవలసివచ్చును. ఆంధ్రజాతిలో నొకకోవవారు తూర్పుగాను, కోవవారు పడమరగాను దక్షిణా

యుండురన్నచో వివాదములకు సమన్వయము కలుగకపోదు. కాని యిట్టిసమన్వయమున కాధారము లుండవలయును. అట్టి యాధారములలో కొన్ని యిం దుదాహరింపబడును.

ఐతరేయబ్రాహ్మణమున అంధ్రుల ప్రశంస గలదు. అంధాంధ్రులు శబరపుళిందులతో చేర్కొనబడిరి.

బృహస్పతి బ్రాహ్మణులు చేరరాని దేశములు చెప్పుచు "కారస్కరాః కళింగాశ్చ తథాంధ్రశబరాదయః" అని కళింగ, ఆంధ్ర, శబరజాతులను సన్నిహితవర్తులుగా నుదాహరించెను.

ఈయాధారములనుబట్టి ఆంధ్ర, కళింగ, పుళింద, శబరజాతులవలసలు ఒకదాని కొకటి యందు విడిగా నుండిన ట్లూహింపవచ్చును.

బ్రహ్మాండపురాణమున భరతఖండమందలి దేశములజాబితాలు కలవు. వీటివల్ల నీయాంధ్ర, కళింగజాతుల సన్నికటత్వము కొంత తేటపడ గలదు. బ్రహ్మాండపురాణోక్తముగా

(౧) **మధ్యదేశమందలి** జనపదములు :— కురు, పాంచాల, సాల్వ, మాద్రేయ, శూరసేన, భద్రకార, బోధ, పతచ్చర, మత్స్య, కుశల, కౌసల్య, కుంతల, కాశి, కోసల,

(౨) ఉదీచీప్రాంతపు జనపదములు:— బాహ్లీక, వాతధాన, అభీర, కాలతోయక, అపరాంత, సహ్య, పాంచాల, చర్మమండల, గాంధార, యవన, సింధు, సౌవీర, చీనా, తుషార, పల్లవ, గిరిగహ్వర, శాక, భద్ర, కులింద, పారద, వింధ్యాచులిక, అభీష, ఉలూత, కేకయ, దశమాలిక, కాంభోజ, దరద, బర్బర, అంగ, లౌహిక, భారద్వాజ, ప్రస్థల, దసేరక, లమక, తాలసాల, భూషిక, ఈర్జిక"ములు.

(౩) ప్రాచీదేశములు:— అంగ, వంగ, చోళ, భద్ర, కిరాత, తోమర, హంసభాగ, కాశ్మీర, తంగణ, ఝిల్లిక, అహుక, హూణాదర్వ, అంధ్రవాక, ముద్గరక, అంతర్గిరిక, ప్లవంగ, మాలావర్తిక, సమంతర, ప్రావృషేయ, భార్గవ, గోపక, ప్రాగ్జ్యోతిష, పుండ్ర, విదేహ, తామ్రలిప్తక, మల్ల, మగధ, గోనర్ధ"ములు.

(౪) దక్షిణాపథమండలి జనపదములు:— పాండ్య, కేరళ, చోళ, కుల్య, సేతుక, మూషిక, క్షపణ, మహారాష్ట్ర, మహిషిక, కళింగ, అభీర, ఈషిక, సరవ, పుళింద, వైదర్భ, పౌరిక, మౌలిక, అశ్మక, భోగవర్ధన, కొంకణ, అంధ్ర, కులింద, అంగర, మారిష"ములు.

ఈజాబితాలనుబట్టి చూడగా కళింగులు మధ్యదేశములో కోసల, మాగధ, ఉత్కళులతో కలిసిమెలిసి యుండినట్టును, దక్షిణాపథ [illegible]

కలిసిమెలిసి యుండినట్లును తోచును. ఈ పురాణగాథలు ప్లినీ వ్రాసినభూగోళశాస్త్రము వల్లను, కాలచూరివంశపురాజుల శాసనముల వల్లను, ప్రస్తుతము గంజాంమండలములోని గ్రామనామములవల్లను సమర్థనీయము లగుచున్నవి. బరపురంతాలూకాలోని కొళింగో దోళ, గుంసూరుతాలూకాలోని కొళింగో షాదారో, బల్లిగుడమాళియాలోని కొళింగి, కొల్లింగిబాడి, ఉదయగిరి మాళియాలోని కళింగి.ఘ గ్రామము లీప్రాచీనకళింగులవలన లనదగియున్నవి.

ఇట్లే ఆంధ్రులు ప్రాచీనజనపదములందును దక్షిణాపథమందునుకూడా చెప్పబడినారు. కొంకణులతో చెప్పబడిన ఆంధ్రులు పైతా[illegible] ప్రాంతపువారై యుందురు. వీరిశాసనములు చాలావరకు బొంబయిరాజ్యమందు క[illegible] బడుటవల్ల వీరే అసలు ఆంధ్రులనువాద[illegible] వచ్చినది.

బౌద్ధజాతకకథలందు తెలివాహా (తెలివాహ) నదీప్రాంతమున ఆంధ్రరాజ్యము లుండినట్లు చెప్పబడినది. ఈజాతకములు క్రీ॥పూ॥ ౯ శతాబ్దమునాటివని కొందరు, క్రీ॥ పూ॥ ౬శతాబ్దమునాటివని కొందరును అందురు. బుద్ధుని పూర్వజన్మవృత్తాంతములు గనుక, బుద్ధునికి పూర్వపుదేశస్థితిని తెలియజేయు ననుట ని[illegible] వాదము. తెలివాహానది విశాఖపట్టణ[illegible] మండలమునకును, మధ్యదేశము (Centr[illegible] Province), బస్తరుప్రాంతమునకును సరిహద్దుగా పారుచున్నది. గంజాంప్రాంతవ[illegible]

ప్రాచీనజనపదములందు "ఆంధ్రవాక" లను చెప్పిన బ్రహ్మాండపురాణమునకును కొంత సమన్వయము కుదురుచున్నది. ఇప్పటి గంజాం విశాఖపట్టణమండలములు పూర్వపు కళింగ దేశములో సపనులు శాసనములవల్ల స్థిరపడ్డది. ఈప్రాంతమందు క్రీ॥ పూ॥ శతాబ్దములనాటి ఆంధ్రులవలసలజాడలు కనబడుచున్నవి. ఇవి బౌద్ధజాతకములలో చెప్పబడినవే అయియుండ వలెను. ఈప్రాంతములనుండి ఆంధ్రులు గోదావరి కృష్ణా జిల్లాలలోకి దిగినప్పటికే తెలుగులతో నైక్యమయియుండవలెను. గ్రామనామములే యిందుకు దృష్టాంతము.

గంజాంమండలము

ఆంధ (ఆంధ్ర) వరము + ఒడ్డ (ఓఢ్ర) పాడు (శ్రీకాకుళంతాలూకా),

ఒంధరాకోట (ఆంధ్రకోట)—గుంసూరు తాలూకా.

ఒంధరాగాం (ఆంధ్రగ్రామ)— బల్లిగుడ మాళియా.

ఒంధలిగుమ్మ (ఆంద్రగుమ్మ) }
ఒంధలిఝోల్ల } — పర్లా
మిడీమాళియా.

ఒంద్రసింగి }
ఒంద్రగుడి } —రామగిరిమాళియా.

ఒండరిబండి—సురడామాళియా.

ఒండ్రగుడ + ఒడ్డనాయు— ఉదయగిరి మాళియా,

విశాఖపట్నం మండలము

పబిమ్మ—బిస్సంకటకంమాళియా.

...డ్డి—గొడ్గొండమాళియా.

ఒంధ్రుగుడ—గుణుపురంమాళియా.

ఒంద్రముండ—జయపురంమాళియా.

అంద్రప్రడ—నవరంగపురంమాళియా.

ఈగ్రామనామములలో చాలాభాగము మాళియా (ఏజన్సీ) ప్రాంతమందు కనబడుట విచారణీయము. ఆంధ్రులా ప్రాంతములకు వలసవచ్చి కళింగులు, తెలుగులు, ఓఢ్రులు, సవరలు, గదబలు, పుళిందులు, కోందులు మొదలగు వారిమధ్య నివాసములు కల్పించుకొనిననాడా ప్రాంతభూములు నాగరకములై యుండును నేడవి యడవి బలిసిపోవుటనుబట్టి, యవి యిప్పటివలెనే యుండె ననుటకు వీలులేదు.

ఈ యాధారములనుబట్టి పురాణములలోను జాతకకథలలోను అనుశ్రుతముగ వచ్చు గాథలు నమ్మదగినవనియు, ఆంధ్రులు, తెలుగులు కళింగులు కలిసిపోయి నేటి ఆంధ్ర-తెలుగుజాతిగా పరిణమించుటకు పూర్వపుస్థితి యిచ్చుటకనబడుచున్నదనియు, ఈఆంధ్రులలో నొకకోన-అది ధాన్యకటకపుకోన కానచ్చును. గుంటూరుజిల్లాలోని కీయు త్తరకళింగభూముల నుండి వలసవెళ్లి యుండవచ్చునియు తోచు చున్నది. ధాన్యకటక మనియు అమరావతి యనియు శాసనప్రసిద్ధిగాంచిన ధాన్యకటకము ఆంధ్రుల కళింగమండలి ధాన్యకటకము పేరిట—ధన్నుపురా (ధాన్యపుర-జయపురం మాళియా) స్థాపింపబడియుండును.

ఈగ్రామములు ప్రాచీనాంధ్రులవలస లనుటకు మరియొక యాధారము గలదు. ఈగ్రామ నామములలో పెక్కులు గ్రాంధికభాషారూప

ము లనదగియున్నవి. వ్యాకరణము చూచి గ్రామములకు నామకరణము చేయరు. ఆ రూపము లప్పటిసర్వజనవ్యవహారమున ప్రసిద్ధములై యుండును. ఎట్లనగా:—

పినకోట, సిరపమోము (సంస్కృత ప్రాకృతమిశ్రసమాసము), ప్రాతపురము, యేనుంగు, తంపురగుడ, కోమలిబోంద, కొంద మగుడ, పెదపల్లంకి, రాక్కసరాయి, పగర, కొండెములు, తురంగి, తోలంగు, చెచ్చెర గుడ, వేలుపురాయి, వంతలుగుడ, పెంజ్లి బయలు, చెరంగులు, లంజియగుడ.

ఈగ్రామనామములనుబట్టి గ్రాంథికాంధ్ర మనబడు భాషకు ప్రాచీనత యేర్పరుపదగిన యెడల నీభాష జాతకకథలలో చెప్పిన తెలివాహానదీప్రాంతపు ఆంధ్రరాజ్యములలో వాడబడిన దనవలయును. ఈయూహ సిద్ధాంతము చేయగలిగితే ఆంధ్రము క్రీ॥ పూ॥ ౯ లేక ౬ శతాబ్దమందే ప్రబలియుండెనని తేలును. ఇందు చూపబడిన జాడలు విమర్శనీయము లని మాత్రము నొక్కిచెప్పదగియున్నది.

ప్రేమ ఫలము

పాపినేని వేంకటేశ్వరరావు గరు

ప్రణయ భిక్షార్థులా యెట్టివారికైన
శాశ్వత సుఖానుభూతి యీజగతిజరుగ,
దతివిషాద భయంకర మైన బ్రదుకు
పంచదార గ నెంచి భ్రమించెదేల?

జలుగు ప్రాయంపు టెడద పుష్పించినట్టి
ప్రేమ లతనెట్లొ కన్నీటఁ బెంచుకొంటి;
విఫలితాశాతప మున తపించి పోయి
జీవలత చావ నెంత కృశించుచున్న!

చైత్రమున చిగురించు వృక్షంబులెల్ల
శిశిరమం దాకులపాటు జెందు నిజము
సృష్టినిం బోలె ప్రేమకే జీవితమున
పరిణతులు గల్గుచుంటి స్వాభావికంబు.

స్వప్నమందైన దృఢభుజా బంధనంబు
ప్రాయపు టెడంద రాచిలంపాన బెట్ట
తొడిమ విడిపోవుచో రాలిపడు సుమము
పగిది కన్నీరు రాత్రి గర్భమున రాలు.


కన్ను లరవిప్పి నే నిన్నుగాంచి నపుడె
ఆర్ద్రహృదయంబు చలియించి యువశమాయె;
ప్రణయ కావ్యాంతి మాశ్వాసమును ముగించి
తనిసితిని నేను దుఃఖాశ్రు తర్పణముల.

ప్రణయమున దుఃఖమనెడు విశ్వాసమొక
ఎడద నిడికొని యోర్పు వహింప వలయు
పదు గురితో బాటు గడచె నీబ్ర[illegible]
పేల ముణ్ణాళ్ల ముచ్చట కింతవగ[illegible]

దివ్యదర్శనము

వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

(గత సంచిక శేషము)



ఎవ్వఁడో యాతఁ; డిచ్చటికి నేటికి వచ్చెనొ; యెల్ల నన్న వాఁ
డెవ్వని తాలలామ మిడినట్టివి యట్టె భుజించు నెట్టొ; యా
యవ్వయు నెవ్వఁగం దలఁప కాతని కోయిర మేల తెచ్చెనో;
యెవ్వరు గుర్తెఱుంగ రిది యెంతయు వింత యొకింత చెప్పరే. ౧౧

ఉ. బాల్యమునుండియుం గనుఁబడన్నఁడు ఈశ్వరతత్త్వభావనా
కౌల్యమునం జెలంగు నకలంకుఁడు నాతఁడు సచ్చిదర్థసా
కల్యము దెల్పి యవ్యయసుఖం బొడఁగూర్చు గురుం గుఱించి చా
పల్యమునన్ జరించె నట భారతవర్షము పెక్కువర్షముల్. ౧౨

సీ. అద్వైతమతము సాక్షాద్విరుద్ధము దీని, కిది విశిష్టాద్వైతు లిష్టపడరు,
ద్వైతు లిట్లు వచింతు, రీతీరు బాదరాయణసూత్రపంక్తికి నన్వయింప,
దుపనిషదర్థ మిట్లు పరిస్ఫురించు, విద్యారణ్యు లిట్లు భాష్యము రచించి,
రిందు మాగురు లర్థ మిట్లు కల్పించిరి, పలువురు దీనఁ దప్పులు గడించి,
రంచుఁ బెదపెద్దపండితుల్ స్వానుభవము, లేసి చదువులు వినుపింపఁ జూసి రెండు
నెందుఁ గాంచిన సతసిల్ సందియంబు, డిందుపడ దయ్యె, హెచ్చయ్యెఁ గొందలంబు. ౧౩

క. పలుమతములుఁ బలుదగవులుఁ, బలుసిద్ధాంతములుఁ బూర్వపక్షము లింకం
బలుసందేహమ్ములు గల, పలువురఁ గని యతఁడు మిగులఁ బరితాపించెన్. ౧౪

సీ. కటకటా! జగమెల్లఁ గటికిచీకటిలోనఁ, జీకాకుపడుట కేమో కతంబు?
పట్టు చిక్కకపోవు పట్టాకో యిద్దాని, యాదికారణ మెట్టి దానొకాని?
ఇదమిత్థ మని నిశ్చయింపఁగా సత్యప్రకాశ మించుకయేని కానరాదె?
ఈశ్వరుం డొక్కరుం డెనఁగుచున్నాఁ డందు, రది యేమి యనృతమా! హా! మతేమి?
పుట్టుపూర్వ మేమొ? గిట్టినపర మేమొ? నడిమి మూఁడునాళ్ల నటన మేమొ?
దేశకాలములస్థితిగతులు నేమొ? నే, నేమొ? యింక సర్వమేమొ? యేమొ? ౧౫

...ం గానఁగలేని కన్నులివి యీ విశ్వప్రపంచార్థపుం
...ం గానఁగనేర్చునే కటకటా! దేవాధిదేవుం డొకం

చున్నాఁ డన్నిటి కాదిమూల మతఁ డేదో కార్య మూహించి యీ
యన్నింటిన్ సృజియించె నందు రది యట్లైయుండు నెట్లో గదా! ౫౬

ఉ. ఈశ్వరుఁ డొక్కరుండు కలఁడే యని యొప్పినయప్పు డాతఁడున్
నశ్వరుఁ డౌనె యజ్ఞుఁ డగు నావలెఁ, గాక యనంతశక్తియున్
శాశ్వతుఁడేని, తత్కృతియు శాశ్వతమై విలసిల్ల కేటి కీ
విశ్వము నశ్వరంబయి యవిజ్ఞతతో వెత లందఁగావలెన్? ౫౭

చ. తలఁపఁ దలంపగా మది వితాకు జనించు జగమ్ము లీగతిన్
గలుగుట కేమికారణమొ? కల్గుఫల మ్మది యేమొ? దీనికిం
దొలుతటియున్కి యెట్టిదియొ? త్రుట్టతుదం గనునో? యనేక రీ
తులు తులకింప హేతువు నెదో? యది యెట్టిదో? యేమికర్మమో? ౫౮

క. బ్రదికినచో లభియించెడి, ముద మేమో? చచ్చినంతఁ బోయెడి దేమో?
తుద యేమో? మొద లేమో? యెదియేమో తెలియలేక యోఁకరుటయ్యెన్. ౫౯

క. మోహ మిది తొలఁగకుండిన,చో హానికి వెఱవ నేల? సుఖపడ నేలా?
దేహాభిమాన మేలా? ఆహారం బేల? ఏ ప్రయత్నం బేలా? ౬౦

వ. అని యప్పటికిఁ గొన్నినాళ్ల నుండి కఠోరనియమమ్మునఁ దదేకతానుఁడై తపించుచున్నవాఁ డతఁడు పలుదడవలు స్వప్నములం "దిట్టిట్టిదపుఁ బట్టుదల విడువుము. నాతిచిర[illegible] మ్మున నీసంశయమ్ములు నమయఁగలవు. లోకకళ్యాణము చేకురఁగల" దని స్ఫటికసచ్ఛా[illegible] స్వచ్ఛవిగ్రహుఁ డొక్కమహనీయమూర్తి నిబోధించుచుండ నయ్యది నిరంతరస్వచింతన సంస్కారజనితస్వప్నసామాన్యలక్షణము కాఁ దలంచి యవగణించుచుండె. మఱియు నాయా స్వప్నములందు సందృష్టములగుచుండు విషయములు కొన్ని పిదప జాగ్రద్దశఁ బ్రత్యక్షము లగుచుండుటయుఁ జూచుచుండెఁ గాని యపరిస్ఫుటము లగునట్టియనుభవముల నతఁడ[illegible] సరకుగొనకుండె. ఇట్లుండ నక్కొండఁ జేరునాటికి మూఁడునాళ్లకుముం దొకవివిక్త స్థలంబున నిరాహారుఁడై కనులు మూసికొని తదేకచింతతో ధ్యానించుచున్నెడ. ౬౧

సీ. శీర్షంబు తగ బిగించినయట్లు గనుపట్టె, ఫాలభాగమునందు బరువు దోఁచె;
భ్రూమధ్యమున నెదో మోపెట్టినట్లయ్యె, నెదురఁ గన్పడె వెల్గు చెదరి చెదరి;
సుళ్లువాఱుచుఁ జతుష్కోణ మ్మగుచు మెర్గుఁ, దీప లిట్టట్టుఁ గొంత దిరుగఁ జొచ్చె;
నిశ్చలంబయి యంత నిల్చెఁ దెల్లనిపట్టు, తెర గట్టినట్టు జ్యోత్స్నలంబు;
అందు బంగారురాపాడిఁ బొందుపఱిచి, నట్టిదివ్యాక్షరములు గన్పట్టె బంతి
గట్టి విస్పష్టముగఁ జక్కఁగాఁ దళత్త,ళద్యుతులు గన్నులకు సురాళమ్ముఁగొలుప

వ. "స్వప్నసాక్షాత్కారమును సంపాదించితివి. ఇరువదేళ్ళ క్రితము నీకన్న మనుష్యుఁ డొకఁ డుండెను. నీవలె సంతతి కావలె ననుకొనుచున్నాడు. లోకకళ్యాణము చేయుచున్నది. శరీర హీనత తొలగింపుము. విజయవాడకు వెడలుము. కనకదుర్గగుడికడ స్వప్నము చెల్లించుము. ఒక్క పుణ్యాంగన నీ కొక్కడ భోజనమిడును. భుజింపుము. పిమ్మట నీకు కనకదుర్గ నీకుఁ బ్రత్యక్షమై కావలసిన తెలుపును. శుక్రవారము నిరాహారముగ నుండవలెను. ఇదే బెజ వాడ; కొండ; దుర్గగుడి; ఆహారమిడునామె; సందర్శింపుము." అని యావిధమున నా యందరము లుండెను. బెజవాడనగరము, పర్వతము, దుర్గాలయము, చక్కఁగాఁ గానవచ్చెను. భోజన మిడునట్టి పుణ్యాంగన కంఠస్వరముతోఁ బలుకుచుండెను. దీని కాలు దివ్యదృష్టితో "ఆదిమూర్తి" యని చేప్రాలుంచెను. కొన్నినిమిషము లిది యెల్ల నాకిదు గోచరించెను. అంత నాకనికే దలచితిని. మేను గగుర్పొడిచెను. కను లుఱ్ఱులుకలు లయ్యెను. చూచుచుండఁగా సేవక పాలకుఁడు పారమార్థిక కార్యదీక్షతో దిశ్లు ప్రార్థించుచుండెను. "అక్కా! నిరాహార వ్రతమున సుజనోత్తమహానియమ మొక్కడ నవ యుటు పాడిగాదు. విజయవాడకొండపైనుండు బలుపురు తపస్వులు ప్రతిపక్షించుచుండిరి. తొల్లి యుగమందు తన మూర్తించి యిక్కడ నిల్పుటచే యీనుపకారంబుగా బలిసె నని ప్రఖ్యాతి కలదు. తపస్సిద్ధి వడ మూర్తులమని విని. కనకదుర్గ ప్రత్యక్షదేవత. ఇష్టగింతు గని నేనును వచ్చి యి మ్మక్కడ విడుచుదును. విచ్చేయుఁడు." అంత వింతంబడి విస్మితుఁడై యూరిఁ బాటలో బయల్వెడలి యుక్కాంతకు వచ్చి చేరెను. ఆనాఁ డక్కడ కను లకుఁ గానవచ్చినట్లు బెజవాడకొండ, దుర్గాలయము, పుణ్యాంగన యీనాఁ డక్కడఁ గాన వచ్చుట కాతఁ డచ్చెరువందెను. దైవలీలకు మతి తప్పక జరుగునది గ్రహించెను. అక్క పలుకఁ బాలుఁ డయ్యెను. ఆహార మారగించెను. ఇంక నాపుణ్యాంగన భోజనపదార్థములను గొనిపోఁ గట్టుకొని వెళ్లి దొలఁగెదను. ఆమె పరమభక్తురాలు. విజయవాడకు విచ్చేయుమహనీయుల నామె పెద్దకొండది రేయింబగలు నాతిథ్యసత్కారములు సేయు చుండును. స్వప్నమునందు సాక్షాత్కరించిన యామెకుఁ గనకదుర్గ కృతజ్ఞత ముకుళించు చుండును. "శ్రీ లోకమహారాజ్ఞుఁడు నాకొండపై నిరాహారుఁడై వచ్చి నిలుచునున్నాఁడు. ఈ క్షేత్రాంతరమున కాయనయుష్టసిద్ధి యగును. ఆయన కదేమో నాహార మర్పింపుము." అని యామె స్వప్నమున దుర్గాదేవిచే నియోగింపఁబడి నాఁ డన్నాహారముఁ గొని వచ్చెను. ఇదియు పూర్వవృత్తాంతము. ౨౩

శా. నేఁడుం జొల్లటి శుక్రవార మటఁ దాఁ జేత్రంబు క్షేత్రంబునన్
[illegible] రామునిఁజేసి నుమాయవారములతోఁ బ్రత్యక్షమై యుష్మనా

యేరీతిం గనుఁగొందునో చూపుకు నా కేమియు విజ్ఞానము
గూరంజేయును దుర్గతల్లి యనుచుం గొందంత యుప్పొంగుచున్. ౧౪

క. లెక్కించుచుంట నాతని, తక్కించక జనిమ నిర్వదై మదినము లిం
కొక్కటియె శుక్రవారం, బెక్కువ యూసించునది యుఁడ మనుదెంచెన్. ౧౫

గీ. త్వరితముగ నాఁడు దర్శనమిచ్చు దుర్గాంబ తన కటంచు నమ్మి నతఁడు
చేసి చేసి గన్ను వేఁడుకు గొని యుగ, వాయు లేక కొంత సేయుచాఁక. ౧౬

క. "చిరకాల్య మతేమియు, నాకంటెఁ దోఁచు చెటుల నాతల్లియు నా
రాక కెదురెదురె చూచును, నాకంటె నవయుచుండు" నని యట పలికెన్. ౧౭

తే. నాఁడు స్వర్గాతురములు గన్నాఁడు బ్రహ్మపదము పొందినయంతగా ముదము చెందె;
నేఁడు తనయూన పీడుకొన్నాఁడు నరకలోక మందినయంతగా శోకమందె. ౧౮

ఉ. ఓ విశ్వేశ్వర! యోగరాజ్యరతరా! యోగసర్వసిద్ధ్యాకరా!
దేవా! నా బిడ్డ జీవితంబునకు నేఁడీ తగ్గ ప్రత్యుత్తరం?
బూహిల్లోక్కటి; నాన గొల్చితివి, యేమో నేఁడె యత్యద్భుత
శ్రీవిన్యాసములు తోఁచఁ జేసితివి తద్విద్ధిన్ విషంబింతేనా? ౧౯

శా. నాటి ధైర్యము పోషిచేతకొనుచున్నాఁడన్ యథార్థంబుగాఁ
బోఁచంగానను నా ప్రవర్తనము దుర్బోధం బెఱుంగన్, బది
శ్రీచారంబున బ్రహ్మతత్త్వపరమార్థానందముం గూర్చి యా
లోచింపం బలవింతుఁ జింతిలుదు నేఁడో నన్ను నంపించుటల్. ౨౦

ఉ. "శ్రీవ్రత లోకశోక మడఁగింతును మిమ్ము నముద్ధరింతు" నం
చప్రతిమద్యుతిస్ఫురణ నకారరూపముగన్ బనుల బ్రహ్మో
ధప్రతినన్నుఁ జేసి పరితాపము నాకిఁ గుపేలు? నిహానపుం
గొప్రము పెట్టి తిప్పు తలకుం గడకుం జగదేకనాయకా! ౨౧

శా. నాసంకల్పము లేమ గన్గొనినపిండల్ సంతసంబ దోషమా
యాసంసర్గము లేని పేయఁగుట తత్త్వం బంటకున్ మున్మతో
వ్యాసంగంబును బుణ్యసాధ్వ మతి యద్యోపాధులన్ సాక్షు లిం
చేసం జేహాము కల్గఁ జేసితివి యుం కేమందు నోయీశ్వరా! ౨౨

శా. దుస్సంకల్పముచేత ఏ కన్యత మేకో మాఱఁగాఁ బోలు, త
ప్పున్న యంత మహేశ యంచు నన లే సందేహమందన్ మనం

బుస్సారించుఁ జపించెదన్ గటకటా! యెందేని వెంట్రుకనే
నిస్సామాన్యమహానుభావుఁ డగు నీవిర్వాహ నిర్మాయా!సురా!

శా. "నీ వేమా కలపోయుచుంటి వదియే నీకన్నులం దోఁచు; ప్రాం
తాద్విష్టుంటవు గు ర్తెఱుంగ" నను వ్యాంకీకరించెదగున్
నా నైశ్లేషు చేతఁ గల్గినదిలో నాతండ్రి! యూనాఁడు ప్రా
నాదిర్భూతము దివ్యదర్శనము! మీ భావ్యార్థంబులు ల్లుండునే?　　　౨౩

శా. ఆశ్చర్యంబుగఁ దోఁచె దివ్యతనులు వెల్గొంచెన్ విచిత్రంబుగా,
నై శ్వర్య మెట్టిదనెన్ ద్యుతిపలికి, స్వర్గ ద్వారము మల్ దాని స
త్యాశ్చర్యంబుగ నక్షరంబులను వర్ణ్యాస్థానముల్ కన్పడెన్,
బాల్యాదిస్పష్టము లిచ్చునున్ నడిచె దేవ్, ప్రాంగణ్య మింక దేదియో?　　　౨౪

చ. కలఁచు కలంచు సృష్టికిని గర్త మహాద్భుతశక్తి మంతుఁడున్
వలఁపున నింతదాఁకఁ బరితాపముఁ జెందుచునుంటి నయ్యయో!
కలఁచు కలం ననంబరమున్ ద నెుకండు కలంచా లేదా? హా!
తెలిఁదిన వ్యాప్తిపటంబు కరదా నగుబుక్ దద లెంకవెంసనమో!　　　౨౫

[illegible] లంచిం బలవించుచును బను, చెంచె నలం కంతఁ గొంచెదిగి యూనాఁ [illegible]
మాదఁట బడి మది నడియుం, గాంచెంపవ్యోమ ఘటించుకాలము దాఁటగా.　　　౨౬

[illegible] తిరస్వార బగుటనేమి గంధపత్రి, భావగమ్ము లుబ్బి యుద్యాన్యకాంత
భక్తిభోజ్యంబు లాడు లక్షణచి మొదలు, చూచుచుంటె నాతం జట వొచ్చుటయును.　　　౨౭

చ. "కవుటలస్కవార మున్నఁ గాపునఁ దిప్పిక దేవి దర్శనం
బిచేయుడు నేఁ ఘటించు మది నెంగయు సంతస మంది యుష్మముల్
[illegible] లును భోజనం బెదిమఁ సంధిలి నయ్యవి దల్లనాకెన్
[illegible] నడవయ్య వేగ మనికొట్టుకొనంగదవయ్య! నాయనా"!
[illegible] యూని పలుకుటయు నాలెందు,　　　౨౮

[illegible] వందనమయ్య! నాకనిననింకల్ నన్ను సంతోషపుం
[illegible] లమ్ముల ముందఁగాఁ గనకదుర్గం గాంచెదన్ బ్రహ్మత
[illegible] ల్లాసంబునఁ జెల్ప నాను నను నరుచున్నాఁడు సిన్నా [illegible]
[illegible] పోయెను నేఁటి [illegible] [illegible] [illegible] [illegible] బన కింపఁగల [illegible]

శా. తల్లీ! నవ్విన పుమ్మ! యొక్క నెలగాఁ బంటాలు నాచేతఁ బా
ఱిల్లెన్ సీసము, నేటితోఁ గడుపు నిండెన్ దిండి నా కేదిరా?
యిల్లున్ శూన్యము; నిత్యదారిద్ర్య మొక యుంటే లేదు లోకమ్మునన్ ౮౧
గల్లల్ పొల్లలు; లేఁడ యాశ్వాసకుఁడుం దుర్గాదేవి లే; దమ్మరో! ౮౨

వ. ఇట్లనుచుండ,

ఉ. "ఆపక మోడకోయి కవివర్యా! యవధార్యము, లాగు మోఁగు; ము
న్నాఁడు జగన్నియంత పరమాత్ముఁడు; తక్క వేరి దుర్గయుం
గూడ నెన్నఁగుచున్నది; యగోచర దివ్యగరిష్ఠ [illegible], మాటియుం ౮౩
బూనక నీ పదో పలుకుచుంటివి తన్మహిమానభిజ్ఞతన్.

క. అనుటే నాకంటికి నీ, వ్రగడపలే పండు; నింకె యుపాహారంబుం ౮౪
దగు; నింక విశ్వసింపం, దగు; నవకాశంబు లేదో తక్కము తెలియన్.

శా. దుర్భిక్ష్యాదరమైన యీజగతికిం బాల్పై యనేకాద్భుత
శ్రీహాలక్ష్మిత మెంతయేన్ కలదు తద్విజ్ఞాన సర్వస్వమున్
లక్షింపన్ దగు శక్తి మర్త్యులకుఁ గల్గన్ లేద, యద్దానఁ బ్ర ౮౫
త్యక్షంబై నది శ్రీలోకింతు, యట మాన్పై యుంట నేమున్నదో!

శా. కావన్ రాదని దామ నీమొదుర సాక్షాత్కారమై నిల్చెదన్
గానం గాఁగనుశక్తి యున్నదకు [illegible] న్నాయనా!
[illegible] ద్దరుగ లేదె? [illegible] ౮౬
యాక్షాంతమ్ము నిజమ్ము భోజనము చేయన్ లెమ్ము సన్ నమ్మునీ!"

వ. అంచు సహాస్యాస్యయై యుక్కంత [illegible] పౌఢవంబు దోఁచఁగాఁ బల[illegible]
కుటుము నాతంపు మాతముక [illegible] యనుప మాత్మావేదిని భోజనమ్మున [illegible]

మ. ఇమ్మన్ ప్రాయములైన భక్ష్యములు భోజ్యంబుల్ ఫలంబుల్ మన
ప్రము ముల్లంగని వల్లనారునటు లానాట్యాలంకారంబు నా
యుద్యమంతోఁ దివ్యముతో వినోదములు మాట్లాడించుచు పెట్టి, నా
సమయం బేమివిచిత్రమో యనెనికన్ సంతోషము గాంచెదన్.

క. [illegible] నిద్దుర, [illegible] "కవయిత్రిపుడు యి
[illegible] నొకమాట చక్కఁగట్టె యుసంగెన్.

క. ఈయంత్రాగారి యాత్రం, బాయింటియరుంగునిరాడ నగు శయనించెన్
　మై యొరుంగఁడు నిద్దురలో, "నాయన! నాయన!" యనక విసంబడి లేచెన్. ౬౦

క. లేచెన్ శ్రీవిగ్రహముం, జూచెన్ సంతోషభరవశుండై యట స్రా
　గ్గాచారము వడి స్తుతిసెన్, వాచారంభణము జేసి వాంఛాపూర్తిన్. ౬౧

గీ. అమ్మ మోఁపెట్టు "నిదితేమి యన్న! యిట్టు లక్రమించితి వాఁకంట [illegible]
　[illegible] గొంపపై లేఁగి చుట్టి, చుట్టి నినుఁ గాన [illegible] వచ్చునంట నన్న! ౬౨

క. ఎంతకు రావైతివి గే, యింతాలస్యమ్ము కత మదేమో యని వి
　భ్రాంతి ఫలాహార మ్మిది, సంతసపెట్టుకొని కొండచాయకుఁ జనితిన్." ౬౩

గీ. అంచు సదయత్వము వివరింపఁ గాంచికూడ, [illegible] మఱియుట్టు [illegible]
　"తల్లి! దుర్గాంబ! ఏపూవు దాఁచి వచ్చి, తమ్మ! మొఱఁగుదు ని స్నేను నమ్మనమ్మ!" ౬౪

శా. దేవి! యీవిధ మేల చేసెదవు? సాధ్వీమూర్తి ప్రత్యక్షమై
　యీవీ[illegible] [illegible] యేమమ్మ! [illegible]
　[illegible] [illegible] యూయమ్మ [illegible]
　"రావమ్మా" యని పిల్వ పల్కదను దుర్గాయమ్మ మాయమ్మ[illegible]! ౬౫

౬౬

క. అనుటయు,

శా. "ఏ[illegible]! [illegible] యిం దేలించి యూతల్లి నీ
　[illegible] [illegible]!" యంచు [illegible]
　[illegible] [illegible] సాధ్వి, [illegible]
　[illegible] [illegible] [illegible]ముస్. ౬౭

క. [illegible] [illegible] సాధ్వి, యతండున్
　[illegible] [illegible] [illegible]. ౬౮

[illegible] దుర్గాంబ [illegible] దర్శన [illegible], [illegible] సౌభాగ్య" మని [illegible] ప్రస్తుతించు
"[illegible] [illegible], [illegible]" యని [illegible] [illegible]. ౬౯

ఉ. "వాయికివచ్చినట్టుగ నవాకులు పల్కితి దో స్త నన్న దే
　[illegible] యని "వందనం" [illegible] దుండగమే సమస్తము

చూడుము మానవా! నన్నుఁ దిడుమాటలఁ దిట్టనిపించినంటలా;
హేయము నాయనార్య! యింపు సేక్కిన రోయుట నేమి చేయుదున్?" ౧౦౦

వ. అంత నాతండు పరిపరివిధమ్ములఁ బరితపించుచుండ నాయన యిట్లనియె. ౧౦౧

శా. "సంతోషింపు వనా! స్వహస్తముల నా సాహిత్య శ్రీ దవిలే
సంతర్పించెను దక్షభోజ్యములతో సందర్శనం బిచ్చి, నీ
వంతే చాలును నాకుఁ జేయఁ గలదయ్యా! కొండపుట్టం బరి
భ్రాంతిం బొందుటకేల? చక్కఁ గృహముం బాలింపు క్షేమంబుగన్." ౧౦౨

గీ. ఆదరించిన పెట్టు సంతోషకారి యొక్క దీవెన, లేదు నీకు ఏది కొదువేని
చక్క సంస్మరించి సర్వ మస్పటికిఁ, సుపుత్ర" యంచు నాయన యనుఁగ వతఁడు. ౧౦౩

క. "తల్లిక్రిందఁ బెట్టితి నుమతి, కలగన దొక టిచ్చి" యనుచు దానిం దెచ్చెన్
వెలుఁగుల బ్రాహ్మణ వంద్యము, కల ద్రాక్షాలతా కుసుమ స్తోమము గుస్తంబై. ౧౦౪

క. అచ్చెరువడి యుద్ఘాటన, విచ్చి కనుంగొనఁగ వర్ణవిన్యాసములో
వచ్చె ... కనులకు, ముచ్చట గల్పించె నదివ పొందలేని రంగుల్. ౧౦౫

ఇది పూర్వకథ

నలుపైన నేమి?

అధికార్ల సూర్యనారాయణరావు గారు, బి. ఏ. బి. యల్.

చిన్నినాయన నీ బాలకేనిక్క
నల్లనివాని నే పిల్లాడినాక్కి?
వలపునిలిపిన వాడు నలుపైన నేమి?
కలిమిమరాపులవాడు నలుపైన నేమి?
నామదిగానువాడు నలుపైన నేమి?
నా భాలకృష్ణుండు నలుపైన నేమి?
నా కాంతు ముద్దాడ నలుపంటుదమ్మ!

నానాథుఁ బ్రేమింప నలుపంటుదమ్మ!
నాపతి సర్వాంగ నలుపంటుదమ్మ!
నా బాలకృష్ణుండు నలుపైన నేమి?
వరలక్ష్మి వలచేటి వైకుంఠుదమ్మ!
సీతమ్మ చేపట్టు శ్రీరాముదమ్మ!
గోపిక ల్గొలిచేటి గోపాలుదమ్మ!
నా బాలకృష్ణుండు నలుపైన నేమి

ఆంధ్ర వాఙ్మయమున ఆంగ్లసారస్వతప్రాబల్యము

వేవులపల్లి అప్పలనరసింహం గారు, ఎమ్. ఏ., ఎల్. టి.

(గతసంచికానుబంధము)

IV మన సమ్యగ్జ్ఞానము

ఈ భాగములో ఆంగ్ల వాఙ్మయ ప్రాబల్యము ఇటీవలనే ప్రారంభించినదని చెప్పవలయును. అనేక అముద్రితప్రాచీనగ్రంథములను వెలికితీసి యచ్చువేయించుట వలన మహోపకారమును గలుగజేయుట యటుండ, నూతన పథముల నీ ప్రాబల్యము గలుగుచున్నట్లు నాకు తోచుచున్నది:- (1) చిన్నకవితలను ప్రోత్సహించుట మొదటివిధము. పెద్దకావ్యములను వ్రాయుట కాలానుసరణమున ఇంగ్లీషులోగూడా తగ్గిపోయినది. గ్రంథవిస్తరభయము ఈకాలమున వచ్చినట్లును గనుపడుచున్నను, పద్యవాఙ్మయమును ముఖ్యముగా నరికట్టుచున్నది. పలువ్యాపారములయందు మనస్సు చెదరుచుండుటను దీర్ఘకాలము పద్యకవితను అనుభవించు సావకాశము వ్యక్తులకు లేకుండుట వింతగాదు. (2) ప్రకృతివర్ణనము నెక్కుడు చేయుట రెండవవిధము. క్రీస్తు 19-వ శతాబ్ద ప్రారంభకాలపు ఆంగ్లకవిరాజు వర్డ్స్‌వర్త్ (Wordsworth) నాటినుండి ఆంగ్ల వాఙ్మయమున ప్రాముఖ్యము గలిగినది. ఆ కవి కృతులను జదువజదువ మన ఆంధ్రమునకు గూడ దృష్టియావంక మరలినది. ప్రకృతియొక్క దించుటయు, "ఉన్నది యున్నయట్లు వర్ణనోక్తుల"తో ననుఉత్ప్రేక్షలతో ననువర్ణించుటయు మొదటిసోపానము. ప్రకృతి రామణీయకాదులయం దొక ప్రత్యేక మహాశక్తి యొక్క వర్తనను చూచుచున్నట్లు గమనించి యానందించుట రెండవసోపానము. ఆ మహాశక్తితో మానసికసంబంధ మనుభవించుట, ఆ శక్తి వర్తనలయందు మానవజీవితమునకు మార్గదర్శకములగు సూచనలు గనిపెట్టి తెలిసికొనినట్లు భావించుట, యిట్టి ప్రకృతిభావనకు లక్షణములు. ఇందలి ఆఖరుసోపాన మెక్కి ప్రకృతిమూలమున క్రమక్రమముగా త్వరలో అంతరాత్మను ప్రబోధించి, జీవాత్మకును ప్రకృతికిని పరాత్పరునితో గల సంబంధమును మనస్సు గ్రహించి స్థైర్యమును నిత్యానందమును పొందుట. అన్నిత్రోవలును పరాత్పరుని తెలిసికొనుటకే, వేదాంతము తర్కము యజ్ఞములు మొదలగువానికన్న సూక్ష్మమగు త్రోవ యిది, సర్వభూతస్థుడైయున్న తన్ను తెలిసికొనుమనిగదా యర్జునునకు విశ్వరూపమును శ్రీకృష్ణుడు గనుపర్చెను! ఈభావము కవిత్వమున ప్రాముఖ్య మొందించుటకు వర్డ్స్‌వర్త్ కవియే కారకుడు. ఇట్టి [illegible]

సీతారాములు చిత్రకూటమున నివసించు సందర్భమున ప్రకృతిని జూచి యానందించుటయు, దానివలన చేకూరిన మనోభావములు పెంపొందుటయు జూపనగును. "మృగయూధనిషేవితములై కలహంసములై సముదాకీర్ణజలములు రాముని మనస్సును హరించుచు"న్నట్లు సీతతో జెప్పుచున్నాడు. రాముడు "గిరికానన ప్రియు డ"ను "సీత ప్రియకానన సంచార"యును "వనోన్మత్తయును" అని అనేకసారులు వర్ణింపఁబడుట చూడ వాల్మీకిమహాకవియొక్క ప్రకృతి మనోరంజనము మనకు తేటపడగలదు. తరువాతి కవులలో వర్ణనలు గలవు గాని యట్టి మనోభావములతో సంబంధము లేదు. వర్ణనలు ఒకవిధిగా భావించి ప్రబంధములలో అమర్చబడుచు వచ్చెనేగాని వాల్మీకి, వర్డ్సు వర్తు వర్ణనలవలె కవిహృదయోద్భవములు గావు. ప్రకృతిని సఖిగాను, పరమవేదాంత [illegible]గాను, దుఃఖశాంతి [illegible] దాయకమగు నౌషధిగాను, వర్ణనము జేసిన కవిని మనభారతవాఙ్మయమునందు గానము. (3) జానపదకవితను (Popular poetry) ప్రోత్సహించుట మూడవవిధము; "జానపదకవిత" యనఁ విద్యలేని జనసామాన్యమునకు రుచించు కవిత అని నాయర్థము. [illegible] ఉండ వక్కఱలేదు. కొంచెము గ్రామ్యశైలిని కలిగి యుండవచ్చును. నాగరికతవలన [illegible] లేకపోయినను మానవప్రకృతికి సహజమగు యాథార్థ్యము, అన్యోన్యప్రేమ, [illegible] ప్రేమ, అల్పసంతోషము మొదలగుభావము

[illegible]. ఇందులో చిన్నకథలు [illegible] పాటనంటిని చేసెను. "[illegible]" "[illegible]" యనువారి [illegible] విద్యార్థులచే వ్రాయబడినవి. ఇట్టి ముగ్ధభావములుగాక వాఙ్మయమున నాదరింపఁదగినవి ఆంగ్లదేశమున [illegible] మొదలగువారు [illegible]. [illegible] భావములు [illegible] దములుగా [illegible] అనేక చిన్నకథలను [illegible]. అవి ఆదర్శములై [illegible] ఇప్పుడు ఇంగ్లాండులో ప్రాముఖ్యము గలిగి యుండలేదు. ప్రపంచమునందు [illegible] మారుచున్నవి. అయినను నవ ఆంధ్రదేశమున [illegible], [illegible] నాగరికజనమునకు [illegible] భావమును పెంపొందించుటకును ఇట్టి చిన్న కవితలు [illegible].

వైద్య [illegible] శాస్త్రగ్రంథములు [illegible] ముఖ్యముగా [illegible] పద్యములలో వ్రాయువారికి [illegible] లోను గలదు. "[illegible]"మను [illegible] కావ్యము [illegible] ఆంధ్రపత్రికలో [illegible]. ఇవి యేటికిని ఇంగ్లీషు వాఙ్మయమునున్న [illegible] ఉదాహరణముగా [illegible]. [illegible] పద్యవాఙ్మయ [illegible] సూచించెను. ఇంగ్లీషు పద్యవాఙ్మయమున [illegible]

[illegible]

(1) కావ్యకవిత (Epics.) దీనిలో సహజ వీరకావ్యములు (Natural or Heroic Epics), పద్యకథలు (Verse Tales, Narrative poems), పాటకథలు (Ballads), ద్విపద ప్రబంధములును చేరును. "Ballads" అను పదమునకు సరియైన తెలుగుమాట "పాట" యను శబ్దము వాడుకలోనున్నది. "బొబ్బిలిపాట" ఉదాహరణము "పాటకథలు" అను శబ్దము బాగుండును అని తోచి ఉపయోగించితిని.

(2) నీతి కవిత: (Didactic and Satiric Poetry) శతకములును తిట్టుకవిత్వములును ఈభాగమున చేరును.

(3) పాటకవిత: (Lyric Poetry) కీర్తనలు, తరంగములు, జోలపాటలు ఇందులో చేరును.

(4) గోపవిహారములు: (Pastorals)

(5) మృతస్మృతులు: (Elegies)

(6) వర్ణనములు: (Descriptive Poetry) కృష్ణాపత్రికలో "చిత్రమాలికలు" అను పేరుతో వ్రాసిన బొమ్మల వర్ణనములు, "వివిధ కుసుమావళి"యును, ఇప్పుడు పత్రికలలో విరివిగా పడుచున్న ప్రకృతిసౌందర్యవర్ణనలును ఈభాగమున చేరును.

(1) కావ్యకవిత: (Epic Poetry) అనాద్యములు లేక సహజముగా స్వయంభువులగు కథల నాశ్రయించి ఉద్భవించిన రామాయణము భారతము వంటి కావ్యములను సహజకావ్యములని వీరకావ్యములని చెప్పవచ్చును. ఇట్టివి ఆంగ్లమునగాని ఆంధ్రమునగాని లేవు. భాషాంతరీకరణముల వల్ల ఆయా రెండుసారస్వతములకును ఈకాలమున కొంత తెలిసినది.

ఈకావ్యములను కొంతవరకు ఆదర్శముగా తీసికొని కథ కొంచెముగాను, వర్ణనలు కవి చాతుర్యము ఎక్కువగాను కలిగి, శైలి కౌశల్యము, ఉత్ప్రేక్షాద్యలంకార ప్రయోగ చతురతను కనుపర్చుటకు వ్రాయబడిన కావ్యమును, సభాకావ్యములు (Court Epics) కృత్రిమకావ్యములు (Artificial Epics) అని చెప్పవచ్చును. వీనికి ప్రబంధము లని పేరు ఆంధ్రవాఙ్మయమున వాడబడుచున్నది. ఈ ప్రబంధములకు సంస్కృతములోని సభాకావ్యములు ఆదర్శములు. మనువసుచరిత్రములు, ప్రభావతీప్రద్యుమ్నము, తెలుగు వాఙ్మయమున ముఖ్యకావ్యములు. కళాపూర్ణోదయము ప్రబంధమైనను కాదంబరి వలె అద్భుత కథారచనను కలుపుచున్నది. ఈ కావ్యమున శ్లేష నిబిడితములగు "పద్యనవల" యనదగి యుండును. దీనిని రామలింగారెడ్డిగారు బాగుగ విమర్శించియున్నారు. ఇది యొక నూతన శక్తి కావ్యమని చెప్పవచ్చును. 'అల్లికజిగిబిగి' విశేషముగ గల ఇట్టి కావ్యములు కల్పించు కాలము పోయినది. దీనివలె కావ్యము ఇంగ్లీషులో స్పెన్సరు రచించిన ఫెయిరీక్వీన్ "(Faerie Queen)" ఒకటి గలదు. ఇది అసంపూర్ణము. టెన్నిసను (Tennyson) దాని మోస్తరు కావ్యము వ్రాయుటకు యత్నించెను గాని అది చిన్న చిన్న పద్యకథల క్రింద పరిణమించెను. వ్రాసినది వలె యును "కవయిత్రి" వ్రాసిన

"అరోరాలీ" ఒక పద్యనవల. ఇందులో అద్భుత కథనములు లేవు. సాంఘికవిషయములే. మొత్తముమీద కళాపూర్ణోదయము మహోత్కృష్టకావ్యశైలిని వ్రాయబడియు, ఇంపుగొలుపు దేశ్యప్రయోగసరళితో నొప్పరుచు, అపూర్వమగు కథారచనయందలి చమత్కృతిని గనబరచుచు నొకవింతకీర్తిని శోభిల్లుచున్నది. ఆరీతిని అది అసమానమనియే చెప్పవచ్చును.

ఈ ప్రబంధములలోని సుగుణము లటుండ సంస్కృతకవుల యాదర్శములను మీరు నతిశయోక్తులును, ఏవగింపును గూడ గలిగించునగు శృంగారవర్ణనలును, శ్రీ రామలింగారెడ్డిగారిచే తెలుగుకవుల కవిత్వతత్త్వవిచారములో నిందింపబడినవి. శైలి యన్ననో అతి సంస్కృతసమ్మిశ్రమై, అతి ప్రాచీనాంధ్రశబ్దయుతమై, నిరోష్ఠ్యాదినియమనిర్బంధమై యగుచు కొన్ని కావ్యములను సారస్వతమునకు ముఖ్యలక్షణమగు చిత్తాకర్షణగుణము లేనిదిగా నొనర్చుచున్నది.

కావ్యములలో పద్యములతో వచనమును కూడ వ్రాయుటవలని లాభములు రెండు; ఆంగ్లసారస్వతమునందువలె గద్యపద్యములకు స్పర్థ లేకుండుట యొకటి. (18 వ శతాబ్దమందు) గద్యము కవనమునకు తగదను వాదము ఇంగ్లాండున ప్రబలియుండెను. 19-వ శతాబ్దమందు మెకాలేను కార్లైల్, రస్కిన్ మొదలగు గద్యకారులు ప్రతిభాయుతమగు వర్ణనలను చేయుచుండుటను భావోద్రేకమును గలిగించుచుండుటను పద్యకారులను మించి కవనయించుచు వివరములచే గద్యపద్యములు రెండును గవితకు సర్వసాధనములే యని నిరూపింపబడుటకు కారకులైరి. అట్టి వివాదము మన వాఙ్మయమునందు "కాదంబరి" వ్రాసిన బాణకవినాటినుండియు [illegible] లేనే లేదు. కాని "నిర్వచనోత్తరరామాయణము" వంటి కొన్ని కావ్యములను జూచి గద్యయందు కొంత నిరసనభావ మున్నట్లు తోచును.

రెండవలాభము చదువరులకు సులభగోచరము. [illegible] కొనసాగించుటకై వృత్తములు మార్చుట, గద్యములు వాడుట [illegible] అవసరమనియే కవిత్రయమునాటినుండియు మనకవులు తలంచినట్లు స్పష్టము. ఒకరీతి సంస్కృతమైనను భారతములోని నలోపాఖ్యానము, భాగవతములోని వామనచరిత్రము, గజేంద్రమోక్షము, రుక్మిణీకల్యాణము, కుచేలోపాఖ్యానము ప్రబంధశైలికిని రచనకును ముఖ్యాదర్శములైయున్నవి అని నా అభిప్రాయము. వర్ణనలలోను, భావవివరణములలోను, పాత్రపోషణలోను ముఖ్యమగు పాశ్చాత్యకావ్యములకు తీసిపోవు.

ఈ ప్రబంధభాగములో [illegible] గ్రంథములు ప్రాతవి కలవని శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు ఆంధ్రపత్రికలో (11-5-1947) "అపూర్వవాఙ్మయసంశోధనము" అనువ్యాసమున తెలియజేసియున్నారు. వానిపేర్ల [illegible] అవి మన పూర్వ[illegible] [illegible] వ్రాయబడినట్లు తోచును. కవులపేర్లుకూడ ప్రసిద్ధిగలవి. అందుచేత వీటి ప్రచురణ ముం[illegible]దగును.

ఇంతవఱకును సంస్కృతవాఙ్మయప్రాబల్యమే విమర్శించితిని.

ఆంగ్ల వాఙ్మయప్రాబల్యమునకు పూర్వము [illegible] సుప్రసిద్ధిఁ జెందియున్నను, పాటశైలిని చెప్పబడిన "బొబ్బిలికథ," "దేశింగు రాజుకథ" అనునవి సామాన్యప్రజలలో అత్యాదరమును పొందుచున్నను వానిలోని అతిశయోక్తి గల శైలిని తగ్గించి వాని సారస్వతపు విలువను పెంపొందించుటకు మార్గము [illegible]యుండి గంగన్నగారిచే చారిత్ర[illegible] [illegible]ములకు సంబంధించి పాట కనువగు ఛందస్సున వ్రాయబడిన "సుమశాల" యను కథచే [illegible]ుచున్నది. వానరులు పాడుపాటకథల యందువలె [illegible] ప్రయోగింపబడుట లేదు. [illegible]ము, పునరుక్తులు లేవు. [illegible] ముగా చెప్పబడినది. ఇష్టమున్నచో [illegible] తాళములు వేయుచు పాడ[illegible]స్సును. [illegible] ఛందస్సునకే [illegible] [illegible] యానందింపవచ్చును. ఇంగ్లీషున లే (Lay), బేలడ్ (Ballad) అను [illegible]ములకరీతి [illegible]. [illegible] పత్రికలో పడిన "[illegible]" ఆంధ్రపత్రిక ఉగాది సంచిక [illegible] పడిన [illegible] "రాణీసారంధ" సారస్వత సర్వస్వము అను మాసపత్రిక [illegible] "చంద్రదర్శ", "[illegible]" యనునవి [illegible] పాటకథలు. [illegible] కథా [illegible] సాంప్రదాయము [illegible] యున్నది. [illegible] "[illegible]" యనునది ఇంగ్లీషున "[illegible]" [illegible] "[illegible]" యనునాటి ఆంధ్రపరివర్తనము. [illegible]యొక్క కీర్తి ననుసరించు చున్నది.

"అల్లీ [illegible]" అనుకథకూడ [illegible] శైలిని ఇంగ్లీషునుండి ఆంధ్రములోనికి పరివర్తనచేయబడినది చూచితిని. [illegible]ములు, బాలనాగమ్మకథ మొదలగునవి ఈ జాతిలో చేరును. వీనిని శుద్ధపరచి పుంజీకరించి ప్రచురింపదగును.

ఈనికాల సులభరచనకలిగియు పాటతీరు ఛందస్సునగాక చదువుట కనువగు ద్విపద వంటి ఛందస్సున వ్రాయబడిన పద్యకథలు ఆంధ్రపత్రిక యుగాదిసంవత్సరాదిసంచికలో గానవగును. "[illegible]" "[illegible]" యనుపేరులు గలిగియున్నవి. [illegible] గారి "విద్యాకుసుమావళి"లోని "సారంగధర"యను పద్యకథయే. సారంగధర[illegible] విలాసముగ [illegible] సారంగధరుని [illegible] సహాయ్యములుగాను [illegible] లేకుండగను చెప్పబడినది. "[illegible]" యను పద్యకథ సారస్వతసర్వస్వములో పడుచున్నది. ఇది [illegible] ప్రబంధ వృత్తములతో కలుపుచున్నది. శైలికూడ ప్రబంధశైలిగానే యున్నది. అంగసహాయము గా కనుపడుట లేదు. [illegible] మొదటినుంచి [illegible] "[illegible]"యని పాటకథశైలిని వ్రాయబడినది. [illegible] శైలి కనుపడు యున్నది. [illegible] పాటకథలకు ఉపయోగింపబడు ఛందస్సు [illegible] మాత్రము గలిగిన చిన్నపం[illegible] సర్వసాధ్యమై [illegible] యుండును [illegible]

గల శబ్దమాన అతిశయోక్తి మొదలగు అర్థాలంకారములను మాత్రమే ఉపయోగించును. వేలూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిన "బలవాటు," హాస్యరససర్వస్వములో పడిన "టక్కు—ఠ" యను గొప్పులపురిగ; ఇట్టి కవితకథలు గద్యకథలలో చేర్చవలెను. ఇట్టివి ప్రజలలో తెలివి మొక్కవోయినకొలదిని తప్ప పనికిరాదు. భావముండవలె. గౌరవము ప్రేమ ఎక్కువ యగునకొలదిని కృత్రిమమైనట్టి శబ్దాడంబరములు నశించి, అకృత్రిమములును, ప్రకృతిసహజములును నగు మనుజులచిత్తవృత్తులయందును భావములయందును గల గాంభీర్యమే ప్రత్యేకవ్యాఖ్యానముల నాకర్షించు కొలదిని అభివృద్ధి నొందు చుండును. బైరను (Byron) వంటి ఆంగ్లకవులు పికట్కథను ఉద్దేశించి ప్రదర్శించునట్టి వానిలోని సంగతులను వరుసగా చెప్పుట మాని దాని లోని ముఖ్యభాగములను విడివిడిగా నాటక రీతులవలె ప్రదర్శించి వీనిని చదువరులకు భావనాగమ్యమును లంకగ్రాహ్యముగా నుంచుట వారికి కలదు. "రామాయణాలలో" వ్రాసిన అనుక రించబడినది.

ఇట్టి "పద్యకథ" నాటకగ్రంథములకు ప్రాముఖ్యము కలుగుచుండుట కేవల ఇంగ్లీషు వాఙ్మయప్రాశస్త్యమున అనియే చెప్పవచ్చును. ఇది యెట్లన, "శ్రీలపాట" లనుపేర క్కడి జ్యోతిభామయందు రచింపబడిన కుశలవకథ, ధర్మరాజజూదము మొదలగు నాటకకథలు పండితపామరజనులకు నాకర్షించుచుండును ... జానపదులకు ఆంగ్ల

వాఙ్మయమున 19-వ శతాబ్దమున చేకూరిన అధికమున్నదే.

ఈ కావ్యభాగమున "గీరతము" వంటి వికటప్రబంధములను చేర్చవలయును. ఆంగ్లకవి పోప్ (Pope) రచించిన మూఢవీరయము (Dunciad) అను వికటప్రబంధమును బోలియున్నను అట్టి రచనాకౌశలమునుగాని సంపూర్ణవిజృంభణముగాని "గీరతము"న గానము. మన ప్రసిద్ధకవులు పలువురివిపుల వ్రాయబడిన పద్యపుంజములను "ముకుందవిలాసపు పర్వము" మొదలగు ఇతిహాసానుకరణ పదములతో సామ్యకరణ మిది ఒకదానికొకటి యున్నవేని. ఇంతకన్న పద్యకథ (Narrative Poems) అనదగిన వాని "నానారాజ సందర్శనము" ఎక్కువ రచింపబడినను గొ... యున్నది. వికట ప్రబంధములు మనకు క్రొత్త గావు. "రావణదమ్మీయము" మనుచర్య కావ్యము విస్పష్టముగా గంధర్వము ... ప్రయోగించుచు కవికులకు ... విషయప్రభావ గల్పించు సర్వజనసమ్మతమున కారణభూతమగుటకు ఉపయోగింపబడినది. ఇట్టి కావ్యప్రియులగు మానవమాత్రులు ... మనము గోల్పుము. అయినను కీర్తియందు విశేషప్రతిభ గానరాదు. కేవలము ఘనతరకవి యనరాదు. ఇట్టి ఇంగ్లీషు కావ్యములలో వా... దిను ... వికటించిన కవులును ... వారి కావ్యములను శ్రీ ... చేసి లోకోపయోగి కేవల అని చెప్పవలె యున్నది.

(2) గీతికవిత: కావ్యములలో గీతిభాగ ములు మెండుగా నుండును. నాటకములోని ధర్మపర్వము కేవలము గీతిబోధకము. అయితే ఇవి ప్రత్యేక వాఙ్మయభాగములుగావు.

గీతిభాగములపై దృష్టిగనే, మనమెట్టి [illegible] ములకలుగు గీతికలు [illegible] ఇవి అక్కపాలి, కందము, ద్విపద మొదలగు సులభమైన ఛందస్సుల నాధారముగ రచింపబడినవుల చిన్న పెద్దల పెదవులయందు నిత్యము వినబడుచుండును. భక్తిప్రధానగీతికలు [illegible] స్త్రీలములలో ననువదింపబడినవి.

శతకములు నేటికిని దేవతనుగాని ప్రభువునుగాని సంబోధించుచు, ముక్తకములను ముక్తములగు సంభాషణములను ధరించు తెలుగు కవిత్వమును మెండుగా గలిగి, మన దేశమున మిక్కిలి వ్యాప్తినొందియున్నది. వేమన [illegible] శతకము, రామలింగ శతకము, నరసింహశతకము ఇక్కడ ననహరించవలయును. వీనిలో కొన్నిటిలో ముఖ్యమగు మాటలను భావములను గంధము. అయినను కొన్ని ముఖ్యమైన నీతి ఉదారభావములుగలిగిన కవివరులచే వ్రాయబడినవి. ఇవి [illegible] ములన లై వ్యక్తుల మొదల సహాయముచే ముద్రింపబడినవి గావు. మనసనుభాచారరసామ్యము లోకమందు నిర్మలమై ధర్మబద్ధమైన గృహముల్లో నింపియుండును. అట్టి భావము [illegible] ఉద్రేకించునప్పుడు మహా ప్రతిభగల

"టక్కరి" యను గీతిబోధకములుగ చెప్పదగినను ఉపభాగమున చేర్చవచ్చును. ఇవి పదకర్తలు, [illegible] వారగు [illegible] అతి ముఖ్యము చేయబడిన [illegible] ములు [illegible] కనుకను అట్టి [illegible] అలవాటు అను [illegible] బుద్ధి [illegible] వానికిని వానియుక్తులను బుద్ధి చెప్పుటకు "అలవాటు" లోని కథ. 'టక్కరి' గబ్బిలపుకథ, మోసపుద్యుటం [illegible] గబ్బిలము [illegible] గొంతుల [illegible] ఇంగ్లీషునే, [illegible] అనుకవులు వ్రాసిన "ఫేబుల్స్" చిన్న కల్పనా కథలు [illegible] వ్రాయబడినవి. పత్రికల సాయమునకే యిట్టి చిన్నకవితలు వరలనోపును. తరువాత క్రమముగా సంపుటములు గ్రంథ ప్రచురణ కానవచ్చును.

ఆంగ్ల భాషాప్రోత్సాల [illegible] భాగమున [illegible] "సొనెట్" [illegible] గ్రంథము. నేటిదైన తెలుగువాఙ్మయ [illegible] తెలుగు వాఙ్మయమున చేర్చుటకు వలసియున్నది. ఇది [illegible] చిన్న పద్యములతో లేక ద్విపద ఛందస్సున సర్వజనములకు [illegible] కమును సులభగ్రాహ్యమును చేయవచ్చును. ఇది [illegible] నలకు సూచనగా చెప్పుచున్నాను. [illegible] వేదాంతమును బోధించునట్టి చిన్న [illegible] గలవు. "ఈశ్వరోపాసనము" అను నాటకా[illegible]

"మానవ వాంఛా విఫలత" (Vanity of Human Wishes) భావాంతరీకరింపబడ వచ్చును. గాని ఉదాహరణములు మనదేశ ప్రబోధమునకు దగినరీతిని మార్చబడవల యును. అనుకరణకవితలు విమర్శకులు ఎంచునంత వి స్తృతముగ నుండరాదు. పలువిధముల నూతన నోద్బోధము గలుగజేసిన అధికములలో అత్యుదారములగు ఇంగ్లీషుకవుల కవిత్వములు సంగ్రహించి తెలుగున వ్రాసినచో ఆంధ్ర జన సామాన్యమునకు గొంత లాభము కలుగవచ్చును.

3 పాటకవిత:— కవితసంగీతమును పాట గానే ఎంచవలెను. కొన్ని భాగములు పాడబ డును. కొన్ని చదువబడును. అన్యమును కవి హృదయములోని భావములు లోలోన ఉద్రే కించి పాడినకేగాని పై వాగ్రూపమున విన్యా సింపజేరవు. నాటకకవితల ఇతరుల భావప్రపంచ మును ప్రతిభతో నూహించి చిత్రించుటయుం డును ఇట్టి పాటకవిత, కొన్ని కొటకవి మనమున పాటకవిని విశ్లేషించును. దేవా, భక్తి, వేదాంతబోధ, ఎట్టిదైనను తనోద్బో ధము, ప్రియజనవిహారము మొదలగు వానిచే తెలుపబడిన కవియొక్క స్వంత మనస్సులో నుండి భావతరంగపరంపర పెల్లగిలి వాగ్రూ పము పొందవచ్చును. ఇది రాగబద్ధము గాపింపబడి పాటగావచ్చును. ఛందోమాత్ర బద్ధమై పద్యగీతమై పఠింపనువచ్చును. రాగము పాటకుని స్వంతవివరణమందు ఉచ్ఛ్వాసాయని బెంగి పాటయొక్క నడకను గన పడును. మహాప్రతిభావాలురగు కవుల రీతివిధముల కప్పియుండును సమాలోచన గణపరచుచుండును.

భావగీతములు అనుభవములో కొన్ని చిన్న పద్యములు కవితలలో నెలకొనియున్నవి. వానికేరు సారకము. ఇది కవి రుచి మన స్సున సుఖదుఃఖాది అనుభవములలో ఉద్రే రేకించు సంబంధముంచి నెల్లవన్నె పాటుపడు ధరించు రాగయుక్తమగు పద్యరూపము అని చెప్పదగును. ఇట్టి నిమానసికాంతరానుభవ ములను కవి మనసుచేయునప్పుడు వానికి నిగిడి పద్యపులోడును సహజముగనే రమ్యరూపవర్ణ భావములతో గలియుండు కవనమునకు తానే స్ఫురించును. ఒకప్పుడు "అన్యోన్యుల యోగా పము" నందు కవి తనయొక్క చేమపూ తముగ హృదయమువల్లను, ప్రతిభాశక్తి నను ఇతరుల ఇంగితములను ఊహించి గ్రహించి, తన్మయత్వమును బొంది ప్రదర్శించు చును. ఇది ప్రతిభకు యనవచ్చును. ఇట్టి వానికి రూపకగీతికలు, లేదా నాటకగీ గీతికలు (Dramatic lyrics) అనిపేరు. భావ గీతికలు కవియొక్క యింగితమున జనించు నవి. రూపకగీతికలు పరింగిత స్వరూపము నందు జనించునవి. ఇట్టివి ఒకానొక కవిగా కలలో పడుచున్న పోగాని స్వంతకృతమ సమర్థనకు రావచ్చుటచేను. "స్వతస్సిద్ధ

...వాక్యము ...యుండునని ...తో జెప భావములయొక్క విపులముగు ఆలోచనకన్న
...తి పెనలియుండునని సూచింపబడెను
...యిట్టి భావగీతికలకు లోపము.
...రా[illegible]స్త్రిగారి "సమరకృష్ణాగీతము"
...ద్ధమునకు పురికొల్పుచున్నది. బాగు
...ని భావతీవ్రత చాలదు. అయినను
...ద్ధమునకు ఇంకకొన్ని తీవ్రతగలుగ
...కే సుమారు ఇట్టి శాంతిభావయుతంబై
...ను "ఉత్తమస్మృతి" రుధిరోద్గారి సంవ
...ది సంచికయందే కానవగును. "అస్త్రు
...ము" అను భావగీతిక లలితముగనున్నది
అస్త్రుతర్పణమును జేయుచు భావతీక్ష్ణత
...ని ఉత్ప్రేక్షాలంకారములలో [illegible]
...డు.

...సంవత్సరాదిసంచికలో "భావ
...గుకించి సుధాకరుడు వ్రాసినవ్యాస
...పోతన సరస్వతిని సంబోధించు చోటు
...లును, శ్రీనాథుడు చేసిన శారదాంబ
...నమును ఈభాగములో జేర్చియున్నారు.
... తిరుపతి వేంకటేశ్వర కవులుజేసిన
...యంబైన సభారాధనము [illegible]
...త్యాయనీ" అను కాత్యాయనీసంబోధ
...ము తులతూగును. భాగవతములోని
...సురగీతలుకూడా చేర్పబడినవి. యివి
...వ్యాంతరాఖ్యకములుగనుక యీభాగమున
...పలనుగాదు. ధూర్జటికవియొక్క కాళ
...శతకమునుగూడా యీభాగమున
చేర్చియున్నారు. భక్తి శతకములన్నియును
...భావగీతములలో జేరును. ఒకభేదముమాత్ర
...ము గనవగును. భక్తిశతకములలో నవి

భావములయొక్క విపులముగు ఆలోచనకన్న
ఈశ్వరమహిమానువర్ణనమెక్కుడుగనుండును.
యిక్కాలపు ఇంగ్లీషును అనుకరించు భావ
గీతములలో కవిహృదయవివరణమే ముఖ్యము.
యింకొకఅంశములో వారి అభిప్రాయముతో
నేకీభవింపజాలను. భావగీతములను చిత్తరువు
లకు బోల్చిరి. నేను పాటకుపోల్చితిని. లలిత
కళలన్నియు నక్కచెల్లెండ్రే. అయినను వర్ణ
నము ఆధారము గనుక చిత్రకళకును కవిత
కును మిక్కిలి సామ్యముగలదని చెప్పవచ్చును.
స్వేంగితవ్యక్తీకరణమునందు కవిహృదయ
వీణాగానమునే విందుము. కేవలవాక్కుల
గానమును కాదు. భావగీతములయందు గాన
కళతో నెక్కుడు పోల్కి గననగునని
నాయభిప్రాయము.

సంస్కృతమునందున్న "గోపికాగీత"లను
నవి వాని పాటకత్తు చెడకుండా ఆంధ్రమున
యింకను భాషాంతరీకరింపబడవలసియున్నవి.
కీర్తనల రూపకముగ నెకభక్తుడు పాడగా
వింటిని. అవి యచ్చునమూలించగా చూచితిని.
అంతవిశేషముగ చెప్పదగినకీర్తని పడిన రసము
కేయుబడలేదు. "హరిభజనమంజరులు" అను
పేర వసురాయకవిచేత భజనోచితశ్లోకములు
సులభముగు పాట నడుము క్రమముగ పద్య
పరునను తెనిగింపబడినవి. ఇంగ్లీషునుంచి ఇట్టి
గీతికలు ఏమియును తర్జుమా చేయబడినవి
నాకంటబడలేదు.

నూతనముగా నెన్నియోహారకములు గీత
ము లచ్చుపడుచున్నవి. ఇది ఆంగ్లభాషా
ప్రోద్బలమువలననే యనిచెప్ప వలనుపడదు.

దేశమందంతటను గల జటిలమైన ప్రబోధము కారణమగును. కాని క్రొత్త జాతీయగీతము లలో చెప్ప విశేష ప్రతిభ, భావోద్రేకము, పదలాలిత్యము గలిగియుండుట గానము. భారతదేశమునంతను నొక స్త్రీ విగ్రహముగా భావించి నదులను ముక్తాఫలములుగాను, [illegible] గాను వర్ణించి "ఎంతో మహత్తున్న[illegible] మాతృభూమా" యని సంబోధించు నొక దేశభక్తిగీతము నాకు జ్ఞాపకము వచ్చుచున్నది. "ఆంధ్రదేశము" అను పేర ఉద్దిష్టమైన గీతము ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో చూచితిని. ఇవి ఓడ్స (Odes) అను ఆంగ్ల గీతముల బోలియున్నవి.

ముద్దుగొలుపు "[illegible] వెలుగుల" వంటి పిల్లల నాడించుపాటలును "తుమ్మెద" పాట వంటి బాలపాటలు, అనేకములగు స్త్రీల పాటలును ప్రచారమందుచున్నవి. మనస్సును కరగించి జ్ఞానమును నెన్నిచ్చు వేదాంతపుపాట లనేకములు వాడుకలో వినుచుందము. "చూడ [illegible], [illegible] గదిలో నున్నది" యని అంతరాత్మను గూర్చి పాడబడినది. "[illegible] చెల్లెలా" యను సంవాదరూపకమగు జ్ఞానబోధకగీత మొకటి యున్నది [illegible]. ఇది లాలిత్యము, [illegible] భావమును గలిగియున్నది. [illegible] పదమాధుర్యమైనను లేని బ్రహ్మంగారు సిద్ధయ్యగారల సంవాదమువంటి గీతములను కూడా చదువరులు పీఠములలో [illegible] యుందురు. [illegible] దేశ్యము [illegible]

వగా నుండుటవల్లను, శబ్దములనా[illegible] రణ రాగము [illegible] మింగుటవల్లను [illegible] బడుటలేదు. కాని సంగ్ర[illegible] [illegible] సంపుటములుగా [illegible] దగును. గోదావరి లంకలో [illegible] [illegible] పట్టి [illegible] [illegible] లలితగీతాచరణము [illegible]

"[illegible]! [illegible]! [illegible]"

[illegible] చరణములు దొరకు [illegible] ప్రయత్నించితిని; దొరకలేదు. [illegible] భావోన్నతి [illegible] రామదాసు [illegible] లోని కీర్తనలు, త్యాగరాజు కీర్తనలు [illegible] గణ్యములు. అన్యదేశముల[illegible] [illegible] దేశములవారికి పాటక[illegible] న్నత స్థానమిచ్చుట కేమియాశ్చర్యము [illegible]

[illegible] "మధురకవిత" [illegible] వాడుకలో నున్నట్లు నాయి [illegible] శ్రీయుత [illegible] [illegible] చెప్పిరి. ఉన్నను మధురశబ్దము అనేక [illegible] భాగములలో గుణమును తెలియ [illegible] అనవసరమగుటచేతను, కేవలము "పాట" కవితను వినువారి మనస్సునకు స్ఫురింప[illegible] కారణమునను నేను ఉపయోగించిన "[illegible] కవిత" (Lyric Poetry) అను [illegible] సరి చెప్పినాను. విమర్శకులరసి [illegible] గాత!

4. [illegible]

[illegible] భావలో [illegible] శబ్దములు [illegible]

మైనట్టి గోగోపబృందముగల శాంతిసంపో షకరములును అకృత్రిమములును లలితతర ములును అగు కల్పికలయట్టి వనములు, పద ప్రాంతసరః ప్రాంతభూములు మొదలగు వాని యందలి సంచారములును, మోటుతనములేని ప్రాకృతజనసమాజముల ఆటలను పాటలను సంభాషణలను వానివలన జనించు మృదుల భావములను వర్ణించుచుండు నుతికెక్కినవి. క్రమముగా రాజకీయాద్యనేకవిషయములను గురించిన అభిప్రాయములను అన్యాపదేశముగా నిరూపించుటకు కుపకరించినవి. ఇట్టివి మనభాషలో విరిగా గానము. శ్రీమదాంధ్ర భాగవతమున దశమస్కంధములో ప్రథమ భాగమున శ్రీకృష్ణబలరాములు గోపుల మందలలోను జేసిన విహారములు చక్కని ఉదాహరణములు. ఇవి నిర్దుష్టములగు వర్ణనములు. అన్యాపదేశములగునవి మన వాఙ్మయములలో నాకు గనుపడలేదు. ఆంగ్లవాఙ్మయమున ఇట్టి గోపాలదేశకవితలో వర్ణనలు, కథలు, మృతస్మృతులు, నాటకములును గలవు. ఈభాగమున మన నూతనకవుల కింకను అభిరుచి గలుగలేదు. ఇట్టి అన్యాపదేశమగు వాంక తిరుగుడు కవితయందు పలుశాస్త్రచర్చలకు వచ్చిన యీయుగమున ఆదరణముండదని తెలపెద. గాని ప్రకృతిసౌందర్యమును, అటువంటి లేక శాంతియుతమైన మన దేశమగు గోపల్లె మునీసన్నెల పవిత్రములను మనస్సునకు వచ్చినట్లు జేయుటయందు ఉపయోగింపబడవచ్చును.

౨. మృతస్మృతులు: (Elegies) మొదట లాటిన్ (Latin) భాషలో గానము చేయబడి ఛందస్సునకు చేరి వెలసిన ఈ 'ఎలిజీ'యను వా… ఆఛందస్సునే తరుచుగా వ్రాయబడుచున్న… "విచారభావకవితలు"కే క్రమముగ చేరి… నను. ఆంగ్లవాఙ్మయమున 'ఎలిజీలు' మృ… స్మృతులే. సంస్కృతమున పండితరా… కృతమగు "భామినీవిలాసము"న కొన్ని… నీ "ఎలిజీ" లక్షణములు కనుపడును. గా… ప్రత్యేకము ఈభాగము కవితలను సంస్కృ… మున నాకు జ్ఞాపకము లేదు. ఆంధ్ర… మున పెద్దనామాత్యుడు కృష్ణదేవరాయని… ణమును గురించి చెప్పిన పద్యములు చా… వుగా విలపించినట్లు. ఇప్పటి మన సారస్వ… మున నాయుడుగారి కృతముగు "సుకవిస్మృతి"… యును, దేవరకొండ జగన్నాథముగారు రచి… చిన "మిత్రస్మృతి"యును నేను చూచి… ఇవి వ్యక్తములతో నిర్మింపబడినను స్మరణ… ములకొరకు చేర్చబడుటవలన కవిత… లోను పలు శోకవిధములు పాటకత్తును గల… యున్నవి. కవికములలో పలువరసములు … వచ్చును. ఇట్టి స్మృతులలో కీలు లేదు. గన… విస్తరించినకొలదిని పాటకత్తును మార్చి … పరని వర్ణనపరవిలోనికి దిగవలయును.

దేశసేవాతత్పరులు మహాపురుషు… మరణను వినినాత వచించునప్పుడు సద్యరూప… గా విచారము గనుపడుట పద్యములయందు… సభలయందును నిత్యమును గనుచున్నారము… ఇవియన్నియు మృతస్మృతులని చెప్పవచ్చు… గాని ఇట్టి శతాబ్ద్యుత్సవస్మరణములను ప్రచుర… ములను ఉన్నతభావభాగమున … ఆంగ్లమున ఇట్టి కవితలను "Copy of verses…

(పద్యవచనలు) అని యుందురు. దుఃఖభీజ
ములు కవిహృక్కు అంతరంగమున నాని నాని, [illegible] లోకులగుణప్రశంస, అతిశయోక్తు
లతో మాత్రమే నిండుచున్న, కవి స్వ
భావమై నిజమైన ప్రేమతో గూడిన విచార
మును సూచించును. చదువువారలకు కవి
తోను, కవిహృక్కు ప్రశంసకును విచారము
నకును పాత్రమైన వ్యక్తి [illegible] సాను
భూత్యాదరములను కలిగించునదియే కవితా
భాగమునందు వ్యక్తస్మృతులని చెప్పనగును.
ఇంతియుగాక, ఇట్టిప్రేమయుతమగు దుఃఖమును
గనుపర్చునట్టి వ్యక్తిని లోకమునకు ఆదర్శ
ప్రాయమనునట్లును, న్యాయశీలిగాను లోక
మున కంతటికిని [illegible] గలుగ
తగునని చదువరులకు బోధించునట్లును, కవి
ప్రదర్శించుట ఉత్తమ వ్యక్తస్మృతులకు లక్ష
ణము, విచారమును జూపి, మైత్రిని దెలిపి, గుణము
లనేర్పి ప్రదర్శించి, [illegible] శాంతిని కాను
పొందినరీతిని [illegible] యిట్టి స్మృతికిని
[illegible] చిన్నదైనను రుధిరోద్గారి
సంవత్సరాదిసంచికలోని [illegible] రామేశ్వర
రావుగారి స్మృతి గమనించదగియున్నది. [illegible]
[illegible] గురించి యుంటను [illegible]
[illegible] కలిగించుచున్నది.

6. వర్ణనములు:- (Descriptive Poetry)
వీనిలో రెండుతరగతులు చేర్చనగును.
వ్యక్తిరూపవర్ణన, ప్రకృతిరూపవర్ణన. ఇవి
తక్కిన కవితాభాగములలో అంగముగా
నుండుట సాధారణముగా గనుచున్నాము.
[illegible]

[illegible] వనసీమలవర్ణన, గజేంద్రుడు విహరించిన
అడవిసీమలవర్ణనయు నిట్టివి. కళాపూర్ణో
దయమున [illegible] యుద్యానవర్ణన,
నారదునిరాక, మేఘముల ఆచ్ఛాదనము, వర్షము
పూలతోట [illegible] వర్ణనలు ఎన్ని
యేనిగలవు. ఇవి ముఖ్యముగ శాస్త్రానుసార
ముగా కావ్యనాటకాదులలో గల ప్రధాన
వ్యక్తుల తోట సమర్చబడును. కవి అగ్ని
మిత్రునిచే వసంతవనలక్ష్మిని వర్ణింపజేయించి
నాడు. వర్షము, శారదమబ్బులను అభిసారిక
యగు వసంతసేనచేత మృచ్ఛకటికయందు
వర్ణింపజేసినాడు. [illegible] చంద్ర
వర్ణనమును గమనింపదగును.

అవ్యక్తవిభాగములయందు [illegible]
వ్యక్తివర్ణనమునకు వేరగు లేదు. నాయికల
సౌందర్యము ఆయానాటకములందు నాయ
కులచేత చేయబడును. రఘువంశములో దిలీ
పుని శరీరవర్ణన [illegible] గుణవర్ణనము
కలిపి ఒకమహాపురుషవిగ్రహమును కన్నుల
యెదుట పెట్టినట్లు చేయుచున్నవి. విజయవిలా
సములోని సుభద్రచేసిన "ఏగుభుజంబులవాడు"
అను అర్జునుని వర్ణన [illegible]
[illegible] వినబడుచుండును. గోపికలు
తిరోహితుడైన శ్రీకృష్ణుని గురించి మళ్ళి
తలను సంబోధించుచు చేయు "పల్లవి
నాడు [illegible]" అను వర్ణన
ఆంధ్రలోకమునకు నిత్యానందదాయకమై
యొప్పుచున్నది. కావ్యములలో నిట్టి వర్ణనము
లను కవి స్వయముగానే చేయుట కూడా
[illegible]

వర్ణన, మనుచరిత్రలోని ప్రవరాఖ్యుని వర్ణనమును యింతకు ఉదహరించితిని. వివిధవర్ణనలయందువలె వీనిలోను కవియొక్క చాతురి ప్రకృతిని అనుకరింపవచ్చును; లేదా, ప్రకృతి నొక మూలనుంచి నైషధములోని సరస్వతి వర్ణనవలె శ్లేషోత్ప్రేక్షలతో వినోదించవచ్చును. వినువారల రసికతను బట్టియు, దేశకాలాభిరుచులను బట్టియు ఇట్టివి మారుచుండును. దీనికంతకు మనకు సంస్కృత వాఙ్మయమే ఆదర్శము.

అతిశయోక్తి ప్రయోగబాహుళ్యము సంస్కృతాదర్శమున వ్రాయబడిన కావ్యములలోనే గాదు; జానపదకవితయందు ఇంతకు మించినన్ని మిక్కిలిగా గనుపడును. బొబ్బిలిపాటలో రంగరావు వర్ణనము ఒక పంక్తిలో సుప్పుడిమారలు యుండకొక పంక్తిలో సెను మారలు వని పాడబడినది. ప్రాసకొరకు కృతిని మరచుటగలదు. భారతిని గనుంచు జానపదకవులకు ఇది తప్పుగా తోచదు. రసికులగు నాగరకవులకైనను ట్టి జానపదకవితయందు సహజగుణముగు ను చిరునవ్వునకు మించిన విమర్శనకు గురి నేరవు.

యింక విశిష్టవర్ణనలన్నిటిలో ఆంధ్రమున ప్రత్యేకత కవితలని చెప్పుదును. నాకు తెలిసినంతవరకు కాళిదాసు యొక్క "ఋతుసంహార" ఒక్కటియే కథ నాశ్రయించుకొనని గ్రంథము. వర్ణనాప్రధానమైనను "మేఘసందేశము" యక్షుని విరహకథను ఆశ్రయించుకొని కావ్యభాగముగ గణింపబడుచున్నది.

ఆంధ్రమున వివిధవర్ణనలు కౌపర్, వర్డ్స్‌వర్త్ మొదలగువారి పద్యములవలన పేర్చుకొనబడినవి. "వివిధకుసుమావళి"లో ఇట్టివి చాలా ఉన్నవి. ఇవి చిన్నవిగా తమంతట తాము ప్రచురణకు తాలవు గనుక పత్రికలు బాగుగా ప్రతిష్ఠనొందిన తరువాత ఎక్కువ యగుచున్నవి. కృష్ణాపత్రికయందు శ్రీ లక్ష్మీనరసింహాంగారిచే ప్రచురింపబడిన "చిత్రమాలికలు" ఇట్టివి. ఇవి రవివర్మచిత్రములలోని వ్యక్తుల యొక్కయు, ప్రకృతియొక్కయు రామణీయకమును వాఙ్మయమున చిత్రించుచు అందలి సూక్ష్మభావములను వ్యక్తము సేయుచున్నవి. వీని శైలిమాత్రము కొంచెము క్లిష్టమని చెప్పవచ్చును. రుక్మాంగద మోహినీ వర్ణనలు హృద్యముగానున్నవి. ఈమాలికలు ఇంగ్లీషులోని "సానెట్సు" అను పదునాలుగు పంక్తులలో నిముడు చిన్నకవితలను బోలియున్నవి. అవి వర్ణనలకును కవికి అప్పుడప్పుడు ధ్యానమున తోచు వివిధ భావములను వ్యక్తీకరించుటకును ఉపయోగింపబడుచున్నవి. ఒంటిగా నిలుచుటకు చాలని "మాలికలు" ([illegible]les) రూపమున ప్రచురింపబడెను. అప్పుడు జనస్తుతిని ఆకర్షించెను. ఈ "చిత్రమాలికల" రీతి నింకెవరును నాకంటబడలేదు. ఆంధ్రపత్రిక సారస్వతానుబంధమున "కోకిలము," "ప్రేమ," "సూర్యాస్తమయము" వర్ణనలను చూచుచునేయున్నాను. 10-11-23 తేది పత్రికలో దీపావళి వర్ణనలో చిచ్చుబుడ్ల సందడినుదుము [illegible] తెలుపుచున్నది. చుసిచుు, టపాకాయల ...

వెలె రూపుమాసియుండియు జ్ఞానోదయమున సర్వప్రాణాత్మకమునందు కలియుననియు చక్క-గా సుప్రత్యక్షింపబడినది. గాని టెన్నిసాను వర్ణనము కొంచెము మలినతరమని తోచును. దీపావళి వర్ణన చాలాభాగమును మనమామూలు కావ్యశైలిని చేయబడినది. రుధిరోద్గారి సంవత్సరాది సంచికలోని 'శరద్రాత్రి' 'సంధ్యారాగము' గమనింపదగియున్నవి. కొందఱు వర్ణన కావ్యశైలిని చేయబడినది. చాలా బాగుగనున్నది. అనర్ఘస్వాదములగు ప్రకృతి వర్ణనలు యింకను తెలుపవలసియున్నవి.

వ్యక్తివర్ణనలు పై నుదహరించబడిన చిత్రమాలికలలో దప్ప యిదివరకు నేను చూచినట్లు జ్ఞాపకములేదు. అట్టి విధియగు వ్యక్తివర్ణనలు చిత్తరువులనుగాని, కథలనుగాని, ఏదో కవికి గలిగిన చురుకగు భావపరంపరనుగాని ఆధారము చేసుకొనకుండా రచించుట అరుదు. ప్రకృతిసౌందర్యవర్ణనలను మాత్రము విడిగా చేయుటకు వీలున్నది. ఇట్టి వర్ణనలకైనను తన్మయమున కవికి గలుగు మనోభావములే అర్థగౌరవము నిచ్చును; లేనిచో, వర్ణనలు పట్టికట్టుకవితలుగాని లేక పట్టి జాబితాలుగాని అగును. సూర్యాస్తమయవర్ణనచేయుచు నొకకవయిత్రి సంధ్యారుణసూర్యబింబము కుంకుమబొట్టు గలిగియుండిన మంగళహారతి పళ్లెముపలె నున్నది అనువర్ణన యొకటి నాకు జ్ఞాపకమున్నది. ఇది ఆంధ్రపత్రికలో నెప్పుడో చూచితి ననుకొందును. ఈయుపమానముయొక్క- ఉచితత్వమును ఇంపును చదువరులు గమనింప నగును. మంచివర్ణనల కుండవలసిన మించిన గుణము లేదు. ఒకొక్కప్పుడు ఉపమానములతో గాక కవియొక్క- మనస్సులో గలుగుచుండు వివిధభావములను వాటిలోని మార్పులను నిరూపణచేయుట వల్లను వర్ణన ప్రశస్తి నొందగలదు. వర్డ్స్‌వర్తు యారో అనునదిని వర్ణించుచు దానిని చూచుటకై తనకు గలిగిన కుతూహలము నొక చిన్న కలికమందును, తరువాత నదిని చూచి సఫలము గలిగిన యుత్సాహమును వివిధాలోచనలనింకొక కలిక (Small Poem) మందును, అటుపిమ్మట దానిని మానసమున స్మరించి మననముచేయగా గలిగిన భావములను వేరొకకలికమందును వ్యక్తపరచియున్నాడు. ఆ ప్రవంతియొక్క- అందమునకు కవియొక్క- భావములు మిగిలేని విలువను గలిగించుచున్నవి.

మనభాగవతములోని రామకృష్ణుల బృందావనవిహారవర్ణనము పాత్రోచిత, సముచితరీతి గలిగి యుక్తి హృద్యము[...]నున్నను, విడివర్ణన గానందున నాభాగమును తేర్చవలను పడదు. బాహ్యప్రపంచము, ప[...]తియందము మానుషభావముల నెఱిగి[...] పరచగలవో యిందు చూపవలెనని మాత్ర[...] చెప్పుచున్నాను.

ఈశీర్షిని నానేర్చుకొలదిని ఆంధ్రసాహిత్యమున నాటి గద్య పద్యభాగముల[...] దిక్సూత్రముగా పరిశీలించి వానిలో [...] వాఙ్మయ ప్రోద్బలము వలన నుదయించిన [...]లను, శైలియందు నుదయించిన నూతనాద[...]ములను నిరూపించితిని. విమర్శనల యం[...]గాని, ఇతర విధములనుగాని యీవ్యాసము[...] గల దోషములను లోపములను చదు[...]లుదారబుద్ధితో మన్నించి నేను చేసిన [...] సూచనల విలువను పరిశీలించి మనసాహిత్యమును తమ తమ శక్తికొలది ప్రోత్సహింపజేయుదురని యాశించుచున్నాను.

భావతరంగములు

శ్రీ శేషాద్రిరమణకవులు

సరసముగాఁ గవిత్వమును సల్పఁగ నేరిచి శాస్త్రవేత్తనై
పరఁగితి, నన్నెదుర్కొనెడి వాఁడు [illegible]
నరసెడి వాఁడు గానఁబడఁ, డాంధ్రధరాస్థలి గొడ్డువోయెనో?
కట! [illegible] సుకవిశాంతులపాలి యకాలమృత్యువై? ౧

సీ. భట్టారకుని చేత భారతీపర్వముల్, రచియింపఁగాఁ జేసె రాజరాజు;
భీమనాథుని కవిత్వామృతరసమును, గ్రోలి కోటిక దీర్చె రుద్రవిభుఁడు;
అల్లసానిని నాంధ్ర సింహాసన, స్థలి నిల్పె శ్రీమత్కృష్ణరాయనృపుఁడు;
కంభుదాసుని చేత సత్కావ్యమును బొంది, వేయిమాడలు లర్పించె వేమరెడ్డి;
గీ. సంస్కృతాంధ్రంబులందు భాషాస్వరూప, మరసి కవనంబుఁ జెప్ప నేరంపు సుకవి
గామితములఁ బొసంగు భూకాంతుఁ డొకఁడు, గానఁబడఁ డేమనందు నీ కలియుగమున!

ఉ. సరసాగ్రేసరచక్రవర్తులయి భాషావేత్తలై యుండు భూ
వరులే కన్పడరేమి కాలఫలమో ప్రారబ్ధమో; సాహితీ
పరిణామంబులు గాంచి తొల్లిటి వలెన్ వ్యవస్థాపితోత్కంబు లె
వ్వరు గావింపరు నేఁటి రాజ్యము; కవి [illegible]? ౩

[illegible]
[illegible], సంస్కృతాంధ్ర కవితాభాషాయుతప్రాభవం
బను, శ్రీనాథుఁడ, [illegible]
[illegible] కావ్యాలకు [illegible]? ౪

[illegible] ఆంధ్రభూమిభుల [illegible] లోకమయ్యె; భూ
[illegible] సర్వవేళల [illegible] లై
తిరుగుచు నున్నవా [illegible] పృథ్వి నెందు? నే
[illegible] సంబును [illegible]? ౫

ఉ. ఎందుల కేగినం గవనమే విన వచ్చెడియాంధ్రమండలం
బందుఁ గవిత్వతత్త్వవిభవాతిశయంబుల మెచ్చుభూవరుల్
మందున కేనిఁ గన్పడరు; మాతృధరాస్థలి పొందునైచ్య మే
మందును? నెందు నా ప్రతిభ నాంధ్రులముందటఁ జూపఁజాలుదున్? ౬

సీ. ఆదరించును లేదో యన్న వేమారెడ్డి, స్వాతంత్ర్యసత్కవిసామజమును!
పాలించునో లేదో ప్రౌఢరాయనృపుండు, దేశీయసుకవితాదిగ్గజమును!
సత్కరించును లేదో సర్వజ్ఞనృపమౌళి, పద్మనాభామాత్యపౌత్రమణిని!
అనుమతించునొ లేదో యనచి తిప్పయసెట్టి, సకలవిద్యానాథు శాసనంబు!
తే. గౌరవించును లేదో భాస్కరుఁడు కావ్య,కల్పనాకల్పశోభితుఁ గవివరేణ్యు!
ఘూటశైరాయుల శిష్యుఁడౌ కోవిదునకుఁ, గవికి శ్రీనాథునకె తెన్ను గానరాదె! ౭

చ. కవులస్వతంత్రముం జెఱిచి కావ్యవినోదసుఖైకదూరులై
భవనము వీడఁబోని నరపాలురు గన్పడుచుంద్రు గాని నా
కవితకు సన్నుఁడౌ ధరణికాంతుఁడు గన్పడఁ డెందునైన, గౌ
రవము తొలంగినన్ బ్రదుకరాదుగదా కవి మైనవానికిన్! ౮

మ. నరనాథుల్ నిజపాదపీఠముల చెంతన్ నిల్వఁ, గావ్యేందిరల్
పరిచర్యామతి సంచరింప, సుకవివ్రాతంబు సేవింపఁగా
ధరణీమండల మేలఁజాలు కవితాతత్త్వజ్ఞుఁ డేరీతిగాఁ
బరదాస్యంబున బద్ధుఁడై బ్రతుకు నిష్ఫలంపుఁగాలంబునన్? ౯

మ. వడగాడ్పుల్ చెలరేఁగఁగా దొడఁగడిన్, వైశాఖమా వచ్చె, నా
యడుగుల్ పొక్కులు పొక్కె, నాంధ్రకవితావ్యాసంగుఁ డౌ భూపుఁ డె
వ్వాఁడు గన్పట్టఁడు, మామకీనకవితావారాశిభంగార్భటుల్
కడ కేరీతిని దేశమాతృహృదయాకంపంబుఁ జల్లార్చునో? ౧౦

తే. ప్రౌఢరాయక్ష్మాపాలు పరిసరమునఁ, గలఁడు డిండిమభట్టారకప్రభుండు,
మొసలి మసలుసరోవరంబునకుఁ బోలెఁ, జనరు నృపుదరి కేఁబండితులును వెఱచి.

క. సర్వజ్ఞసింగభూవిభుఁ, డుర్వీపతులందు నుత్తమోత్తముఁడు కలా
ధూర్వహుఁ డగుటను నుర్వీ, గీర్వాణులు పోవనుత్సుకింపరు భీతిన్.

భట్టనారాయణుండు వచ్చి పాడుకొనెను, వన్నె వేమమహీపాలు సంగమున;
శాస్త్రవేత్తలకైన దర్శనఫలంబు, లానరేంద్రోపదేశ సక్తియుక్తులగము. ౧౩

తే. కలితుండై సుకవిత్వగౌరవము తెలిసి, భావ మొలికింప వచ్చి శిష్యయ్యసెట్టి
పౌరవారాశిలోపలి జలముకాగ, లోచనానందకరముగా లుబ్ధధనము. ౧౪

సీ. డిండిమభట్టుపాండిత్య మేపాటిదో, వాదంబులోఁ జేటపఱుపవలయు;
సర్వజ్ఞభూవిభుసాహిత్య మెట్టిదో, సంపాదిగా గ్రహియింపవలయు;
వేమభూపాలకు విద్యానురక్తి యే, పరిపాటి నుండునో యెఱుఁగవలయు;
అవచి తిప్పయసెట్టి యుక్ష తావటసంపదఁ, దెలిపి త్యాగాత్ముని జేయవలయు;

గీ. భోజరాజుకృపాపాత్రకవులాంధ్ర, కవితచే దేశమంతయుఁ గ్రమ్మినంబు
నలుపఁగావలె" నంచు, దీక్షను ధరించి, బయలుదేరెను శ్రీనాథపండితుండు. ౧౫

మ. ప్రతిభాభానుమణి కవీశ్వరునిచే భాషామహారాజ్యము
న్నతిచిందం బిందుతులనగా దేశమునకున్ బ్రష్టాబలప్రాభవా
కృతి చేకూరు నటంచుఁ బల్కు నుడి నిక్కంబౌ గాదంచు నా
చతురత్వం బది చాటుగాక కవితానర్వంకషవ్యాప్తిచేన్. ౧౬

ఉ. కొండవలంచ వీరపురిగోచరమయ్యెను, ప్రౌఢ గ్రంథసా
మ్రాజ్య యశోవిశిష్టములవారఁ ద్రొక్కిఁ జిట్టిలు వచ్చుచుండె నేఁ
నుండెద నందు తోషకర భాగ్యఫలంబున కేగవచ్చు, దే
వుం డెటు లీతిఁ గాంచఁ బూనుమ యట్లగు, నేల జంకెనన్? ౧౭



ప్రాచీనాంధ్రు లెవ్వరు? ఆర్యులుకారా?

చిలుకూరి వీరభద్ర రావు గారు

(గతసంచికానుబంధము)

"ఆంధ్రులు గంగాతీరవాసులని ప్రబల ప్రమాణములుగాన్పించువఱకు వారు దక్షిణాపథవాసులనియును, వారి దేశము దక్షిణాపథ దేశమనియు అదియె కృష్ణా గోదావరీ నదీ గర్భ దేశమనియును మనము నిశ్చయింతము." అని యాంధ్రుల చరిత్రములోని ప్రథమ భాగమునఁ బదునైదేండ్ల క్రిందట వ్రాసియున్నాఁడను. ఈపదునైదు సంవత్సరములనుండి చేసిన పరిశోధనము లాంధ్రులు గంగాతీరమున నుండియే దక్షిణాపథమునకును, అందుండి దక్షిణాపథాంత దేశమునకును బోయియుండిరని తెలుపుచున్నవి. విదేహదేశపు స్త్రీలే యాంధ్రనూతలని వక్కాణించుటచేత మన్వాది శాస్త్రవేత్తల యభిప్రాయమునుబట్టి యాంధ్రులౌత్తరాహులని వ్యక్తమగుచున్నది. మఱియు హరివంశమునందు కరూశ దేశాధిపతి యగు చాణూరమల్లుఁ డాంధ్రుఁడని వక్కాణింపఁ బడినది. ఇతఁడు కృష్ణునితోఁడనైన యుద్ధమున మరణముఁ జెందెనని చెప్పఁబడినది. అందువలననే 'చాణూరాంధ్రనిషూదన' అను నామము విష్ణుసహస్రనామములలో నొకటిగాఁ జేర్పఁబడినది. తన యాశ్రమమునకును మిథిలా నగరమునకు నడుమ కరూశదేశ మున్నట్టు రామాయణము బాలకాండములో వాల్మీకి పేర్కొనియున్నాఁడు. మఱియును బౌద్ధ గ్రంథములలో గూడఁ బెక్కుతావుల నాంధ్రు లుత్తరమునఁ గూడ నున్నట్టు గన్పట్టఁగలదు. వానినిగూర్చి ప్రత్యేక వ్యాసమునఁ దెలిపెద. ఉత్తరకోసలమునకు రాజధానియగు శ్రావస్తి నగరప్రాంతమున నాంధ్రు లున్నట్టు సావత్థియాం అంధకవలె నే, అని కొన్ని ప్రదేశముల పాలీభాషా గ్రంథములలోఁ బేర్కొనఁబడి యుండుటచేత మనము దెలిసికొనుచున్నాము. ఆంధ్రశబ్దము పాలీభాషలో (ఆంధ్రప్రాకృతము) అంధశబ్దముగా వ్యవహరింపఁబడినదని బౌద్ధవాఙ్మయమునుండి పెక్కు దృష్టాంతములను జూపవచ్చును. శివస్కందవర్మ మైదవోలు తామ్రశాసనములో 'ఆంధ్రపథ'మునకు 'అంధపదియ' అని వ్రాయఁబడినది. (ఎపిగ్రాఫియా ఇండికా. సం. ౬. పే. ౮౭). ఏడవ శతాబ్దములో భరతఖండమును జూడవచ్చిన చీనాదేశపు యాత్రికుఁడగు హూనుత్సాంగు' అను వాఁడు దక్షిణ కోసలమును మహా 'ఆంధ్ర'మని వక్కాణించినాఁడు. (See Edition of Thomas Watters) క్రీస్తుశక
నకుఁ బూర్వము రెండవశతాబ్దములో
మును బరిపాలించుచుండిన ఖారువే
మున దక్షిణకోసలము శాతకర్ణి (ఆంధ

పాలించుచుండెనని 'హాతిగుంఫా' శాసనము వలనఁ దెలియుచున్నది. చీనావాఙ్మయము నందును కోసల దేశమును (దక్షిణ) శాతవాహన రాజు పరిపాలించు చుండెననియు నతఁడు నాగార్జుననకుఁ బరమమిత్రుఁ డనియును వ్రాయఁబడియుండెను. మగధ దేశమును బరిపాలించు "బలి" యను రాజునకు 'ఆంధ్రు' డను కుమారుఁ డున్నట్లు భాగవతమునఁ జేర్కొనఁబడియుండెను. * ఇట్టి సంస్కృత ప్రాకృత భాషాగ్రంథములలో ఆంధ్రు లౌత్తరాహులయినట్లు స్పష్టము కాగలదు. అటువలె మనల వడగు (ఉత్తరాదివారు) లనుట కిదియే కారణము కాఁబోలు. ఇప్పటి కాంధ్రులు కోసల విదేహ దేశములలో నుండిరని తెలిసికొంటిమి. ఆంధ్రుల కీదేశములు జన్మస్థానములా లేక వీరికి జన్మస్థానము మఱి యెచ్చట నైనఁ గలదా యను విషయముల నింకను బరిశోధించి తెలిసికొనవలసియున్నది. వైదేహుల కెవ్వరో కొంతవఱకు రెండవ వ్యాసమున చర్చించి యున్నాను. వైదేహులు లిక్ష్వాకువంశములయిన క్షత్రియులనియును వారు శాక్యులకును లిచ్ఛవీలకును బంధువు లనియును పురాణములును బౌద్ధగ్రంథములును దెలుపుచున్నవని తెలిపి యున్నాడను. వీరలను గుఱించి వక్కాణింపవలసినవిషయములు పెక్కులు గలవు. వీరలను (శాక్యులను, లిచ్ఛవీలను) సూర్యవంశీయులయిన క్షత్రియులని రామాయణమును వసిష్ఠగోత్రులయిన క్షత్రియులని బౌద్ధగ్రంథములును జాటుచుండఁగా మనుధర్మశాస్త్రకారుఁడు వ్రాత్యక్షత్రియులనియును, వైదేహులను వర్ణసంకరు లనియుఁ జెప్పనేల? ఇప్పటి యాంధ్రులకును బైన జెప్పిన క్షత్రియ సంఘములకును రక్తసంబంధము గన్పట్టుచుండుటచేత వీరిసంపూర్ణచరిత్రము మన కత్యావశ్యకమై యున్నది. శాక్యులకుఁ బ్రతినిధిగ శ్రీరాముని, లిచ్ఛవీలకుఁ బ్రతినిధిగ లక్ష్మణుని, వైదేహులకుఁ బ్రతినిధిగ వైదేహిని మనస్సులో నుంచుకొని వారు దక్షిణదేశ దండయాత్రకు బయలుదేఱి యార్యమతమును, ఆర్యనాగరికతను వ్యాపింపఁ జేసిన విధమే వర్ణింపఁబడినదను నూహతో శ్రీమద్రామాయణమును జదివినచో వీరియొక్క చరిత్రము చాలవఱకు బోధపడఁ గలదు. ఈ విషయము గూడఁ బ్రత్యేకవ్యాసమునఁ దెలుపఁదగినదే. ఇంక వ్రాత్యులన నెవ్వరో రెండవవ్యాసమునఁ దెలిపితిని గాక ధర్మశాస్త్రములనుండి మఱి కొన్ని వాక్యములను దెలిపెదను.

"బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా స్స్వవధే రూర్ధ్వ మబ్దతః, అకృతోపనయా స్సర్వే వృషలా ఏవ తే స్మృతాః."

అనఁగా బ్రహ్మక్షత్రవైశ్యులకు విధింపఁబడిన కాలమునం దుపనయనముగాక సంవత్సరము దాటినచో వ్రాత్యు లనఁ బడుదురు. వారు శూద్రసములని మనువును,

"ఆషోడశాచ్చ వింశాచ్చ చతుర్వింశాచ్చ వత్సరాత్,
బ్రహ్మక్షత్రవిశాం కాల ఔపనాయనికః స్మృతః.
అత ఊర్ధ్వం పతం త్యేతే సర్వధర్మబహిష్కృతాః,
సావిత్రీపతితా వ్రాత్యా వ్రాత్యస్తోమాదృతే క్రతోః."

* అంగ వంగ కళింగా శ్చాప్యౌపుండ్రా ఆంధ్రసంజ్ఞికాః జజ్ఞిరే దీర్ఘతపసో బలేః క్షేత్రే మహీక్షితః॥

అనఁగా బ్రహ్మక్షత్రవైశ్యులకుఁ గ్రమముగా పదారు నిరువదిరెండు నిరువదినాలుగు వత్సరములవఱకు నుపనయనకాల మనియును, ఆ పైని గాయత్రీభ్రష్టులై వ్రాత్యు లనఁబడి వ్రాత్యస్తోమ మను క్రతువుతప్పఁ దక్కినకర్మలందనధికారులగుదురనియు యాజ్ఞవల్క్యుఁడును వక్కాణించిరి.

మఱియుఁ బ్రాచీనకాలమున వ్రాత్యులు శైవసన్న్యాసులుగ నుండిరని యథర్వణవేదమువలనఁ దెలియుచున్నది. వీరు మునులకంటె భిన్నులు. రెండెడ్లు గట్టిన బండిమీఁద గూరుచుండి బండివాడు కొరడా చేతబుచ్చుకొని బండి నడుపుచుండ వీరు వాని నధిష్ఠించి దేశదిమ్మరులై తిరుగుచుండు సాధువులు. వీరు పోవుచుండ వెనుక నిరువురు పరిచారకులు వెంబడింప ముందు నిరువురు మనుష్యులు పరువిడుచుండుదురు. వీరు తలవెండ్రుకలను పొడవుగాఁ బెంచుకొందురు. పైన వస్త్రమును, తలపాగను ధరింతురు. విండ్లు చేతఁ బూనెదరు. అందెల ధరింతురు. ఇంతియగాక యొకపుంశ్చలియు, మాగధయు పరివారముతో నుందురు. (అ. వే. ౧౫-౧-౨) ఈ కాలమందు సాధువులెట్టి జీవితమును వహించియున్నను, యోగ్యతయున్నను లేకపోయినను గౌరవింపఁ బడుచుండుట మనము చూచుచున్నాము. అట్లే పూర్వకాలమందును వ్రాత్యులు ప్రజలచే గౌరవింపఁబడుచుండిరి. వారు గొప్పవారుగను దేవదేవులుగను, జూడఁబడుచుండిరి. (అ. వే. ౧౫-౧) మఱియును భవుఁడు, శర్వుఁడు, ఈశానుఁడు, రుద్రుఁడు, మహాదేవుఁడు వారికి సన్నిధానవర్తులై యుండురు. (నిశ్చయముగ వారు శివభక్తులు) (అ. వే. ౧౫-౫) వారి రాజులు పూజించిరి. (అ. వే. ౧౫-౧౦) వారి గౌరవముగల యతిథులని బ్రాహ్మణులు వా కాతిథ్య మిచ్చుచుండిరి. (అ. వే. ౧౫-౧౨ ప్రాచీనకాలమున నప్పటి బ్రాహ్మణులు వీరి పూజనీయులుగఁ దలంచినను, వైదికుల స్మా కర్మానుష్ఠానములు ముదిరిన వెనుక పై వ్రాత్యులను కర్మచండాలురని ధర్మశాస్త్రవేత్తలు వక్కాణింపుచువచ్చిరి. ఇట్లథర్వవేదమున ౧౫ వ కాండమున 'వ్రాత్యమహిమ' విశేషముగా వర్ణింపఁబడినది. "వ్రాత్యుఁ డధికారి; వ్రాత్యుఁడు మహానుభావుఁడు; వ్రాత్యుఁడు దేవప్రియుఁడు; బ్రాహ్మణ క్షత్రియ వర్చస్సులకు మూలము; దేవాధిదేవుఁడు;" అని యథర్వవేదమున వర్ణింపఁబడిన వ్రాత్యుఁ డుపనయనాది సంస్కారహీనుఁడైన పురుషుఁడు యజ్ఞాది వేదవిహితకర్మలకు ననధికారియై వ్యవహారయోగ్యుఁడు కాఁడని ధర్మశాస్త్రవేత్తలెందుకుఁ జెప్పవలసి వచ్చినది? తాండ్యబ్రాహ్మణములో వ్రాత్యులు 'నహి బ్రహ్మచర్యం చరన్తి నకృషిం నవాణిజ్యం.' (బ్రహ్మచర్యము చరింపరు, వ్యవసాయము చేయరు, వర్తకము చేయరు) అని చెప్పఁబడియున్నది. (౧౭-౧-౨) ఇవన్నియు నెందుకు? 'అతఁ డెక్కడికిఁ బోవునో యచ్చటికి విశ్వమంతయు దేవతలును వానివెంట వెళ్లుదురు. వాఁ కూర్చుండినఁ గూర్చుందురు; కదలినఁ గదలుదురు; వాఁడు రాజవలె నడుచును.' అని యథర్వవేదము వక్కాణించుచున్నది.

[...]భ్యతముగా వర్ణింపఁబడిన 'వ్రాత్యమహిమ' యెట్టిదిగానుండెనో చదువరుల వినోదము కొఱకు నాభాగముల, భాషాంతరీకరణమును 'విజ్ఞాన సర్వస్వము'నుండి యెత్తి చూపుచున్నాను.

(౧౫-వ కాండము, ౧౨-వ పర్యాయ సూక్తము)

"ఎవరి యింటికైనను విద్వాంసుఁడగు వ్రాత్యుఁడు అతిథిగా వచ్చినయెడల స్వయముగా నా గృహస్థుఁడు అతని కెదురుపోయి యిట్లనవలెను:- "వ్రాత్యుఁడా! నీ నివాసమేది? వ్రాత్యుఁడా! ఇదిగో జలముః. వ్రాత్యుఁడా! అవి నీకు తృప్తిఁగలిగించుగాక! వ్రాత్యుఁడా! నీకు ప్రియమెద్దియో యట్లగుగాక. వ్రాత్యుఁడా! నీకు వశమెద్దియో యట్లగుగాక. వ్రాత్యుఁడా! నీకోరిక యెద్దియో యట్లగుగాక. వ్రాత్యుఁడా! నీ నివాసమెద్ది యన్నందున దేవయానమును పొందును. వ్రాత్యుఁడా! యిదిగోజలమన్నందున జలము పొందును. వ్రాత్యుఁడా! అవి నీకుతృప్తి గలిగించుగాక యన్నందున దీర్ఘాయుస్సును జెందును. వ్రాత్యుఁడా! నీకుఁ బ్రియమెద్దియో యట్లగుగాక యన్నందునఁ దనకేమి ప్రియమో వానిని బొందును. ఇట్లు తెలిసికొనిన వాని యొద్దకు బ్రియము వచ్చును. వాఁడు ప్రియునకుఁ బ్రియుఁడగును. వ్రాత్యుఁడా! నీకు వశమెద్దియో యట్లగుగాక యన్నందున వానికి [...]శము వశమగును. ఇట్లు తెలిసికొనిన వానికి [...]శము' స్వాధీనమగును. వాఁడు వశులను [...] వశము చేసికొనును. వ్రాత్యుఁడా! నీ [...]కోరిక యెద్దియో యట్లగుగాక యన్నందున [...] కోర్కెలన్నియు సిద్ధించును. ఇట్లు తెలిసికొనినవానియొద్దకు కోర్కెవచ్చును. వానికిఁ గోర్కెలలో గోర్కెలన్నియు ఫలించును."

వ్రా త్య మ హి మ.

(౧౫-వ. కాండము. ౬-వ. పర్యాయసూక్తము.)

"ఎవనియింట్లో విద్వాంసుఁడైన వ్రాత్యుఁడు ఒకరాత్రి అతిథిగానుండునో వానికిఁ బృథ్వి మీఁదనున్న పుణ్యలోకములు ప్రాప్తించును. ఎవనియింట్లో విద్వాంసుఁడైన వ్రాత్యుఁడు రెండవరాత్రి అతిథిగా నుండునో వానికి అంతరిక్షమునందలి పుణ్యలోకములు ప్రాప్తించును. ఎవనియింట్లో విద్వాంసుడైన వ్రాత్యుఁడు మూఁడవ రాత్రి అతిథిగా నుండునో వానికి నాకమందు (దివి) నేపుణ్యలోకములు కలవో యవి ప్రాప్తించును. ఎవనియింట్లో విద్వాంసుఁడైనవ్రాత్యుఁడు నాల్గవ రాత్రి అతిథిగా నుండునో వానికి పవిత్రమైన వానిలో పవిత్రమైన (పుణ్యానాం పుణ్యాః)లోకములు లభించును. ఎవనియింట్లో విద్వాంసుఁడైన వ్రాత్యుఁడు అపరిమితరాత్రులు అతిథియై నివసించునో వానికి నపరిమితములైన పుణ్యలోకములు లభించును."

ఈ వివర్ణనమునంతను జదివి సాయనభాష్యముతోఁగూడ నథర్వవేదము నచ్చొత్తించిన శంకర పాండురంగ పండితుఁడు "స గచ్ఛతీత్యాది, నపునరేతత్ సర్వవ్రాత్యపరం ప్రతిపాదన మపితు కంచిత్ విద్వత్తమం మహాధికారం పుణ్యశీలం విశ్వసమ్మాన్యం కర్మపరై ర్బ్రాహ్మణై ర్విద్విష్టం వ్రాత్యం అనులక్ష్య వచనం ఇతిమన్తవ్యం" "ఇది యంతయు నందఱు వ్రాత్యులను గుఱించి కాదు. విద్వాంసుఁడు,

మహాధికారి, పుణ్యశీలుఁడు, విశ్వమాన్యుఁడు, అయినప్పటికి కర్మపరులయిన బ్రాహ్మణులచే ద్వేషింపఁబడుచున్న యొకానొక వ్రాత్యునిగుఱించి వ్రాయఁబడవచ్చును." అని వ్రాసియున్నాఁడు. (అథర్వణసంహిత ౧౫వ సంపుటము). ఇంతటి ప్రజ్ఞావిశేషములు లేకున్నను ఈకాలమందున దక్షిణదేశమున 'పండారము' లను శైవ సన్న్యాసులు గలరు. అయితే పైని పేర్కొనఁబడిన వ్రాత్యునివంటి మహానుభావుని నెవ్వనినైన నెక్కడని మనపురాణేతిహాసముల నుండి చూపవచ్చునా యని ప్రశ్నించుకొందుమేని నట్టివారు పందలకొలఁది గాన్పింతురు. గాని యందు ముఖ్యముగా మహాభారతమునకు కర్తయని చెప్పఁబడెడి కృష్ణద్వైపాయనుఁడను వ్యాసమహామునీంద్రుని జెప్పఁదగును. అథర్వవేదమున వర్ణింపఁబడిన వ్రాత్యమహిమ యంతయు నీతనియందు గన్పట్టును. కాశీరాజపుత్రికలగు (వైదేహకస్త్రీలు) అంబికాంబాలికలయందు దేవరన్యాయమున నీతనికిఁ బుట్టిన వారే ధృతరాష్ట్ర పాండురాజులని మహాభారతమువలన మన మెఱుంగుదుము. వైదికస్మార్త కర్మానుష్ఠానములు ముదిరిన వెనుక పైనుడివిన వ్రాత్యులను కర్మచండాలురని(భ్రష్టులు) ధర్మశాస్త్రవేత్తలు వక్కాణించిరి.

ఒకానొకస్మృతిలో:—

"కర్మచండాలకా త్పుత్రం వైదేహీ పాండుసోపకమ్
లేభే బురుడ ఇత్యేవం సదా వంశవిదారణమ్."

(అనఁగా భ్రష్టసన్న్యాసికి వైదేహస్త్రీయందు పాండుసోపకుఁడని పుట్టును. వీఁడే బురుడజాతి యనఁగ మేదరవాఁడు; వానికి వెదురు బద్దలు చేయుట వృత్తియని చెప్ప బడియెను.) ఇట్లే మనువుకూడ:—

"చండాలా త్పాండుసోపాక స్త్వక్సారవ్యవహారవాన్
ఆహిండికో నిషాదేన వైదేహ్యా మేవజాయతే."

(అనఁగా చండాలునికి వైదేహియందు పాండుసోపకుఁడు పుట్టి వెదురుబద్దలుచేసి జీవించును. మఱియు దానియందే నిషాదున కాహిండకుఁడనువాఁడు పుట్టును. వెదురుపేళ్లచేఁ బని చేయుటయే వృత్తి. ఇదే మేదరజాతి,) అని చెప్పెను. కాశీ కోసలదేశములందలి స్త్రీలు వైదేహకస్త్రీ లయినట్లుగా జైనగ్రంథములను బట్టియు, బౌద్ధగ్రంథములను బట్టియు హిందూగ్రంథములనుబట్టియు స్పష్టపడగలదు. ఆంధ్రులును, మేదలును సోదరజాతు లనియును, చండాలు రనియు మనువు చెప్పిన విషయము నిఁతకుఁ బూర్వము తెలిసికొనియే యున్నాము. దీనినంతయుఁ బరిశీలించి చూచునప్పుడు మన కొక్కవిషయము బోధపడఁగలదు. కృష్ణద్వైపాయనునకు బహుకాలమునకుముందే అనఁగా ఋగ్వేదకాలముననే శివయతులప్రభ దేవజాతులలో వెలుఁగుచుండెను. వానిబట్టి దేవాంశసంభూతులయిన మనుష్యులలోను వెలుఁగుచుండె. ఋగ్వేదకాలమునకుముందు లింగార్చనమతము వేఱుఁగను శైవమతము వేఱుగ నుండెను గాని ఋగ్వేదకాలమున శైవులు లింగార్చనమత మవలంబించినట్లు గాన్పించుచున్నది. ఎట్లయినేమి? ఋగ్వేదములో అనఁగా ప్రాచీనమంత్రములలో లింగార్చకులు, శివులు కూడ నుదాహరింపఁబడిరి. లింగార్చకులు శిశ్నదేవ

లని వర్ణింపఁబడిరి. ఇంద్రుఁడు తనబుద్ధి చాతుర్యముచేత శిశ్నదేవులను సంహరించి నూఱుద్వారములుగల వారి నగరములోని యైశ్వర్యమునంతయుఁ జూఱఁగొనెను. (ఋ. మం. ౧౦-౯౯-3) శిశ్నదేవు లనఁగా సాయణాచార్యులవారు తమభాష్యములో:—

"శిశ్నదేవాః శిశ్నేన దీవ్యంతి క్రీడంతి ఇతి శిశ్నదేవాః అబ్రహ్మచర్యాః ఇత్యర్థః, తథాచ యాస్కః...... శిశ్నదేవాః అబ్రహ్మచర్యాః"

(అనఁగా శిశ్నముతో క్రీడించువారును, అబ్రహ్మచర్యులును గావున శిశ్నదేవులగుచున్నారనియు, యాస్కాచార్యుఁడుకూడ శిశ్నదేవులన అబ్రహ్మచర్యులని చెప్పెనని వ్రాసినారు. (ఋ-మం ౭-౨౧-౫). ఇంద్రపూజకులయిన శత్రువులపైకి శివజాతివారు దాడివెడలినట్లు చెప్పఁబడినది. (ఋ-మం ౭-౧౮-౭) శిశ్నదేవులుకూడ నింద్రుని నెదురొక్కనిరనికూడఁ జెప్పఁబడినది. (ఋ. మం. ౧౦-౨౭-౧౦) ఇందును బెక్కుచోట్ల నుదాహరింపఁ బడియుండెను. మొట్టమొదట భరతఖండములో లింగమతము శైవజాతులవారవలంబించి భరతఖండములో లింగమతము శైవజాతులవా రవలంబించి భరతఖండమునం దంతటవ్యాపింపఁజేసిరి. ఈలింగమతము భరతఖండముననేకాదు, ప్రాచీనకాలమున కాల్డియా, ఈజిప్టు, పార్థియా, మీడియా గ్రీసు, ఫొనిషియా, ఇటలీ మొదలగు పాశ్చాత్యదేశములందుఁగూడ వ్యాపించి యుండెను. ఆవిషయము నేటివిషయమున కంతగా సంబంధించినది కానందున దానిని విడిచి ప్రకృతాంశమునకు వచ్చుచున్నాను. ప్రాచీన ఋగ్వేద మంత్రములఁ శిశ్నదేవులుగ వర్ణింపఁబడిన వ్రాత్యులు అథర్వవేదమంత్రములలోఁ బూజ్యులుగను, దేవ దేవులుగను వర్ణింపఁబడుటచూడ నా యుభయపక్షముల వారికిఁ గొంతకాలము స్పర్థలవలనను కుల మతాచార భేదములవలనను, పోరాటములు జరిగిన పిమ్మట కడపటి పక్షమువారికే క్రమక్రమముగా విజయము కలుగుచు వచ్చెనని స్పష్టపడఁగలదు. ప్రాచీనకాలమున నీశివయోగులను 'ఆండీ' లని జనసామాన్యము వ్యవహరించుచుండిరి. ఈ 'ఆండీ' లను శివయోగులు యజ్ఞాదివైదికకర్మలయం దనాదరము కలవారగుటచేతను, వారు వీరినే తత్కర్మ లాచరించు సమయమున నాహ్వానింపకుండుటయు జరుగుచువచ్చెను గాని కొంతకాలమునకు నట్టిగౌరవమును తాముకూడ పొందవలయునని శివయోగులు ప్రయత్నింపుచువచ్చిరి. దక్షుఁడు యజ్ఞముసేయుటకై దన యల్లుఁడైన శివుని, బిలువఁబోయినపు డతఁడు మాట్లాడక యవమానపఱచినందున నాతని నాహ్వానింపక యే యజ్ఞము ప్రారంభించుటయు నాసమయమున శివునిభార్యయగు సతి దక్షుని కూతురు గావున, తండ్రి పిలువకపోయినను యజ్ఞమునకుఁ బోవుటయు, తండ్రి యామె నాదరింపక శివుని దూషించుటయు, అందుకు సహింపక సతి యగ్నిప్రవేశము గావించుటయు, దీని నంతయుఁ దెలిసికొని శివుఁడు వీరభద్రుని సృజించుటయు, అతఁడు దక్షాధ్వరధ్వంసమును గావించుటయు మొదలుగాగల విషయములతోఁ గూడుకొన్న పౌరాణికగాథలకు

మూలము పైఁజెప్పిన స్పర్థలే కారణము. ఇందువలననే వీరిని దస్యువులని ఋగ్వేదాది గ్రంథములలో వ్యవహరించిరి.

ఋం. అకర్మా దస్యు రభినో అమన్తు రన్య వ్రతో౽మానుషః, త్వం తస్యామిత్రహన్ వధ ర్దాసస్య దంభయ. (ఋ. ౫ం. ౧౦. ౨౨. ౮.)

'కర్మహీనా శత్రవః' (ఋ. ౫. ౬-౬౦-౬)

"ఉపక్షయిత్రీన్ కర్మణిరోధినః బలప్రభృతీ నసురాన్." (ఋ. ౫ం. ౬-౩౩-౨)

"అనుష్ఠా తౄణా ముపక్షయితారః శత్రవః"
(ఋ. ౫. ౧-౧౦౩-౩)

ఇందువలన మనము గ్రహింపవలసిన దేమన, యజ్ఞాది వైదికకర్మ లాచరించు తెగలవారికిని వైదికకర్మలకు విద్వేషులై శైవ శాక్తేయాదిమతము లవలంబించిన తెగల వారికిని నెడతెగని పోరాటములు స్పర్థలు గల వని తేటపడుచున్నది. లింగారాధనమతమె శైవులచే నవలంబింపఁబడి శైవమతమె లింగారాధన మతముగా నేర్పడుటయు, క్రమముగా యజ్ఞాదికర్మ లాచరించువారి ప్రభ కన్న శివ యోగుల ప్రభావము దేశమున విస్తరించుట చేతను, అప్పటి విశ్వాసములనుబట్టి సమస్త ప్రజలకు వారు దేవదేవులుగఁ గన్పట్టుచుండిరి. శైవమతపరిణామచరిత్రము (ముక్కాల) మనోజ్ఞముగ నుండును. అథర్వవేదమున 'వ్రాత్యో బ్రాహ్మణ క్షత్రియయో ర్వర్చసో మూలం' అనగా బ్రాహ్మణ క్షత్రియుల వర్చస్సునకు మూలము వ్రాత్యులని చెప్పి యుండుటచేత బ్రహ్మక్షత్రియులకు సృష్టికర్తలు శివదేవులే యని చెప్పవలయును. కాఁబట్టి శాక్యులను, లిచ్ఛవీలను వ్రాత్యక్షత్రియులని మన్వాదులు వచించుటకుఁ గారణము వీరు వ్రాత్యులవలన సృజింపఁబడిన క్షత్రియు లగుటచేతనే గాని మఱియొండువలన గాదని మనకిపుడు స్పష్టము కాఁగలదు. అంఙీలే (శివదేవులు) దేవదేవులు. అంఙీలే రాజులు. వైదికకర్మ లాచరించు దేవ జాతులవారికి ప్రభువు ఇంద్రుఁడే. ఇంద్రశబ్దమునకు రాజని యర్థము కలదు.

శ్రు. త్వామిన్ద్రాధిరాజః శ్రవస్యు స్త్వభూ రభిభూతి ర్జనానామ్, త్వం దైవీః విశ ఇమా విరాజ యుష్మత్ క్షత్ర మజరంతే అస్తు. (అ. వే. ౬ కాండము ౯౮ సూక్తము. ౫ అనువాకము ౨ మంత్రము ౨ వ సంపుటము. ౨౦౧ పత్రము.

ఇందు 'త్వమింద్రాధిరాజః' అనునప్పుడు ఇంద్రుఁడన రాజనియు రాజన క్షత్రియుం డనియు నర్థము చెప్పఁబడినది.

విద్యారణ్యభాష్యమునందు "ఇంద్రాధిదేవరాజ్ఞః స్తుతిః" అనియు "క్షత్రమ్ బలమ్ అస్తు భవతు" అనియు 'రాజతిః ఐశ్వర్యకర్మా' అనియు చెప్పఁబడియుండుటచేత ఇంద్ర రాజ క్షత్ర శబ్దములను బర్యాయపదములుగ గ్రహింపవచ్చును.

మఱియు ఋగ్వేదములో :—

"ఆరాజానామహ ఋతస్య గోపా సిన్ధుపతీ క్షత్రియా యాతమర్వాక్, ఇడాంనో మిత్రావరుణోత వృష్టి మవదివ ఇన్వతంజీరదానూ (ఋ. మ. ౮ సూ. ౧౧)

"విద్యారణ్య భాష్యమ్, హే రాజానా సర్వస్య స్వామినా, హే మహో మహత ఋతస్యోదకస్య యజ్ఞస్య గోపా గోప యితారౌ సుభామంత్రి కేపరాంగ్వా ఇతి పరాగవ ద్భావాత్, హే సిన్ధుం పతీనదా పాలయితారౌ హే క్షత్రియా బలవంతౌ యువాం అరా గస్మదభిముఖం ఆయాతమాగచ్ఛతు ఇతి సాయణాచార్యః"

అని యుండుటచేత క్షత్రియుఁడని బలవంతుఁడని యర్థమగుచున్నది. అదియునుం గాక:—

"శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధేచా ప్యపలాయనమ్, దాన మీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్." (భగ. ౧౮ అ. ౪౩ శ్లో.)

అనఁగా శౌర్యము, తేజస్సు, ధైర్యము, చాతుర్యము, యుద్ధమున సుస్థిరత, సామర్థ్యము అనునవి క్షత్రియునకు స్వభావజన్యములైన గుణములని భగవద్గీతలు బోధించుచున్నవి. కాఁబట్టి యీ వ్రాత్యులనుగూడ ఇంద్రులనుగఁ బరిగణించినకాలము గలదని చెప్పవచ్చును. ఇంద్రశబ్దము ఆంద్రశబ్దముగ 'జెంజావేష్ట' మను పారసీవేదమునందు వ్యవహరింపఁబడినది. వైదికులు ఇంద్రుని దేవుఁడన జెందులు ఆంద్రుని దయ్యమనిరి. ఆంద్రశబ్దమును ఇంద్రశబ్దమునకుఁ బర్యాయపదముగ వర్ణించుట చూడ నొకే యర్థమునందు వాడిరని తెలియఁగలదు. ఇందునుగూర్చి శ్రీమాన్ పి. టి. శ్రీనివాసయ్యంగారు (ఎమ్.ఏ. ఎల్.టి.) తమచే రచింపఁబడిన "Life in Ancient India in the age of the Mantras" అను గ్రంథములో

"His name, too, occurs but twice in the Avesta in the form of Andra, as that of a minor demon and that not in the earliar **Gathas** but in the latter **Vendidad** and even there, the passage where it occurs is omitted in two of the oldest manuscripts (Haug: Essays on the Paris p. 272). These facts clearly point to the conclusion that Indra was an Indian God who was not known on the Bactrian plateau and come to be known to the writers of the Vendidad as a foreign god to whom no great honour was due. The theory that the separation of the speakers of the Vedic and the Zend dialects was due to the acceptance by the former of Indra as the chief god, has no shred of evidence to support it. Possibly future research will discover the root from which the name Indra is derived and it will perhaps prove to be a Dravidian root." అని వ్రాసియున్నారు. అనఁగా, అతనిపేరు సహా "ఆంద్ర" అనురూపముతో ఒకపిన్న దయ్యముగా 'అవేస్థా'లో రెండుసారులు పేర్కొనఁబడినది. అదియును ప్రాచీనగాథలలో గాక కడపటి 'వెండిడాడ్'లో పేర్కొనఁబడినదిగాని యచటనైనను నాప్పే రాప్రాచీన లిఖితపత్రములలో రెండిట నదృశ్యమై యున్నది.

ఈ విషయములు, ఇంద్రుఁడు బాక్ట్రియా పీఠభూములలోఁ దెలియఁబడక, "వెండిడాడ్" వ్రాసినవారికి నెక్కువ గౌరవములేని విజాతీయదేవుఁడుగఁ మాత్రముఁ దెలిసికొనఁబడిన హిందూదేవుఁడయినట్లు సిద్ధాంతమగుచున్నదని స్పష్టముగా సూచించుచున్నవి. వైదికభాషావిదులు ఇంద్రుని ముఖ్యదేవునిగ నంగీకరించుటచేతనే జెండూభాషల మాట్లాడువారితో వేఱుపడవలసివచ్చినదను సిద్ధాంతమును బలపఱచుటకు రవంతయిన సాక్ష్యము గానరాదు. భావిపరిశోధనమునవలన ఇంద్రశబ్దముయొక్క వ్యుత్పత్తి అనఁగా నెందుండి యదిపుట్టినదో తెలిసికొనుట సాధ్యము కావ

చ్చును. బహుశః ద్రావిడశబ్దమునుండియె పుట్టి నటుల ఋజువయినఁ గావచ్చును."

వీరి యభిప్రాయము ప్రత్యేక వ్యాసమున విమర్శింపవలసిన దగుటచేత నేడు నిలిపి ప్రస్తుత విషయమునకుఁ గడంగుచున్నాను. ఇంత వఱకు చదువరులు తెలిసికొన్నది ఆంధ్రశబ్దము ప్రాచీన పారశీకుల వేదములో నుండుటచేత "ఆంధ్ర" శబ్దము భరతఖండమును దాటి ఇరాన్ దేశమున కేగఁ బ్రాకినదని. దీనిని జ్ఞప్తియం దుంచుకొనునది. శాక్యులు, లిచ్ఛవీలు వ్రాత్య క్షత్రియులని మన్వాదులు వచించుటకుఁ గారణము కూడఁ దెలిసినది. ఇప్పుడు బ్రాహ్మణ స్త్రీకిని శూద్రునకుఁ బుట్టినవాఁడును, కర్మ చండాలునకు వైదేహక స్త్రీకిని బుట్టిన వాఁడును, సగోత్రస్త్రీని వివాహము చేసి కొన్నవాఁడును చండాలురని చెప్పుటకును గారణము తేటతెల్లమయినదిగదా! ఒకప్పుడు సదాచారములుగఁ బరిగణింపఁ బడుచున్న ప్రాచీనాచారములను సంఘసంస్కరణ పరాయణులగు మన్వాదులు తమతమ ధర్మశాస్త్రములలో దూషింపుచుండిరని మనము సులభముగాఁ దెలిసికొనవచ్చును. కారణమేమి? వారికాలము నాఁటి కయ్యవి దూష్యములుగఁ బరిగణింపఁబడుటయె. లోకపరిణామ చరిత్రమునం దొకప్పుడు సదాచారములుగ నుండునవి మఱియొకప్పు డయ్యవి దురాచారములుగాఁ బరిగణింపఁబడి నిషేధింపఁ బడుట సామాన్యవిషయమె. ఒకప్పుడు స్త్రీలు సర్వతంత్రస్వతంత్రలై వివాహబంధములు సరిగా లేక భర్తలకుగాని బంధువులకుగాని లోఁబడిన వారు గాక స్వేచ్ఛావిహారిణులై వర్తించుచుండిరని పూర్వగ్రంథములు సాక్ష్యమిచ్చుచున్నవి. అయ్యవి యిప్పుడు మనకు దూష్యముగఁ గన్పట్టు ననుటకు సందియము లేదు. పూర్వకాలమునందు స్త్రీలు గృహములలో నుండక భర్తలయొక్కయుఁ బంధువుల యొక్కయు పోష్యములో నుండక స్వేచ్ఛా విహారిణులై కామభోగాసక్తలై యుండిరనియు, అట్లుండుట పాపముగాఁ దలంపఁబడుచుండలేదనియు, అట్టి విప్పటికి నుత్తరకురుభూములం దుండెననియు, తనతండ్రి యెదుటనే తనతల్లిని గొనిపోవు బ్రాహ్మణుని ఉద్దాలక ఋషిపుత్త్రుఁ డయిన శ్వేతకేతువు కన్నులారఁ గాంచి నాఁటినుండి యా దురాచారములు పోవునటులు శపించి శాసించెనని పాండుమహారాజు కుంతీదేవితో నీ క్రింది శ్లోకములలోఁ జెప్పెను:

'అథ త్విదం ప్రవక్ష్యామి ధర్మతత్త్వం నిబోధ మే
పురాణం ఋషిభిర్దృష్టం ధర్మవిద్భిర్మహాత్మభిః
అనావృతాః కిల పురా స్త్రియ ఆసన్ వరాననే!
కామచారవిహారిణ్యః స్వతంత్రాశ్చారుహాసిని!
తాసాంవ్యుచ్చరమాణానాం కౌమారాత్సుభగే! పతీన్
నధర్మోఽభూద్వరారోహే! సహిధర్మః పురాభవత్
తం చైవ ధర్మం పౌరాణం తిర్యగ్యోనిగతాః ప్రజాః
అద్యాప్యనువిధీయంతే కామక్రోధవివర్జితాః,
ప్రమాణదృష్టో ధర్మోఽయం పూజ్యతే చ మహర్షిభిః
ఉత్తరేషు చ రంభోరు! కురుష్వద్యాపిపూజ్యతే,
స్త్రీణామనుగ్రహకరః సహిధర్మః సనాతనః
అస్మింస్తు లోకే న చిరాన్మర్యాదేయం శుచిస్మితే,
స్థాపితా యేన యస్మాచ్చ తన్మే విస్తరతః శృణు
బభూవోద్దాలకో నామ మహర్షిరితి నః శ్రుతమ్
శ్వేతకేతురితి ఖ్యాతః పుత్రస్తస్యాభవన్మునిః,
మర్యాదేయం కృతా తేన ధర్మ్యా వై శ్వేతకేతునా

కోపాత్కమలపత్రాక్షి! యదర్థం తం నిబోధ మే
శ్వేతకేతోః కిల పురా సమక్షం మాతరం పితుః
జగ్రాహ బ్రాహ్మణః పాణౌ గచ్ఛావ ఇతి చాబ్రవీత్
ఋషిపుత్ర స్తతః కోపం చకారామర్షచోదితః
మాతరం తాం తథా దృష్ట్వా నీయమానాం బలాదివ
క్రుద్ధం తం తు పితా దృష్ట్వా శ్వేతకేతు మువాచ హ
మా తాత! కోపం కార్షీ స్త్వం ఏష ధర్మ స్సనాతనః
అనావృతా హి సర్వేషాం వర్ణానా మంగనా భువి
యథా గావః స్థితా స్తాత! స్వేస్వే వర్ణే తథా ప్రజాః
ఋషిపుత్రో ఽథతం ధర్మం శ్వేతకేతు ర్నచక్షమే
చకార చైవ మర్యాదా మిమాం స్త్రీపుంసయో రితి."

ప్రాచీన కాలమునందలి యిట్టి దురాచారముల మనస్సులం దుంచుకొని మన్వాదులు తెలిసి కొంతయుఁ దెలియక కొంతయు నూహలపై నూహల నల్లి యేమేమో వ్రాసిరి. ఏమైన సాంకర్యమున్నచోఁ బైనుదాహరించినవానిం [illegible] యీ సాంకర్యము సమస్తవర్ణములకుం బట్టును. అదియునుగాక యీ వర్ణసాంకర్య వృత్తాంతము వర్ణధర్మము లేర్పడుటకు ముందెన్నఁడో జరిగినదియై యుండవలయును. ఉత్తరకురుభూములు, ఉత్తరమద్రభూములలో సత్పరిపాలన ముండెననియు, ఉత్తరకురుభూములు దేవతాస్థానములుగ నుండి మనుష్యమాత్రులకు జయింప సాధ్యము గాక యుండె ననియు నైతరేయ బ్రాహ్మణములోని యీ క్రింది వాక్యములవలన బోధపడఁగలదు.

"యదా బ్రాహ్మణ ఉత్తరకురూన్ జయేయం అథ త్వం ఉహ ఏవ పృథివ్యై రాజా స్యా స్సేనాపతి రేవ తేహం స్యామితి స హోవాచ వసిష్ఠ స్సాత్యహవ్యో దేవక్షేత్రం వై తన్ నవై తన్ మర్త్యో జేతు మర్హ త్యద్రుక్షో మే ఏత ఇదం దదా ఇతి."

ఉత్తరకురుభూములు, ఉత్తరమద్రభూములు వైరాజ్యములుగ నుండెననియు, నయ్యవి హిమాలయమునకు దూరముగా నుత్తరభాగమున నుండెననియు నైతరేయ బ్రాహ్మణములోని యీ క్రిందిభాగములవలన దెలియుచున్నది.

"తస్మాత్ ఏతస్యాం ఉదీచ్యాం దిశి యేకే చ పరేణ హిమవంతమ్ జనపదాః ఉత్తరకురవః ఉత్తరమద్రా ఇతి వైరాజ్యాయ ఏవ తే ఒభిషిచ్యంతే."

ఎప్పుడో పైయుత్తరకురుభూములనుండి కురుపాంచాలురు వసులతోడను ఉశీనరులతోడను గంగాతీరమునకు వచ్చి రాజ్యమును స్థాపించి రాజులను బిరుదములను గాంచిరని యైతరేయ బ్రాహ్మణములోని:—

"యే కే చ కురుపాంచాలానాం రాజానః సవశోశీనరాణాం రాజ్యా యైవ తే ఒభిషిచ్యంతే, రాజేత్యేనాన్ అభిషిక్తాన్ ఆచక్షతా."

అను వాక్యములవలన బోధపడుచున్నది. ఇఁక మనము వీరికిని శాక్యులకు లిచ్ఛవీలకు నెట్టిసంబంధముగలదో వానింగూడఁ దెలిసికొనవలయును. సార్వచక్రవర్తియైన చంద్రగుప్తుని మగధసింహాసనముపైఁ గూర్చుండఁ బెట్టిన విష్ణుగుప్తుఁడను చాణక్యుఁడు వ్రాసిన యర్థశాస్త్రమునందు:—

"లిచ్ఛివికా వృజికా మల్లకా మద్రకా కుకుర కురు పాంచాలాదయో రాజశబ్దోపజీవినః."

అని చెప్పియున్నాఁడు. పై చెప్పఁబడిన కులములు తమ్ముఁ దాము పరిపాలించుకొను చిన్నసంఘములుగా నుండి రాజశబ్ద బిరుదముతో నొప్పుచున్నవని తాత్పర్యము. అనఁగా నీ సంఘములోఁ జేరిన ప్రతిసభ్యునకు రాజను బిరుదము కలదనుట. కనుకనే వీరు క్షత్రియులుగాఁ బరిగణింపఁబడుచుండిరి. ఈ సంఘముల

వారు భిన్నకాలములందు భిన్నమతము లవలంబించిరి. వీరిలో వీరికి స్పర్థలు మతభేదములచేత పెఱిగినవి. కొందఱు వైదికమతమును, కొందఱు శైవశాక్తేయాదిమతములను, మఱి కొందఱు జైనబౌద్ధమతములను, ఈమతములవారే యిటీవలకాలమున వైష్ణవమతములను, వైదికమతములనవలంబించిరి. యీయామతముల సధమావస్థనుండి యుత్తమావస్థకుఁ దెచ్చి దేశముయొక్కయు, సంఘములయొక్కయుఁ బురోభివృద్ధికిని, నాగరికతాభివృద్ధికిని, రసజ్ఞతాభివృద్ధికిని నెంతో తోడ్పడిరి. సంఘములలో పరస్పరస్పర్థలవలన తత్త్వజిజ్ఞాస బలపడి శాఖోపశాఖలతో విస్తరించినది. మనము వీని తత్త్వమునంతయు సమానబుద్ధిగలిగి గ్రహించినఁగాని వారికివారికి నుండు భేదములసంప్రదాయ చరిత్రములు బోధపడవు. వానిం దెలిసికొన్నఁగాని మనలో మన వైకమత్యము కలుగఁజాలదు.

కాకమ్మ

మునిమాణిక్యం నరసింహారావు గారు, బి. ఏ., (సాహితీసమితిసభ్యుడు)

వరలక్ష్మి మాటలు వరహాల మూట
కన్నతల్లి చూపు కనకాల మెఱుపు
బుల్లెమ్మ నిలువెల్ల బంగారు కొండ
బువ్వనూ తినవమ్మ బొజ్జ నింపాను!
మామయ్య తెస్తాడు మల్లె మొగ్గల్లు
అత్తయ్య తెస్తుంది ముత్యాల పేరు
బాబాయి తెస్తాడు బంతి పువ్వుల్లు
పట్టుకువచ్చా జళ్లో పెట్టుకో వచ్చు.
కాకమ్మ, కాకమ్మ, గంతేసి చెప్పు!
వరలక్ష్మి మామయ్య వస్తాడ రాడ
తెల్లటి పరికిణి తెస్తాడ తేడ?

* * * *

మావూరు నుంచిమా మామయ్య వస్తె
తెల్లటి పరికిణ నే కట్టుకొంటా.
అక్కయ్యతో గూడ నేనాడుకొంటా,
కాకమ్మ కాళ్లకు గజ్జె గట్టిస్తా.
గజ్జ ఘల్లుమనగ గంతేసి చెప్పు,
కాకమ్మ నీబిడ్డ కుగ్గు పోయిస్తా!
కాలెత్తి ఘల్లున గంతొక్క టెయ్యి!
వరహాల గంతునీ వొక్కటీ వేస్తే
ఘల్లున నీవొక్క గంతూను వేస్తే
వరలక్ష్మి మోమున వెన్నెలా గాయు
మెల్లగా నవ్వితే ముత్యాలు గారు
కిలకిల నవ్వితే కెంపులు జారు
పకపక నవ్వితే పగడాల తీరు.

* * * *

తోలకే కాకిని తోడుగా నేను
గంతూకు వంతుగా గంతు వేస్తాను;
కాళ్లను గజ్జెలు ఘల్లు మంటాయి
అమ్మకు వళ్లంతా ఝల్లు మంటుంది.

సుశీలా రూపసులు

పారనంది జగన్నాధస్వామి గారు, ఎం. ఏ. ఎల్. టి.

మదనుడు — రూపసి (సుశీల ఒదిన; అన్నభార్య; విధవ) — చిన్నపిల్ల (సుశీల చెల్లెలు) — శిథిలమగుచున్న ఒక ద్వీపస్తంభం; దాని గోపురము.
సుశీల — తాతమ్మ (సుశీల తల్లితల్లి)

[గదిలో ఒకమూల తాతమ్మ ఒక ఎత్తైన కుర్చీలో నిద్రపోవుచున్నది. సుశీల మదనుల ప్రవేశము]

అంకము ౧

మదనుడు:— రూపసి వ్రాసిన ఉత్తరము చదివి వినిపిస్తాను. విను. "నన్ను కలియాలని బయలుదేరి రావద్దు. నీ వేగదిలో సాయంకాలము వేళ మామూలుగా ఉంటా[వో] అక్కడనే ఉండు:— అలాగైతే నేను రావడం చుట్టం వచ్చినట్లుండదు. నీవద్దకు రావడానికి ఎక్కిన పడవను దిగీ దిగడములో ఈ ఉత్తరము వ్రాస్తున్నాను. ఇక్కడ అంతా నెమ్మదిగాను చూపుకింపుగాను ఉన్నది; కాని [క]ళ్లు మాత్రము వర్షపు నీటితో నిండియున్నవి. [ప]లోగిట్లో నామరదలు సుశీల నాకొరకు [ప]క్కని బస యేర్పాటుచేసిందో, ఆ యింటి ఉద్యానవనములో ఒక కొనను ఉన్న ఒంటి స్తంభ గోపురములు. నాకు అగుపడేసరికి సూర్యుడు బహుశః అస్తమిస్తాడు."

సుశీల:— (చప్పట్లు కొట్టుతూ) ఆ! [అ]గో సూర్యుడు అస్తమిస్తున్నాడే! ...... చూడు, చూడు...... అందుచేత ఆమె చాలాదగ్గిరికి వచ్చి యుండవలెను...... నేను [చూ]తునా......

మదనుడు:— [ఆగమని చేతితో సంజ్ఞ చేసి, ఉత్తరమును కడతేరా చదవసాగెను] "మదనా, నిన్నొకమారే చూచాను. అదెప్పుడో జ్ఞాపకమున్నదా! నా వివాహము గడబిడలలో— నా వివాహమా! చాలు...... ఎవరూ పిలవకపోయినా వచ్చి, అందరూ కోరే సౌఖ్యమును తొలగింపజేసే అతిథిని ఎవరూ ఆ వివాహసమయములో చూడము. ఆ ఒక్కమారే నిన్ను చూచాను. చూచి మూడేండ్లైనది. అయినప్పటికీ చిన్నప్పటి నుండీ ఒక్క ఉయ్యాలలో నిద్రపోతూ కలిసిమెలిసి ఉండేవారు ఎంత చనువుతో ఒకరి దగ్గిరికి ఒకరు పోగలరో, అంత చనువుగా నీ వద్దకు నేను వస్తున్నాను...

సుశీల:—(ప్రక్కకు తిరిగిచూచి) ఆహా! తాతమ్మ ఇంకా నిద్రపోతూ ఉన్నదే!...... రూపసిరాగానే తాతమ్మను లేపుదామా?...

మదనుడు:—లేపమనే ఆమె చెప్పింది...

సుశీల:— (తాతమ్మవైపు చూస్తూ) తెల్లనిజుత్తులోనుండి కళ్లు కనబడవు......ఈ రాత్రి కులాసాగా ఉన్నట్లు కనబడదు...... ఒక్కమారు రాణెను ముద్దాడవలెనని ఉన్నది.

మదనుడు:— జాగ్రత్త. ఇంత వేగిరముగా లేపకు. [తిరిగి చదవసాగెను.] "నీదగ్గరికి వస్తున్నాను; నీవు నన్ను సహృద్భావముతోనే పలకరిస్తావని నాకు తెలుసును...కొంచెమే మనము మాట్లాడేము. కొంచమైనా, ఇతరులు మాట్లాడే మాటల వంటివి కావు మనమాటలు"......

సుశీల:— అంతతొందరగా చదవవద్దు.

మదనుడు:— "అంతేకాదు. సుశీలను కౌగలించుకోవలెనని ఉన్నది.......నిన్నామె ప్రేమించడముచేతను, నీవామెను ప్రేమించడముచేతను నేను ఒకటి ఊహిస్తున్నాను. ఆమె మంచి మనిషి, సుందరి కావలసి ఉంటుంది. నీకంటె ఎక్కువగా ఆమెను నేను ప్రేమిస్తానని అనుకొంటున్నాను: ఎందుచేతనంటే, ఎక్కువ ప్రేమను చూపుట నాకు తెలుసును. నాకు సౌఖ్యము లేకపోయిందిగదా... నాకు కష్టము వచ్చినందుకు ఇప్పుడు సంతోషిస్తున్నాను; దుఃఖమువల్ల నాకు ప్రాప్తించిన సర్వమును నీకు పంచిపెట్టగలను. నాకు ప్రాప్తించినది మన ముగ్గిరికి సరిపడవచ్చునని నే నప్పుడప్పుడు తలస్తూవుంటాను. దురదృష్టము మనలను బాధించడానికి ఏమీ హక్కు లేదనిన్నీ, ఇకముందు మనజీవితమంతా క్రొత్తగా ఉండవచ్చుననిన్నీ, నేను తలస్తున్నాను. ఆనందము కొరకు మనము ప్రయత్నింతాము. మనలను, మన పరిసరములను సౌందర్యముతో నింపి, దుఃఖమునకు ఎట్టి అవకాశమూ లేకుండా ఉండేటట్లు చేదాము. అప్పటికీ అది బలాత్కారముగా దారిచేసికొని కౌగలిగితే, మనలను చేరే లోపల అదికూడా సౌందర్యముతో నిండేటట్లు పరిణమించును."

[తలుపు తెరుచుకొని చిన్నపిల్ల ప్రవేశించును]

చిన్నపిల్ల:— అక్కయ్యా, దొరికిందే తాళంచెవి, దొరికిందే.

మదనుడు:— ఏమిచెవి?

సుశీల:— గోపురద్వారం తాళంచెవి.

మదనుడు:—పోయిందనుకొన్నామే...

సుశీల:—మరొకటి చేయించాను.

మదనుడు:— అదికూడా పోతే ఎంత బాగుంటుంది!

సుశీల:—[తాళంచెవి ఇటు అటు త్రిప్పి చూచి] ఎంత పెద్దచెవి.....పోయిన దాని వలె లేదే......

చిన్నపిల్ల:— చిన్నక్కా! తాళానికి ఈచెవి సరిపడుతుందోలేదో అని వాళ్లు పరీక్ష చేసి చూచినపుడు నేనక్కడ ఉన్నాను. తాళం వేసి తీసి మూడుమార్లు చూచారు. త్రుప్పుపట్టిపోయిన ఆచెవికంటె ఇదేబాగుంది. ......కడసారి మాత్రము తలుపు వేయడము కష్టమైనది; పెద్దగాలివేసి, తలుపు పడ్డా కాదు......ఈరాత్రి గాలి హెచ్చుగా ఉంది. గోపురముచుట్టూ ఎగురుతూ ఉన్న సముద్రపు కాకులధ్వని వినబడలేదు.....అవి ఇంకా నిద్రపోలేదు.

సుశీల:—నాకొరకవి ఎదురు చూస్తున్నవి; నన్ను చూచి చాలా రోజులైంది... రేపు వెళ్తాను.

చిన్నపిల్ల:—నన్ను తీసికొని వెళ్లవు

సుశీల:—నీ విప్పుడు వెంటనే పరుంటే అలాగే తీసికొని వెళ్తాను. నీకొరకు దాచి కని పెట్టుకొని ఉన్నది... [చిన్నపిల్ల వెళ్లినది.] ఆమె చక్కనిదేనా?...

మదనుడు:—ఎవరు?

సుశీల:—రూపసి.

మదనుడు:—ఆ. రూపసే.

సుశీల:—ఎవరివలె ఉంటుంది?

మదనుడు:— ఎవరివలె ఉండదు... ఆమెసౌందర్యము వేరు. అంతే నేను చెప్ప గలిగేది... వింతగాను, దివ్యముగాను ఉం టుంది. ఎప్పుడూ ఒక్కలాగే ఉండదు; వేరు వేరు రీతులు ఉంటూ ఉంటుందని చెప్పవచ్చు నేమో... ఆ సౌందర్యమును అనుభవిస్తే ఆనం దమునకు ఎట్టి ఆటంకమూ ఉండదని చెప్ప [illegible]లను...

సుశీల:—నేను చక్కనిదానను కానని [illegible]కు తెలుసును.

మదనుడు:— ఆమె ఇక్కడకు వచ్చిన [illegible]రువాత నీ వాలాగున భావించవు. ఆమె [illegible]దుట నమ్మదగనిది, ఉపయోగం లేనిది ఎవరూ చెప్పలేరు. సత్యం కానిదేదీ ఆమె ఉన్నచోట ఉండలేదు.

సుశీల:— సత్యంకానిదేదీ ఆమె ఉన్న చోట ఉండలేదు...

మదనుడు:— సుశీలా?

సుశీల:— మదనా?

మదనుడు:—మనము కలిసిఉండి నాల్గు [illegible]వత్సరము లైనదికదూ.

సుశీల:— ఈ వేసవి ఆఖరికి నాల్గో సంవత్సరము పూర్తి అగుతుంది.

మదనుడు:— ఈ నాల్గుసంవత్సరములు నాతో కలిసి ఎల్లప్పుడూ సొగసుగాను, మనో హరముగాను, అనురాగముతోను ఉంటూ ఉంటివి. నీ పెదవులను ప్రకాశింప చేయు చుండే నీ ముద్దునవ్వు నీ ఆత్మను నింపి యున్న ఆనందమును వ్యక్తపరుస్తూ ఉండెను... ఈ నాల్గేండ్లలో ఎప్పుడైనా నీకంట నీరు ఒల్కినదేమో చెప్పుమా! ఎప్పుడైనా ఒక వేళ రెండుబొట్లు జారిపడ్డా, అందుకు కార ణము నీ పెంపుడు చిలుక పారిపోయిందనో, లేక తాతమ్మ కొంచము కోపముపడినదనో, లేకపోతే నీవు పెంచుతూవున్న సన్నజాజులు వాడిపోయినవనో అనికదా. అందుచేత ఆ పిట్ట గూటికిరాగానే, నీ తాతమ్మ ముద్దిడ గానే, నీవు నవ్వుతూ, పాడుతూ గదిలోనికి పరిగెత్తివచ్చి, బడినుండి ఇంటికివచ్చు చిన్న పిల్లవలె ముద్దాడుతూ నా ఒడిలో ఆడుచుండే దానవు. ఎందుకు ఇదంతా, మనము సుఖ దాంపత్యము గడపుచుంటిమని చెప్పవచ్చును. అలాగైనప్పటికి మనము ఉండవలసినంత సన్నిహితులుగా ఉంటిమా అనేశంక అప్పు డప్పుడు నా మనస్సున పొడముచుండెను. నిన్ను అనుసరింప నాకు ఓర్మి లేకుండెనో లేక నీవు అతివేగముతో ముందుకు పరుగెత్తి పోవుచుంటివో నాకు తెలియదు. ఇప్పుడు మాట్లాడుతూ ఉన్నట్లు ఎప్పుడైనా నీకు నా మనస్సులో ఉన్నదంతా చెప్పవలెనని ఉద్దేశించి మాట్లాడడము ప్రారంభించగానే,

నాకు అవగాహనకాని యేవో కారణముల చేత కాబోలు మరొకలోకమునుండి మాట్లాడునట్లు ప్రత్యుత్తర మిచ్చుచుంటివి...... ఈ సాయంకాల మెందుకు ఇంతస్ఫుటముగా ఈ భావము నాకు ఉదయించవలెనో నాకు తెలియదు.

రూపసిమాట నాకు బాగా జ్ఞప్తిని ఉండుటచేతనా? ఆమె వ్రాసిన ఉత్తరమువల్ల ఆమె వచ్చినదన్న వార్తవల్ల మన ఆత్మప్రవాహమునకుండే అడ్డు కొట్టుకొనిపోయినదా? మనము పరస్పరమూ చూపగల్గే ప్రేమనంతా చూపినామా అని తోస్తున్నది. ఆమె ఇక్కడికి వచ్చినతరువాత అధికముగా మనము ఒకరిపై ఒకరు ప్రేమ జూపగలము. మన ప్రేమలో మార్పు, ఒకవిధమైన గాంభీర్యము, రావచ్చును.— ఆ సంగతి నీకుకూడా తెలుస్తుందికదా...

సుశీల:— అలాగైతే నీవు ఆమెపై అనురాగము కల్గిఉండు. నేను వెళ్లిపోతాను...

మదనుడు:— సుశీల!

సుశీల:— నాకేమీ అర్థముకాలేదు.

మదనుడు :— నీ క ర్థ ము కా కే మి సుశీలా? తెలియలేదని నీవు అన్నా నీకు తెలుస్తుందని నాకు తోచబట్టే, నీతో ఈ సంగతులగురించి మాట్లాడుతున్నాను. నీ హృదయముయొక్క లోతును ఎప్పుడూ అందనీయవు నవేకదా, దానిని కప్పిపెట్టిఉంచుట నీకు చాలాసరదా... అదే, ఎందుకు ఏడుసున్నావు? సుశీలా, నిన్నేమీ అనలేదే...

సుశీల:— నేను ఏడ్వలేదు. ఎందు కేడ్వవలెను?

మదనుడు: — చూడు, నీపెదవు లెట్లు వణుకుచున్నవో, చూడు......

సుశీల:— నా ఆలోచనలు నన్నువిడిచి చాలా దూరమున ఉన్నవి... ఆమెకు సౌఖ్యము లేదన్నమాట నిజమేనా?

మదనుడు:— అవును నీ అన్నవల్ల ఆమెకు సౌఖ్యము లేకుండెను.

సుశీల:— బహుశః, ఆమె అందుకు తగియుండలేదు కాబోలు...

మదనుడు:— అబల, దుఃఖముపాలు అగుటకు తగియుంటుందని నేను అనుకోను.

సుశీల:—నా అన్న ఏమిటి చేసేవాడు?

మదనుడు:— నీతో చెప్పవద్దని ఆమె నన్ను బ్రతిమాలుకొన్నది.

సుశీల:— మీ రిద్దరూ ఉత్తర ప్రత్యుత్తరములను వ్రాసుకొంటూ ఉంటారా?

మదనుడు:— అప్పుడప్పుడు.

సుశీల:— నీ వెప్పుడూ చెప్పలేదే.

మదనుడు:— నీ కెన్నోమార్లు చె ప్పేను. కాని నీకు వినాలని లేకుండెను.

సుశీల:— నాకు జ్ఞాపకమే లేదు.

మదనుడు:— నాకుమాత్రము బాగా జ్ఞప్తిలో ఉన్నది.

సుశీల:— ఆఖరిమారు ఆమెను ఎక్క చూశావు?

మదనుడు:— ఒక్కమారే చూచాన చెప్పేనుకానూ. నీ అన్నయ్యఇంటి ఉద్యా

ములో చూచాను. మాచుట్టూ విస్తరించి ఉన్న పెద్ద పెద్ద వృక్షములతోను...

సుశీల:— సాయంకాలమప్పుడా?

మదనుడు:— ఆ!

సుశీల:— ఆమె యేమి చెప్పింది?

మదనుడు:— మేము మాట్లాడినవి చాలా తక్కువ. కాని మా ఇద్దరి జీవితములకు ఒకే ఆదర్శము ఉన్నట్లు మేము పోల్చికోగలిగేము.

సుశీల:—ముద్దాడుకొన్నారా?

మదనుడు:— ఎప్పుడు?

సుశీల:— ఆసాయంకాలము.

మదనుడు:— అవును. నేను వెళ్లిపో[...]న్నప్పుడు.

సుశీల:— ఆ! అలాగా!

మదనుడు:— సుశీలా! ఆమె కొద్ది రోజులే మనతో కలిసి ఉంటుందని అనుకొంటాను.

సుశీల: — అలాగుకాదు. అలాగుకాదు; ఆమె ఇక్కడ ఉండాలనే నాకోరిక...... [బయట చప్పుడు] అదిగో, అంగణములో లాంతరు వెలుతురు.

[నిశ్శబ్దము. వీధిద్వారం తలుపు తెరిచారు. రూపసి ప్రవేశించును. ఒక్క మాటైనా ఆడకుండా దగ్గిరగా వచ్చి, సుశీలను తేరిపార చూస్తూ, నిలుచుండెను.]

మదనుడు:—ఏమీ! ముద్దాడుకోరూ?

రూపసి:— తప్పకుండా. [సుశీల అధరములను నొక్కి ముద్దుపెట్టుకొని, మదనుని సమీపించి, అతనినికూడా అలాగే ముద్దాడును.] మరి, నీవో........

సుశీల:— నేను తాతమ్మను లేపాలి.

రూపసి:— (తాతమ్మను చూస్తూ) ఏమి గాఢముగా నిద్రబోతున్నది!

మదనుడు:— గంటలకొద్ది ప్రతిరోజూ ఈలాగే నిద్రబోతుంది...... ఆమెచేతులకు వాతము తగిలింది......దగ్గిరగా వెళ్లుదూ; ఈరాత్రి చూడాలని అన్నది.

రూపసి:— [తాతమ్మ చెయ్యిమీద చెయ్యివేసి, మెల్లగా వంగి] తాతమ్మా!

తాతమ్మ:—(తెలివితెచ్చుకొని) సుశీల! (కళ్లు తెరిచి చూచి) ఆ, నీవెవరు?

రూపసి:— రూపసిని......

తాతమ్మ:—అబ్బా, తులుక్కుపడ్డాను.

రూపసి:— ముద్దివ్వవూ, తాతమ్మా.

తాతమ్మ:— నీకు తాతమ్మనా నేను? బాగా కనబడలేదు నీవెవరో...నీవెనక ఎవరు వారు?

సుశీల:— (ముందుకు వచ్చి) నేను, తాతమ్మా:

తాతమ్మ:— ఆ! నీవా, సుశీలవా... నీవు అగుపడ్డావుకావు......దీపము కొంచము దగ్గిరగా తెమ్మిమ్మా పిల్లా......

[సుశీల దీపము తెచ్చింది. వెలుతురు రూపసిపై పడగానే, రూపసిని చూచి]...... ఓహో, నీవు రూపసివే!......

రూపసి:— ముద్దివ్వవూ, తాతమ్మా!

తాతమ్మ:— అబ్బా వద్దు. ఈరాత్రి నన్ను ముద్దు పెట్టుకొనవద్దు. మామూలు

కంటె బాధ ఎక్కువగా ఉంది. ఆయాసము ఎక్కువ కాకుండ నన్ను ముద్దు పెట్టుకొన గలిగేది ఒక్క సుశీలే.

రూపసి:— నా కది నేర్చుకోవాలని ఉన్నది. ఆయాసము ఎక్కువ కాకుండా ఉండేటట్లు ముట్టుకోవడము ఏలాగో నాకు నేర్చుకోవాలని ఉంది......

తాతమ్మ:— సుశీలా, తిరిగి నిద్ర రాక ముందే ఒక్క ముద్దుపెట్టుకొని దీపము దూరంగా తీసుకోపో. ఒక చిత్రమైన కలలో తెలివి వచ్చింది.

సుశీల:—(దీపము తీసుకోపోతూ) తప్పు పట్టుకోకుమీ. ఆమెకు ఆయాసము అధికముగా ఉంటుంది.

రూపసి:— తప్పేకేముంది ఇప్పుడు, సుశీల? ఏదో జారిపోయింది......ఏమిటిది నేల మీద పడ్డది? (తీసిచూచి) ఏమిచిత్రంగా ఉంది ఈతాళంచెవి!

సుశీల:— నాగోపురద్వారం తాళం చెవి ఇది. దానిలో తాళం తీసిచూస్తే ఏమి కనబడుతుందో నీకు తెలియదు.

రూపసి:— ఎంత చిత్రంగా ఉంది. ఎంత బరువుగా ఉంది..... నేనొక బంగారం తాళం చెవిని తెచ్చాను. నీవు చూడుగాని...... చెవి కంటె చిత్రమైన వస్తువు మరేదిన్నీ లేదు సుమా; అది తెరిచిచూపేదేమిటో తెలియనంతవరకు, దానంతచిత్రమైంది మరొకటి లేదు.

సుశీల:— రేపు తెలుస్తుంది నీకు...... నీవు వస్తున్నప్పుడు నీకు అగుపడే ఉంటుంది; నీ ఇంటి ఉద్యానవము చివరికి పాడవుతూ పాడవుతూ ఉన్న గోపురము నీకు కనబడ్డదా?

రూపసి:— ఆ, చూచాను. ఆకాశమునకు తగులుతున్నదా అన్నట్లు అగుపడ్డది. శిథిలమైపోతున్నదే. దాని గోడల పగుళ్లలోనుండి నక్షత్రములు కనబడినవి.

సుశీల:— అదే. ఆ. అదే నాగోపురము... పూర్వమొకప్పుడు పడవలకు దారి జూపే దీపస్తంభం అది. దానిమీదికి ఇప్పుడు ఎవరు వెళ్లరు. చాలాసేపు చుట్టూతిరుగుతూ మెట్లు దారిగుండా పోవలెను. దాని ద్వారం తలుపుతీసే తాళంచెవి నాకు దొరికింది. కాని ఆ వెంటనే పోయింది... మరొకటి చేయించాను; నే నొక్కర్తినే అక్కడికి వెళ్లుతూ ఉంటాను. అప్పుడప్పుడు చిన్నపిల్లను కొని వెళ్తాను. మదనును ఒక్కమారే వెళ్లేడు. తలతిరిగిందట. అబ్బా చాలాఎత్తు నీవు చూడుగాని. ఎదుట సముద్రము. దాని గోడలచుట్టూ నురగపడుతూనే ఉంటుంది. సముద్రపు పక్షులన్నీ గోడల సందులలో గూళ్లుకట్టుకొని ఉంటవి నన్ను పోల్చి, అవన్నీ అరుస్తవి. వేలకొలది గువ్వపిట్టలు ఉన్నవి. వాటిని పారదోలాలని చాలా ప్రయత్నములు చేశారు. గానిఅవి పోవు...ఆయాసముగా ఉందాఏమిటి?

రూపసి:—కొంచము ఆయాసముగానే ఉంది సుశీలా. చాలాదూర ప్రయాణం చేశాను గదా...

సుశీల:— అవును అవును... రేపక్కడికి వెళ్దాము; అంతేకాకుండా ఈ రాత్రి విశేషముగా గాలి వీస్తున్నది. [నిశ్శబ్దము]

మదనుడు:—ఏమి టీ చిత్రం? రూపసీ! నీతో చెప్పవలసిన దెంతో ఉంది... ఆరంభించగానే మొదటి కొన్ని నిమిషములవరకూ అంతా మౌనమే (నిశ్శబ్దమే). ఎందుకోసమో మనము కనిపెట్టుకొని ఉన్నామా అన్నట్లు నాకు తోస్తూఉంటుంది.

రూపసి:— ఆ నిశ్శబ్దమే * మాట్లాడాలని మనము కనిపెట్టుకొని ఉన్నాము.........


మదనుడు:—నీ కేమిటి చెప్పతున్నది ఆ నిశ్శబ్దము?

రూపసి:— అదిచెప్పుతూ ఉన్నదంతా మళ్లా నేను చెప్పగల్గితే అది వాస్తవమైన నిశ్శబ్దమేకాదు ... కొన్నిమాటలనే, చక్కగా అర్థముకానిమాటలనే - ఎవరైనా సరే అనుకొనే మాటలనే- మనము మాట్లాడికొన్నాము. అయినప్పటికీ మనకు ఒకవిధమైన మనశ్శాంతి కలిగిందికాదా! ఆమాటలకు మించిన అర్థము మనకు స్ఫురించినట్లు మనకు తెలిసింది కాదా! బాగా పరిచయము లేనివారు కలుసుకొన్నప్పుడు అనుకొనే ముభావన మాటలే మనమూ అనుకొన్నాము; కాని మన ముగ్గురి హృదయములలోను ఉప్పొంగిన భావములన్నింటినీ ఎవడు వ్యక్తపరిచి చెప్పగలడు? అట్టి మాటలలోని ఏ ఒక్కమాట ద్వారానైనా ముందు రానున్నదంతా నిశ్చితము కాలేదని ఎవరైనా చెప్పగలరా?...... ఈ నిశ్శబ్దము నాకొక సంగతిని విశదపరిచినది. సుశీలను నా చెల్లెలిగా చూసుకొంటూ ఆమెపై ప్రేమ కలిగి పెట్టిపెట్టగానే నా ఆత్మద్వారా నాకు అలాగు ఒకధ్వని వినబడ్డది. అంతేందుకు —ఆధ్వని ఒక్కటే నాకు స్పష్టముగా వినబడ్డది...... [సుశీలను దగ్గరగా తీసుకొని] సుశీలా, ఎందుచేతనే ఎవరుపడితేవారు నిన్నింత అనురాగముతో ప్రేమిస్తారు? నిన్ను ముద్దుపెట్టుకొంటే నీకంటను ఎందుకు ఈ బాష్పబిందువులు వాటి అంతట అవే ఒలుకుచుండును? [పెదవులను నొక్కుతూ చాలా సేపు సుశీలను ముద్దు పెట్టుకొని] మదనా, నిన్నుకూడా. [మదనునికూడా అలాగే ముద్దాడి] ఈ ముద్దుకొరకే కాబోలు మనమందరము కనిపెట్టుకొని ఉన్నాము. ఈరాత్రి మనము పాటించే మౌనమునకు ఈ ముద్దే తగిన ముద్ర.

(నిష్క్రమించును.)

(నిశ్శబ్దము అంటే ఏమిటి అని చర్చచేయవచ్చును. రూపసియొక్క మాటలను జాగ్రత్తగా పరీక్షించినచో నిశ్శబ్దము సాధారణార్థములో ఉపయోగించలేదని తేలుతుంది. కొంతవరకు మౌనమునకు పర్యాయముగా ఈ మాటను ఉపయోగించినట్లు చెప్పవచ్చును. ఇంగ్లీషులోని silence కు తగిన మాటగా దానిని నేను వాడినాను. కవి ఆ ఇంగ్లీషు పదమువలన ఏమిటి సూచింపదలచెనో నేను సరిగా చెప్పలేను. మాట్లాడుతూ ఉన్న ఇద్దరికన్నీ బాహ్యమైన పరోక్షచేతనపదార్థముగా దీనిని భావించి, అస్వరగతమైయున్న దానిలో వీరున్నట్లున్నూ, దాని కదలికలచేత వీరి ఆత్మలలోకూడా కదలిక పుట్టుచున్నట్లున్నూ, కవి భావనచేసినాడా అని నాకు తోచుచున్నది. అట్టి గూఢార్థము ఇక్కడ ఉన్నదని నేను ఆలోచించి, నిశ్శబ్దమని తర్జుమాచేసినాను. రూపసి మదనుల మనస్సులలో ఉన్న భావములను వ్యక్తపరచలేకుండ ఉన్న అవస్థను నిశ్శబ్దమని పేరుపెట్టలేదని నా వ్యాఖ్యానము.)

* అంకముయొక్క అంతమున ఉన్న వ్యాఖ్యానమును చూడవలెను.



అవస్థాభేదము

బసవరాజు అప్పారావు గారు, బి. యే.,

లేమావిగుళ్ల
మెక్కే పికమా!
లేక లేండి నీ
కేలనే?
పూవుల జాడల
బోయే హరిణీ!
ముళ్లడొంక బో
నేటికే?

సురనదిజలముల
తాగే హంసీ!
మురికిగుంట జొర
నేలనే?
ఇంగిత మెరిగిన
మనసా! నీ కీ
దొంగిలియోచన
యేటికే?

దోణిబిల్లాట

మాలే రాఘవరావు గారు

ఒక్క మధుమాసయామినిని జిక్కలేని
నిండుచెల్వంబు జగమెల్లఁ బిండియారఁ
బోసినట్లుల దిశల విభాసిలంగ,
మందగామిత్వమై పవనుండు మందిరాంగ
ణములనుండు జనంబుల నవయఁజేయఁ,
దాపసంతప్తదేహనై, తోఁపుచీర
పల్లెవాటొకవింత చెల్వం బొసంగ,
సురటిఁ జేఁబూని ననుడాయ, నిరుపు రమ్మ
నింటిచేరువ నున్నట్టి పంటకాల్వ
సైకతస్థలిఁ జేరి విశ్రాంతిఁ గొనుచు;
నాటలాడంగ మదివేడ్క యపుడుపొడమ
నెదురుగదియంగఁ గూర్చుండి, ముదముమీర
దోణిబిల్లాట నాడంగ దొడరి, యందుఁ [అ
గోరి నేనోడిపోవంగఁ, గేరడంబుఁ
జేయుచు నిసుము నాదుకోసింటఁ బోసి,
కంచుకవిముక్తమైయొప్పు గబ్బిగుబ్బ
కవను పీవునమోవంగఁ గరము లెత్తి
కన్నులనుమూసి, మెల్లనగదుముకొనుచుఁ,
గొంచుకొనిపోయిపోయి యాపంచ నెటనొ
పారఁబోయింప, సందున్న పూరిపుడకఁ
బోవిడక జాగరూకతఁ బొదలి నేను
గుప్తముగ వ్రేళ్లసందున గుదురుపరుప,—
హా స్వగతమైనయద్దాని నరయు కంత
నాటనాడిన నెలవున కతిరయమున
దిరుగఁదొడ్తెచ్చి గిరగిరఁ ద్రిప్పి విడచి,
"దోణిబిల్లను గొనితెత్తువేని నిన్ను
మెత్తు" నని నీవు వల్క, "పనిత్తువబల!
కాలుఁగదపకయే నీదుకాంక్షితంబుఁ [దు
జూపుదును జూడుమిదె" యంచుఁ జూపనపు
మందహాసంబుతో "నీదుమాయలెల్ల
నెఱ్ఱెఁగియును మోసపోయితి, నీవు బళిర!
యింద్రజాలికుఁడ"వటంచు నెనను జేర్చి
ముద్దునొసఁగితి వయ్యది ముగుద! నేను
మఱువనేర్తునె యేజన్మములకేని?—

మాణిక్యము

(ఒక చిన్న కథ)

రాయసము వేంకటశివుఁడు గారు, యం. ఏ. యల్. టి.

లోకులు నన్నుగుఱించి విపరీతముగఁ జెప్పుకొనిన నేమి? వారు పరిహసించినను పొగడ్తలు సలిపినను నాకొక్కటియే. నన్ను గుఱించిన సంగతులన్నియు వారికిఁ దెలియవు. కావున వా.రీవిధముగ నావిషయమై యపోహములు పడుచున్నారు.

వసంతకాలమున లేఁతమామిడిపిందెల సువాసనలు నా కనుకొలుకుల నేల దుఃఖబాష్పములతో నింపవలయును? "ఇస్సీ, మనోహర మెంతటి పిఱికివాఁడు! అతనికి మల్లెమొగ్గలనిన నెంతో భయము!" అని బాలకులు సహితము నన్ను గేలిచేయఁజూచెదరు. ఇంకఁ బెద్దవారలకు నా బ్రహ్మచర్యము విపరీతపుచర్య. ఎంతయో నియమముతో నేఁ బూనిన దీక్ష వారు నిరర్థకమును ఛాందసమును ననుకొనుచున్నారు. కానిండు. వారితో నాకుఁ బని యేమి? పాఠకోత్తములారా! నాచిన్ననాఁటిసంగతి నొకటి మీకు విన్పించెదను. దానిని బట్టి మీరు సత్యమును గ్రహింతురుగాక!


మా ప్రయాణము

పరీక్షలో గెలుపొంది, యుద్యోగమునఁ జేరనఁగాని నేను వివాహముసంగతి తలపెట్టనని చిన్ననాఁడు నియమము పూనితిని. ఎట్టకేలకు నాయుద్దేశము నెఱవేఱె. పరీక్షలోఁ దేఱి, యుద్యోగమును స్వీకరించితిని. అంత నాకువచ్చిన వివాహపుసంబంధములను గొన్ని కన్నులారఁ జూచి మఱి పరిణయము గాఁ గోరి, నామిత్రుఁడు నేనును బయనమైతిమి. ఆ సంవత్సరమున వసంతకాలమున నెండలు తీవ్రముగ నుండెను. పగటిపూఁటయం దధికముగఁ బ్రయాణముచేసి, వేళకు భోజన సదుపాయములు లేకపోవుటచేత, మే మిరువురము దేహస్వాస్థ్యము తప్పి, యొకానొక నాఁటియుదయకాలమున నొకగ్రామము చేరితిమి. అది కుగ్రామము. మిత్రుఁడును నేనును డప్పియుంటిమి. ఊరిలో నడుగఁగా, ఒకచోట మాకు బస చూపించిరి. ప్రయాసముతో మేము బండిదిగి, ఎటులో దేహముల నా యింటఁ జేర్చితిమి.

అది పూరిల్లు. ఏనను వాససౌఖ్య మెఱుఁగినవారు కట్టినట్టిదిగఁ దోఁచెను. ఇంట నెవ్వరును లేరు. యజమానుఁడు ఉద్యోగపు కార్యములమీఁద నెచటికో పోయి యుండెను. స్త్రీలజాడయైనను గానిపింపలేదు. మా ప్రయాణములో భోజనవిచారణను గుఱించి స్నేహితుఁడే శ్రద్ధఁ బూనుచుండును. ఇపుడాతఁ డాయిల్లు నలుదిశలును బరికించి,

"ఈదినము మనకు మహావాసరమే!" యని, తావత్రయము పంక్తులు మూఁడుగాఁదీర్చి మొగమునఁ జిత్రింపఁబడెనా యనునట్లుగ మోము చిట్లించి, నేను బండుకొనియుండు చాఁపమీఁదఁ దాను నట్టు గూలఁ బడెను.

కొంత సేపటికి కోనేటినుండి నీటిబిందె బుజము మీఁదఁ బెట్టుకొని బాలయొకతె వచ్చెను. ఆబాలికతో నేనెంచు పెద్దవారి నెవరినైనఁ బలుకరించెద ననుకొంటిని కాని, అట్టి వారెవ్వరును రాలేదు. పగలు పదిగడియల ప్రొద్దెక్కినది. కాని మట్టమధ్యాహ్నమప్పటివలె సూర్యరశ్మి తీవ్రముగఁ దోచెను. ఆఁకలి మమ్మిరువురను బీల్చి పిప్పిచేయుచుండెను. మాటాడుటకైనను శక్తిలేక నామిత్రుఁడుండెను. నేనును కొపిల్లియుంటిని. చిక్కిన



వారు సిగ్గెలుఁగరు. నేనపుడు మొహమోటము వదలి, "అమ్మాయీ! మేము మార్గస్థులము, మిక్కిలి యాఁకలితో నున్నాము. పాపము, మీయింట నీవుతప్ప నెవరు నున్నట్టు తోఁపదు. వంటచేయుమని నిన్ను బాధించుట తగదు. మాకుఁ గొంచెము బియ్యమును పాత్రయును జూపించిన యెడల, వంటఁజేకొనెదము" అని మరియాదకై నేనంటినే కాని, నిజముగాఁ గాలుకదలించుటకైనను మాకు శక్తిలేకుండెను!

కాని సిగ్గునణఁచుకొని యాబాలిక, "ఆశ్రమమీ కెందుకు? వంటయగుచున్నది. మానాయనయు నిపుడె వచ్చెదరు. శీఘ్రమే భోజనము చేయవచ్చును." అని పలుకఁగా, మా కా మాట లమృతోపమానములయ్యెను. మేము

కోరకయే మాకాతిథ్య మీయనున్న యా బాల, అన్నపూర్ణాదేవిని మాకు స్మరణకుఁ దెచ్చెను. కృతజ్ఞతను దెలుపుటకు మాటా డుటకైన శక్తిలేక, కన్నుల యానందబాష్పములను మఱుఁగుపఱుచుచు, నేనంత నేల నెఱిగితిని. మిత్త్రుఁడు నేను నంత గాఢసుషుప్తియందు మునిఁగి పోతిమి.

పరులయింట విందు

"అయ్యా! మిక్కిలి ప్రొద్దెక్కినది. కాళ్లు కడిగికొని భోజనమునకు రండు!" అను నొక పురుషుని కంఠస్వరము రెండు మూఁడు సారులు నాకు వినఁబడి, నిద్రనుండి లేచితిని. "నేను వచ్చువఱకును మీకు భోజనమేల పెట్టలేదని మా యమ్మాయిమీఁద నేను [illegible]డితిని. లెండి." యని గృహాధిపతి భోజనశాలలోనికి మమ్ముఁ గొనిపోయెను.

ఆనాఁటి యుదయభోజనపు వృత్తాంతము నాకంతగ జ్ఞప్తిలేదు. ఇంటియజమానుఁడు భోజనసమయమున మాతో ననుచుండిన మాటలు బావిలోఁ బడినవాని చెవ్రలకువలె మా వీనులకు వినవచ్చుచుండెను. నిద్దురతో [illegible]ము తూఁగుచునే భుజించితిమి. కాని యన్న[illegible]సము జఠరమునఁ బ్రవేశించిన కొలఁదిని నిద్దురమత్తు కొంత తగ్గెను. మేమెట్టులో మెతుకులు నోటవేసికొని, తిరిగి చావడి మీఁదికిఁ జేరితిమి. సాయంకాలమునందలి [illegible] రెండ గానఁబడువఱకు మాకు నిద్దుర [illegible]ండి మెలఁకువ రాలేదు. అప్పుడు లేచి [illegible]డఁగా, గృహమేధి యుద్యోగసంబంధపు కార్యమందును, పుత్త్రిక రాత్రిభోజన ప్రయ[త్న]మునను నుండిరి.

భోజన సమయమునకు మాకుఁ గన్నులు విచ్చెను. అంతవఱకును, ఇంటి యజమానుఁడు "మీ రేయూరు? పనియేమి?" అను ప్రశ్నములు మమ్మడుగలేదు. అడిగియుండినను మాకు జ్ఞప్తిలేదు. స్థితిగతులు కొంత సన్నగిల్లినను, ఆయన సాధుపురుషునివలె మాకగపడెను. కొలఁది కాలము క్రిందటనె పత్నీవియోగము సంభవించుటచేత, తనకీ యేక పుత్త్రికయే యాధారమని యాయన చెప్పినప్పుడు, మాకు విషాదముగలిగెను. తన గోడువలో మా సమాచారముడుగ మఱచితినని యాయన పలుకఁగా, నా మిత్త్రుఁడు రామనాథము మా ప్రయాణవృత్తాంతము సంగ్రహముగఁ జెప్పి, "అయ్యా! మా మనోహరము పెండ్లిప్రయత్నములలో నిట్లు మా జవసత్త్వము లడిగిపోవుచున్నవి. ఒకటి కుదిరిన నొకటి కుదురకున్నది. చదువున్నఁ జక్కఁదనములేదనియు, సంకేతములేని సౌందర్యమేల యనియును, సందియములతో, దల్లడిల్లుచున్నాఁడు. ఈతని పెండ్లిసంగతి యొక దేవునికిఁ దెలియునుగాని, నేను శీఘ్రమె యిలు చేరనిచో మాట దక్కునట్లు తోఁపదు" అని యతఁడు చెప్పివేసెను.

రామనాథము మంచివాఁడు. శాంతమూర్తి. ఏపనిగాని వేగిరపడి చేయువాఁడు కాఁడు; ఇతరులు చేసిన నోర్చువాఁడును గాఁడు. ఆ రాత్రి నిద్రించుటకుఁ బూర్వము మే మిరువుర మునుగలసి మాటాడుకొంటిమి. "మనోహరమా! పెండ్లివిషయమున నీ కింతటి గట్టి పట్టు ఉండఁగూడదు. [illegible]

గడచిపోయినను, నీ కంటికింపగు కాంత గానఁబడుట కష్టము!" అని విసుగుచుఁ బలికెను.

మఱునాటి యుదయమున రామనాథము మాటలు వినఁబడి, పడకనుండి దిగ్గున లేచితిని. ఒడలంతయు భారముగఁ దోఁచెను. కన్నులు మండుచుండెను. బండిచప్పుడు వినఁగనే రామనాథము నాయొద్దకు వచ్చి, "మనోహరమూ! నేను బోయివచ్చెదను నీ పీబడలికతోఁ బయనము చేయఁగూడదు. పరులయింట నుభయులమును నిలిచియుండుట భావ్యముగాదు. కాన నేను బోవుచున్నాను. నీకు నెమ్మది గలిగినతోడనే బయలుదేఱుము" అని నాకు బోధించెను. అంత నేను, "సరేకాని, మనము వచ్చినపని పూర్తికాలేదే?" యని పలుకఁగా, ఎప్పుడు పోవుదునాయని యాతురతతో నపుడే బండిలోఁ గాలుపెట్టుచుండు నా మిత్రుఁడు "దానికేమిలే మనసు కుదిరినచో మన కెంత సేపు?" అనుచు బండి సాగించెను.

ఆదినమంతయు తీవ్రజ్వరము నన్నుఁ బీడించెను. ప్రొద్దెక్కిన కొలఁదిని ఉష్ణమతిశయిల్లెను. కాలుసేతులు పీఁకుకొనిపోవుచుండెను. దగ్గఱనుండు స్నేహితుఁడుకూడ విడిచిపోయెనే యని నేను బరితపించితిని. పగటికంటె రాత్రి నాబాధ యధికమయ్యెను. అప్పుడప్పుడు కనులు తెఱచి చూచునపుడు, నాకుఁ గాళ్లు పట్టుచు గృహస్థుఁడును, పానీయమిచ్చుచుఁ గుమార్తెయును, కలలోని బొమ్మలవలెఁ గానవచ్చుచుండిరి.

క్రొత్తబంధువులు

ఒక పవలురాత్రియు మాత్రమే నన్ను [illegible] పీడించినను, నాశరీరము నందలి జవసత్త్వముల నది మొదలంటఁ గొనిపోయెను. అన్నమనిన బొత్తిగ నితవులేకుండెను. పడక విడిచి రెండడుగులు వేయఁగనే కన్నులు గిర గిర తిరుగుచుండెను. ఆపరిస్థితులందు నాకా గృహస్థుఁడే దిక్కు. ఆయన సౌజన్యమింతింత యని చెప్పఁజాలను. "చుట్టమై చూడవచ్చి దయ్యమై పట్టుకొనె" నన్నట్లు, అతిథిగా నేతెంచి వారింటికడ నేను దినములకొలఁది నిలిచితినని నామీఁద నించుకయు నాతఁడు విసివికొనఁడు. వలసిన యౌషధము లిచ్చుచును, ఇంపగు మాటలు చెప్పుచును, దైవము వలె నన్నాయన కాపాడెను. ఇంకను నధికముగ నాకు సాహాయ్యము చేయలేదనియే యాయన నొచ్చుకొనుచుండును.

ఇంక నాతని పుత్త్రికను గుఱించి యే[illegible] చెప్పఁగలను? జనకుని శాంతభావమంతయు స్త్రీరూపము దాల్చివచ్చెనా యనునట్టు[illegible] నాబాల గానఁబడెను. అంతటి లేవయస్సున నట్టి వివేక సౌజన్యములను గలిగియుండు వా[illegible]చటఁ గలరు? కరఁగియుఁ గలుగని నిపుణత తోనే యామె యిటిపనులు దిద్దుకొనుచు[illegible] కోపము విసువు ననునవి యెఱుఁగక అన్[illegible]మనిన వాంఛ లేకుండు నాజిహ్వకుఁ దిరిగి యాహారమునందు రుచి గలుగఁజేయుటకై, లెక్కలేని చిన్నచిన్న పచనములు పచ్చడులనుగల్పించుచుండును. సదయహృదయయగు నాకోమలి యుపచారములవలననే నేను దె[illegible]ఱిలి, తప్పటడుగులిడుచుఁ గ్రమమున శక్తి గలవాఁడనైతిని. బాలికలందు నైసర్గికముగ మాతృగుణములు దాఁగి యుండునను శాస్త్ర[illegible]

వచనము నాకప్పుడు స్ఫురణకు వచ్చెను. ఈ మాణిక్యము మాణిక్యమేయని నేనపుడు గ్రహింపఁ గలిగితిని.

ఒకనాఁటి మధ్యాహ్నసమయమున నేను మంచముమీఁదఁ బండుకొని, నాస్థితిగతులను గుఱించి యిట్లు తలపోయ సాగితిని. "ఆహా! దైవసంఘటనము లెంత విచిత్రములు! ఒక కార్యార్థమై మిత్రునితోఁ బయనముచేయుచు, మార్గమధ్యమున దేహస్వాస్థ్యము తప్పి పరులయింటఁ జేరితిని! ఇప్పుడు నాకీ గ్రామమే జన్మస్థల మయ్యెను! ఇంటివారు చిరకాలపు స్నేహితులైరి! కాని పరులయింట నీ లంకణములలోని మనుగుడుపులలో నామనుప్రసంగతి మటుమాయమయ్యెనే!" యని, యిట్టి విడ్డూరమున కాశ్చర్యపడితిని.

పథ్యపు మెతుకు లోంటఁబట్టినకొలఁది, పూర్వపు వేగముతో నామనస్సు తిరుగఁ జొచ్చెను. రామనాథము విడలిపోవుచుఁ బలికినపలుకులు మఱల మఱల తలంపునకు వచ్చుచుండును. అతని వాక్కులే నిక్కువమైనచో, ఇంకను ధాత నాకొఱకు వధువును సృజింపనే లేదు! కానిచో, చూచిచూచి లోపములతో నున్న యేబాలనో నేఁగట్టుకొనవలయును! ఇట్లు మనుప్రసంగతి నాలోచించినకొలఁదిని తెంపులేని యూహాలకుఁ దావలమై నామనస్సు డస్సిపోవుచుండుటచేత, అది యెటులైన మఱచిపోవుటకుఁ బ్రయత్నించుచుందును.

మాణిక్యము

మనస్సునకు వేఱు వ్యాయామము లేకపోవుటచేత, ఆదినములలో నేను జుట్టునుండు వస్తుసముదాయమును బరిశీలించుటయందే ప్రొద్దు పుచ్చుచుంటిని. ఈ జగన్నాటకరంగమున నాకన్నుల కపుడు గోచరమగు పాత్రములు రెండే. వారు మాణిక్యము, ఆమె జనకుఁడును. పితాసుతల గుణావలోకనమే యపుడు నేనుమనస్సునకు ముఖ్యవిషయముగఁ గల్పించుకొని వినోదించుచుందును. జనకుని సౌజన్యాది గుణములు మాణిక్యమునందు ద్విగుణీకృతమై యొప్పారుచుండును. కాని యాలలన రూపలావణ్యాదులపోకడలుమాత్ర మంతగ జనకునియాకృతియందుఁ బొడకట్టవు. మాణిక్యముయొక్క రూపవర్ణనముచేయునపు డొక సంగతి పరికింపవలయును. పదిమంది బాలికలనడుమ నిలువఁబడినపుడు మాణిక్యముయొక్కయంద మంతగఁ గానవచ్చునదిగాదు. శరీర సౌకుమార్యమునందును, ముఖ కాంతియందును, ఆకాంతనుమించు మించుఁబోఁడులు పలువురు గానవచ్చెదరు. ఆ చాన చక్కఁదనము చూచినతోడనే చూపఱకన్నుల మిఱుమిట్లు గొల్పునట్టిది గాదు. అట్టి సుదతుల సౌందర్యమును గుర్తించుటయందు పురుషులు సామాన్యముగ మోసపోవుదురు. జ్ఞానముచే నుత్తేజితమగు నాసుందరిచక్షువులను బరిశీలించువారికిమాత్ర మా చెలువ చక్కఁదనము విస్పష్టమగును. సోగకన్నులనుండి సౌందర్యలహరి బయలువెడలి మందగమనమున నా ముదిత ముఖసీమయంతటను నాట్యము సల్పుచుండునటులఁ దోఁచును.

మాణిక్యముయొక్క యందము ఆకలికి విశాలనయనములందేగాక, పలుకు పలుకు

నందును, చేయు ప్రతికార్యమునందును ప్రకటీకృతమగుచుండును. ఆ ముద్దియ ముద్దు పల్కులు, నిర్మలినమును గరుణాపూరితమును నగు హృదయముయొక్క ప్రతిబింబములే. ఆ తొయ్యలి తేనెపలుకులు దేహమనఃక్లేశములను దూరీకృతముచేయుటకు సమర్థములుగా నుండును. ఆడుచుఁబాడుచు నాచేడియచేయు చిన్నిపనులు, గృహకృత్యములం దారితేఱినవారు చేయువానికంటె హృద్యములుగ నుండును. వానియందు లోపములున్నను, ఆ లోపములె వానికిఁ గ్రొత్తరుచులను గల్పించునటు లుండును.

గ్రామ నివాసియగు మాణిక్యముయొక్క యాటపాటలు వినోదములును నేను గుతూహలముతోఁ గనిపెట్టుచుందును. పనులన్నియు దానే చక్కఁబెట్టవలసి వచ్చినను, ఎప్పుడును వానిలోనే మునుఁగుచుఁ దేలుచునుండక, అప్పుడప్పు డాయువిద విశ్రాంతి గైకొనుచుండును. మధ్యాహ్న మాకోమలి కాటవిడుపు సమయము. అప్పు డాబాల పొరుగిండ్లకును, పొరుగింటి బాలికలు వీరింటికిని, రాకపోకలు సలుపుచుందురు. ఆటలలో వీరు ధరించు భూషణములు పెరటిలోని మల్లెమొగ్గలును, కోనేటిలోని చెంగలువపూవులును. మాణిక్యమీనగలను బిమ్మటను దాల్చుచుండును. అపుడా మెలనాగ సోయగమునకుఁ గ్రొత్తవన్నె వచ్చినటు లుండును.

మనుప్రసంగతి మఱచిపోవలయు నని ప్రయత్నించు నామనమున కెట్లు మాణిక్యము రూపగుణావలోకనము మఱల దానినే జ్ఞప్తికిఁ దెచ్చెను. కాని యీమాటలు రామనాథము మాటలసత్యము నా కనుభవమునకు వచ్చెను. నా మనస్సును వెతనొందించెడి సందియము లేక వీడినవి. పరిణయ మపేక్షించితినా నేను జేసికొనవలసిన బాల లోకములో నొకర్తుకయ కలదు. 'ఆ కన్నియ చేకూఱెనా, నా కిహలోకసౌఖ్యము. లేనిచో నేను గృహస్థాశ్రమమునకు వెలియయ్యెదను", అని నేను నిర్ధారణ చేసికొంటిని.

ఆబాల యెవతెయో పాఠకులకుఁ దెలుపవలయునా?

దుఃఖవార్త

తరువాతి వృత్తాంతము త్వరితముగఁ జెప్పవచ్చును. నా యుద్దేశమును మెల్లఁగ మాణిక్యము జనకునితోఁ జెప్పితిని. ప్రథమమున నాశ్చర్యనిమగ్నుఁడయ్యెను, కా[illegible] నాలోచించి యాయన దానికి సమ్మతించెను. ఆయనవలనఁ దనవివాహవృత్తాంతమును విని యుండిన మాణిక్య మంత నాకంటబడుటమానెను. ఇంక నొకటి రెండు దినములలోనే నేను బయలుదేఱి స్వగ్రామమునకు మఱలి వచ్చితిని.

పట్టణమందలి వృత్తిసంబంధమగు వ్యాపారములలో నేనంతఁ దిరిగి ప్రవేశించి, పనులు జరుపుకొనుచుంటిని. ఇట్లు దినములు వారములును గడచిపోయెను. నేను ఉద్యోగస్థానమందలి కృత్యములలో గొట్టుమిట్టాడుచుండుటవలన మాణిక్యముసంగతి తఱచుగఁ దలంచుటకుఁ గాని, వారిరువురి సేమ మరయుటకుఁగాని, నాకవకాశము లేకపోయెను. ఇటులుండఁగ నొకా

నొకదినమున నాకొకరు ఉత్తరమొకటి తెచ్చి యిచ్చిరి. అది నేను విప్పిచూడఁగ నం దిటు లుండెను.——

చి. మనోహరమునకు, కలువలూరు.

నా వెనుకటి యుత్తరము నీ కిదివఱకే చేరి యుండును. దైవమునకువలెనే నీకును మా మీఁదఁ గరుణ తప్పినది. లేనియెడల నిది వఱకే వచ్చియుందువు. అమ్మాయి గడియల మీఁదనున్నది. కాని నిన్నుఁజూచినఁగాని ప్రాణము విడిచిపోనట్టుగ నున్నది. ఒకసారి వేగమె రావలెనని వేఁడుచున్నాను. ఇదే నా కోరిక.

వెంకటేశ్వరులు

ఈ లేఖ రెండు పర్యాయములు నేను జదివితిని, దానియర్థము నాకు మొదట బోధ పడలేదు. పొరఁబాటున నాకింకొకరి యుత్తర మిచ్చిరేవని నేను జెప్పినను, లేఖ నాదే యని యాతఁడు పలికెను. కలువలూరివారికిని నాకును [illegible]ట్టఱిక మెట్టిదని నేనచ్చెరువందితిని. కాని లేఖ గొనివచ్చినవాఁడు తెలిపిన యొకటి రెండానవాళ్లనుబట్టి, వెనుకటి సమాచార మంతయు నాకు జ్ఞప్తికి వచ్చెను. ప్రాణసమాన యని నేను భావించిన మాణిక్యమును గుఱించి యే యీ లేఖ! ఆమె జనకుఁడే యిది వ్రాసి పంపెను! వ్యాధిగ్రస్తయగు మాణిక్యమును నేనిట్టి సమయమున సందర్శింపరాదని యూహించి మాయింటనుండువారు మొదటి యుత్తరము నాకంటఁ బడనీయ లేదని నాకిపుడు తెలిసినది. అహా! ఎంతటి మూర్ఖపుఁబని చేసిరి! లేనిచో నేనిదివఱకే మాణిక్యమును జూచుట కవకాశము గలిగెడిది. కాని యింక జాగు చేయఁగూడదని యెంచి, వేగముగఁ బోవు గుఱ్ఱపుబండి నెక్కి, శీఘ్రమే గమ్యస్థానముఁ జేరితిని. సరస్సున వెనుక నెంతో కలకలమను నెఱ్ఱకలువ లిపుడు ముఖములు ముడుచుకొని నటు లున్నవి! వీధిలో నగపడువా రెవ్వరును నన్నుఁ బలుకరింపకుండిరి!

అప్పుడు నేను వాయువేగమున నిల్లు సొచ్చితిని. "ఇప్పుడేలపోయెదరు?" అని యడ్డగించువారి మాటల సరకుగొనక నేను రోగి మంచము దగ్గరకుఁ బోయి నిలిచితిని. తులసి దళములతో జలబిందువులను మెల్లఁగ రోగి గొంతులోఁ బోయుచున్న మాణిక్యము జనకుఁ డపుడు నన్నుఁజూచి, "వచ్చితివా నాయనా!" యని కంటఁ దడిపెట్టి పలికెను. ప్రాణావసాన స్థితియందున్న మాణిక్య మపుడు, తన సోగకన్నులు తెఱచి, నావైపునకు దృష్టి నిగిడించెను. విషజ్వర ప్రకోపమువలన దేహము మిగుల శుష్కించియున్నను, చక్షువులు మాత్రము సహజసౌందర్యముతో నింకను వెలుఁగుచుండెను. ప్రభాతసమయమున నల్లకలువ మొగ్గలనుండివలెనే యపు డా లలన కన్నులనుండి జలబిందువులు జలజలమని రాలెను. మిగుల ప్రయాసతో బాలిక యంత తనకుడిచేతి నెత్తి సైగచేయఁగా, నేను మిక్కిలి దగ్గరగఁ బోయి, కలువకాడవలెఁ జల్లనగుచున్న యాహస్తమును దాఁకితిని. అప్పుడు నాచేతిని మెల్లఁగఁ దనపెదవుల యొద్దకుఁ గొనిపోయి, ముద్దిడి, మాణిక్యము మెడ వెనుకకు వేసెను. "మాణిక్యమా! నేను

వచ్చితిని. నీకిఁక భయములేదు సుమీ!" యని ప్రోత్సాహపఱుప నెంచి మెల్లో నేఁ బలికితిని. ఔనని సూచించుటకై తలయూఁపనెంచి, యా కాంత యంతటఁ గన్నులు తేలవైచెను. అకనుకొలుకుల నుండియే జీవము లేచిపోయెను.

నా నియమము

ఇంక నేఁ జెప్పవలసినదేమిగలదు? నా మనోనాయికయగు మాణిక్యము చెల్లిపోయెను. నా కిఁక మను వక్కఱలేదు. స్త్రీజాతితో నాకు సంబంధము తీఱిపోయెను. మాణిక్యము సుందరాంగకములఁ బోలిన పదార్థములును, ఆలలనామణిని జ్ఞప్తికిఁ దెచ్చు వస్తువిశేషములును, నాకిపుడు కంటకసదృశములు. ఆ సుందరి సోగకన్నులను బోలిన నీలోత్పలములను జూచి నేను శోకింతును. జడలో నెంతో సింగారముతో నా రమణి ముడుచుకొను మల్లెమొగ్గలు నాకు విషప్రాయములు. చిన్నిచేతులతో నా కోమలి కోసి నాజిహ్వకుఁ జైతన్యము గలిగించిన మామిడిపిండెల సువాసనలు, హృదయకమలముఁ గమలఁజేయు వహ్నికీలలు!

మాణిక్యము గలించి యిప్పటి కనేక వత్సరములైనను, ఆ కాంత శాపపు వేఁడిమి నాశరీరమున కింకను శోషముచేయుచున్నది. ఒకానొకప్పుడు నాకీలోకము యమలోకసదృశమగును. అప్పుడు వృత్తియు వ్యాపారమును విడిచి నేనిఁక జడునివలె లోకమునఁ దిరుగాడఁ జూచెదను. కాని జీవితముయొక్క పరమార్థమంతయు దుఃఖనిరోధమునందే నెలకొనియుండుట గుర్తెఱిఁగి, బుద్ధిని మరలించుకొని, ఉద్యోగపుఁబనులను ముకుత్రాళ్లతో మనస్సును బంధింప నుద్యమింతును. కాని యేమి చేసినను, మాణిక్యముపలననుండి నామనస్సు మరలి రాకున్నది. ఇది పట్టి భ్రమయని మిత్రులు గేలిచేసి నాకుజ్ఞానబోధనముఁ జేయఁ జూచిరి. కాని, నాకుమాత్రము మా సుదతి సంగతియే పరమసత్యముగఁ గన్పట్టును. ఈమనఃక్లేశముల నన్నిటిని వివాహమై మఱచిపొమ్మని బంధువులు పలుమారు నాకుపదేశించిరి. కాని నాయవ్యాజప్రేమమున కాస్పదమై, నాతో సాంసారికసౌఖ్య మనుభవింపఁ బుట్టెఁడాసఁ బెట్టుకొనియును, తా నకాలమృత్యువు వాతఁబడుటవలన విఫలమనోరథయైన వనితను విడనాడి, వేఱొక యింతి చేపట్టుటకు నామనసున కిసుమంతయు నిచ్చపోడమకున్నది.

దుఃఖభూయిష్ఠమగు నీ మర్త్యలోకయాత్ర సమాప్తమై, విహంగము రీతిని నాయాత్మ నాకలోకమున కెగసి, యనతిదూరమున, నూత్న పారిజాత ప్రసూనములఁ గోసి, వానితోఁ బ్రియుని కాతిథ్య మీయ వేగిరపడియును, నైసర్గికమగు తన సోయగపు నడకలను మొదలంట వీడనేరక మందగమనమున నేతెంచు మాణిక్యముయొక్క సందర్శనసౌభాగ్యము నాకుఁ జేకుఱినప్పుడు విఘాతములేని శాంతిని సౌఖ్యమును గ్రోల నెనువ్విళులూరుచు నున్నాఁడను.



యెంకి పయనం

నండూరి వేంకట సుబ్బారావు గారు, బి. ఏ.,

పడుకుంటె నా కేటొ బ్రమపుట్టినాదీ,
కడుపులో సెయ్యేసి కలిపేసినాదీ!

ఎడతెగని జలమంట
నడమతో పడవంట,
పడవెక్కినాయెంకి
పయినమయ్యిందంట. ప.

యెంకేటొ బ్రమపుట్టి
యెనకకేటిరిగిందంట,
సందెగాలికి పడవ
సాగిపోయిందంట. ప.

సీటిగాలికి యెంకి
పై టెగురుతాదంట,

పకిపోయిన క్లేటొ
పడవెల్లినాదంట. ప.

పిల్లసిగలో పూలు
కల్లిప్పినాయంట,
మిడిసిపాటున దోని
వీగిపోయిందంట. ప.

మెడిసపాటు పూసోటి
మిణుకుమంటాదంట,
పంతాన గంతేసి
పడవపోయిందంట. ప.

అంసల్లె, బొమ్మల్లె,
అద్దాల బరిణల్లె,
సుక్కల్లె, నాయెంకి
సురిగిపోయిందంట. ప.



చిత్రలేఖనము

భమిడిపాటి రామసోమయాజులు గారు, బి. ఏ.,

చిత్రలేఖనమునందలి జాతులు : ప్రస్తుతకాలమున వాని వాడుక

జ్ఞానసంజనితములగు నుత్తమాభిప్రాయములను, చిత్రకారుడు తనచిత్రమునందు, కవి కావ్యమునను, శిల్పి శిల్పమునను, గాయకుడు గానమందునను జూపించి, ప్రపంచమెరుంగునట్లు జేయుదురనియును, ఈశక్తులన్నియును సమానములనియును, ఇదివరకే కనుగొంటిమి. ఈశక్తులన్నింటను, నొక్కొక్కదానిలో ననేక జాతులు గలవు. కవిత్వమునం దనేకవిధములగు కవిత్వమున్నది. ఒకకవి, వచన రచనయందే తనభావమునంతను దెలుపును; వేఱొక కవి పద్యములందు దెలుపును; మఱియొకడు పాటల రచించి బోధించుచుండును. అంతియే కాక వచనకావ్యములలో ననేకజాతు లున్నవి. పద్యకావ్యములలో గూడ ననేకజాతు లున్నవి. మరల నీ పద్యములం దనేకజాతులు గలవు.

శిల్పమునందుగూడ ననేకవిధములగు శిల్పములున్నవి. బలపపురాతిశిల్పము, పిండిరాతిశిల్పము, మున్నగునవి. పాశ్చాత్యులలో, ప్రస్తుతకాలమం దన్నిదేశముల వారును, పూర్వకాలమున గ్రీకులు, రోమనులును, బలపపురాతితో ననేకవిగ్రహముల జేసిరి. బలపపురాయి యులికి లొంగివచ్చుచు, శిల్పియొక్క భావము ననుసరించుచున్నదో యనునంతటిమెత్తనై యుండును. ఇటలీదేశమునందలి బలపపురాతినే ప్రపంచమున జాలదేశములవా రుపయోగించుచున్నారు. ఆ బలపపురాయి (Italian marble) ప్రత్యేకము విగ్రహములనిమిత్తమై సృష్టింపబడినదో యన్నట్టులు, చక్కని పాలరంగుగలదై, మెత్తనిదై నునుపుగలిగి యుండును. నల్లసేనపురాతితో

నొక్క-హిందూదేశముననే విగ్రహములు చేయబడినవి. ఈ నల్ల సేనపురాయి పనిరాయి కాదు; అనగా శిల్పమునకు సులభసాధ్యమైనది కాదు. దానికాఠిన్యమునకుసాటిగలకాఠిన్యము శిలాప్రపంచమున వేరొండు లేదు. ఐనను హిందువులు వేలకొలది యేండ్ల క్రిందట నీశిలతోడ ననేక దేవాలయముల గట్టిరి. హిందూదేశమునగల పురాతనశిల్పములన్నియు నీనల్ల రాతితో జేయబడినవే. పిండిరాతిని ప్రస్తుత కాలమందు, 'పనిరాయి'యని యనేక దేశములవారు వాడుచున్నారు. ఇది సొగసునకు గాని చాలకాలముండుటకుగాని బలపు రాయి, నల్లరాళ్లతో సాటి కాదు. ఇట్లే గానమునందు గూడ ననేకజాతు లున్నవి. ఒక్కొక్క దేశమునం దొక్కొక్క విధమగు గానము వినవచ్చుచున్నది. పాశ్చాత్యగానము వేరు; హిందూస్థానగానము వేరు; కన్నడ దేశగానము వేరు; వీనియన్నిటికిని బ్రత్యేక శాస్త్రములు కలవు. మరల, గాత్రగానము, వీణాగానము, సన్నాయిపాట, హార్మోనియముపాట, జలతరంగిణి, ఫిడెలు మున్నగు గానములు పాటలలో గలవు. ఒక్కొక్క గాయకు డొక్కొక్క విధమగు గాన మభ్యసించి యం దౌన్నత్యము గాంచి, ప్రపంచమున వన్నెకెక్కుచుండును. ఆరీతిగనే చిత్రలేఖనమునగూడ ననేకజాతు లున్నవి. ఒక్కొక చిత్రకారు డొక్కొక దానియందు బ్రవీణుడై మెప్పుచుండును. రంగులతో జిత్రించుట, రంగులు లేక గీతలతోడనే చిత్రించుట, వెలుగునీడల జూపుచు (వెలుపునలుపులు వెలుగునీడలను వాడుచు) చిత్రించుట యనునవి, మూడురకములు గలవు. మరల నీచిత్రములందు గుడ్డపైన వ్రాయునవి కొన్ని, కాగితముమీద వ్రాయునవి కొన్ని, గోడమీద వ్రాయునవి కొన్ని, అద్దముపైన వ్రాయునవి కొన్ని, యీ తీరుగా ననేకవిధము లున్నవి. శిల్పమునందుగాని, కవిత్వమునందు గాని, గానమునందుగాని, చిత్రలేఖనమునందుగాని, జాతు లెన్నియున్నను, మొత్తముపైన నన్ని జాతులయందును, శిల్పికవిగాయకచిత్రకారుల గమ్యస్థాన మొక్కటియే యై యున్నది. ఏ రాతితో జేసినను, ఏ శిల్పియైనను, దనభావమునే చూపించుచున్నాడు. వచనము వ్రాసినను, పద్యము వ్రాసినను, పాట వ్రాసినను, నేకవియైనను, తనయభిప్రాయములతత్త్వమే తెలియజేయుచున్నాడు. గాత్రమునందుగాని, వీణయందుగాని, పిల్లనగ్రోవియందుగాని, యేగాయకుడైనను, వినువారి కానందము గలుగజేసి భగవంతునితో నైక్యమగునట్లు చేయుచున్నాడు. ఆ రీతినే యేచిత్రలేఖకుడైనను రంగులతో వ్రాసినను, గీతలతో వ్రాసినను, చేతితో వ్రాసినను, కాలితో వ్రాసినను, గుడ్డపైన వ్రాసినను, గోడపైన వ్రాసినను, కాగితముపైన వ్రాసినను- తన భావమునే చూపుచున్నాడు. మాటల నేర్చినవా "డన్నము కావలెన"ని యడుగుచున్నాడు. మూగవాడు కడుపు చేతితో తట్టి, మొగమున విచారముజూపి, యన్నముకావలెననుసంజ్ఞ చేయుచున్నాడు. మార్గమేదైనను,నుద్దేశమును ఫలితమునునొక్కటియేయై యున్నవి.

రంగులతో జిత్రముల వ్రాయుట వేల కొలది యేండ్లనుండియు బ్రపంచమున వచ్చుచున్నది. భారతదేశమందేకాక, తదితర దేశములందుగూడ నిది పూర్వమునుండియు జాల గారాబముతో బెంచబడు చున్నది. ప్రస్తుతకాలమం దీరంగుల చిత్రలేఖనమునకు నన్ని దేశములందును విపరీతాదరణ చూపబడుచున్నది. ఎప్పటికైనను చిత్రలేఖనమునకుగాని, కవిత్వమునకుగాని, గానమునకుగాని, యిట్టి గౌరవస్థానమే యొసంగబడును. అనేకవేల సంవత్సరముల క్రిందటి మనుష్యులు, జంతువులు, నాడు మొదలుకొని నేటివరకును నీరుత్రాగుట, గాలిపీల్చుట, పండ్లు తినుట, మున్నగునవి మార్పులేక వచ్చి, నీరునకును, గాలికిని, జీవనాధారభూతములను ప్రాముఖ్య మెట్లొసంగ బడుచున్నదో; అప్పుడు నిప్పుడుగూడ, పగలు వెలుగున బని యొనర్చుకొనుట, రాత్రి చీకటిలో నిద్రజెందుట, మున్నగునవలవాట్లు, మార్పులేక యెట్లు వచ్చుచున్నవో; అట్లే, గానకవిత్వచిత్రలేఖనమాదిగాగల విద్యలకు గౌరవముకూడ తగ్గకుండ వచ్చుచున్నది. హెచ్చుగుటకు నవకాశమున్నది. సత్పురుషు లెప్పుడైన గౌరవింపబడుదురు. ఒకప్పుడు వారి కనాదరణము సంభవించినను, అది మారిపోయి వారి కంచితమగు గౌరవము కొంతకాలములోనే వచ్చుచుండును. అటులనే యిటువైన నైన ప్రపంచములో నీవిద్యలకు నాదరణము నిక్కటముగానే యుండును.

ఈరంగుల చిత్రములలో ననేకజాతులున్నలున్నవి. నూనెతో కలిపి వేయురంగులు, నీటితో గలిపి వేయురంగులు, క్రొవ్వుతో గాని మరిదేనితోగాని కలిపి కణికలుగా జేయబడిన రంగులతో వేయబడునవి. నూనెలతో వేయు రంగులు సాధారణముగా గుడ్డపైన వేయుదురు. అట్టిగుడ్డ ప్రత్యేకముగా నందు నిమిత్తము తయారు చేయబడును. ఈ నూనె రంగులలో ననేకవిధములు గలవు. బల్లపైనను కర్రపైనను వేయునవి కొన్ని; అద్దముపైన వేయునవి కొన్ని; లోహపురేకులపై వేయునవి కొన్ని. ఈ రంగులచిత్రములలో పూర్వ మారితేరినవా రిటలీదేశపు చిత్రకారులు. తరువాత గ్రమక్రమముగా నన్నిదేశము వారును దీని నభ్యసించుచున్నారు. మొత్తముపైన పాశ్చాత్య దేశములయం దీనాడు వీని వాడుక యెక్కుడుగానున్నది. భారతదేశము నందుగూడ వీనివాడుక యున్నను, భారతీయ చిత్రకారులకు నీటి రంగులపైనగల యాస నూనె రంగులపై నాదినుండియు గాన రాదు. ఈ నూనెరంగులచిత్రము లెండ కెండి వానకు దడసినను చెడిపోనేరవు. ఇండ్లలో గదులలో వీని నుంచుకొనినప్పుడు తక్కిన బొమ్మలవలె పురుగుల కవి సాధ్యము కావు. వీనిని పురుగు కొట్టలేదు. అందువలననే వీనిని చట్రములందుంచినపు డద్దములేకుండనే యుంచుదురు. ఈ రంగులతో వ్రాసినచిత్రపటము లనేకసంవత్సముల వరకును చెడిపోకుండ నుండును. ఇట్టిరంగులలో కలుపునూనె సర్వసాధారణముగా స్వచ్ఛము గావింపబడిననూనెయై యుండును.

అన్నిరకముల బొమ్మలు నీరంగులతో వ్రాయ వచ్చును. ఈనూనెరంగులలోనే మరియొక జాతి యున్నది. దాని నద్దములపై వేసి చిత్రముల జూపింతురు. అద్దమునకు లోపలిభాగమున వేసి చిత్రములం దుంచినచో నాచిత్రములు, పైకి చక్కగా స్ఫుటములై కానవచ్చుచుండును. ఇట్టివి జర్మనీమున్నగు దేశములలో వేలకొలది తయారుచేయబడి, హిందూదేశపు బజారులం దమ్మబడుచున్నవి.

నీటిరంగులు వాడుటలో భారతీయులు చాలకాలము క్రిందటినుండియు, మిక్కిలి యాసక్తి గలిగియున్నారు. అజంతాలోని చిత్రములు చిత్రింపబడిననాటినుండియు నేటి వరకు, నీవిద్య భారతీయులందు గానవచ్చుచునే యున్నది. భారతదేశమునందనేకకథలలో చిత్రప్రశంస వచ్చుచుండుటంబట్టి యీ విద్య బహుపురాతనమని యొప్పుకొనవలసి యున్నది. నేడది చాల బలము గలదిగా నున్నది. బంగాళాదేశమందును, ఆంధ్రదేశమందును, మహారాష్ట్రదేశమునందును, నీనాడు నీటిరంగులపై ప్రేమ విపరీతమగుచున్నది. ఫలములజూచినను, అంతకంటె నెక్కుడుగా బొమ్మలజూచినను, చిన్నపిల్లల కెంతటి యానందమును నిష్కల్మష ప్రేమయు జనించునో, యంతటి యానంద మీరంగులపై భారతీయచిత్రకారులకు గలిగినది. గలుగుచునే యుండును! చిత్రలేఖనవృక్ష మీమధ్య కాలములో ననాదరింపబడి కృశించి యెండిపోబోయినను, ప్రస్తుతకాలమునందు దన సుతుల యొక్క యాదరణసేవలచే జిగిర్చినది; చక్కని రూపుదాల్చినది; యెటుజూచినను గన్నులపండువౌనట్లు పెరుగుచున్నది; యనేకులకు దారిద్ర్యాతపవేదన నడంచి చల్లనినీడ నొసంగుచున్నది; తనపుష్పసుగంధములను దేశదేశములకు బంపి కీర్తిగాంచుచున్నది. ఈ వృక్షమునకు వార్ధక్యావస్థ లేదు; నిత్యయౌవనముతో దులతూగుచుండవలసినదే!—పాశ్చాత్యదేశములందుగూడ నీ నీటిరంగుల జాలవరకు వాడుచున్నారు. కాని మనదేశమునందలి వాడుకకును, పశ్చిమదేశములందలి వాడుకకును చాల భేదమున్నది. ఆసంబంధమగుచర్చ మఱియొకచోట జరుపవలసియున్నది. ఈనీటిరంగులను జాలవరకు కాగితముపైనను గోడపైనను వేయుదురు. కొంతవరకు గుడ్డపైనగూడ వేయుదురు. అజంతా గుహాలలలో గోడలపైననే చిత్రము లత్యద్భుతముగా జిత్రింపబడినవి. ప్రస్తుతకాలమందుగూడ నన్ని దేశములందును గోడలపై జిత్రములు వేయుట వాడుకయై యున్నది. పాశ్చాత్యదేశములం దనేకగొప్పపట్టణములలో ననేకసౌధములలో గోడలనిండ ఘనులగు చిత్రకారులచే జిత్రింపబడిన పెద్దపెద్ద చిత్రములు చాలగా నున్నవి. ఈకాలమున నీ గోడలపై చిత్రములు మన భారతదేశమందు జాల తక్కువగా నున్నవి. కాగితములపై చిత్రములు వేయుట యన్నిదేశములందును విపరీతవ్యాప్తిజెందియే యున్నది. గుడ్డపై వేయు నీటిరంగు చిత్రములు సాధారణముగా నాటకప్రదర్శనార్థమై తెరలకొరకు నుపయోగింపఁబడుచున్నవి. అవికూడ ప్రస్తుతకాలమునం

దన్ని దేశములయందును వాడుకయగుచున్నవి. జపానునుండి రంగుల వ్యాప్తి హెచ్చుగా కానబడుచున్నది. రంగుముద్దలతోడను, రంగుముక్కలతోడను, సర్వసాధారణముగా, దళముగు కాగితములపైనగాని, యట్టలపైనగాని చిత్రములు చిత్రింపబడుచున్నవి. ఈ చిత్రములు చిత్రించినపైన, వానిపై నేదేని రాపిడి కలిగినచో చెడిపోవును. ఇవి చాలకాలము ముంపదగిన చిత్రములు కాకున్నను, చాల యందముగా కానవచ్చుచుండును.

ఈరంగుల చిత్రములుగాక, నలుపు తెలుపులతో నొక్క వెలుగునీడలనే చూపించుచు, వ్రాయబడు చిత్రములుకూడ గలవు. అవి చూచుటకు నచ్చముగా ఫొటోగ్రాపులవలె గానుపించును. ఈ తెలుపునలుపులను, వేరువేరు రంగుపొళ్లవలనగాని, నీటిరంగులనుండిగాని, నూనెరంగులనుండిగాని తీసి వ్రాయుదురు. ఇట్టి చిత్రములు పాశ్చాత్యచిత్రలేఖకులకు మిక్కిలి ప్రీతినొసంగుచున్నవి. హిందువులలో ననేకులు వీనిని వ్రాయగలిగియున్నను, వ్రాయుచున్నను, మొత్తముపైన పశ్చిమదేశములందువలె దాని నొకముఖ్యమైన దానిగా జూచుటలేదు. ఈ తెలుపునలుపుల వేయుటలో జాలవరకు, ననేకులగు చిత్రకారులు, తెలుపునకు మారుగా కాగితపు తెలుపును విడచిపెట్టుచు, నీడకు నలుపురంగు వేయుచున్నారు. కానియీయలవాటునకొక్క నీటిరంగులందే కాని నూనెరంగులం దవకాశము లేదు. నూనెతో వేయునప్పుడు నలుపుతెలుపులను రెండింటిని, వలసినచో నెల్ల నుపయోగింపవలసినదే. ఈనలుపు తెలుపులవలన జూపబడెడి చిత్రములుకూడ జూచుటకు చాల స్వభావానుగుణముగా నుండి, నేత్రానందము నొసంగును.

పైన జెప్పినజాతులు కాక, గీతలతోడనే యాకారమును జూపి వ్రాయు చిత్రములు ప్రస్తుతప్రపంచమున జాలవర కాదరింపబడుచున్నవి. ఈగీతలను సిరాతో కలమువలనగాని, పెనిసిలువలన గాని, లేక రంగుతో కుంచెవలనగాని, వ్రాయుదురు. కుంచెతో వ్రాయబడు గీతల చిత్రములు చాలరమణీయములుగా నుండును. కథలను జిత్రములతో జూపుటకును, సంఘసంస్కారార్థము ప్రజలకు నేర్పదలంచుకొనిన నీతులను చిత్రములమూలమున దెలుపుటకును, ముఖ్యముగా పాశ్చాత్యులీగీతలచిత్రములను (కలము, పెనిసిలు, తో వ్రాయునవి) వాడుచున్నారు. ఆచిత్రములందు వారు మహాప్రాశస్త్యము గాంచుచున్నారు. ఇట్టి గీతల చరిత్రముల వ్రాయుటకు, వస్తువులయొక్క యాకారపరీక్షయు, నవస్థాజ్ఞానమును, జిత్రకారుని మనస్సున నాటుకొని యుండవలయును. ఏ మాసపత్రికగాని వారపత్రికగాని చూచినయెడల పాశ్చాత్య దేశములయందు నీ గీతలచరిత్రము లద్భుతముగా గానవచ్చును. అజంతా యందలి రంగుల చిత్రములందు నీగీత (line) మంచి పరిపక్వస్థితితో వెలుగుచున్నది. బొమ్మలకు రంగులు వేసి, యాకారము స్పష్టముగా దెలుపు నీగీతను, కుంచెతో జూపించుట, భారతదేశ చిత్రకళామర్యాదయై యున్నది.

పూర్వకాలమునందే కాక ప్రస్తుతమునగూడ, బంగాళా దేశమందుగాని, యాంధ్ర దేశమందుగాని, తక్కిన బొంబాయిరాజధాని మున్నగు స్థలములందుగాని, వ్రాయబడు రంగుచిత్రముల గాంచినచో, నీగీత కియ్యొసంగబడుచున్న ప్రాముఖ్యము స్పష్టపడగలదు. ఆ గీతయొక్క సొగసు కన్నుల నాకర్షించుచున్నది. జీరలేని మధుర కంఠనాదము పాటకెట్టిదో, యడ్డులేని మృదుపదప్రవాహము కవిత్వమున కెట్టిదో, నునుదీగవంటి సొయ్యారముగల యీకుంచెగీత చిత్రలేఖనమున కట్టిదై యున్నది. పాశ్చాత్యచిత్రకారులలోఁగూడ ననేకు లీ రేఖారహస్యమును గ్రహించి, దానిలోని సొగసునంత జూపి, [illegible]త దేశ చిత్రలేఖనానుకరణ మొనర్చుచున్నట్టు లిటీవలవారు వారు వ్రాయుచున్న నూతనచిత్రములే చెప్పగలవు. చైనా జపాను దేశములందుగూడ నీ రేఖాచిత్రములు ప్రబలియున్నవి. చైనావారు పాత్రలపైనను, వారు [illegible]నదగిన తక్కుంగల వస్తువు లనేకముల పైనను గూడ నీ చిత్రలేఖనము జూపుచున్నారు. పూర్వకాలమునుండియు నిట్టి చిత్రసహితములగు చైనాపాత్రలకు చాల విలువ యొసంగబడుచున్నది. ఈ చైనారంగులు చెడిపోకున్న చాలకాలమువరకును పాత్రలపై నిలచియుండును.

చిత్రలేఖనమునం దెన్నిజాతు లున్న నన్నిజాతులందును, ఒకే గమ్యస్థాన మున్నదని, యిదివరకే యంటిని. చిత్రలేఖకుడు తన [illegible]వమునే చిత్రమందు జూపించుచున్నాడు. అట్లు చూపించెడి చిత్రములందలి సంగతులలో ననేకవిషయము లున్నవి. చరిత్రలందలి మహాపురుషుల యొక్క పరాక్రమాదులను గాని, భక్తినిగాని, జ్ఞానమునుగాని, దయనుగాని, దుఃఖమునుగాని, సంతోషమునుగాని, మరియేయవస్థనుగాని, చూపించుటకై వ్రాయబడునవియును, మనుష్యస్వభావాదుల నీతిబోధకములుగా ప్రపంచమునకు దెలియజేయుకొరకై చిత్రలేఖకు డాయాయవస్థలకు నాయారసములకు నాయామహాపురుషులకు దగిన చిత్రముల దనభావమునందు గల్పించి, వాని దృఢపరచుకొని, చిత్రమునందు సృష్టించునవియును, ఒకవిధమగు చిత్రములు. అవి చిత్రకారునిభావమునుండియే పుట్టుచున్నవి. అట్లుగాక, ప్రపంచమున జీవించుచున్నవారిలోగాని, చనిపోయినవారియొక్క ఫోటోగ్రాపులను జూచిగాని, యెవరిపటమునైన వ్రాయవలసి వచ్చినపుడు, సరిగా వారివారి పోలికలతో నిజరూపములు దెలియునట్లు వ్రాయబడుచిత్రములు రెండవవిధములోనికి వచ్చుచున్నవి. ఇవి ప్రతిరూపచిత్రములు (Portraits). ఇవియునుగాక ప్రపంచమునందు గల నదులు, కొండలు, వృక్షములు, సౌధములు, సొంపులగు తావులు ప్రదర్శించుటకై వ్రాయబడు చిత్రములు మూడవవిధములోనివి (Landscapes). చెట్లనుండి తీయబడిన పండ్లు, కాయలు, కుర్చీలు, పెట్టెలు మున్నగు నిర్జీవవస్తువుల చిత్రములు నాలవజాతిలోనివి. కంటికింపుగ గానవచ్చు లతలు మున్నగా గలవానితో కల్పనాచాతుర్యము జూపు చిత్ర

ము లైదవజాతిలోనివి. ఇట్లు చిత్రములం దీ
విధములగు జాతు లనేకము లున్నవి. మొత్త
ముపైన నన్నిటియందును జిత్రలేఖకునిభావము
కొంతయైన గానవచ్చుచుండును. భావము
బాగుగా నున్నవే ఘనములగు చిత్రరత్న
ములు.

పాశ్చాత్య చిత్రకారులలో జాలమంది,
తమ చిత్రములందు బ్రకృతి నున్నదాని
నున్నట్టులనే చూపుచున్నారు. వెలుగునీడలు,
రంగులు, ఆకారము, వస్తుదూరము, వస్తు
తారతమ్యము, మున్నగులక్షణములను, సరిగా
ప్రకృతిలోవలెనే చూపించుచున్నారు. అట్టి
చిత్రములందు భావము చాలతక్కువగా
నున్నది. పైపై వన్నెలకు బ్రాముఖ్యము
జూపుచు, చిత్రమున ముఖ్యముగా గాన
రావలయు భావమును ద్రొక్కి వేయుచున్నారు.
ఫొటోగ్రాపు యంత్రమునకును, పాశ్చాత్య
చిత్రకారునకును భేద మేమియు లేదేమో
యనిపించుచున్నచిత్రములుగూడ పాశ్చాత్య
దేశములనుండి వెలువడుచున్నవి. భారత
దేశమునందుగూడ గొందర ట్టివాని జూచి
పైసొగసులతో వ్యామోహపడి, వాని నను
కరణము జేయుచున్నారు. అట్లని పాశ్చాత్య
చిత్రకారులందరు నిట్టి పనికిమాలిన బొమ్మల
వ్రాసి, వ్యర్థజీవనులగుచున్నారని చెప్పుట
సత్యము కాదు. బుద్ధిమంతు లెచ్చటనేని వెల
యుదురు. ఏదేని యొక యంశమును, ఒక
యుద్ధమును గాని, యొకపట్టాభిషేకమును
గాని, లేక యొకమహాపురుషుని యాలోచ
నను గాని చూపవలసివచ్చినపుడు, పాశ్చాత్య
చిత్రలేఖకుడు, పాత్రలకు దగిన శరీరసౌష్ఠవ
ములు గలిగిన పురుషులను గాని, స్త్రీలను
గాని, యవస్థకు దగినరీతిని నిలువబెట్టియో,
కూరుచుండబెట్టియో, చూచి యున్నదున్న
ట్టులు దనచిత్రములోని కెక్కించుచున్నాడు.
చాణక్యుని జిత్రింపవలసియున్న యెడల
పాశ్చాత్యచిత్రలేఖకుడు, మంత్రిపదవియం
దుండుటకు దగినవాని నొకని జిత్రించును.
చిత్రముమాత్ర మచ్చముగా మనుజుని బోలి
యుండి చూపరుల కానందము గలుగజేయును.
అయినను దానియందు, చాణక్యుని కార్య
దీక్ష, బుద్ధిబలము, తపశ్శక్తి, కార్పణ్యము,
మున్నగుగుణములు బాగుగా మూర్తీభవించి
యుండనేరవు.

భారతీయచిత్రము లట్లుగాక
గర్భితములై యుండును. భావమునే ప్రధా
ముగా జేసికొని భారతీయ చిత్రకారులు పూ
ర్వమునుండియు చిత్రముల వ్రాసిరి. అజంతా
లోని చిత్రములు వ్రాసినవారుగాని, దక్షి
దేశ దేవాలయములలోని విగ్రహము ల
జెక్కిన శిల్పులుగాని, యెదురుగా మనుష్యు
బెట్టుకొని వ్రాయలేదని వారి చిత్రములను
శిల్పములును చెప్పుచున్నవి. భావము నేరీతిన
బాగుగా జూపింపవలయునో ఆరీతినే వారు
చూపించిరి. నేడు కూడ భారతదేశమం దనే
కులు భావమునే ప్రధానముగా జేసికొని చిత్ర
ముల వ్రాయుచున్నారు. బంగాళాదేశము
నొక క్రొత్త విధమగు చిత్రలేఖనము ప్రార
భమై ప్రబలుచున్నది. అది కేవలము మన
దేశమునకు గ్రొత్తది కాకున్నను, భా

గతు లందున జాలవరకు నున్నవి. ఈ బంగాళాదేశచిత్రములందు భావమే ముఖ్యముగా గానవచ్చుచున్నది. కొన్నింటిలో భావముతప్ప మరియేదియును గానవచ్చుటయే లేదు. పూర్వకాలపు జిత్రకారులు చాల తక్కువ రంగులతో జిత్రముల వ్రాసిరి. అజంతాలోని చిత్రములు "అయిదురంగులు నొక రేఖ" (Five colours and a line") తో వ్రాయబడియున్నవి. కాని యీ బంగాళా చిత్రములందు ననేకరంగులకూటమి గానవచ్చుచున్నది. ఇందునను రేఖకు (line) ప్రాముఖ్య మొసంగబడుచున్నది. కాని యిందు వస్తువుల యాకారముగాని, వస్తుభేదముగాని, వస్తుదూరముగాని, వెలుగు ముగాని, బాగుగా జూడబడుటలేదు. బంగాళాదేశచిత్రకారుల యభిప్రాయము భావమునే చూపించుటయై యున్నది. అందువలన తక్కిన లక్షణము లెట్లున్నను, భావము స్పష్టముగా దెలియుచున్నచో నది మానసిక చిత్రముగా వారెన్నుచున్నారు. ఈ యభిప్రాయకారణమున, నీ నవమ కొందరు బంగాళాదేశపు చిత్రకారులు, బొత్తిగా వికారములుగా గానవచ్చు చిత్రములను వ్రాసి, భావగర్భితములని చెప్పుచున్నారు. బుద్ధిమంతులగు చిత్రకారులు, పాశ్చాత్యులలోను, భారతీయులలోను, ప్రపంచమున నేదేశమునందైన నున్నారు. నా రేవిధమున వ్రాసినను, సర్వలక్షణసంపూర్ణములై చావులేని చిత్రములనే వ్రాయుచుందురు. వారిని విడచి, తక్కిన సామాన్యచిత్రలేఖకులజూచినట్లైన, పాశ్చాత్యులలో భావహీనములగు చిత్రములును, బంగాళాదేశములో లక్షణహీనములగు చిత్రములును వ్రాయుచున్నారు.

ఆంధ్రదేశమున, ప్రస్తుతమున, నీమంచిచెడ్డల గ్రహించినబుద్ధిమంతులు, నూతనములగు మార్గములలో జొచ్చి చిత్రములవ్రాయుచున్నారు. ఇందు వస్తువుల యాకారములును వస్తుభేదమును, వస్తుదూరమును జూపించుచు, రంగులమైత్రి (Unity in colour treatment) గల చిత్రములను, భావగర్భితములుగా జూచుచున్నాము. ప్రస్తుతమున గానవచ్చు చిత్రములలో నీయుద్దేశములుగల చిత్రములు చాలవరకు నిజచిత్రలేఖనానైపుణితో నొప్పారుచున్నవి. కాని, యిందుగూడ, గొన్నిలోపము లున్నవి. వానింగూర్చి ముందు చర్చింపబడును.

మొత్తముపైన చిత్రలేఖనమున గల విధము లనేకములు. వానిలో దెలుపబడుచున్న భావము లనేకములు. వానిని ప్రపంచమున ననేకదేశములవారు వాడుచున్నరీతు లనేకములు. ఒక్కొక్క దేశములో నొక్కొక్క గుణము, ఒక్కొక్క లోపముగూడ గానవచ్చుచున్నది, పూర్వమునకంటె నిప్పుడు, చిత్రలేఖన మభివృద్ధిజెందినది. చిత్రలేఖకునకు ప్రపంచమున గౌరవము హెచ్చగుచున్నది. చిత్రలేఖనముయొక్క ప్రాముఖ్యము జనసామాన్యమునకు బోధయగుచున్నది. భారతదేశచిత్రలేఖనమునకు ప్రపంచమునందంతట గౌరవ మొసంగబడుచున్నది. నిజముగ నుత్తమపదవి భారతదేశచిత్రలేఖనమున కింకను రానున్నది.

ప్రేమతత్త్వము

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

ప్రేమతత్త్వనిరూపణము

(ప్రథమభాగము)



కూర్కి లేచిన వేళకును దల్లిపక్కలోఁ,
గనరానిచో మోముగందనేడ్చుఁ;
తల్లి రాఁజూచి పాదంబు లాడించుచుఁ,
బిలువ నవ్వుమోముతోఁ జేతులెత్తు;
తల్లిచేతులుచాచి 'దాదా' యనంగఁ బ్రాఁ,
కుచుఁ బోయి యొడిలోనఁ గూరుచుండుఁ;
బనిచేసివచ్చుతల్లిని జూచి పర్వెత్తి,
కదిసి నవ్వుచుఁ గాళ్లఁ గౌఁగిలించు;
నెల మఱపించినను దల్లి మొదటి కెప్పుడు, వెడలునోయంచు నెప్పుడు వెంబడించు;
నెంద తెల్లమి చేసిన సీనడించు, సర్వమును దల్లియే యంచు సంతసించు.

సీ. తండ్రి దవ్వులఁగని తమకించి పరుగెత్తి, కలకలనవ్వుచుఁ గలియఁబోవు;
నాతఁ డెందులకేని యరుగుచో దైన్యంబు, గదుర నెక్కడించుచుఁ గదిసియడుగు;
తినుబండములు నాకుఁ దెత్తువా యిప్పుడే, వత్తువా యనివెంటఁ బడుచు నడుగుఁ;
పులకించుతొక్కుఁబల్కులు పల్కుచును వేక్క, వచ్చి నాన్నాయంచుఁ బక్కఁ జేరుఁ;
తండ్రి పొరుగూరికేగిన తల్లిని మాటి, మాటికిని 'నాన్న యేఁడి యమ్మా?' యటంచు
నడుగు; నీరీతిఁ దలిదండ్రులందుఁ జిన్న, పిల్లలకుసాజముగనుండు ప్రేమఁ గనమె?

చ. జనకులఁ బిల్లలిట్లు సహజంబుగఁ గూర్మిని జూచునట్లుగాఁ
గనఁబడుచున్న నందులకుఁ గారణ మాత్మసుఖాభిలాష మే (౧)
యనఁదగి యాత్మరక్షకుల నవ్విధిఁ జూచుట యెల్లవారికిన్
జననముతోడఁ బుట్టినదినాఁగ నిదర్శనమౌను జూడుఁడీ!

చ. కనుఁగొనఁ దల్లి లేనికసుఁగందులు దండ్రిని బాసినట్టి నం
దనులును బెంచువారె తమతల్లులు దండ్రులుగాఁగ వారికిం
జనవయి ప్రేమఁజూపరె? విచారణచేయఁగ సౌఖ్యహేతువౌ
జనమునఁదోఁచునేప్పు సహజన్మగుణంబగు నాత్మరక్తికిన్.

(౧) 'ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి' శ్రుతి

గీ. పసితనంబిట్లు కడసంగ బాలికలకు, బాలురకు నాటలందు నిబ్బరపుఁగూర్మి
గదురు, నప్పుడు వారలాఁ కలియు దప్పి, కేనియును లెక్క చేయక యిల్లు మఱచి.

సీ. త్రొక్కుడు బిళ్ల, దూడుముఁ, బుల్లపిచ్చుకగూళ్లు, కాళ్లా గజ్జె, కుంటికాళ్లు,
పచ్చాకు, సరిబేసు, లచ్చనగాయ, లొప్పులకుప్ప, దాఁ గురుమూఁత, లిరుసు,
అలుకి, కొక్కొ, వా నాలప్ప, గొబ్బిళ్లు, చీఁకటిమొటికిళ్లు, చెమ్మచెక్క,
గుడిగుడిగుంచాలు, గుజ్జెనగూళ్లును, గుజగుజతేకులు, గోటిబిళ్ల,
కోఁతికొమ్మంచి, చెడుగుడి, కుండబంతి, పరుగుపంతము, బుప్పఁబట్ట లనెడి
యాటలాడుచు నుండు రేపాటనైన, వారివారికిఁ గనినట్లు వారువారు.

క. వారికి సహజము మధురాహారంబుల కోర్కి, మాడ్కి నాటలతమి, యా
కారిమి హెచ్చెయుల్లగి, కారంభంబగును దాని నణఁపక యున్నన్.

చ. మన మతి కోమలంబు చలమానము బుద్ధి, తదింద్రియంబులున్
దినదినవర్ధమానములు తీవ్రము, లాటలకూర్మి హద్దు దాఁ
టినఁ జెడుచేత లబ్బుట కడిందియె వారికిఁ? గాన నెట్లు వం
చిన నటునంగు వారి మృదుచిత్తము పెద్దలు పంపగాఁదగున్.

చ. గురుజనశిక్ష గల్గినను గొందఱచిత్తము మంచి త్రోవకున్
మరలకయున్నచందము జనులుం గులవిద్యలు నభ్యసింపఁ బాలురు
నతితోడ శిక్షఁ జనులుం గులవిద్యలు నభ్యసింపఁ గూ
ర్తురుగద, దానివారితమిఁ దోఁచిన మూఁడవ మార్గనందగున్

మ. అది కౌమారము, నిర్విచారదశ, విద్యాన్వర్తి ధర్మగ్రహా
స్పదకాలంబు, వికస్వరామలమనీషామానసంబున్ భవి
ష్యదవస్థాదృఢమూలబంధమగు ప్రాయం, బందు వారేమి నే
ర్చెదరో దేనికిఁగూర్తురో యదియ తచ్చిత్త స్థిరం బయ్యెడిన్.

చ. ఒకనికి విద్యయందు మతియొక్కనికిం గ్రయ విక్రయంబులం
దొకనికి శిల్పమందు నిఁకనొక్క నికిన్ వ్యవసాయమందు నొ
క్కొకనికి దారులోహవసనోప లమృత్క్రియ లందు వారి వా
రికి మది కెక్కినట్టి కలఁ బ్రేమ దగుల్కొను జీవికార్థమై.

చ. అఱువదినాలుగుంగలలయం దెదియో కల యొక్కఁడొక్కనిన్
గఱచును బ్రీతి, నాకలకుఁగాని వృథామతి చోరకర్మమే

నెఱుఁగుదుగాని యూరకోనఁ, జింత నిజంబు విపత్తుచేయ నే
తెఱఁగున నైన జీవనగతిం దలపోయని వెఱ్ఱులుందురే?

శా. ఆకౌమారముకం గుమారకుల యభ్యాసంబు లెట్లుండునో
లోకజ్ఞానము వర్తనం బెనయు మేలుం గీడు నట్లుండు, నా
లోకింపన్ ఋజువర్తనంబునకు నెట్లున్ మేలగుంగానఁ దా
మాకాంక్షింపఁదగుం గుమారులు సదభ్యాసంబులే యాత్మలోన్.

చ. అరయుమిఁ జేసి యల్పమతియాత్మసుఖంబున కెల్ల భంగులన్
దొరఁకొనుచుండుఁగాని, సుఖదుఃఖము లెప్పుడు దైవయుక్తిచే
దొరకొనునందు నాతనికిఁ దోఁపదు, కావున దైవచింత నే
మరుఁడుచు సాధువర్తనమునన్ సుఖయత్నముచేయఁగాఁ దగున్.

ఉ. కొందఱు చిన్ననాఁడు చెడుకూరిమి పాల్పడి బుద్ధిహీనులై
క్రిందును మీఁదుఁగానక చరించుటచేఁ గడగండ్లమారులై
వందురుచుండు రెండు నెలప్రాయమువచ్చిన వెన్కఁ గాననే
ర్వ్యందగు జీవనంబున కుపాయము గోర్కె మెయిం గుమారకుల్

గీ. కొంతమందికుమారు లత్యంతభక్తిఁ, దల్లిదండ్రులనుడి జవదాఁటకుండ
నిజకులోచితవిద్యలు నేర్చికొంద్రు, మానసము తత్కలాభ్యాసమగుచుగాఁక.

గీ. ఎవరిచిత్తంబు లేవృత్తు లిచ్చగించి, తత్ఫలప్రాప్తి కెంతయుఁ దత్తఱించు?
సకలమర్యాదిప్రేమ రక్షణముచూపె, కోర్కెలన్నింటికిని బ్రేమ కుదురుగాదె?

సీ. తలచేపి బీళ్ళఁబంతలఁ ద్రిప్పియయ్యాయి మృగములకదుపుల మేపువారు;
అదనుగన్గొని దున్ని పదనార వెదచల్లి, కలుపుతీయుచుఁ జేలు కాచువారు;
కొనుగోలు నమ్మకంబును గాంచి ధరవార్త లెఱిఁగి బేహారంబు నెఱపువారు;
పనివానితనము మెప్పునుగాంచ బహువిధ శిల్పకర్మంబులు చేయువారు;
నగుచు నయ్యాకుమారకులాత్మవృత్తు లభ్యసించుచుఁ, గోర్కెమైనందు నేర్పు
గదుర గడిదేఱుచుండుటకుఁ గారణంబు, భావికాలాత్మ సుఖలాభ పరతగాదె?

సీ. కడుదీనమగు మాధుకరజీవనంబుగాఁ బెంచి వేదములు వల్లించువారు;
పరదేశములకేగి గురుకులావాసకష్టములోర్చి శాస్త్రముల్ చదువువారు;
పూఁటకొక్కొకయింటి కూటి కాసించియాసించి కావ్యములు పఠించువారు;
అరుదైన యొజ్జల నాశ్రయించుచు వాద్య నృత్తగీతంబులు నేర్చువారు;
నగుచు నభిలాష మభిరుచి యభిమతంబు, దీరనావిద్యలం దెల్ల నారితేఱు;
వారలెందఱు లేరందుఁ గారణంబు, భావిసుఖకీర్తి ధనలాభపరతగాదె?

ఆంధ్రులు

న్యాయమూర్తి శ్రీ వేపా రామేశం గారు

ఆంధ్రవంశపు రాజులకు ఆంధ్రభృత్యులనియు, శాతవాహనులనియుఁ గూడఁ బేరు. మత్స్య, వాయు, బ్రహ్మాండ, విష్ణు, భాగవత పురాణములలో ఈవంశపురాజుల పేళ్లపట్టిక యీయఁబడినది. పురాణములందలి పట్టిక లన్నిటిలోను మత్స్యపురాణములోనిది శ్రేష్ఠమైనది. కలకత్తా హైకోర్టు న్యాయమూర్తియైన పర్జిటరుగారు పౌరాణికవృత్తాంతములను పరిశీలనాదృష్టితోఁ జదివి, తుదకు పౌరాణిక మూలము లన్నియు ఆదిభవిష్య పురాణము నుండి గైకొనఁబడినవని తేల్చియున్నారు. (Vide, The Purana Text of the dynasties of the Kali age by F. E. Pargiter) పురాణములందు వర్ణింపఁబడిన యీ వంశ మున్నదనుటకు శాసనములును, నాణెములును దాఖలా యిచ్చుచున్నవి. యీవంశము వారి మొదటిశాసనములు నానాఘాటు, నాసిక, కన్హేరీలలో మాత్రమే కాన్పించుచున్నవి. ఇవియన్నియు బొంబాయి రాజధానిలో బొంబాయి పూనాల కుత్తరమునఁ గలవు. ఇందున బట్టియు, ఋగ్వేదములోని యైతరేయ బ్రాహ్మణమునం దాంధ్రులు వింధ్యపర్వత [illegible] కుభయపార్శ్వములనుండు పుండ్ర, శబర, పుళిందులతోఁ బాటు పేర్కొనంబడి యుండుటంబట్టియు చూడఁగా మొదటి ఆంధ్రులు నిజాం రాష్ట్రమందలి యిప్పటి పైతానుప్రాంతప్రదేశమున నెచ్చటనో పరిపాలించినట్లు ఊహింపవచ్చును. ఈవంశపు రాజులలో నిస్సందేహముగ గౌతమపుత్ర శాతకర్ణియే శ్రేష్ఠుఁడు. అతనిరాజ్యము దక్షిణముగ నొకవేళ కృష్ణాతీరమునకు వ్యాపించియుండవచ్చును. అందు గుంటూరు మండలమందలి సత్తెనపల్లి దగ్గఱి అమరావతి చేరియుండుట మాత్రము నిశ్చయము. గౌతమపుత్రుని తరువాతి రాజులరాజ్య ముత్తరమున తగ్గి, గౌతమపుత్రుఁ డేలిన తెలుఁగు భాగము మిగులుటచేతఁ గావచ్చును. వారి శాసనములు తెలుఁగుదేశమున మాత్రమే కానవచ్చుచున్నవి. ఈ విషయముల ననుసరించి వింధ్యపర్వత ప్రాంతమున మొదట నొకతెగగా నుండిన ఆంధ్రులు ఆటుతరువాత ఇప్పుడు తెలుఁగుదేశ మనఁబడుదానిలో గొంత భాగమునకుఁ దమపేరు పెట్టిరనియు, అటుతరువాత నీ దేశమునకు ఆంధ్రదేశమని, ప్రజలకు ఆంధ్రులని, భాషకుకూడ ఆంధ్రభాషయని పేరువచ్చెననియు నూహింపవచ్చును.

ఈ వంశమునందలి మొదటిరాజుల చరిత్రతో మనకు జోక్యము లేకపోవుటచేత మనకథ గౌతమపుత్ర శాతకర్ణితోఁ బ్రారంభింపవచ్చును. ఆంధ్రరాజులలోఁ జాలమందికి పేరుబడసిన శాతకర్ణి [illegible]

వారిలో తల్లిపేళ్లనుబట్టి తెలియవచ్చువారు కొందఱు కలరు. ఉదాహరణము గౌతమీ పుత్రుఁడు; వసిష్ఠీపుత్రుఁడు; మాఢరీ పుత్రుఁడు. శాలివాహన అనునది శాతవాహన పదముయొక్క ప్రాకృతరూపము. అందువలన 'శాలివాహన' అనునది నిజముగ ఒక రాజపేరు కాదు. ఒక రాజవంశముపేరు. క్రీ. శ. ౭౮ లో శకము స్థాపించినవాఁ డని చెప్పఁబడు శాలివాహనుఁడు ఈ వంశమువారిలో శ్రేష్ఠుఁడై యుండవలెను. రాజ్య విస్తారమునుబట్టి చూచినను, సైనిక విజయములనుబట్టి చూచినను ఈ వంశము వారిలో గౌతమపుత్ర శాతకర్ణియే నిస్సంశయముగ శ్రేష్ఠుఁడు. ఈతఁడే యొకవేళ శకస్థాపకుఁడైన శాలివాహనుఁడై యుండవచ్చును. పుదుచ్చేరియందలి జోవ్యో దుబ్రెయల్ దొరగారి మతప్రకారము శకు లనఁబడు సిథియనుల నోడించినవాఁడు క్షాత్రప వంశజుఁడైన చష్టనుఁడు. ఈతఁడు గౌతమీ పుత్రుని క్రింద రాజప్రతినిధిగ నుండెను. శకులను జయించినవాఁ డీతఁడే యనియన్నను, రాజుగాక అతనికి సేనాధిపతిగనో, సామంత రాజప్రతినిధిగనో యున్నయాతఁడు శకము స్థాపించినాఁ డనుట సంభావ్యముగ లేదు. అదిగాక శాలివాహన శకస్థాపకుఁడు క్షాత్రపరాజను ప్రతీతి లేదు. సంగతు లన్నియు నీశకము శాలివాహన వంశమువారి దనిచెప్పుటకే సరిపోవునప్పుడు ఈ శకస్థాపనమును ఏ యితరవంశపు రాజునకో ఆరోపించుటకుఁ గారణము కనఁబడదు. గౌతమీపుత్రుఁడే శాలివాహన శ్రేష్ఠుఁడని, నిశ్చయించుటచేతను, అతఁడతని శాసనముల ననుసరించి ౨౪ సంవత్సరములు పరిపాలించె నని తెలియుటచేతను అతఁడు క్రీ. శ. ౭౮ మొదలు ౧౦౨ వఱకు రాజ్యముచేసి యుండవలెను. అతనిశాసనములలో రెండు నాసికలో నున్నవి. ఒకటి కార్లిలోఁ గలదు. అసిక, అస్మక, మూలక, సురాష్ట్ర (సౌరాష్ట్ర), కుకుర, అపరాంత, అనూప, విదర్భ, అకర, అవంతి, వింధ్య, అచవట (సాత్పురా కొండలు), పరిపట, సహ్య (సహ్యాద్రి కొండలు), కన్హగిరి, మాంక, శ్రీతాన (శ్రీశైల), మలయ, మహేంద (మహేంద్ర), శ్వేతగిరి, చకోరములకు అతఁడే యధిపుఁడు. అతని తల్లిపేరు గౌతమీ బాలశ్రీ. అతనిభార్య వాసిష్ఠి. అతని కుమారుఁడు వాసిష్ఠీపుత్ర శ్రీపులమాయి.

అతని కుమారుని పరిపాలనమునాఁటి శాసనములు అమరావతి, నాసిక, కార్లిలలోఁ గానవచ్చుచున్నవి. వాసిష్ఠీపుత్ర శ్రీపులమాయి క్రీ. శ. ౧౦౨ మొదలు ౧౩౦ వఱకు పరిపాలించెను. గ్రీకుచరిత్రకారుఁడైన టాలెమీ ఈతనిని పేర్కొనియున్నాఁడు. పైఠాన్ అతని రాజధాని యని పేర్కొనఁబడినది (సం ౬-౧౮౨). పరిపాలనా ప్రారంభదశలో పులమాయికి అతనిముత్తవతల్లి బాలశ్రీ బహుశః తోడ్పడియుండవచ్చును. ఈమె శాసనము నాసికలోఁ గలదు. పులమాయి తరువాతిరాజు వసిష్ఠీపుత్ర శివశ్రీ బహుశః ఈతఁడే క్షాత్రపరాజగు రుద్రదమనునిచే నోడింపఁబడినవాఁడై యుండవచ్చును.

రుద్రదమనుఁడు గౌతమపుత్రుని క్రింద రాజప్రతినిధిగనుండిన చస్తనుని మనుమఁడు. గుజరాట్‌లోని జూనాగఢములోఁ గల క్రీ. శ. ౧౫౦ నాఁటి రుద్రదమనుని యొక్క శాసనము ననుసరించి యాతఁడు శాతవాహనుల నోడించి నట్లును, దగ్గఱబంధుత్వ ముండుటచేత శాతవాహనరాజును జంపక విడిచినట్లును తెలియుచున్నది. కనేహరిలోని యొకానొక శాసనమున వసిష్ఠీపుత్ర శాతకర్ణి రాణి మహాక్షాత్రప రుద్ర...... కూఁతురని తెలుపఁబడినది. ఇందున బట్టి రుద్రదమనుఁడు ఒకానొక శాతవాహనరాజమామగారని యూహింపవచ్చును. కాని యీక్రింది వంశవృక్షము ప్రకారము పులమావి రుద్రదమనుని అల్లుఁడగుటయసాధ్యము,

గౌతమీపుత్రుఁడు..సమకాలికుఁడు..చస్తనుఁడు
| (క్రీ. శ. ౭౮-౧౦౨)
పులుమావి(క్రీ.శ.౧౧౨-౧౩౦) జయదమనుఁడు
|
రుద్రదమనుఁడు
(క్రీ. శ. ౧౩౦-౧౫౦)

కావున శివశ్రీ కూడ వాసిష్ఠీపుత్రుఁడగుటచేత అతఁడైన రుద్రదమనుని యల్లుఁడై యుండవలెను; లేదా, అతనితరువాత వచ్చిన శివస్కందుఁడుకూడ వసిష్ఠపుత్రుఁడగుటచే నతఁడైనఁ గావలెను. అమరావతిలోని 'శ్రీ శివమక శాత' అనురాజశాసనము బహుశః శివశ్రీదై యుండవచ్చును. శివశ్రీ క్రీ. శ. ౧౩౦ మొదలు ౧౩౭ వఱకు ౭ ఏండ్లు పరి...ంచెను. శివశ్రీ తరువాత వచ్చినవాఁడు ...వస్కంద శాతకర్ణి. అతఁడు ౧౩౭ మొదలు ...౪౪ వఱకు నేడేండ్లు పాలించెను. అతని ...రువాతివాఁడు యజ్ఞశ్రీ శాతకర్ణి క్రీ. శ. ౧౪౪ మొదలు ౧౭౩ వఱకు రాజ్యమేలెను. ఈతని శాసనములు నాసికలోను, కన్హేరిలోను కృష్ణాజిల్లాలోని చిన్నా అను గ్రామమునను గానవచ్చుచున్నవి. అటుతరువాత మఱి ముగ్గురు రాజులు కలరు. (౧) విజయుఁడు (౨) చండశ్రీ (౩) రెండవ పులమావి. రెండవ పులమావిశాసన మొకటి బళ్లారిజిల్లాలోని మైకదోనిలోఁ గానవచ్చుచున్నది. వింధ్యపర్వతముల కుత్తరమున మహాక్షాత్రపుఁడగు రుద్రదమనుఁడు లాగుకొనిన ఆంధ్రరాజ్యమును చివర ఆంధ్రరాజులు తిరిగి సంపాదింపలే దనుట స్పష్టము. పురాణముల ప్రకార మీ వంశము ౪౩౦ సంవత్సరములు పాలించినపిదప క్రీ. శ. ౧౯౬ వ సంవత్సర ప్రాంతమున అఖరై యుండును. ఈ వంశము శ్రీముఖునితో క్రీస్తు పుట్టుటకుఁ బూర్వము ౨౩౪వ ప్రాంతమున ప్రారంభమై యుండవలెను.

అశోకుఁడు తన శాసనములలో నీ వంశమును పేర్కొనియున్నాఁడు. శాలివాహన శకము; తెలుఁగుదేశమునకు, భాషకు, ప్రజలకు వచ్చినపేరు ఇవిమాత్రమే యీ వంశము వారి వని చెప్పుకొనుటకు నేటికిని మిగిలి యున్నవి. ఆంధ్రుల శాసనములు ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపితో నున్నవి. ఈ లిపి లోనే మహాచక్రవర్తి అశోకుని శాసనములు కలవు. ఆధునిక ద్రావిడలిపి దీనినుండియే వచ్చినది. ఈ వంశమువారు బౌద్ధభిక్షువులకు దానధర్మములు చేసినట్లు కన్పట్టుచుండుట చేత వారు బౌద్ధమత పోషకులని చెప్పవచ్చును. ఆంధ్రవంశమువారి నాణెములను గుఱించి రేప్సన్ దొరగారి భారతీయ నాణెముల పట్టిక (Rapson's Catalogue of Indian Coins) అనుగ్రంథమున వివరముగ...

ఆంధ్రులు లేక ఆంధ్రభృత్యులు లేక శాతవాహనులు

ఆంధ్రదేశము పరిపాలించిన యీవంశపు రాజులపేర్లు

(1) గౌతమీపుత్ర శ్రీ శాతకర్ణి (పరిపాలనము క్రీ. శ. ౭౩ మొదలు ౧౦౨ వఱకు)
(2) వసిష్ఠీపుత్ర శ్రీపులమాయి ... క్రీ. శ. ౧౦౨ ... ౧౩౦ ...
(3) వసిష్ఠీపుత్ర శివశ్రీ శాతకర్ణి ... క్రీ. శ. ౧౩౦ ... ౧౩౭ ...
(4) శివస్కంద శాతకర్ణి ... క్రీ. శ. ౧౩౭ ... ౧౪౪ ...
(5) గౌతమీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి ... క్రీ. శ. ౧౪౪ ... ౧౭౩ ...
(6) విజయుఁడు ... క్రీ. శ. ౧౭౩ ... ౨౭౯ ...
(7) చండశ్రీ శాతకర్ణి ... క్రీ. శ. ౧౭౯ ... ౧౮౯ ...
(8) పులమాయి (రెండవవాఁడు) ... క్రీ. శ. ౧౮౯ ... ౧౯౬ ...

ఇందుకు ప్రమాణములు:—౧. పురాణములు

మత్స్య, విష్ణు, భాగవతపురాణములో పైని పేర్కొనిన అందఱురాజులనుగురిం
చియుఁ జెప్పఁబడినది కాని విష్ణు భాగవతపురాణములలో ఎవరెవ రెన్నేండ్లు పరిపాలించినది
చెప్పఁబడియుండలేదు. వాయు పురాణమునందలి పట్టికలో మొదటి పులమాయి, శివశ్రీ శాత
కర్ణి శివస్కంద శాంతకర్ణి - వీరిపేళ్లు లేవు; బ్రహ్మాండపురాణమున విజయుఁడులెక్క మిగిలిన
అందఱు పేర్కొనంబడియున్నారు. పురాణపుపట్టిక లన్నిటిలో మత్స్యపురాణమందలిది
ఉత్తమమైనది.

౨. నాణెములు

రేప్సన్ దొరగారు రచియించిన 'భారతీయనాణెముల పట్టిక' అను గ్రంథమున
వసిష్ఠీపుత్ర శ్రీపులమాయి నాణెములను గురించి ౨౦-౨౩ పుటలలోను, శివశ్రీనాణెములను
గురించి ౨౯ వ పుటలోను, చండశ్రీనాణెములను గురించి ౩౨-౩౩ పుటలోను, గౌతమీ
పుత్రయజ్ఞ శ్రీ శాతకర్ణి నాణెములనుగురించి ౩౪-౪౧,౪౨ పుటలలోను వివరముగఁ దెలుపఁ
బడినది. ౨౪ వ పుటలో శ్రీ...స్వామి అనువాని నాణెములనుగూర్చి తెలుపఁబడినది కాని
యాతఁడెవరో వివరముగఁ దెలియవచ్చుటలేదు. కడపలో దొరకిన శాతవాహనులకు సంబం
ధించిన కొన్ని నాణెములను గురించి ౨౭ వ పుటలోఁ దెలుపఁబడినది. కాని వాటిమీఁది
పేరు స్పష్టముగఁ దెలియుటలేదు. ఇట్లే ౨౭,౨౬,౨౮,౨౯ వ పుటలలో మఱికొన్ని ఆంధ్ర
రాజులనాణెములనుగూర్చి తెలుపఁబడినది. ఈ నాణెము లన్నియుఁ దెలుఁగుమండలము
లలో దొరకినవే కాని వాటిమీఁది పేళ్లుకూడ స్పష్టముగఁ దెలియకపోవుటచేత అవి యెవ
రివో చెప్పుటకు సాధ్యముకాదు. ౪౬,౪౯ పుటలలో శ్రీరుద్రశాతకర్ణి యని చెప్పబడు నాణె
ములను గురించి కొంత తెలుపఁబడినది కాని యాతనిపేరు పురాణాదులలోఁ గానరాదు.

సంకేతాక్షరములకు వివరణపట్టిక

ఎ. ఇం.	ఎపిగ్రాఫియా ఇండికా.
పు.	పుట.
సం.	సంపుటము.
పట.	పటము.
ఆ. స. వె. ఇం.	ఆర్కియలాజికల్ సర్వే వెస్టరన్ ఇండియా.
అ. లూ. నెం.	అప్పెండిక్సు లూడర్సు నెంబరు.
ఆ. స. సౌ. ఇం.	ఆర్కియలాజికల్ సర్వే సౌత్ ఇండియా.
బొం. గెజ.	బొంబాయి గెజటీర్.
భాం. ట్రాన్స్. ఇంటర్. ఓకాం.	భాండార్కరు ట్రాన్సాక్షన్సు ఇంటర్నేషనల్ ఓరియంటలు కాంగ్రెస్.
ఎ. హి. ద.	ఎర్లీ హిస్టరీ డక్కను.
ఇం. ఏం.	ఇండియను ఏంటిక్వరీ.
జ. బొం. రా. ఏ. సొ.	జర్నల్ బొంబాయి రాయల్ ఏషియాటిక్ సొసయిటీ.
ఎ. రి.	ఎపిగ్రాఫి రిపోర్టు.

3. ఆంధ్రదేశమును బరిపాలించిన ఆంధ్రవంశపురాజుల శాసనములు

రాజు పేరు	శాసనము ఉన్న స్థలము	పరిపాలన సంవత్సరము	వివరములు	శాసనవిషయము లే గ్రంథము లందు ప్రకటితమైనది.	విశేషాంశములు
గౌతమీపుత్ర శ్రీశాతకర్ణి	నాసిక	18	రెండవపక్షము, వర్ష ఋతువు, ౧వదినము	ఎ.ఇ.సం౮. పు.౭౧పట:౬:౪; ఆ.స.వె.ఇం.సం౪. పు౧౦౪. పట౫౩:౧౩; ఎ. ఇం. సం౧౦. అ. లూ. నెం౧౧౨౫రు.	
	కార్లి	18	వర్ష ఋతువు,౪వ పక్షము, ౧వదినము	ఎ.ఇం.సం౭. పు౬౪పట౨:౧౯; ఆ.స.వె.ఇం.సం౪.పు౧౧౨ పట ౫౪:౨౦; ఎ.ఇం.సం౧౦.అ.లూ.నెం౧౧౦౫ రు.	
	నాసిక	24	గ్రీష్మఋతువు, ౨వ పక్షము౧౦వదినము	ఎ.ఇం.సం.౮. పు౭౩పట౨:౫;	
		24	వర్ష ఋతువు, ౪వ పక్షము, ౫వదినము	ఆ.స.వె.సం.౪. పు ౧౦౫,పట౫౩:౧౪; ఎ.ఇం.సం౧౦.అ.లూ. నెం౧౧౨౬రు.	

	రాజు పేరు	శాసనము ఉన్న స్థలము	పరిపాలన సంవత్సరము	వివరములు	శాసనవిషయము తెలియు గ్రంథము లందు ప్రకటితమైనది.	విశేషాంశములు
2	వాసిష్ఠీపుత్ర శ్రీపులమాయి (i)	అమరావతి	—		ఆ.స.సౌ.ఇం.సం౧.పు౧౦౦, పట౫౬:౧; ఎ.ఇం.సం౧౦.అ.లా. నెం౧౨౪౮౭రు.	
		డిటో	2	హేమంతఋతువు ౪వపక్షము, ౬ లేక ౭వ దినము	ఎ.ఇ.సం౭ పు౬౪పట౬:౨౫. ఆ.స.వె.ఇం.సం౪. పు౧౦౪, పట౫౪,పు౧౫. ఎం.ఇం.సం౧౦.అ.లా. నెం౧౧౪౮రు.	
		నాసిక్	6	గ్రీష్మఋతువు, ౫వ పక్షము	ఎ.ఇం.సం౭.పు౫౯,పత౧:౧; ఆ.స.వె.ఇ.సం౪.పు౧౦౪, పట౫౪,పు౧౬; బొం.గెజ.సం౧౬.పు౫౪౪; ఎ.ఇం.సం౧౦అలా. నెం౧౧౨౨	
		కార్లె	7	గ్రీష్మఋతువు, ౫వ పక్షము, ౧వ దినము	ఎ.ఇం.సం౮ పు౬౧పట౨:౧౪; ఆ.స.వె.ఇం.సం౪ పు ౧౦౪, పట౫౪:౧౪. ఎ.ఇం.సం౧౦.అ.లా. నెం౧౧౦౦రు	
		నాసిక్	19	గ్రీష్మఋతువు, ౨వ పక్షము, ౧౩ దినము	ఎ.ఇం.సం౭,పు౬౦,పత౧:౨ ఆ.స.వె.ఇం.సం౪.పు౧౦౭, పట౫౨:౧౮ [౧౮౭౪౮ పు౩౦౪ భా.ట్రాన్స్.ఇంటర్.ఓ.కాం. ఎ.హి.డ. పు ౩౧౪ బొం.గెజ.సం౧౬.పు౫౫౩; ఎ.ఇం.సం౧౦.అ.లా. నెం౧౧౨౩రు.	
		డిటో	22	గ్రీష్మఋతువు, — పక్షము, ౯ వదినము	ఎ.ఇం.సం.౭, పు ౬౫,ప౨:౩. ఆ.స.వె.ఇం.సం౪. పు ౧౧౦, పట౫౨:౧౯. భాం.ట్రాన్స్.ఇంటర్.ఓ.కాం ౧౮౭౪. పు ౩౧౪ ఎ.ఇం.సం.౧౦.అ.లా. నెం౧౧౨౪రు.	
		కార్లె	24	హేమంతఋతువు, ౩వ పక్షము, ౨వ దినము	ఎ. ఇం. సం౮. పు౬౪౧.పత:౨; ఆ.స.వె. ఇం. సం౪. పు ౧౧౩, పట౫౪:౨౧; ఎ.ఇం.సం౧౦.అ.లా. నెం౧౧౦౬రు.	౨౦వసం|| నాటిశాసనము నందు ఉదాహరింపబడినది.

	రాజు పేరు	శాసనము ఉన్న స్థలము	పరిపాలన సంవత్సరము	వివరములు	శాసనవిషయములు గ్రంథము లందు ప్రకటితమైనది.	విశేషాంశములు
3	శివ శ్రీశాతకర్ణి.	కన్హేరి			ఆ.స.వె.ఇం.సం౫-పు ౭౫, పటము౫౧:౧౧; ఇం.ఏం.సం౧౨,పు౨౭౩; ఎ.ఇం.సం౧౦.అ.లూ. నెం౯౯౪వ.	ఇది వసిష్ఠపుత్ర శివశ్రీశాతకర్ణి రాణిది.
		అమరావతి			ఆ.స.సౌ.ఇం. సం.౧. పు.౬౧ పటము౫౬:౪౯; ఎ.ఇం.సం౧౦.అ.లూ. నెం౧౨౪౮వ.	
5	యజ్ఞ శ్రీశాతకర్ణి	కన్హేరి		గ్రీష్మఋతువు, ౫వ పక్షము	ఆ.స.వె.ఇం.సం౫. పు.౭౫, పటము౫౧:౮; జ.బొం.శా.ఏ.సొ.సం౬ పు.౮; ఎ.ఇం.సం.౧౦.అ.లూ. నెం౯౮౭వ.	
		నాసిక	7	హేమంతఋతువు, ౩వ పక్షము౧దినము	ఎ.ఇం.సం౮. పు౯౪,పు౧:౨౪ ఆ.స.వె.ఇం.సం౪. పు ౧౧౪, పటము౫౫:౨౪ ఎ.ఇం.సం౧౦.అ.లూ. నెం౧౧౪౬వ.	
		కన్హేరి	16	మొదటిపక్షము, పంచమదినము	ఆ.స.వె.ఇం.సం౫,పు.౭౯, పటము౫౧:౧౪; జ.బొ.శా.ఏ.సొ.సం౬ పు౮౪; ఎ.ఇ.సం౧౦.అ.లూ.నెం౧౦౨౪	
		చిన్న (కృష్ణాజిల్లా)	27	హేమంతఋతువు, ౪వ పక్షము, ౫వ దినము	ఎ.ఇం.సం౧.పు.౯౬; ఎ.ఇం.సం౧౦.అ.లూ. నెం.౧౩౪౦వ.	
	చంద్రశ్రీ	కొడవోలు (పిఠాపురము దగ్గఱది)			ఎ.ఇం.సం౧౦.అ.లూ. నెం౧౩౪౧వ.	
8	రెండవ పులమాయి	మ్యాక్దోని (బళ్లారిజిల్లా)			ఎ.ఇ. సం॥రము ౧౯౧౫-౧౬.	



ప్రణయకోపము

అడివి బాపిరాజు గారు, బి. ఏ.,

ఏమి చేసేదండీ బాబు,
నేనేమీ చేసేదండి బాబు!
నా మాటామంతీ లేక-మత్తోరింటికెళ్తే-ఏ॥

ఎట్టాగన్నేరంటి
ఏపూ మొగ్గా పెదిమె
ఇట్టేవిరిచేసేసిందిసామి;
ఒట్టాపెట్టాకుంటానంది - దాని
చుట్టాగిరిసిగీసుకొంది - నేను
తిట్టాకొన్నానన్నివింది - బాబు
నా చుట్టాలల్లోనాకు-మాపూతప్పించేస్తే-ఏ॥

ఎల్లాప్రేమించానో
ఎల్లాలాలించానో
చల్లావెలుగూచంద్రుడెరుగు;
పాలముకల్లావెళ్లివచ్చినంత
పక్కపిల్లాఅందీయివ్వకొంత
వేడి-నీళ్లూతానామాడిరొంత
పెరుగూఅన్నంమెక్కి- పిట్టల్లాగాప్రంటి-మే!

జామాతోటాకన్న
సంగాపాలమూకన్న
వంగోలుపెదగిత్తకన్న,
ఎంతపొంగూతునేప్రేమలిస్తి;
సంతరంగూచీరాలన్నోదెస్తి;
రెండు-బంగారపూముఱుగులేస్తి;
పైన-బంగాబుంగ్రాపూలబోస్తి;
ఏళ్లకొంగూకట్టిగ్రుంకులాడ్తి;
నా సంగాతంతాఎరిగి-సాగేపుట్టింటికి-ఏ॥

గంటానిముసమైన
కాస్తఘడియలైన
నన్నొదిలితానుండ లేదు;
కావిడడితే కూడాబిండెతెచ్చె;
పాలముకదలా కూడూపట్టుకొచ్చె;
ఊరు-వదలా గుండెరొమ్మునాన్చె;
దానిపలుకూకులుకూతీపి
నన్నెవెలుగూకనక-ఎన్నినాళ్లుంటాను-ఏ॥

నే నేమీ చేసేదండి బాబు
నే నేమీ చేసేదండిసామి
నా మాటామంతీ లేక-మత్తోరింటికెళ్తే-ఏమి॥



కొత్తపల్లి సూర్యారావు గారు

(తృతీయభూమిక)

శ్రీ మించు మించు మించుల
తో మురిపముచూపుజడల దూముడిగల
సామజముఖుదయ నలువది [యా
నేమపునీతులునువచ్చి నిల్చును మదిలోఁ.

గీ. ఎన్నఁడును బల్కరింపక యున్న వారి
కైన సజ్జనులొసఁగుదు రరిగి ధనము
చేయి కొనిపోయి పెట్టు రుచిగలభోజ్య
వస్తువుల నాలుక కదేమి పలుకరించె? ౨

చ. అకలుషమానసు ల్పలుకు
నట్టికటూక్తుల మేలు చేకుఱుఁ
సకలుషమానసుల్పలుకు
చల్లనిపల్కులు మేలుచేయులే;
వకుటిలవృత్తి శాక్యముని
యంజక ఋష్యనాల్లో శూలికిఁ
శుకతురగుంపు వైచినవి
శుద్ధసుమంబులో ప్రీతి చూడుమా! ౩

సీ. ఒకరియొద్దనున్న యొకవస్తు వదివారు
తమకు నీయరేని దగినవాని
నొక్కమధ్యవర్తి నుంచికొందురు గోవు
లు దూడఁ బెట్టి పడసినట్లు. ౪

కుల కుపకరింపకయుండ నున్నలోభి
త్తమును దాత గొని యిచ్చు పేదవారి
కబ్ధిలోనున్నయుప్పనీ రంబుదంబు
గ్రోలిపానార్హమగువాన గురియునట్లు. ౫

గీ. గాఢమగుచెల్మిచెడి వెన్కఁ గదిసెనేని
దొంటిరీతి సుభావంబు లుంట కల్ల
యొలువఁబడియాకబియ్యమునుండితొలఁగి
కలసినపుడుండునే యట మొలుచుశక్తి? ౬

గీ. అతిదృఢప్రేమగలయట్టి సతియుఁబతియు
నెప్పుడును నొక్కధర్మమే యెంచుచుంద్రు
తామరలఁ బోలువికచనేత్రములు రెండు
నొక్కవస్తువునేచూచు చుండునట్లు. ౭

క. కడలేనియెల్ల విద్యలఁ
బడసితిమని గర్జలేల పండితులారా!
దడబడలు సేయుజలధియుఁ
బడదేమునిచేత సందె వార్చెడువేళఁ? ౮

గీ. మనసును వశంబుగాసేక మట్టుమీఱు
కోపమును లోనలోననే కుదురఁబెట్టు
వలదపొడిచిన నెడ్లలోపలనె నిల్పు
కొందురో పోతగట్టులు గొట్టివైతొ? ౯

క. బలముగలవారిఁ జేరన
బలహీనులుఁ బగఱఁగాంచి భయపడరెం
మలయల్లుజడలఁ గలయహి [దుఁ
పులుఁగులతేనిఁ గని భయముఁ బొందునె
[చెప్పుఁడా! ౧౦

గీ. తమకొఱఁతలను దీర్చికోఁ దలఁప రోరుల
కొఱఁతలను దీర్పఁ బెద్దలు గోరుచుంద్రు
చంద్రుఁ డందంసి యులుబురు ల్చెదరఁగొట్టఁ
జూచుఁ దనలోనికందు నెంచుకొనఁబోఁడు.

గీ. ఐదుదుష్టేంద్రియము లేచి యజ్ఞ సంటి
త్రిష్ణాచండును బండితు కేఁపలేవు
చోరుగుతుక్కను సుడిగాల్లు చుట్టిత్రిష్ణఁ
గాని తార్కికంబంబును గదవఁగలవె? ౧౨

గీ. కష్టపడుచు నవద్వారకాయమందఁ
బ్రాణములు పోకనిలుచు టబ్రంబు; చిల్లి
కుండలోఁ బోసినజలంబు లుండు టబ్ర
మగు నొకాజీపోవుటయబ్రమగునొ చెప్పుడ?

గీ. హానివృద్ధులుగల యర్థ మరసి పెద్ద
లర్థులకు ననుగుణముగ నదన నొసఁగు
దురు; బహుళశుక్లపక్షచంద్రునికిరణము
లవని కుపకార మొనరించు నట్లుగాను ౧౪

గీ. తఱుఁగని ధనంబుతోడ నుద్భవము నొంది
నారమని ధనులార! చెందకుఁడు గర్వ;
మంత బంగారుకొండ హేమాద్రి యొకని
మొడమ చేతనుబడివంగ నెఱుకలదె? ౧౫

గీ. జగముపైఁ బ్రీతిలేని యాజనున కెంత
ధనము భూములు నున్న వృథాతలంప
మూఁగవానికి సద్గ్రంథములును గన్నుఁ
గ్రుడ్డివానికి దీపంబుఁ గొఱయెకాదె. ౧౬

గీ. తమ్ముఁ దమతాతతండ్రులఁ దలఁచి ఘనులు
హీనులను జేరి ధనమిచ్చి వృద్ధిపఱుతు
రాత్మగాంభీర్య మరయక యంబురాశి
యుప్పళంబునకుం జాఱి యుపకరించు. ౧౭

గీ. అర్థులకు దానమిచ్చి మా యయ్యకేద
వడియెనని పుత్త్రుఁడిచ్చుటయుడుగఁబోఁడు
పంట్లగెల లోకమునకిచ్చి వడినయరఁటి
దుంపపిలకలు పెరిఁగి ఫలింపకున్నె? ౧౮

గీ. శాంతవాక్యంబులకుఁ గడు జగము తుష్టి
నందుఁ గఠినోక్తులకుఁ దుష్టినంద దెపుడుఁ
జంద్రకిరణంబు వెడలిన జలధి యుబ్బ
సూర్యకిరణంబునకు నుబ్బ సూపునెక్కొ-

గీ. సజ్జనులు కాఁగఁ బెద్దలు సమ్ముఖులగు
దురు విముఖులగుదురు కాఁగ దుష్టజనులు
తీయమామిడి పర్యైర దిరుఁ జిగురు
వెట్టు వడగాడ్పునకు బుల్ల విఱుగు ముదురు.

గీ. ఒరులకష్టములను గాంచి యుద్వేఁ బెద్ద
లాత్మకష్టములట్టులె యడలువారు
తక్కనవయవములకు బాధజనియింపఁ
గన్ను గనుఁగొని దుఃఖింపఁ గాదె జగతి

గీ. లక్షణమెఱుంగనట్టి యల్పజ్ఞచదువు
గడబిడలు లక్షణజ్ఞని గనెఱువలకె
కలజగం బెల్లముంచెడు గంగయలవు
శంకరుని జడఁ గాంచిన సరుదుకొనదె. ౨౨

గీ. గుణముగలవారిఁ బండితు ల్గోరుచుంద్రు
కులముఁ బాటింపఁబోవరా గుణులయెడలఁ
బాముతలఁ బుట్టుమణి కాసపడినయట్లు
పాల్కడలివిసమున కాసపడరు గాదె. ౨౩

గీ. ఎంతవైరాగ్యచిత్తుండు నెంతతపసి
గాని సంతతకామినీగణపరిచ
గైన దిటవుచెడుం జీమ లస
బ్రాఁక నఱుగ దెకతనంపురాల ౨

గీ. గుణులగుణములఁగనియును గొదవలెంచు
వారిగుణ మది యేమన వచ్చుఁ జెంట్లు
మధురముగఁ బాడుపూఁగుత్తి మాని వేప
కాయనేగద వెదకును గాకి వనిని. ౬౧

గీ. పండితులు మూర్ఖు సేవింపవత్తురేని
వారిగౌరవ మదితక్కువ యగునెందు
నెంతబరువైనవస్తువు లేని వచ్చి
పడవయెక్కినఁ దేలికపడవటయ్య! ౬౨

గీ. అల్పమానంబుతోఁ దోఁచు నధికు దేహ
పరిమితినిబట్టి విద్య నేర్పఁజాలేము
కిరణమ్మునకంటెఁ బావకకణ మదియెంతొ
యంతయేగాని మింటలే దనఁగఁదగునె? ౬౩

గీ. కోవిదులు ప్రత్యుపకృతిని గోరకుండఁ
జేతనైనంత శ్రమపడి చేయుదు రుప
కృతిని దంతములే యుపకృతిని గోరి
నమలి రుచ్య పదార్థము లాన్నల్కకిడును?

గీ. అరఁటిపండుకై పచ్చికాయయును బనికి
వచ్చు ముషిడి ఫలించినఁ బనికిరాదు
కోపగించియుండియు ఘను లోకరువారి
కిడుదు రిడుదు రయల్పులు హ్వాప్తులయ్యు?

గీ. పరమపురుషునితోఁగూడు భవ్యమతియు
దేహకష్టము లెక్కకుఁ దేఁడు మడిని
నిండుబింబంబులోనుండు మృగము భూమి
పైనిగలపెద్దపులిఁజూచి భయపడునొకో.

గీ. క్రూరుఁడై కాలుఁ డసువులు గొనఁగరాక
మునుపె దానధర్మంబులు చనును జేయ
నేలురాకుండఁ గఱగట్టు లేర్పరింప
కొత్తుకొనివచ్చినపు డేమి యొనరి చెడవు?

గీ. సజ్జనులు తమయాపద సరకుసేయ
కితరులకు సాయ మొనరింప నెంచుచుంద్రు
కట్టెఁగోని తలపైఁ గొట్టఁగాఁ దలంప
హస్త మడ్డపడుం దన యంతఁ గనదు.

చ. చదివి సమస్తశాస్త్రములు
సారమెఱుంగఁగ లేక యెవ్వఁడే
మొదలిడు ధర్మకార్యములు
ముఖ్యఫలం బొనగూర్ప వెన్నఁడున్
ముదిరినచేవబల్లదళ
ము న్మురిపంబునునైన తల్పుగాఁ
గుదిరిననేమి జేనెఁ డాక
గొండ్లెము లేక యదేమి చేసెడున్.

గీ. అల్పునకుఁ గిక్కురాకుండ నడఁగునట్లు
వలయుఁ బొగడ నధికునకు వలదుగాదె!
చుట్టుదిరుగఁ జెలువునకుఁ గట్టవలయు
వలయునే మహాంబునిధికిఁ దెలియుమయ్య!

గీ. యోగ్యునకు నిందపై భయముండుఁగాని
యుండునే యయోగ్యునకు నాయుడుటు చ
జ్యోతిగలకన్నుచీకటి స్రుక్కు, లొట్టవోఁడ
కన్ను స్రుక్కునె ప్రళయాంధకారమునను?

గీ. విద్యగలవాని మెత్తురు పెద్ద లెప్పు
డితరులకు వారితోఁ బని యేమిలేదు
అరఁటిపండునకును క్షీర మానపడును
పుల్లకల్లెలపడు నాన పోల్చికొనుడు. ౬౮

గీ. పాత్రునకు దాన మిత్తు రపాత్రునకును
లేదని వచింత్రు యోగ్యు లెల్లిదముచేసి
సస్యమునకైతెదరో యంత్రజలము వనము
లోని వైశ్యాదులకై తెదరో నరయఁగ. ౬౯

గీ. ఘనుల మ్రోలను దనుగొప్పఁ గానఁబఱచు
కొనెడు మూఢులయున్నతి కొంచెపడును
వింధ్యమంతటి కొండయు వీఁకదక్కి-
చదికిలంబడదే యగస్త్యముని మ్రోల?

గీ. మంచివారలతో మైత్రి మాటిమాటి
కెచ్చుఁగను జెడ్డవారితో నెచ్చఁబోదు
కాయముదిరినఁ గోయఁ బక్వమయి భోజ్య
మగును లేఁబిందె గోసిన నగునె పండు?

గీ. పూవు వికసించినన్నాఁడె తావియుండు
మఱుదినంబున నుండియు మ్రగ్గిచెడును
ఆజ్ఞతోఁ జెల్మిచేసిన యపుడె సుఖము
పిదప నెల్లప్డు దుఃఖమే పెంచు నిజము.

గీ. హేమమయరత్నభూషల నెల్లదాల్చి
రాజు లవిలేనికవులతో రారు తులకు
వివిధభూషణములుదాల్చు నవయవంబు
లక్షితాల్పని కన్నుతో నగునె యీడు?

గద్యము

ఇది సుప్రసిద్ధ శివప్రకాశస్వాములు రచియించిన నన్నెఱి యను ద్రావిడనీతిపుస్తకమునకుఁ గ్రొత్తపల్లి సూర్యరావు కావించిన యాంధ్రపరివర్తనము.

నీ తి భ వ న ము

ఉపోద్ఘాతము

అవ్వయారు:— పాండ్యుల పరిపాలనములోని మధురలోఁ గడపటిసంఘ మున్నకాలమునందుండిన పండితురాలు. ఆమెతండ్రి భగవన్, తల్లి, ఆది. ఈదంపతులు తామేగ్రామములోనుండఁగా నేబిడ్డపుట్టునో యాబిడ్డ నాగ్రామములో విడిచిపెట్ట వలయునని శపథము చేసికొనిరి. చోళదేశములో ఉఱయూరను గ్రామమున ధర్మశాలలో నుండఁగా నీ యవ్వపుట్టినది. ఈమెయే వారికి మొదటిసంతానము. తర్వాత మఱియేడ్గురు పుత్రులుపుట్టిరి. వీరిలో తిరువళ్లువనాయనారను నతఁడు విద్వాంసుఁడు. తమ యేర్పాటుచొప్పున నుఱయూరులోఁబుట్టిన బిడ్డను విడిచిపెట్టుటకుఁ దల్లికష్టసాధ్యకవిచారించునపు డామె తనతల్లితో నిట్లనియె.

మ. మనసారం దలపోసి నానొసట న
మ్మా! యేమిగా వ్రాసెనో?
తనహస్తంబులచీట దీర్చికొన నా
దైవంబుతాఁ జచ్చెనే?
యనుమానింపకు నన్నుఁబీడ సిసుమం
తైన స్వీచారంబులే
దనుకొన్నట్టులు మీరు పొందు సుఖదుః
ఖాదుల్ పరుద్దెత్తురే?

అని చెప్పినఁ దల్లి సమాధానమున నక్కడ విడిచిపోయెనట. పిమ్మట నాబిడ్డ నొక హీనకులుఁ డెత్తిపెంచెను. కాలక్రమమున నవ్వ యతిసూక్ష్మముగఁ జదువునేర్చి యచ్చటనున్న చదువుకొన్న స్త్రీలలో మిన్నయై యుండెను. అఱవముగఁ గవిత్వము నేర్చెను. ఈమె యనేక గ్రంథములను రచించెను వినాయ

కక్ అనువల్, ఆత్తిచూడి, కొంద్రైవేందన్, మూదురై, నల్వళి, జ్ఞానకురళ్, వాక్కుండాం, మొదలైనవి. పై గ్రంథములలో, ఆత్తిచూడి, కొండ్రైవేందన్, రెండును సూత్రప్రాయముగానుండు నీతులగుటచే ననేకులనేక భాషలలోనికి వ్రాసికొనిరఁట. తెనుఁగులో, అవ్వగారి మప్వాపునీతు లివియే.

అవ్వగారి తమ్ముఁడు తిరువళ్లువనాయనార్ తిరుక్కొరళ్ అను గ్రంథమును, ధర్మార్థకామములమీఁద ౧౩౩౦ పాటలు (అర్ధవృత్తములుగ) రచించి యక్కగారికిఁ జూపించెను. తమ్మునికంటె బుద్ధి సూక్ష్మతగల యవ్వగారు చదివి నాల్గవదియగు మోక్షపురుషార్థమును గూడఁ జేర్చి యొక్క పద్యములో నిట్లు చెప్పెను.

గీ. అర్థులకొసంగునదె ధర్మ, మార్జనమున
గడన చేసిన దేయర్థ, ముడుగకేక
మతిని, దంపతు లుంటె కామంబు నిట్టి
మూఁటివిడిచిపరునిగనుట మోక్షమగును.

తిరుక్కొరళ్ - తెనుఁగులో నర్థకందములలోఁ గలదు. ఈమె కాలములో, పుగళ్ళేంది, ఒట్టకూత్తన్, కంబర్ మొదలగు పండితులుండిరఁట. ఈమె యితరులను గృహస్థాశ్రమమున నుండుమని బోధించుచుఁ దానుమాత్రము యావజ్జీవము కన్యగానే యుండెననియు, నిన్నూటనలువది యేండ్లు జీవించెననియుఁ జెప్పుదురు.

ఈయవ్వ విఘ్నేశ్వరభక్తురాలు. నిత్యమును దీక్షఁబూని శాంతమతితో విఘ్నేశ్వరుని బూజించుచుండునది. ఒకనాఁడు తొందరపడుచుఁ బూజ శీఘ్రముగా ముగింపఁబోయిన నది విఘ్నేశ్వరుఁడెఱిఁగి యేల నీవిట్లు తొందరపడుచున్నదానవని యడిగెనఁట. "దేవా! సుందరమూర్తినాయనారు, చేరమాన్ పెరుమాళ్ నాయనారును గైలాసమునకుఁబోవుచు నన్ను శీఘ్రముగా రమ్మనిరని పల్కెనఁట. నీకేమియుఁ దొందరవలదు, యథాప్రకారము పూజసేయుమని చెప్పి పూజ ముగిసిన పిమ్మట నామెను దనతొండముతో మీఁది కెత్తి కైలాసములో మెల్లఁగా విడిచెనఁట. తర్వాత ముందుగా బైలుదేరిన సుందరమూర్తినాయనారు మొదలైనవారు వచ్చి యాశ్చర్యపడి నీవు మాకంటె వేయిరెట్లు వెనుక బైలుదేఱి మాకంటె ముందెట్లు వచ్చితివని యడిగిరఁట. అపుడు

గీ. ఏనుగును దేరు గుఱ్ఱము నెక్కి మీరు
వడిగవచ్చితి రే విఘ్నపతికటాక్ష
మునను మెల్లఁగఁ జేరితి వినరె సామ్య
మవ్వయును గుఱ్ఱమును నేక మయ్యె ననుట.

అని యామె వారితోఁ బల్కెనఁట. ఈమె మహిమ లెన్నియో చెప్పెదరు.

(౨) శివప్రకాశస్వాములు: — మున్నూఱు సంవత్సరములనాఁడు కాంచీపురములో కుమారస్వామి దేశికులని యుండిరి. వీరు తొండమండలము వెళ్లాలవారికి దీక్షాగురువు. వీరికి ముగ్గురు తనయులు. పెద్దవాఁడు మన శివప్రకాశస్వామి, రెండవవాఁడు కరుణైప్రకాశస్వామి, మూఁడవవాఁడు వేలప్పస్వామి. వీరి బాల్యమునందే తండ్రిగారు శివలింగైక్యమును బొందిరి. కాఁబట్టి తమకుఁ

జదువ చెప్పువారు లేక తమ్ములతోఁగూడి శివప్రకాశస్వామి తిరుచునాపల్లి జిల్లా పెరంబలూరు తాలూకాలోని వాలికండపురము సమీపమునను న్న తురైమంగళమను గ్రామమునకుఁ బోయి యొకతోఁటలో శివపూజచేసికొనుచుండఁగా నాగ్రామాధిపతి యణ్ణామలై రెడ్డి వారి కక్కడనొక మఠముగట్టించి యందుండఁ బ్రార్థించిరి. మంచిదని రెండేండ్లుండి, తామిల్లు విడిచి వచ్చినది చదువుకొనుటకుఁ గదా యిక్కడ నుండనేలయని రెడ్డిగారు మున్నూఱువరాలిచ్చినఁ బుచ్చుకొని తిరునల్వేలిజిల్లాలోఁ దామ్రపర్ణీతీరమున, చిందుపూన్దురై యను ధర్మపురాధీనమందున్న వెల్లియంబలవాణస్వామి యొద్దకుఁ జని మాకు వ్యాకరణశాస్త్రము నేర్పుమని కోరిరి. వీరికి సాహిత్యమెంతవఱకున్నది? శాస్త్రము చదువుటకు శక్తియున్నదా? యని తెలిసికొనుట కాగురువుగారు "ఆద్యంతముల యందు, 'కు' అను నక్షరమువచ్చునట్లు, నడుమ "ఊరుద్దైయాన్" అను పదమువచ్చునట్లు పద్యములను రచింపుఁడని యాజ్ఞాపించి వారి సామర్థ్యముం దెలిసికొని సంతోషపడి ముగ్గురకుఁ బంచలక్షణములతోఁగూడిన వ్యాకరణశాస్త్రమును గఱపించిరి. రెడ్డిగా రిచ్చిన మున్నూఱువరాలుగురుదక్షిణగాసమర్పింపఁబోయినశిష్యులతో గురువుగారు, నాకు మీరు గురుదక్షిణ యీయఁదలఁచితిరేని, తిరుచ్చెందూరులో నొక గురు తిరస్కారి యున్నాఁడు; వాని నోడించి రండు; ఓడించి వచ్చుటయే నాకు గురుదక్షిణ యిచ్చినంతఫలము మీ కొసంగును పొండనిరి. తోడనే వారు ముగ్వురు గురుతిరస్కారి కడకేగి, గుడిలోఁ గూర్చున్నవానిం జూచి, నీతో వాదింప వచ్చినారము; నీవు పండితుఁడవైనచో, నాద్యంతయమకముగల ముప్పది పద్యములు నిరోష్ఠ్యముగఁ జెప్పు మని, చెప్పలేక నోరుతెఱచిన వానియెద్ద నా రీతిపద్యములు తాము చెప్పి, వాని లోపఱుచుకొని గురుపాదముల యొద్దకిఁ దెచ్చిపెట్టి గురువువలన దీవనలం బొంది తమ మఠమునకి వచ్చి యనేకులకు వేదాంతము బోధించి సలక్షణ గ్రంథములను రచించిరి. శివప్రకాశస్వామి ప్రభులింగలీల, తిరుక్కూవపురాణము, సిద్ధాంత శిఖామణి, వేదాంత చూడామణి, తర్కపరిభాష, శోణశైలమాల, వేంగై అలంకారము, నన్నెఱి, భిక్షాటననవమణిమాల మొదలగు నిరువదినాలుగు గ్రంథములు రచించిరి. పెద్దతమ్ముఁడు కాళహస్తీశ్వరపురాణమును రచింప మొదలిడి ముగింపకయే మృతినొందెను. దానిని శివప్రకాశస్వామి కొంత పూరించుచు లింగైక్యము నొందిరి. పిదపతమ్ముఁడు దానిని పూర్తిచేసి పేరూరు పురాణాదు లనేకములు స్వయముగ రచించెను.

శివప్రకాశస్వామి, పిక్లైతమిళ్, మొదలైన ప్రబంధములను శివజ్ఞానపాలయ స్వామి మీఁద రచించి పండితపరిష్కృతము చేయించెను. అణ్ణామలై రెడ్డిగారు పెండ్లి చేసికొమనినను తిరస్కరించి కషపటీకాల మంతయు వేదాంతమార్గమునఁ గడపి ముప్పదిరెండేండ్ల వయసున నల్లూరులో శివైక్యము నందిరి.

గీ. గుణులగుణములఁగనియును గొదవలెంచు
వారిగుణ మది యేమన వచ్చెఁ దేంట్లు
మధురముగఁ బాడుపూగుత్తి మాని వేప
కాయ నెగద వెదకును గాకి వనిని. ౨౫

గీ. పండితులు మూర్ఖు సేవింపవత్తు రేని
వారిగౌరవ మది తక్కువ యగు నెందు
నెంతబరువైనవస్తువు లేని వచ్చి
పడవయెక్కినఁ దేలికపడవటయ్య! ౨౬

గీ. అల్పమానంబుతోఁ దోఁచు నధిక దేహ
పరిమితిని బట్టి విద్య నేర్పఁజాలము
కిరణమున్న శశికంటెపావక క్కినదియెంతొ
యంతయే గాని మింటలో దనఁగఁదగునె? ౨౭

గీ. కోవిదులు ప్రత్యుపకృతిని గోరకుండఁ
జేతనైనంత శ్రమపడి చేయుదు రుప
కృతిని దంతములే యుపకృతిని గోరి
నమలి రుచ్య పదార్థము ల్నాల్కకిడును?

గీ. అరఁటి పండైన పచ్చి కాయయును బనికి
వచ్చు ముచిఁడి ఫలించినఁ బనికిరాదు
కోపగించియుండియు ఘను లోర్తురువారి
కిడుదు రిడుదు రెయల్పులు హృష్టులయ్యు?

గీ. పరమపురుషునితోఁగూడు భవ్యమతియు
దేహకష్టము లెక్కకుఁ దేఁడు మడని
నిందుబింబంబులోనుండు మృగము భూమి
పైనిగల పెద్దపులిఁ జూచి భయపడునెకో.

గీ. క్రూరుఁడై కాలుఁ డసువులు గొనఁగరాక
మునుపె దానధర్మంబులు చనును జేయ
నేలురాకుండఁ గలుగట్లు లేర్పరింప
కొత్తుకొనివచ్చినపు డేమి యొనరి చెదవు?

గీ. సజ్జనులు తమయాపద సరకుసేయ
కితరులకు సాయ మొనరింప నెంచుచుంద్రు
కట్టెఁగొని తలపైఁ గొట్టఁగాఁ దలంప
హస్త మడ్డపడుం దన యంతఁ గనడె.

చ. చదివి సమస్తశాస్త్రములు
సారమెఱుంగఁగ లేక యెవ్వఁడే
మొదలిడు ధర్మకార్యములు
ముఖ్యఫలం బొనగూర్చ వెన్నఁడున్
ముదిరిన చేవ బల్లదళ
ము న్మరిపంబునునైన తల్పుగాఁ
గుదిరిన నేమి జేసెఁ డొక
గొంగ్లము లేక యదేమి చేసెడున్.

గీ. అల్పునకుఁ గిక్కురాకుండ నడఁగునట్లు
వలయఁ బొగడ నధికునకు వలదుగాదె!
చుట్టుదిరుగఁ జెఱువునకుఁ గట్టవేయ
వలయు నే మహాంబునిధికిఁ దెలియు మయ్య!

గీ. యోగ్యునకు నిందపై భయముండుఁగాని
యుండునే యయోగ్యునకు నాయుడటు చ
జ్యోతిగలకన్ను చీఁకటి సుక్కు, లొట్ట(బుఁడ
కన్ను సుక్కునె ప్రళయాంధకారమునను?

గీ. విద్యగలవాని మెత్తురు పెద్ద లెప్పు
డితరులకు వారితోఁ బని యేమి లేదు
అరఁటిపండునకును క్షీర మానపడును
పుల్లకల్లేలఁపడు నాన పొల్చికొనుడు. ౩౬

గీ. పాత్రునకు దాన మిత్తు రపాత్రునకును
లేదని వచింత్రు యోగ్యులెల్లి దముచేసి
సస్యమున కెత్తెదరొ యంత్ర జలము వనము
లోని మ్రోడుల కెత్తెదరో నెరయఁగ. ౩౭

గీ. ఘనుల మ్రోలను దనుగొప్పఁ గానఁబఱుచు
కొనెడు మూఢులయున్నతి కొంచెపడును
వింధ్యమంతటి కొండయు వీఁకదక్కి
చదికిలం బడదే యగస్త్యముని మ్రోల?

గీ. మంచివారలతో మైత్రి మాటిమాటి
కిచ్చఁగను జెడ్డవారితో నెచ్చఁబోదు
కాయముదిరినఁ గోయఁ బక్వమయి భోజ్య
మగును లేఁబిందె గోసిన నగునె పండు?

గీ. పూవు వికసించినన్నాఁడె తావియుండు
మఱుదినంబున నుండియు మ్రగ్గి చెడును
అజ్ఞతోఁ జెల్మి చేసిన యపుడు సుఖము
పిదప నెల్లప్డు దుఃఖమే పెంచు నిజము.

గీ. హేమమయరత్నభూషల నెల్ల దాల్చు
రాజు లవి లేనికవులతో రారు తులకు
వివిధభూషణములు దాల్చు నవయవంబు
లక్షి తాల్పని కన్నుతో నగునె యీడు?

గద్యము

ఇది సుప్రసిద్ధ శివప్రకాశస్వాములు రచియించిన నన్నెఱి యను ద్రావిడనీతిపుస్తకమునకుఁ గ్రొత్తపల్లి సూర్యరావు కావించిన యాంధ్ర పరివర్తనము.

నీతిభవనము

ఉపోద్ఘాతము

అవ్వయారు:— పాండ్యులపరిపాలనములోని మధురలోఁ గడపటిసంఘ మున్నకాలమున నుండిన పండితుఁడాలు. ఆమెతండ్రి భగవన్ తల్లి, ఆది. ఈదంపతులు తామేగ్రామములోనుండఁగా నేబిడ్డపుట్టునో యాబిడ్డ నాగ్రామములో విడిచిపెట్ట వలయునని శపథము చేసికొనిరి. చోళదేశములో ఉరయూరను గ్రామమున ధర్మశాలలో నుండఁగా నీ యవ్వపుట్టినది. ఈమెయే వారికి మొదటిసంతానము. తర్వాత మఱియేడ్గురు పుత్రులుపుట్టిరి. వీరిలో తిరువళ్లువనాయనారను నతఁడు విద్వాంసుఁడు. తమ యేర్పాటుచొప్పున నురయూరులోఁబుట్టిన బిడ్డను విడిచిపెట్టుటకుఁ దల్లికి మనస్సొప్పక విచారించునపు డామె తనతల్లితో నిట్లనియె.

మ. మనసారం దలపోసి నానొసటన
మ్మా! యేమిగా వ్రాసెనో?
తనహస్తంబులలీట దీర్చికొన నా
దైవంబు తాఁ జచ్చెనే?
యనుమానింపకు నన్నుఁ బేదనసుమం
తైన స్వచారంబులే
దనుకొన్నట్టులు మీరు పొందు సుఖదుః
ఖాదుల్ పరులెత్తురే?

అని చెప్పినఁ దల్లి సమాధానమున నక్కడ విడిచిపోయెనట. పిమ్మట నాబిడ్డ నొక హీనకులుఁ డెత్తిపెంచెను. కాలక్రమమున నవ్వ యతిసూక్ష్మముగఁ జదువుసేర్చి యప్పుడున్న చదువుకొన్న స్త్రీలలో మిన్నయై యుండెను. అఱవమునఁ గవిత్వము నేర్చెను. ఈమె యనేక గ్రంథములను రచించెను వినాయ

(3) నే నఱవము నేర్చికొనుచు మన తెనుఁగులో సుమతిశతకమువలెఁ బ్రచారములోనున్న యీ మూఁడు పుస్తకములను జదివితిని. ఇందుఁ గొన్ని సంస్కృతసహాయమున నాకుఁ బూర్వపరిచితములవలెఁ గనఁబడినవిగాని పెక్కులు క్రొత్తగాఁ దోఁచినవి. నే నెఱింగినంతనే పండితలోకమునకుఁ దెలియక పోయియుండవు. సరళమని, కఠినమని యెన్నక నేర్చినట్లు మూలము ననుసరించి రచించితిని. నల్వళిలోని ౩౮-వ పద్యమును విడిచితిని. ౮౦-వ పద్యమును, ద్రావిడ సంప్రదాయములను దెలుఁగున వివరింపఁ జాలక, స్వతంత్రించితిని.

అవ్వగారి మవ్వపునీతుల మూలమును, ఇప్పటి మూఁడు గ్రంథములను నాకు వివరించిన బ్రహ్మశ్రీ హరి సేతురామయ్యగారికిని, జంబుకేశ్వరనివాసులు తలముడుపు రాజగోపాలశాస్త్రి గారికిని వందనశతము సర్పించెదను. ఈ మూఁడుపుస్తకములును "వెణ్బా" యను ద్రావిడ వృత్తములలోనున్నవి.

ఇట్లు సజ్జనవిధేయుఁడు
క్రొత్తపల్లి సూర్యరావు,
చెన్నపురము.

అమ్మణ్ణి

చింతా దీక్షితులు గారు బి. ఏ. ఎల్. టీ., (సాహితీసమితిసభ్యుడు)

గంధము మెడకూ పూసుకొని
పసుపూ కుంకుం రాసుకొని
కంటికి కాటుక పెట్టుకొని
ఆడవె ఆడవె అమ్మణ్ణీ! ౧


జడలో పువ్వులు తురుముకొని
తిలకము నుదుటా దిద్దుకొని
బుగ్గను చుక్కా పెట్టుకొని
ఆడవె ఆడవె అమ్మణ్ణీ! ౨

కాళ్లకు గజ్జలు కట్టుకొని
చేతికి గొలుసులు పెట్టుకొని
దండలు మెడలో వేసుకొని
ఆడవె ఆడవె అమ్మణ్ణీ! ౩

నోట్లో బూరా పెట్టుకొని
చేత్లో ఢక్కా పట్టుకొని
పూవుల చొక్కా తొడుక్కొని
ఆడవె ఆడవె అమ్మణ్ణీ! ౪

గాజుల చేతులు తట్టుతును
బోసి నవ్వులూ నవ్వుతును
చిటపట అడుగులు త్రొక్కుతును
ఆడవె ఆడవె అమ్మణ్ణీ! ౫

ముద్దులు కులికే నీఆట
త్రిభువన మోహన కరమమ్మా!
సూర్య చంద్రులూ ఉండేదాకా
ఆడవె ఆడవె అమ్మణ్ణీ! ౬



ఆర్షవిచారము

— కౌశిక

పూర్వపు పితృమందిరములు

గతసంచికలో 'డాల్మెను'లను చారిత్రిక పూర్వకాలపు కట్టడములనుగుఱించి ప్రస్తావన చేసియుంటిమి. ఈ 'డాల్మెను'లను నవియు వీటివలెనే చారిత్రకపూర్వకాలీనము లయినట్టి కెయిర్న్, క్రామ్లెక్, కిస్ట్వేన్, అవెన్యూ, అనునవియు స్మారక మహాశిలల[1] జాతిలో చేరినవి. వీటినిర్మాణమున పెద్దశిలల నుపయోగించుటచేతనున్ను, కీర్తిశేషులయిన పూర్వికులను స్మృతికి దెచ్చుటకుగాను నిర్మింపబడిన 'చిహ్నపుకట్టడములు'. ఇవి పలుతెఱంగులయి యుండుకారణమున వీటికి పై పేర్కొనబడిన నామభేదములు కలిగినవి.

చెన్నరాజధానిలో నిపురాతనకట్టడముల యొక్కయు, శాసనములయొక్కయు పట్టావళులను తయారుచేసిన సివెల్ దొర యీ రాజధానిలో ననేకగ్రామములలో నిట్టికట్టడము లున్నట్లు వ్రాసియున్నాడు. అందునను యీ డాల్మెనులు బహుసాధారణముగ కానవచ్చుచుండును. తెలుగుదేశమున వీటికి 'రాకాసగళ్లు' అని వాడుక పేరున్నట్లు తెలియవచ్చు

[1] వీటిని ఇంగ్లీషుభాషలో 'మెగలిథిక్ మాన్యుమెంటు' అందురు. మెగలిథిక్ అనుపదము గ్రీకుభాషనుంచి వచ్చినది. 'మెగస్' అనగా 'గొప్ప' యనియు 'లిథొ' యనగా 'శిల' యనియు అర్థము. మాన్యుమెంటు అను పదము లాటిన్ భాషలో 'జ్ఞాపకముచేయు' అను అర్థముగల 'మనిరొ' అను ధాతువునుంచి యుత్పన్నమయినది. స్మృతికి దెచ్చునదిగాన దీనికి 'స్మారకము' అను సంస్కృతపదము సరియగుచున్నది. 'లిథొ' యను గ్రీకుపదము 'దృషద్' అను సంస్కృతపదమునుంచి వచ్చియుండవచ్చును. ఈమార్పు యీక్రిందివిధమున వచ్చియుండవచ్చును:—దృషద్, ద్లషద్, లిసద్, లిథ.

చున్నది. ఇవి చాల పురాతనమయిన కారణ
మున యీపేరు వచ్చినదో లేక వాటియొక్క
ప్రత్యేకస్వభావమును బట్టియును, ఆకృతిని
బట్టియును యీపేరు వచ్చినదో తెలియజాల
కున్నాము. వీటిలో ప్రసిద్ధికెక్కినవి నీలగిరి,
అనంతపురం, బళ్ళారి, గుంటూరు జిల్లాలలో
గమనించబడియున్నవి. ఇవిగాక యుత్తర జిల్లా
లలోను ఇవి సామాన్యముగ కనుబడుచుండును
రాజధానియంతటను పదిగ్రామముల కొకగ్రామ
మునైనను నివి గానవచ్చును. నైజాముసం
స్థానమున అర్షవిచారాధ్యక్షులయిన యజ్దాని
సాహెబులవారి రిపోర్టునుబట్టి యిట్టి స్మారక
'మహాశిలలు' గుల్బర్గ, కలుబరగి, రాయచూరు,
నల్లగొండ, వరంగలు (ఓరుగల్లు), కరీంనగర్,
[…]హాబాద్ జిల్లాలలో నున్నట్లు తెలియ
[…]చ్చుచున్నది.[1] ఇవి అన్ని విషయములలోను
దక్షిణదేశములోనివాటిని బోలియున్నవి.
వీటినిగురించి యిప్పటికి సుమారు ౭౦ సంవ
త్సరములనుంచియు కర్నల్ మెడోస్ టెయి
లర్ ముఖ్యగుపురాతనాన్వేషకులు చర్చలను
సల్పుచు వ్రాసియున్నారు.

ఈకట్టడములన్నియు మృతినొందినవారికి
గాను స్మారకములు కాబట్టి సమాధివర్గము
లోనివనియే చెప్పవచ్చును. డాల్మెనులనునవి.
[…]మిపైకి తెలియవచ్చునట్లు కట్టబడియుం
[…]ను. తక్కినవి భూమిలోపలనే నిర్మింపబడి
[…]డును. డాల్మెనులలో మూడుప్రక్క
లున్ను పైభాగమున్ను రాతిబండలతోగాని
చెక్కలతోగాని మూయబడియుండును. నాలు
గవప్రక్క పూర్తిగ తెరువబడినదైన నుండును.
లేదా, అచ్చటి రాతిచెక్కలో ఒకరంధ్రము
చేయబడియుండును. దీనిక్రింద మంటిలో
చచ్చినవానిదేహము పూడ్చియుంచబడును.
ఇచ్చట అతనిపేరు చెప్పి యపుడపుడో, లేక
యేడాదికొకపర్యాయమో పూజాదులొనర్చ
బడి యాహుతులివ్వబడియుండవలెను. ఈయా
చారమునుబట్టియే వీటికి గుడియొక్కపదవి
తటస్థించి యివి జనులవలన 'రాక్షసగుళ్ళు' అను
నామమును పొందియుండవలెను. కాలక్ర
మేణ యీపూజలు నిల్చిపోయినమీదట
తరువాతివారు యీ కట్టడములపూర్వమును
తెలియక యనునైనగుడి యున్నదిగదా యని
యందొకశివలింగమును పెట్టుకొని దానికి
పూజాపునస్కారములఁ జేయఁ సాగియుందురు.
ఇట్లు శివాలయముగ మార్పు జెందిన డాల్మెను
లను రెంటిని అనంతపురంజిల్లాలోని కంబ
దూరు గ్రామములోనివాటిని గతసంచికలో
చిత్రరూపమున చూపియున్నాము.[2]

ద్రావిడదేశపు దేవాలయములయాకృతికి
యీ డాల్మెనే మార్గదర్శియనియును దీనినను
సరించి యీ దేవాలయముల వాస్తున్ను
ఆకారమున్ను నిర్ణయింపబడినవని కొందరి
యభిప్రాయమయియున్నది.[3] ఇది యెంత
వరకు రూఢియో మనము నిర్ణయింప నిపు

---

౧. ౧౯౧౫-౧౬ సం॥ నైజాము ఆర్కియలాజికల్ రిపోర్టు పుట ౬. ౨. ఇది మదరాసు ఆర్కియ
లాజికల్ డిపార్టుమెంటువారి ౧౯౧౫-౧౬ రిపోర్టునుంచి తీయబడినది. ౩. మదరాసు రాజధాని ఆర్కియ
లాజికల్ సూపరింటెండెంటు లాంగ్‌హర్స్టు దొరవారీయభిప్రాయమును తెలిపియున్నారు.

డవ కాశము లేకున్నది. డాల్మెను యొక్క ఆకృతిలో నసామాన్యమైన దేద్దియును కానంబడదు. నాలుగుమూలలుగల కట్టడమును నిర్మించుట కేవలము ప్రాకృతావస్థలోనుండువారికిని సహజము కావున డాల్మెనులును వాటికంటెను విశాలమును విచిత్రమునునైన ద్రావిడ దేశపు దేవాలయములును పూర్వీకులవాసగృహముల ననుసరించియే నిర్మించబడియుండవలెను. దేవాగారములు నరాగారముల కనుగుణములేను. ఆ యా దేశములలోని దేవమందిరములు అచ్చటి నరమందిరములను బోలియుండుట తెలిసినవిషయమే. పితృపూజ కలయట్టి సంఘములలో పితృమందిరములున్న వాని నరమందిరముల వలెనే కట్టబడియుండును. ఇజిప్టు దేశములోని 'పిరమిడ్' అను పితృమందిరములలోని గదులు మున్నగువాని యేర్పాటు వారివాసగృహముల వాస్తును అనుకరించియుండును. వానియొక్క శాశ్వతస్థితికిగాను అనశ్వరమైన శిలతోగాని శైలపార్శ్వములోగాని వానిని నిర్మించవలసినపుడు కేవలమవసరమైన మార్పులుమాత్రము చేయబడును. అట్లు శాశ్వతస్థితికై భూమిలో వలసిపితృమందిరము నేర్పరుచుటలో నది కొంతవరకైనను నరమందిరము ననుకరించి యుండును.

ఇందుకు నిదర్శనము యింకను మనకు సాంచి, అమరావతి మున్నగు పురాతన బౌద్ధ స్తూపములలో నుల్లిఖితబింబములను పరీక్షించినచో కానవచ్చును. అందు చూపించబడిన కాపురపుకట్టడములు తరువాతి దేవమందిరములకు మూలమని తెలియవచ్చును. సాంచిలోని గజపృష్ఠాకృతిగల దేవాగారములకు అచ్చటి వాసగృహములే మూలములు. అమరావతి స్తూపములోని ప్రతిమలలో చూపబడిన గృహపురోభాగములు తరువాతిపల్లవుల కాలపు గుహాదేవాలయములకు మూలములుగ నున్నట్లు తోచుచున్నది. ఈపోలిక ముందింకను విశదముగ జూపింపబడును. ప్రస్తుతమునకు దేవమందిరములును, పితృమందిరములును నరమందిరముల కనుగుణములని చెప్పవలసియున్నది.


మనదేశమునను యితరదేశములలోను పూర్వీకుల యాచారవ్యవహారములను తెలియుటకు దేవమందిరముల కన్నను పితృమందిరము లెక్కుడు ప్రయోజకములుగ నగుపడుచున్నయవి. కావున దేశపు అర్ష విచార[illegible] లెస్సగ కొనసాగించుటకు పితృమందిర[illegible] వాస్త్వాదిస్వభావములను పరిశీలించవలయును. అమరావతి మున్నగు బౌద్ధస్తూపములును పితృమందిరములజాతిలోనివే. వీనినిగురించి వ్రాయుటకుముందు పితృమందిరముల నొకింత వర్ణించ నెంచినారము.

మృతులైనవారి దేహశేషములను గా[illegible] దేహములనుగాని నిక్షిప్తములుగావించిన స్థ[illegible]ముల నన్నిటిని పితృమందిరములుగ భావిం[illegible] వలెను. ఇవి పెక్కుతెరంగులై యుండున[illegible] 'డాల్మెను' జాతిని పైని వర్ణించియుంటిమి. తక్కినవి 'కెయిర్న్', కామ్లెక్, అవెన్యూ, కి[illegible] అని యింగ్లీషుభాషలో వాడబడుచున్న 'కెయిర్న్', అనుపదము యూరోపు ఖండ[illegible]లోని గాలిక్, ఐరిషు, వెల్షు భాషలలో

లేక 'గుట్ట' యనునర్థముగల "కర్న్" అను పదమునుంచి వచ్చినట్లు చెప్పబడియున్నది. కాని వీటి కన్నిటికిని సంస్కృతభాషలోని "కూర్చ" యనునర్థము గల "కీర్ణ" (సంకీర్ణ) పదముగా నుండవలెను. ఇవి మన్నును విడి రాళ్లను కలిపి చేర్చబడిన గొప్పగుట్టలు. వీని యొక్క యెత్తులును, వైశాల్యములును భేదించియుండును. వీటిమధ్యభాగమున సనగా నాభి యందు రాతితోగాని బంకమంటితోగాని చేయబడిన శవపేటిక (Coffin) గాని లేక శవావశిష్టములుగలిగిన యొకకుండగా నియుంచబడియుండును. ఇవి పలుచోట్ల పలులోతులలో నుండును. గుట్టచుట్టును వలయముగా నొకటిగాని లేక రెండుగాని రాళ్లవరుసలు ప్రాకారమువలె హద్దుకుగాను వేయబడియుండును. అవెన్యూలనునవి చచ్చవుకముగా నాటబడిన రాళ్లవరుసతో కూడుకొని యుండును. దీని నాలుగుప్రక్కలు సరిగానైనను లేకమూలకు మూలకు నుండవచ్చును.

నిజాము రాజ్యములోని మాలా అలి యను ప్రదేశములో నీపురాతన మహాశిలోచ్చయములు గలవు. ఇవి రెండువిధములుగ నున్నవి. గ్రామమునకు ఉత్తరపుప్రదేశమున నుండునవి (కెయిర్న్) కీర్ణతరగతికి చేరినవియు పశ్చిమమున నున్నయవి క్రామ్లెక్లుగాను నున్నవి. వీనిలో కొన్ని యిప్పటికి సుమారు 50 సంవత్సరముల క్రిందట డాక్టర్ బెల్ గారిచేత త్రవ్వించబడియుండినవి. వీటినిగురించిన సమగ్రవర్ణన మనకెపుడు దొఱకలేదు. కాని వీటినిగురించి కర్నల్ మెడోస్ టెయిలర్ ద్వార బొంబాయి రాయల్ ఏషియాటిక్ సొసైటి వారిపత్రికలో ప్రచురించిన యొకచిన్న ప్రస్తావనమాత్రము దొఱకియున్నది.

రాయగిరి, దోర్ణకల్లు ప్రదేశములలోని కిస్తుకుంఢలపైని గీతలు



సం. 1, 2 రాయగిరి, దోర్ణకల్లులో పలుమారుదొరకినవి
,, 3, 4 దోర్ణకల్లులో విశేషము.
,, 6, 7 రాయగిరిలో ఒకగీర మాత్రము.
,, 5, 8 దోర్ణకల్లులో ,, ,,

ఇటీవల నిజాములోని ఆర్షవిచారణాధ్యక్షులైన యాజ్దానిసాహెబుగారు ఊరికి ఉత్తరపు వైపున నున్న కీర్ణములను త్రవ్వించి పరీక్షించి వీనివిషయమున నీక్రింది వివరములను తమ ౧౯౧౩ సం॥ వార్షిక ఆర్షవిచారణానివేదికలో వ్రాసియున్నారు:—

ఇవియుండు ప్రదేశము మెరకైన రాతి నేల. దీనివైశాల్యము ౩౦ మొదలు ౮౦ యెకరములు కీర్ణముల విస్తీర్ణములు పలువిధములుగ నున్నవి. వీటిమధ్యకొలతలు ౮ అడుగులు మొదలుకొని 33 అడుగులవరకున్నయవి. ఎవ్విధమునను చెరుపబడని కీర్ణములు నేలమట్టమునకుపైన ౨ మొదలు ౮ అడుగులయెత్తు

గలిగియుండును. చుట్టును నేలగా నాటియుండు రాళ్లు సుమారుగ చెక్కబడియున్నవి. సాధారణముగ నిరువదినాల్గురాళ్లుండును. కీర్ణముయొక్క వలయము చిన్నదిగనుండిన చోటులలో వెలికిపట్టినన్ని రాళ్లు వెలుపలివలయముగనమర్చబడి యధికమైన రాళ్లువలయము లోపలిభాగమున నుంచబడును. విడిరాళ్లు మన్ను కలిపిన పూడుపు సుమారు 5 లేక 6 అడుగుల లోతువరకు భూమిలోనికి పోయియుండును. దీని క్రింద కిస్తుయొక్క పైమూతయైన రాతిచెక్క కనుబడును.

ఈ 'కిస్త' అనునది కీర్ణముయొక్క మధ్యభాగమున నుండును. దీనిలో సాధారణముగ నుంచబడుకుండలు మున్నగునవి యీ మట్టమునకుపైన నుండవు. ఒకటిరెండు చోటులలో కొన్ని మంటికూజాలు, చిన్నకుండలు, గిన్నెలు, పేలాలు, యినుపవలయము, పైని వేయబడిన పూడుపుకు క్రిందనున్ను, కిస్తకు పైననున్ను కనుబడినవి. చెన్నరాజధానిలోని కొన్ని కీర్ణములలో నీ కిస్తకుపైన నొక శవమున్ను, క్రింద కిస్తలోపల మఱియొక శవమున్ను కనుబడియున్నవి.

మాలా ఆలీ కిస్తులో పైభాగమున శవమేదియును దొరకలేదు. ఈ కిస్తులలో దొరకిన కూజాలు మొదలగునవి నల్లనివర్ణమున్ను మంచి మెరుపున్ను కల్గియున్నవి. వాటి యాకృతులున్ను బాగుగనున్నవి. ఈ కూజాలు యిప్పటి కూజాలకంటె కొంత భిన్నరూపముతో నున్నవి.

లోపలికిస్తు ఒక రాతిచెక్కలతో చేయబడిన పెట్టెవలె నుండును. నాలుగు వైపులను నాలుగు రాతిపలకలున్ను క్రింద నొక రాతిపలకయున్ను పైన నొకమూత రాతిపలకయున్ను ఉండును. రెండు ప్రక్కలలో నుండు రాతిపలకలును క్రిందిపైపలకలను కొంత మించి వెలుపలికి వచ్చియుండును. వీనికి మధ్య నా క్రిందిపైపలకలు ఇముడ్చబడియుండును. [౧] ఈ ప్రక్కపలకల నిడుపు ౭ మొదలు ౧౦ అడుగులవరకు నుండును. ఎత్తు ౫ మొదలు ౭½ అడుగుల వరకు నుండును. ఇవి వెలుపలికొలతలు. కిస్తయొక్క లోపలిభాగములోని కొలతలు నిడుపు 3½ మొదలు ౬½ అడుగులు; వెడల్పు ౨ మొదలు ౪ అడుగులు; ఎత్తు౪ మొద[లు] ౬½ అడుగులు. ఈప్రదేశములోని కొన్ని కిస్తలకు సాధారణముగ నుత్తరపువైపున వెడల్పు తగ్గియుండును. అవి యీ క్రిందివిధమున నుండును.





భూమిమట్టమునకు సుమారు ౮ మొదలు ౧౨ అడుగుల లోతులలో కిస్తకుచుట్టును అచ్చటినేలమట్టమున వివిధాకృతులుగల మంటిపాత్రలు వివిధ పరిమాణములతో దొరకియున్నవి. వీనిలో ఉంగరపుమెట్టుగల చిన్న,

౧. అనుబంధించబడిన కీర్ణపటములను చూచునది.

పెద్దకుండలు,గిన్నెలు, మూకుళ్లు, ధూపారతులు మున్నగునవి దొరికినవి. ఇవి దక్షిణదేశములో దొరకిన పాత్రలను చాలవరకును పోలియున్నవి.చాల పెద్దకుండలు కొన్ని ౫½అడుగుల అడ్డకొలతనున్ను ౨½ అడుగుల యెత్తునున్ను కలిగియున్నది. మిక్కిలిచిన్నవాటిచుట్టుకొలత కొన్నియంగుళములు మాత్రమే యుండును. కొన్నికుండలకు మూతివద్ద నలంకారపుగీరపనిచేయబడియున్నది. కుండలలో కొన్ని నల్లగను మఱికొన్ని యెఱ్ఱగను నున్నవి. చిన్న కుండలకు వెలుపల నొకవిధమైన మెరుపున్న కానవచ్చుచున్నది. ఇవి తుతియను నొకవిధమైన ధాతువుయొక్క బంకనగల రసముతోటి తోముటవలనవచ్చునని కొందరియభిప్రాయము.

[ఇ]ట్టికిని మనదేశమున యీరసము నిట్లుప[యో]గించుట వాడుకలో నున్నది. ఈమెరుపు వలన కుండకు చెమ్మ సోకజాలదు. కాని కత్తితోటి గీచినయెడల పెచ్చు సులభముగ లేచివచ్చును. ఈతుత్తిధాతురసమును పూసి కుండను తిరుగ కాల్చినయెడల పైభాగమున పూతమెఱుగు యెక్కి యాపూతమెఱుగు కుండకుకవచముగుచున్నది. ఈపూతవలన కుండకు చెమ్మయెక్కకపోవుటయేగాక నది ఉష్ణరియుటయును లేకపోవుచున్నది. పగిలినకుండ పెంకులను పరీక్షించినమీదట యీపూత మెఱుంగు లోపలగాని పైనగాని చాలమందముగ నున్నట్లు కానరాదు. కుండలు చాలవరకును ఈజిప్టు, ఖాల్డియా,[1] అస్సిరియా[2] దేశములలో దొఱకిన పూర్వీకపుకుండలను పోలియున్నవి. అయితే యీదేశములలో దొఱకినకుండలమున్ను కొంత మృదువై శ్రేష్ఠతరమయి యున్నది. ఇదిగాక వాటి కుండినట్లు మనదేశములో దొఱకినపాత్రలకు చేతిపిడులు లేవు. అయితే పైన చెప్పబడిన ధూపారతి మాత్ర మచ్చటిధూపారతులను పోలియున్నది.

(సశేషము)




---

౧. పరిషియా దేశములోని పరిషియన్ గల్ఫు అను సముద్రాంగమునకు ఉత్తరమున నుండుదేశము. ౨. ఇది ఖాల్డియాకు ఉత్తరమునకు వాయువ్యమునకు వ్యాపించి యుండిన దేశము. యూఫ్రటీస్ టైగ్రిస్ అను నదుల చెంతనుండు దేశము. బాబిలను పట్టణము దీనికి ముఖ్యపట్టణము.




షాలా అలీ పశ్చిమకీర్ణముయొక్క రావివేలి



రాయగిరి కిస్తులో పలనున్న నల్లని కుండ-పటములోని 1, 2 సంఖ్యలుగల గీరలున్నవి




రాయగిరి కిస్తువెలుపలనున్న ఎఱ్ఱకుండలు
వీనిపైన గీరలున్నవి. వీనిలో గీరలపటములోని 1, 2 సంఖ్యలున్నవి.



[illegible]గల నల్లని పలువిధములైన కుండలు ముందుట్టిన రెంటిలో మన్ను నిండియుండినది.
కుండల వెలుపలిపార్శ్వమున 1, 2 సంఖ్యగల గీరలున్నవి.



దోరణకల్లులో నొకకిస్తులో దొరకిన ఎఱ్ఱ నల్లని కుండలు.
ముందుతట్టు ఒకమూతి వెల్లకిల త్రిప్పిపెట్టబడి యున్నది



దోర్ణకల్లుకీర్ణములలో దొఆకిన్న ఇనుపకొడవళ్లున్ను
మౌలా అలీలో దొరకిన ఇతర ఇనుప ఆయుధములు

బ్రహ్మగీతము

చేవూరు సింహాచలము గారు

వరుణతనయుండు భృగువను పాఱుఁ డొకఁడు
బ్రహ్మజిజ్ఞాసచేఁ దండ్రిపజ్జ కేగి
బ్రహ్మ మెటువంటిదని వాఁడు ప్రశ్న సేయ
నాదరాయత్తచిత్తుఁడై యపుడు తండ్రి
“బుడుత! ఎందుండి లోకముల్ పుట్టినవియొ
దేనివలన నీ జగమంత స్థిరతఁ గనునొ
దేనిలో మఱల జగము లీన మగునో
అదియె బ్రహ్మంబు సుమి దానినరయు కొఱకు
నన్నమును బ్రాణమును మఱి కన్నుఁగవయు
వాఙ్మనశ్రోత్రముల్ తగుద్వారము లగు”
నంచుఁ దెల్ప నతఁడు తపమాచరించి
యన్నమందున భూతమ్ము లన్ని పుట్టెఁ
బుట్టి యన్నంబునను వృద్ధిఁ బొందుచుండె
మరల యవియె యన్నంబుగా మారుచుండె
బుట్టుటకుఁ బెఱుఁగుటకును గిట్టుటకును
నన్నమే మూలకారణం బగుటవలన
నన్నమే బ్రహ్మమౌనంచపు డెఱింగి
తృప్తిలేమిని వాఁడు దండ్రికడ కేగి
బ్రహ్మమున్ దెల్పుమాయంచుఁ బ్రణతి సేయఁ
“తపముచేఁ గాని వేఱొండు దారి గలదె
బ్రహ్మమున్ దెలియుట?”కని పలికె నంతఁ
దనయుఁ డేగి నియతితోఁడ దప మొనర్చి
ప్రాణమే బ్రహ్మ మౌనని ప్రజ్ఞఁ దెలిసి
మరల తండ్రితో దానిని మనవి సేయఁ
దిరిగి తపము సేయుమనుచుఁ దెలిపెఁ దండ్రి

మనసు బ్రహ్మ మౌనంచును మరలఁ దపము
సేసి తెలిసి దానిని జెప్పెఁ బిదప
మరల తపము సేయుమనుచు వరుణుఁ డనఁగ
నంత విజ్ఞానమే బ్రహ్మమం చెఱింగి
తండ్రికడ కేగి తెల్పెనఁ దపము నింకఁ
జేయుమన నతఁడు మరల జేసి తపము
నప్పు డానందమే బ్రహ్మ మౌ నెఱింగె.
విద్యలందెల్ల శ్రేష్ఠమౌ విద్య యిదియె
వరుణదేవుండు దీనినే యెఱుఁగఁ బఱచె
దీనినే మహాతపమునఁ దెలిసె భృగుఁడు
అదియె హృదయాంబరంబున నంత యుండు
నెవ్వఁ డీవిధిఁ దపమున నెఱుఁగఁ గలఁడొ
వాఁడె యానంద మందున్నవాఁడె యౌను
అనఁగ బ్రహ్మంబు నాతఁడే యౌట నిజము
వాఁడె యన్నంబు గలవాఁడు వాఁడె జఠర
మందు దీప్తాగ్నితోఁ గూడి బంధుమిత్ర
పుత్రపౌత్రాదికముచేతఁ బూజ్యుఁ డగును
బ్రహ్మవర్చస్సుతో వాఁడు ప్రబలుచుండు
ప్రాణమన్నమే యౌనని బయలు పడియె
దేహమన్నాద మౌటయుఁ దేట పడియె
ప్రాణమందున దేహంబు ప్రబలియుండె
దేహమందునఁ బ్రాణంబు తిరుగుచుండెఁ
గాయమందునఁ బ్రాణంబు గలుగుకతనఁ
గాయమున కన్నమిట ప్రాణమౌనె నిజము
ప్రాణమునకై శరీరంబు పదిల మగుటఁ

ప్రాణమున కన్నమే శరీరంబు సుమ్ము
ప్రాణదేహంబులందు నద్దైన నొకటి
కొక్కటున్న మన్నాదమై యొప్పుచుండె
భావమం దెవ్వఁడెఱుఁగు చుపాసనంబు
సేయుచుండునొ వానికి సేమ మొదవు
నన్నవంతుండు వాఁడె యన్నాదుఁడౌను
పుత్ర పౌత్రాభివృద్ధిచేఁ బూజ్యుఁడగును
వాఁడె కీర్తియుతుండౌను వాఁడె బ్రహ్మ
అందు నన్నంబుఁ ద్యజియింప నఘమవృత్తి
పండితున కెప్పు డన్నంబు వ్రతము వ్రతము
అన్న ముదకంబు జ్యోతి యన్నాదమగును
ఉదకమందున నే జ్యోతియుంట నిజము
ఉదకమంతయు జ్యోతిలో నుంట నిజము
గాన నన్నమన్నాద మొకటి కొకటియె
యిట్టి విషయంబు నెఱుఁగు వాఁడెవ్వఁడో యు
తండె సకలంబు గలవాఁ డతండె బ్రహ్మ
అందు నన్నంబు నార్జింప నగును భువిని
వేదవేత్తకు నన్నంబు విధి విహితము.
అన్నమే భూమి యన్నాద మాకసంబు
భూమియం దాకసం బుండె, భూమియుండె
నాకసంబందు, నది దీని కన్నమగును
దీనికది యన్నమగుచుండె దీని నెఱుఁగు
వాఁడు సౌఖ్యాబ్ధిలో నోలలాడువాఁడు
వాఁడె యన్నంబు వాఁడెపో బ్రహ్మమగును
అందుచే నింటి కెవఁడైన నతిథివచ్చి
నంతనే యిల్లు వీడి పొమ్మనఁగ రాదు
వాని కాతిథ్యమిచ్చుటే వ్రతము వ్రతము
గాన యన్నంబు ధర్మమార్గాను సరణిఁ
బాటు పడియైన నార్జింపవలయు భువిని
అతిథివచ్చి నంతనె సిద్ధమైనదన్న

మంచు వేదవేత్తలువాని నాదరింత్రు
అతిథిజనులకు గృహమందు నన్నమిడెడి
కాలమందున యన్నంబుగలుగు మరల
ననఁగవచ్చిన యతిథికి నాదరమున
వెంటనే భోజనంబును బెట్టు నతఁడు
భాగ్యయుతుఁడౌను శ్రమలేక బాల్యమందె
కొంచె మాలస్యమును జేసి కూడుబెట్టు
వాని కన్నమబ్బును మధ్యవయసునందు
పూజ్యుఁ డభ్యాగతుఁడు రాఁగఁ బొమ్మటంచు
గొణిగి విధిలేక చివరకుఁ గూడుఁబెట్ట
ముసలితనమున శ్రమలేక భుక్తికలుఁగు
వాక్కునందున క్షేమమే బ్రహ్మమౌను
ప్రాణమున నపానమునను బయలు వెడలు
యోగమున్ క్షేమమున్ బ్రహ్మమౌఁగదండ్రు
హస్తమునఁ గర్మరూపంబె యౌను బ్రహ్మ
పాదమందున్న గతిసుమ్ము బ్రహ్మమౌను
పాయువందు విముక్తిరూపంబు బ్రహ్మ
బ్రహ్మజిజ్ఞాసగలవాఁడు బ్రహ్మనిటుల
నాత్మదేహమునన్ ధ్యానమాచరించు
వర్షమందున్న తృప్తియె బ్రహ్మమౌను
మెఱుపునబలము బ్రహ్మమం చెఱుఁగవలయుఁ
బశువులందున్న కీర్తియే బ్రహ్మసుమ్ము
చుక్కలందున్న కాంతియే చూవె బ్రహ్మ
యోనియందు సుఖంబుఁ బుత్రోద్భవంబు
తంత్రి ఋణముఁదీర్చెడి యమృతంబు నదియు
బ్రహ్మమౌ మీఁదఁ జెప్పిన పంచకంబు
దైవికోపాసనములంచుఁ దలఁపవలయు
ఆకసంబందు లోకంబు లన్ని నిలుచుఁ
గాన నాకాశమే బ్రహ్మఁగాఁ దపంబు
సేయువాఁడె ప్రతిష్ఠను జెందు భువిని

నాకసంబందు నెవఁడు మహత్త్వ గుణముఁ
గాంచువాఁడె మహత్త్వము గల్గువాఁడు
ఆకసమున మననరూపమైన బ్రహ్మ
మెవఁ డుపాసించు వానికి నెల్ల కామ్య
వస్తువులు నక్షత్రమంబున వశములౌను
ఆత్మ నెవ్వఁ డుపాసించు నాకసంబు
విశ్వరూపంబె యంచును వేద మనుచు
వాఁడె విశ్వరూపుండౌను వాఁడె వేద
వేత్తయై కీర్తిగాంచును విశ్వమందు
ఆత్మవాయువుగాఁగల యాకసమును
బ్రహ్మమున కెవ్వఁడు "పరిమరంబు" గాఁగఁ
జేయుఁదప మట్టివాని ద్వేషించుచుండు
శత్రుజనమెల్ల మరణించు సత్యముగను
అప్రియంబుగా నుండెడి యన్నదమ్ము
లైన మరణించెదరు నిశ్చయంబుగాను

పురుషులందున్న యాత్మయుఁ బాహ్యుఁడైన
సూర్యునందున్న యాత్మయుఁ జూచు నొకటి
గాఁగ నెవఁడో యతఁడు లోకంబు వీడి
యన్నమయ మాత్మమాదిగా నున్న యాత్మ
లన్నియున్ బొంది లోకంబు లన్నితనదు
రూపమేయంచు భావించి లోపమింత
దనకు లేకయున్నను లోకమునకు బోధ
సేయవలెనంచు నెంచి నిశ్చింతతోడఁ
గోర్కులెల్ల నన్నంబుగఁ గ్రోలుచుండి
కామగమనంబుతోడ లోకంబులెల్ల
"హాహా! యాశ్చర్య మాశ్చర్య! మహానుజెలియ
నేనె యన్నంబు నన్నార్థి నేనె" యంచు
బ్రహ్మగీతంబు హాయిగాఁ బాడుచుండి
సర్వరూపాత్మకంబౌచు సంచరించు
ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

నిశీధము

"సౌదామిని"

చలి గడగడవణికించెను,
జగము గ్రమ్మె నంధకారం;
మచ్చటచట మినుకు మినుకు
మనుదీపిక, లోనాథా!

ఈనిశిరాత్రిని నొంటిగ
నేకానని దేశాలను
గుంటెదో? నిశ్శబ్దములో
మిందువో నాయా రసికా?



గానము

కాశీనాథుని భైరవమూర్తి గారు

వీణారసానుషంగం వికచమదామోద మాధురీభృంగమ్,
కరుణాపూరతరంగం కలయే మాతంగకన్యకాపాంగమ్.

గత సంచికయందు గనబరచిన శ్రుతుల నిరూపణము మన పూర్వుల శాస్త్ర గూఢ రచనాసామర్థ్యమును వ్యక్తము చేయుచున్నది. వీటికి నాదతరంగబలముల గనుగొనియో కనుగొనకయో తద్విషయిక మగు సాధనసామగ్రి వైశేష్యము లేకయే ఆధునికశాస్త్రానుసరణముగను మరియు సధికముగను నిరూపింపబడియుండు విధులను గమనించినచో తెల్లమగును. ఆధునిక ప్రకృతిశాస్త్రమున నేదే శ్రుతి కన్నిష్ఠ నాదతరంగములలో వాటిని పరిగణించి బాగుగ సమవ్యవధిగల్గు శ్రుతులుమాత్రము చెవికింపుగునని యు, సమవ్యవధి తగ్గినచో శ్రుతిసమ్మేళనము గాదనియు బొత్తుగ సమవ్యవధి గానున్న శ్రుతికటుప్రగసుండునని యు నిరూపించి యున్నారు. దీనిని మనపూర్వులును, వాది, సంవాది, వివాది. అను వాదీత్యాదికముల నిరూపించియున్నారు. దీని గమనించి చేయుగానమే శ్రోత్రపేయము నుదాహరించి యున్నారు. శ్రీ త్యాగరాజస్వామివారును ఈ సందర్భమున నిట్లు నుడివి యున్నారు.

కళ్యాణవసంత—రూపకం

ప. నాదలోలుడై బ్రహ్మానంద మందవే మనసా!
అ. ప. స్వాదుఫల ప్రద సప్తస్వరరాగనిచయ
సహితః నా.

పరమానుల నుపాసించరే! ధర త్యాగరాజు
తెలియు; నా.

ఇకను పాశ్చాత్యాధునిక ప్రకృతిశాస్త్రమున పరీక్షించిన నీ నాదతరంగపరిగణన విషయము, సావర్ట్సు టూత్ డ్ వీల్, సైరెన్ బెల్లోస్, మొదలగుయంత్ర సాయమున సాధ్యమగుట గమనింపనగును. వీటిలో మొదటి దానియందు, మనము సామాన్యముగ గడియారమునందు గాననగును ట్లొక పెద్దచక్రపు పండ్లలో నిమిడియుండు పండ్లుగలిగిన మరియొక చిన్నచక్ర మమరియుండును. పెద్దచక్రమునకు సమదూరస్థములగుపండ్లు నూరుగలవనుకొనుడు. అట్లే చిన్నదానికి నై దేపండ్లు. దీనికే మరియొక చక్రము (మూడవది) ఆయిరుసునకే యమర్చబడియుండుటచే, చిన్నచక్ర మొకసారి తిరుగునరికి మూడవచక్రమును ఒకసారియే తిరుగునుగాని పెద్దదగుట జేసి దీనికి నేబదిపండ్లున్నవనుకొనిన ఏబదిపండ్లను నొకయావృత్తము చుట్టివచ్చును. మొదటి చక్రము (నూరుపండ్లది) ఒకపర్యాయము దిరుగుచో రెండవది (ఐదుపండ్లది) యిరువదిసార్లు, అట్లే మూడవది (ఏబదిపండ్లది) యు నిరువదిసార్లు తిరుగుటచే నొక్కొకపర్యాయము నేబది పండ్లను తిరుగును. మూడవ చక్రపు పండ్లకు రాచుకొనిపోవున ట్లొక పల్చని రేకు నొక దాని నమర్చి రెండవ ప్రక్కను కదలకుండ మేకుల బిగియించి మెల్లగ మొదటిచక్రమును త్రిప్ప నారంభించిన మూడవ చక్రముననుండు పండ్లు రేకుపై గీచికొనుటచే టక్కు-టక్కుమను శబ్దము విడివిడిగా విననగును. పిమ్మట చక్రమును క్రమముగ నెక్కుడు వేగముగ ద్రిప్పి కొలదియు పండ్లు తిరుగు వేగమతిశయించుటచే టక్కు-టక్కు-మను స్రోతవ్యాలితమై యొక శ్రుతిగ నేర్పడి మొదట మిక్కిలి బొంగురు, అనగ నతిమంద్ర శ్రుతులు, అతిమంద్రము అనగ మంద్రమంద్రము, మంద్రమధ్యమ, మంద్రతార, మధ్యమమంద్ర, మధ్యమ మధ్యమ, మధ్యమతార తారమంద్ర, తారమధ్యమ, తారతార యనగ నతితారము మొదలగు నిత్యాద్యనేక స్థాయీల నాదశ్రుతులు విననగును. ఇట్లే మనకు గావలసిన యేశ్రుతియేని దానికి సమమౌ శ్రుతి నీ రేకు పలుకునంతవరకును త్రిప్పి యట సమవేగముతో ద్రిప్పుచు నిము[illegible]షమున కెన్నిసార్లు మొదటిచక్రము ద్రిప్ప[illegible]చుంటిమో లెక్కించి దాని కిరువదిరెట్లు చిన్న చక్రమును, ఇది యొకసారి దిరుగుచో మూడవదియును తిరుగుచున్నట్లు సులభవేద్యమే గనుక వన్ని ఏబదిసార్లు రేకుపై కొట్టుకొనటచే నా శ్రుతి ఏర్పడినది గనుక నా శ్రు[illegible]కన్ని నాదతరంగములని నిరూపించవచ్చున గనిపెట్టబడినది.

ఇదిగాక ప్రతిశబ్దమును మన చెవి గ్ర[illegible]హించుట కేదియేని యొక మధ్యవర్తి (వి[illegible]యం) యనగా నాదతరంగపరంపరలను మ[illegible] చెవి కందజేయు పదార్థ ముండినచే వి[illegible]నగును. లేనిచో వీలుగాదు. దూర[illegible] ఘంటానాదము గాలివాటమునగనున్న బా[illegible]గను స్పష్టముగను విననగుటయు, పెడగా[illegible]నున్న క్షీణించుటయు సామాన్యము

గ్రహింపుచున్నాము. అట్లే గడియారమునకు నలారంగంట కొట్టుటకు బీగము నిచ్చి దాని నొకబల్లపై నుంచి అడుగు లేని సీసా నొకదానిని దానిపైబెట్టి సీసామూతికి గట్టిగ మూత బిగియించిన కొంతమట్టునకు శబ్దము తగ్గుటయు, ఆసీసాలోనిగాలిని "ఎయిర్ పంపు"అను యంత్రసాయమున క్రమముగ దగ్గించిన గడియారపు ఘంటాధ్వనియు క్రమముగ క్షీణించి తుట్టతుదకు కొట్టునట్లు కనుపించుట మాత్రమే గాని బొత్తుగ వినవలవిగాకుండుటయు గానసగును. దీనినిబట్టి సూచిన నాదతరంగోద్భవస్థానమునుండి మన చెవికి నాదవీచీ పరంపరను

జేబుగడియారపుమోత నీటియందున
,, నూనెయందు
,, అల్యూమినియం?లోహములయందు
,, గాలియందు

ఉత్సవాదులందు నొట్లుపెన గాలిలో ప్రేలుట, మరియు తుపాకి పేలుట, గొడ్డలిచే చెట్లను నరుకుట, కంచరవాళ్లు నమ్మెటచే గొట్టుటయు ఇత్యాదికములు దూరమునుండి గమనించిన, ప్రథమమున నాయాక్రియలు గననగును. పిమ్మట తజ్జనితమగు శబ్దము విననగును. పర్వత ప్రాంతముల నరచిన నట్లే మరల ప్రతిధ్వనితమై సరిగ వినబడుటయు సముద్రాంతమున నెన్నిమారు లుచ్చరించినను సమవ్యవధిగ ప్రతిధ్వనిగలుగుటయు గమనింపనగును. దీనినిబట్టియు నాదోత్పత్తిస్థానమునుండి, అది వాయువు తనకు మధ్యవర్తిగ నుండినపుడు సెకండునకు ౧౧౨౫ అడుగులు అనగ సుమారు నాలుగు నిముషములలో నేబదిమైళ్ల

ప్రసరింపజేయుటకు మధ్యవర్తియగు పదార్థమవసరమనియు తత్పదార్థమెంత పల్చనైన, నాద మంత క్షీణముగ విననగుటయు, అనతి దూరముమాత్రమే ప్రయాణము జేయుననియును, తత్పదార్థము చిక్కనైన కొలదియు వినబడు బలమును ప్రయాణముజేయుదూరమును వృద్ధియగుటయు దేలుచున్నది. ఇత్యాది ద్రవపదార్థమగుచో మాత్రమేగాక వృద్ధారు శిలాలోహాదికములందునను క్రమముగ వాటివాటి ఘనమును చక్కదనమునుబట్టియు సందర్భముగ నుండును. ఇయ్యది పాశ్చాత్యులచే నిరూపింపబడినది.

౨౩ అడుగులు అనియు
౧౬.౪ ,,
౧౩ ,,
౧౦ ,,

దూరపు రేటుచొప్పున ప్రయాణమొనరింపగలదనియు నాధునిక ప్రకృతి శాస్త్రజ్ఞులు నిరూపించిరి. దీని ననుసరించియు, పై నుదాహరించిన టూత్‌డ్ వీలు (పండ్లచక్రము) సైరెన్, బెల్లోస్ మొదలగు యంత్రసాయమునను మన చెవి వాయువు మధ్యవర్తి (మీడియం)గనుండునపుడు సెకండునకు ౧౬ నాదతరంగములు గల్గు శ్రుతికన్న తగ్గుదానిని, తొమ్మిదివేల నాదతరంగములు గల్గు శ్రుతికన్న హెచ్చుగుదానిని, గ్రహింపజాలదనిరి. మరియొకరు విన నసాధ్యములగు నీశ్రుతులను గూడ కొంతవరకు గాలికన్న నధిక ఘనమగు చిక్కనగు పదార్థమును మధ్యవర్తిగ సమర్పుట చేతను లేక యానాదమునే మిగుల బాగుగ

(Intense) ముచ్చుపి చుస్లుగాని చేయుటచే విననగుననియు దెలిపియున్నారు. సావర్ట్ అను వారు సెకండునకు నేఁడెనిమిది మొదలు ఇరువది నాల్గువేల నాదతరంగముల వరకును గల్గిన శ్రుతులను విననగు నని వారి యంత్రసాయమున నిరూపించిరి. దీనిని ఖండించి డెస్ప్రేట్జ్ అనువారు ౧౬ కన్న తక్కువ విన వీలుగాదనిరి. హెల్మ్హోల్ట్జ్ అనువారు ముప్పదికన్న దక్కువగు శ్రుతి విననసాధ్యమనిరి. కనీసము నలుబది నాదతరంగములైన గల్గినఁగాని యేశ్రుతియైనను గానప్రపంచమున పరిగణింపబడదనిరి. ౩౮౦౦౦ వేల తరంగముల శ్రుతివరకును వినవచ్చుననిరి. ఇది యటుగాక గానమున విననగు ప్రతిశ్రుతియు, ప్రత్యేకశ్రుతి గాదనియు మిశ్రమనియు నిరూపించియున్నారు. ట్యూనింగు ఫోర్కు అను దానినుండి జనితమగు నాదమాత్రము ప్రత్యేకమనిరి (Simple) గాని ఇటీవల నదియు మిశ్రమే (Compound) యనిరి. అట్లితంత్రీమూలకమగు శ్రుతులును మిశ్రములే యనిరి. వీనిలో స్థాయికి (Pitch) అనియు, బలమునకు (intensity) అనియు, శ్రావ్యతకు (timbre or Colour) అనియు నింగ్లీషున వాడుచున్నారు. అందు (౧) స్థాయి (Pitch) శ్రుతులనమరు నాదతరంగసంఖ్యనుగూర్చిన తారతమ్యముల దెల్పును. (౨) బలము (intensity) దీననమరు నొక్కొకశ్రుతికి నేర్పడిన ప్రత్యేకనాదతరంగమున గల్గు వ్యాపకము యొక్క వైశాల్యము నుద్బోధించును. (3) శ్రావ్యత (timbre or Colour) అను దానియందు నాదతరంగములు సమవ్యవధిగలవిగ నుండ టవసరమనియు దానిచే చెవికింపు జనింపఁజేయుటకిది ముఖ్యమనియు దెల్పును. ఏ మూఁడు శ్రుతులైనను ౪. ౫. ౬ ఇట్టి నాదతరంగ ప్రమాణముగలవగుచో వినుటకు శ్రుతికటువుగ నుండ ననియు ఆ శ్రుతులు ౧౦, ౧౨, ౧౫ ఇట్టిది గలదగునేని కొంకసొంపుగ నుండుననియు ౫, ౧౦, ౨౦ ఇటులుండిన మిగుల శ్రావ్యముగ నుండుననియు గలదు. మన శంకరాభరణమేళమునందుగల

స గ ప ౪ ౫ ౬

ప ని ౨రి ౪ ౫ ౬

మ ధ ౨స ౪ ౫ ౬

యీ స్వరశ్రుతులు పైనుదాహరించిన ప్రమాణ మనుసరించి యుండినట్లు గలదు. మఱియు నీరాగముననే

స కును రి కిని నాదతరంగప్రమాణము ౯/౮

రి - గ - ౧౦/౯

గ - మ - ౧౬/౧౫

మ - ప - ౯/౮

ప - ధ - ౧౦/౯

ధ - ని - ౯/౮

ని - స - ౧౬/౧౫

అనియు నిరూపించియున్నారు. ఇట్లి సమవ్యవధితోనే శంకరాభరణమున "స" అను దానికి నొక్కటియే ప్రమాణ మనుకొని పరిగణనముచేసినచో గ్రిందటిసంచికయం దుదాహరించిన తృతీయచక్రమున మూఁడవ కలమున నిరూపించిన నాదతరంగసంబంధపరిమాణము వరుసగ దేలగలదు.

కోనిగ్స్న అపారటస్ అను యంత్రసాయ మున నేదేనియొక శబ్దమును అనగా మిశ్రశ్రు తులు గలదానిని, దాని ప్రత్యేకశ్రుతులుగ విభాగించ నగుననియు గలదు. ఇటుల నిరూ పించుటలో మరల నాయా ప్రత్యేకశ్రుతి సమ్మేళనమున బ్రథమముననున్న మిశ్రమే విన నగునట. హెల్ంహోల్ట్జ్ ఏ మిశ్ర నాదమైనను దానంగల ప్రత్యేక (Simple) శ్రుతులలోనికి విభాగించి నిరూపించుటయందు జయముగాంచిరట. ఈ శ్రుతులు మానవుని గాత్రమున నెంతవరకు సాధ్యమో నిరూ పించియున్నారు. సామాన్యముగ మనుజుని గాత్రము రెండు స్థాయిలకంటె నెక్కుడుగ నుండదనియు గాయకులకు రెండున్నర మొదలు మూడువర కుండుననియు జెప్పియున్నారు. మనలోగూడ త్రిస్థాయి శారీరమునిన వింగుల శ్రేష్ఠమును ప్రతీతిగలదు. పాశ్చాత్యగాన నిపుణురాలగు కాటాలాని (Catalani) అను వారికి గాత్రము మూడున్నర స్థాయిలవర కుండెననియు నిరూపించిరి.

సామాన్యమనుష్యుని సామాన్యస్వరము గాలియందు సెకండునకు, ౮ మొదలు ౧౨ అడుగులు వరకుననియు స్త్రీలకును బాలుర కును...... ౨ మొదలు ౪ అడుగులవరకు ననియు జెప్పిరి. గ్రామఫోనునుండి పుట్టుశబ్దము గొట్టము నొరబడి బయటకు వచ్చుటచే బల ముగను స్పష్టముగను విననగునట్లే కంఠమున (larynx) జనితమగు నాదము స్పష్టముగను బలముగను వినబడుటకు ఊపిరితిత్తులు మొద లగునవి (Sounding box & Resonance box శబ్దోత్పత్తి స్థానములుగను ముఖగహ్వరము గొట్టముగను సృజింపబడినది. యంకార్టి యనువారు మనశ్రోత్రేంద్రియము బరీక్షించి దానియందు ననంతసంఖ్యాకములుగ నున్న నీ శ్రుతులకు బ్రత్యామ్నాయముగ నాయా శ్రుతి కనుగుణమగు ఒక్కొక్క సూక్ష్మనర తంతువు (fibre) ను సృజింపబడి యున్నట్లు గనిపెట్టిరి. ఏశ్రుతి మనశ్రోత్రపుటముల జొర బడునో దాని కనుగుణమగుశ్రుతి నివ్వగల్గు సూక్ష్మ నరతంతువులు ప్రతిశ్రుతిగ చలింప బడుటచే మనకది నరముల ద్వారా మూల స్థానమగు మెదడునకు జేరుటచే మన మా శ్రుతిని గమనింప వీలగుచున్నదనియు నిరూ పించిరి.

వీణాదితంత్రీవాద్యములందునను నాదత రంగపరిగణనము సొనొమీటరను యంత్ర సాయమున జేయనగును. దీనివివరము వీణా దివాద్యప్రకరణమున విపులముగ వ్రాయ బడును. ఇట్లే తతవాద్యములనమరుశ్రుతు లకేగాక సుషిరావనద్ధఘనాది వాద్యములందు గలుగు శ్రుతులకును లోహాదిదండముల గల్గు శ్రుతులకునుగూడ నెట్లు నాదతరంగ నము సాధ్యమోదానినుదాహరించిరి. డహ అనువారు ప్రతిశ్రుతికిని దాని యాకార (Graph) వివరించిరి. ట్యూనింగుఫోర్కు శూలముపైనుండు దానినుండి నాదశ రూపలేఖనమగుచున్నది. వీనికి డహానల్ పద్ధతియనియందురు. ఇట్లే లిస్సైజస్ అనువా పద్ధతి ననుసరించియు గలదు. దీని వివర గొంతవరకు గ్రామఫోను రికార్డును ఛాయల

ద్వారా జూచిన మొదల స్పష్టమగును. ఒక్కొక యక్షరమునకును శ్రుతికిని ఆయా యాకారములే సమ వ్యవధిగను నొకేమాదిరిగను నుండుట గనబడును. ఇక్లే వారు ప్రతిశ్రుతికి నాకారము నిచ్చిరి.

లియోన్‌స్కాట్ అనువారు వారిచే గనిపెట్టబడిన ఫొనో ఆటోగ్రాఫ్ (శబ్దలేఖక యంత్రము) అను యంత్రసహాయమున నుడుము కొంక్కయు మనుష్యునికంఠధ్వని మొదలగువాటికిని నాదతరంగముల తెలుపగలిగిరి. అంగ్లమున ఆర్ అను అక్షరోచ్చారణమునకు ఆకారమును నిచ్చుటయేగాక దానికి సెకండునకు నైదువందల నాదతరంగములు .లననియు నిరూపించియున్నారు. ఈరీతిగ నొక్కొకయక్షరమునకు నాదతరంగములును వాటికి గల్గు లేఖక రూపములను కొన్నిటి గనబఱచియున్నారు.

ఇంతేగాక కోనిగ్స్ అనువారు మానోమెట్రిక్ ఫ్లేమ్స్ (Monometric flames)అను యంత్రమును కనిపెట్టి దానిసహాయమున శ్రుతులు సమవ్యవధి (Regular) గలవగునో గావోయని యరయుటకు నాయా జ్వాలల రూపమున గననగునని యుదాహరించిరి. వీటిని బట్టి గమనించిన సమవ్యవధి గల్గు శ్రుతులే గానమున కర్హములనియు, వాటికనుగుణములగు రూపములు కలవనియు దేలుచున్నది. ఇట్లు సమ్మేళనము జేయబడిన రాగములలో బూర్వుల నాదిగనేర్పఱచిన వాటిలో బ్రథమ సంచికయందు భైరవరాగమును ఆరాగమునకు భార్యలగు రాగిణులును తద్ధ్యానశ్లోకముల ననుసరించి యిటీవలివారు లిఖించిన రూపపటములును గలవు. మంత్రాధిదేవతా రూపములను ఋషీశ్వరులు దర్శించిన రీతి నాయా రాగములకు నధిదేవతలును వాటిరూపములు గలవనుటకు తదనుభవవేద్యులగు శ్రీ త్యాగరాజస్వామివారిటుల నీసందర్భమున నుడివియున్నారు.

ఆఠాణా - ఆది

ప. శ్రీప్రియసంగీతోపాసన చేయవే ఓ మనసా!

అ. తాపసజనమానసధనమాత్రి తాపరహిత సప్తస్వరచారి. శ్రీ.

చ. రంజింపజేసెడు రాగంబులు మంజుళమగు యవతారములెత్తి
మంజీరము ఘల్లని నటించు మహిమ దెలియు త్యాగరాజనుతునకు. శ్రీ.

అట్లగునేని మహామహులు రాగరూపదర్శనము గాంచిరే ఆరూపపటమేనా ఇపుడు ముద్రితమనగా నది దురూహ్యము. అనుభవైకవేద్యము. పూర్వులచే నిరూపింపబడిన తత్తద్ధ్యానశ్లోకముల ననుసరించి బుద్ధిమంతులగు వారలిటీవల రూపపటముల లిఖించిరి. ఆయారాగాలాపనదులందున నేదేని తప్పొనరించుచో నారాగమున కధిదేవతా సంబంధమగు నవయవఖండనాది దోషములుత్పాదితములగు ననియు గలదు. కనుక శుద్ధముగ చిత్తైకాగ్రతతో నారాధించిన రూపసందర్శనమగుటయు సాధ్యము. ద్వితీయపుం రాగమని నిరూపింపబడిన మాళవకౌశికయను రాగమునకును తద్రాగిణులకును పూర్వనిర్మి

ములైన ధ్యానశ్లోకములు వాని కనురూపముగు రూపపటములు నిందుపొందు పరచబడినవి. మాళవకౌశికకు (1) తోడి (2) గౌరి లేకగౌడి (3) గుణకాలీ (4) కంభావతీ లేక ఖమాయిచి (5) కకుభా అను నైదుభార్యలగు రాగిణులు.

మాళవకౌశిక రాగధ్యానము:— శివతత్త్వరత్నాకరమున

శ్లో. ఆరక్తవర్ణో ధృతరక్తయష్టిః
వీరః సువీరేషు కృతప్రవీర్యః;
వీరైర్వృతో వైరికపాలమాలా
మాలీమతో మాళవకౌశికోఽయం.

దీనికి సంగీతదర్పణమున పాఠభేదముగ నిట్లుగలదు:—

శ్లో. ఆరక్తవర్ణోదితగౌరయష్టిః
వీరేరసేషు ప్రహితప్రవీరః,
వీరేర్ధితో వైరికపాలమాలా
జ్వాలావృతో మాళవకౌశికోయం.

దీనికిస్వరము:— "సరిగమపదనిస, సనిదపమగరిస ఇతిమధ్యమాంశగ్రహన్యాసా సౌవీరమూర్ఛనావతా." యీరాగరూపము తెల్లని వస్త్రముల ధరించి, చేతపుష్పములును, కంఠమున ముత్యాలహారమును ధరించి తన పంచభార్యలతోగూడియున్న సుందరపురుషుని నిరూపించుచున్నది. మధ్యరాత్రమున గానము సేయనగుననియుగలదు.

తోడి. శ్లో. తుషారకుందాజలదేహయష్టిః
కాశ్మీరకర్పూర విలిప్తదేహా,
వినోదయ స్త్రీ హరిణం వనాన్తే
వీణాధరా రాజతి తోడికేఽయం.

దీనికే తోడికాయనియు నామాంతరము గలదు. "కుందాజల" యనుటకు "కుందోజ్వల" యని పాఠాంతరము. దీనికి స్వరము మపధని సరిగమ, అథవా సరిగమ పదనిస, అనిగలదు. దీనికి రూపము ఎర్రనివస్త్రముల ధరించి, వీణా గానమును, పికము ననుసరించు గాత్రగానమును, వీటిచే నాకర్షింపబడిన లేళ్లను తట్టుచు వనాంతమందు విహరించుచున్నట్లుదాహరింప బడినది. దీనిని ప్రొద్దున పాడవలననియు గలదు. సాయంసమయమందని కొందరిమతము.

గౌరి. దీనికే గౌడియనియు గలదు.

శ్లో. నివేశయంతీ శ్రవణేవతంసా,
ఆమ్రాంకురం కోకిలనాదరమ్యా,
శ్యామా మధుస్యంది సుసూక్ష్మనాదా
గౌరీయ ముక్తా కిలకోహలేన.

"కిలకోహలేన" యనుటకు "అతికుహూహలేన" యని పాఠాంతరము. ఈ రాగిణీ రూపమతి సౌందర్యముగలిగి షోడశవర్షప్రాయముగల్గి సుహాసనముగలదై, సూక్ష్మవస్త్రభూషితయై, గాలిచే నెగురగొట్టబడు శిరోజములనుగల్గి, రెండుహస్తముల చేతను పుష్పగుచ్ఛములగొని యుపవనవిహారము సల్పుచున్నట్లుదాహరింపబడినది. సాయంసమయమున పాడదగినదనియు, దీనికి స్వరము, సగమదనిస, సనిదపమగస, యనియు గలదు.

గుణకాలి, లేక గుణకరీ, గుణకిరీ యనియు పాఠాంతరము. ఇదియే ప్రస్తుతపు గుండక్రియా రాగమని పిలువబడుచున్నది.

శ్లో. శోకాభిభూతనయనారుణదీనదృష్టి
సమ్లాననా ధరణిధూసరగాత్రయష్టిః,
ఆముక్తచారుకబరీ ఉ ప్రియదూరవృత్తా
సంకీర్తితా గుణకిరీ కరుణోత్కృశాంగీ.

"దూరవృత్తా" అనుటకు "దూరవర్తీ" చివరను "కరుణేకృశాంగీ" ఇత్యాది స్వల్ప పాఠభేదములు మాత్రము గలవు.

దీనికిస్వరము:— "ఋషభహీనా గుణకరీ" నిసగమపని, సగమపనిస, యనిగలదు గాని సంగీతదర్పణమందు, నిసగమపద నిదమగసని అథవా సగమధనిస యనియు గలదు.

ఈరాగిణీరూపము తన ప్రియస్తోత్ర పాఠముల చేడియలకు సదా వినిపించుట యందాసక్తతగలిగిరక్తవర్ణాంబరముల ధరించి సర్వాభరణభూషితయై యున్నట్లును ప్రాతఃకాలమున పాడవలెననియు గలదు.

కంభావతీ, ఖంభావతీ లేక ఖమాయచీ, ఖమాచి, కమాచి, తుదకు కమాసులోనికి దిగినది.

శ్లో. ఖంభావతీస్యాత్ సుఖదా రసజ్ఞా
సౌందర్యలావణ్యవిభూషితాంగీ,
గానప్రియా కోకిలనాః తుల్యా
ప్రియంవదా కౌశికరాగిణీ ఉయమ్.


దీనికిస్వరము:— ధనిసరిగమప,యనియు, ధనిసరిగమధ, యనియును గలదు. "సౌందర్య" యనుటకు "తారుణ్య" యని పాఠాన్తరము. ఈరాగిణీరూపము మిగుల సౌందర్యతారుణ్య లావణ్యముల నొప్పి శృంగారచేష్టాతత్పరయైన దనియు, బ్రహ్మ తన శక్తి నగ్నిహోత్రము నుంచుకొని వేదము లాపెకు వినుపించుచుండు ననియు నిరూపించుననియు గలదు.

కకుభా.

శ్లో. సుపోషితాంగీ రతిమండితాంగీ
చంద్రాననా చంపకదామయుక్తా,
కటాక్షిణీ స్యాత్పరమా విచిత్రా
దానేన యుక్తా కకుభా మనోజ్ఞా.

"రతి"యనుటకు "రస" "కవి"యనియు "దానేన" యనుటకు "హాసేన" "గానేన" యనియు పాఠాన్తరములు.

దీనికి స్వరము 'ధ స రి గ మ ప ద' యనియు "ద ని స రి గ మ ప ద"యనియు పాఠభేదములు. ఈరాగిణీరూపము:— చక్కని యౌవనస్త్రీ విలువగల దుస్తుల ధరించి మయూరమిథునము కాపాడుచున్నట్లుదాహరింపబడినది. సూర్యోదయాత్పూర్వమందు బాడదగునని నిరూపించిరి.



ప్రభాత హృదయము

తురగా వేంకటరామయ్య గారు

శ్రీమురళికంఠ మెత్తి వెనుదీయక పాడవదేల!
బేల ! కూ, కూయని యూరకే నలుగు
కోఫలమేమి రస ప్రపంచమా, తీయలతావితా
నముల దేలి నవీనసుధాతరంగతా, భారతశ్రీ
వగానమునఁ నాంధ్రవనమ్మున బాలకోకిలా!

కాలశాసనుఁ గాటుచీకటి
కారలోఁబడి కసలి పొడుపుం
గొంతకొమ్ములఁ దేలునా బ్ర-
హ్మాండభానుని పెంపుఁ దెల్పఁగ
మేలుకొన వేలా కోకిల-బాల యింకేలా?

ఏటి యొడ్డుల-బీటిపొలముల
నాలమందలఁ దోలి పిల్లన
గ్రోవినూదుఁ దెనుంగుఁ గుఱ్ఱల-
భావవీథిన మూళి వెఱలఁగ
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

తెలుఁగుఁ గన్నియ యలరుఁ జేతుల
వలపుఁబూవ్రుల సొలపు దండలు
వాకకుంపఁగ మాధవుని మా-
వాకలకు రప్పింప వేగమె
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

తెలుఁగు వీణియ వలపుఁ దంత్రుల
తీయపదనిడి తేటపరచినపేన రాగరస ప్రపంచను-
భానుసూత్రిషుటిల్లఁ జేయఁగ
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

చిన్నిసిగ్గులు వన్నెపూవులు
మూ దాలిచి మూపియుయ్యాల
నూగు కన్నెలభావవీథుల.
తేగి పెండిలిపాటఁ బాడఁగ
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

వలపెఱుఁగని పలుగుఁ గ్రోతులు
జాతిపూవ్రులఁ జేతదూపి, ల
యంబొనర్చ రసప్రపంచవి-
హారుఁ గరుణావీరుఁ బిల్వఁగ
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

ప్రణయ మెఱుఁగని ప్రళయలోకము
మూఢమంటల మ్రగ్గుచుండ, సు
ధానిధాన ప్రణవగానవి-
ధానమునఁ బ్రతికింప నిత్తఱి
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

దుడుకు సంద్రపు టుడుకుఁ గరటపు
సుడులఁ దడబడు తెలుఁగు పడవల
శాంతతీరముఁ జేర్ప దేవ్రని-
సామగానము లెత్తివేడఁగ
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

కత్తిపదునులఁ గమలనాళము
తెగడి వేళలఁ దేటిరేయు వి
లాపరాగతరంగ తాళిక-
లాపకరుణాగీతిఁ బాడఁగ
మేలుకొన వేలా! కోకిల బాలమింకేలా?

తే. ప్రేమపుష్పమరందాలఁ బ్రియుఁడు దన్పఁ
బ్రణయరాగతరంగసంభవమ్మ దంగ
రవళి జగతిఁ గల్యాణరామస్తుతి
పాడఁ గలవమ్మ! తెమ్మెరపరభృతమ్మ!

తెలుఁగుమాటల తెన్నులు

విద్వాన్ గరిమెళ్ల సోమన్నగారు, ఎం. ఏ., ఎల్. టి.

మన యాంధ్రభాషలోని పదజాలముయొక్క స్వరూపము నొకించు కవలోకింతము.

నౌకరు, దమ్మిడీ, చాకిరి, సలహా, బాకీ, బదులు, అసలు, తలిమాన్మ, మరమ్మత్తు, లగాయతు, మున్నగు పందలకొలఁది మాటలు ఫారసీ, అరబ్బీ భాషలనుండి, తెలుఁగును జేరినవి.

ఆసుపత్రి, రసీదు, పేక, రైమాను, తువ్వాలు, కిరసనాయిలు మొదలగునవి ఇంగ్లీషునుండి వచ్చినవి. గోడ, చక్కిలము, బట్ట, వాశి, మంచము లోనగు వేలకొలఁది పదములు సంస్కృత ప్రాకృతములనుండి తెలుఁగున కెక్కినవి. చెట్టు పుట్ట, ఊరు పేరు, నల్ల తెల్ల, ఆవు పాడు మున్నగుమాటలు దేశ్యములు. అనఁగా భాషలో స్వతస్సిద్ధముగ నున్నవి.

ఇట్టి సంకీర్ణస్వరూపముగల యాంధ్ర పదజాలము నానాఁటికి వృద్ధిఁ జెందుచునే యున్నది. దీనిని నిరోధించుటకు వీలు లేదు; అవసరమును లేదు.

చేయి, కన్ను, ముక్కు, మున్నగు శరీర విభాగములు అయ్యవి చేయు వ్యాపారము లనుబట్టి పేర్కొనఁబడినవి. చేయునది చేయి, కనునది కన్ను, వినునది వీను, మూర్కొనునది ముక్కు, మిడియునది పెడ, అనఁగా ఎగయునది యని అర్థము. పని మిడిసిపడుచున్నాఁడు, మిడిసిపాటు, అనుట గలదు. మిడుత యను కీటకము కూడ మిడియునదియే. వ్రేలునది వ్రేలు; అనఁగా వ్రేలాడునది యని అర్థము. మడఁగునది మడమ. నాకునది నాలుక, అఱవములో నాలుకకు నాక్కు అని పేరు. ([illegible])

వీఁగునది వీఁపనియు, నూరునది నోర[...] నియు, మూయునది మూతి (మూఁతి) యని[...] యు, అడఁగునది అడుగనియుఁ బొడకట్టును[...] తలఁచునది తల.

మడి, మడుఁగు అను మాటలు శుద్ధ[...] వస్త్రమునకు పర్యాయములు. ధౌతవస్త్రమును[...] మడత పెట్టుదుము. 'మడుగుచీరయుండు మడి[...] దాకినట్టుల' అనుచో నిర్మాలిన్యమే అర్థము[...] మన వైద్యయాచార మిందు లేదు. అంటున[...] అంటు అగునుగాని తక్కినది గాదు.

పెదవి యను మాటకును పదరు లే[...] బెదరునకు సంబంధ ముండనోపును. చెక్కి[...] తోఁక యనునవి చెక్కు (తోలు లేక)తూఁ[...] అను క్రియలకుఁ జేరియుండును.

మోయు మూపు, గీరు గోరు, నడు[...] నడచు, తల తలఁచు, అను జంటలకు సం[...]ధ మున్నట్లు తోఁచును. నడుమునకు మ[...] భాగమను నర్థము లాక్షణికము కానోపు[...] గోరునకును, ఖురశబ్దమునకును సంబంధ[...] కల్పించుట సరియని తోఁపదు. తల యను[...]

సంస్కృతములోని తలశబ్దమునకును అడుగు అనునది అధశ్శబ్దమునకును చేరువగునా? యను సంశయము పొడముడు. తగులుట తాఁకుటయు త్వక్కనకును వాకొను వక్కాణించు వాఁగు అనునవి వాక్కనకును జేరి యుండును. వాయి నోరు, చెవి శ్రవము, కడుపు గర్భము అను వ్యుత్పత్తులు ఒప్పినవే. కాలు అనునది క్రియను బోధింపక నాల్గవభాగమున కర్థమగును. కాలుపీసి కాలణా మున్నగు పదములలో నీయర్థమే సంస్కృతమునందు పాదశబ్దమునకు నాల్గవవంతు అనియు నర్థము గలదు. పల్లము చేయునది పల్లను దవ్వురు నది దవ్వుడయు నని గోచరమగును. ఆవు దవ్వురుచున్నది. నీవు వాకిలియంటఁ బడి దవ్వరుచున్నావు. అని ఉత్తరప్రాంతములలో నందురు. దవ్వురు అనుమాట నిఘంటువులోనికి రాలేదు. దవ్వురు అనఁగ దవ్వుకలాడించితినుట.

మన భాషలో తిర్యగ్జంతువుల పేళ్లు కొన్ని బాగుగ నమరియున్నవి. "మేఁ"యను జంతువు మేఁక, అఁ యనునది ఆవు. క్రో యని జడిపించు జంతువు క్రోఁతి. కావుకావు మనునది కాకి. గుత్త్ అని నకిలించునది గుజ్జము. కోయని కూయునది కోడి. ఈ యని రొద చేయునది ఈఁగ. నక్కనది నక్క. కోవ్ కోవ్ అనునది కోవెల. పిచపిచలాడునది పిచ్చుక. చిలచిలమని పలుకునది చిలుక. తీత్రీయనునది తీతుగు. గూగూయనునది గువ్వ. ఇట్టి పేళ్ల ఒప్పిదము ప్రాయికముగ ఇతర ద్రావిడభాషల లేని అచ్చ తెలుఁగుమాటలలోనే గాన్పించును.

ఇందుఁ గొన్నిమాటలు సంస్కృతపదములను బోలియున్నను పిసిని దద్భవము లనఁ బనిలేదు. ధ్వన్యనుకరణములు గావున నివి తెలుఁగునను స్వతంత్రముగఁ బుట్టియుండును. కుందు జంతువు కుందేలు, ఏలు లేక ఏలువు మృగార్థకము, తోఁడునది అనఁగ కెల్లగించునది తోఁడేలు, పోటు ఏలు పొట్టేలు, అనఁగ పొడుచు స్వభావము గలది. తాఁవు ఏలు తాఁబేలు అని స్ఫురించును, తాబేలు కాళ్లను దన్నుచు నీటిలోఁ దిరుగుటను బట్టి యీపేరు గలిగెనా యన్న సంశయము పుట్టును. ఆహై (శ్రుణుట) తాఁకెటికి అఱవపుఁబేరు, ప్రాము లేక పాము అను క్రియనుండి పాము అను సర్పార్థకపదము పుట్టియుండునా? ఉరగమను పేరు ఇట్టి తలంపున కెడ మిచ్చును. పాము అధోభాగమును నేలపై పామి చరించుట విదితము గదా? నేలపై తేలి చరించునది తేలు అగునా? ఏడ్చుట ఊడుట ఓడు కూడు ఆవులిత గూండ్రించు గొత్త బత్త చీమ దోమ ఉడుత (పరుగిడునది) మిడుత (మిడియునది) తళుకు బెళుకు ఉఱుము మెఱుము ఉబ్బు మబ్బు దిబ్బ గుబ్బ కఱకు చుఱుకు పోటు పాటు పకపక దడదడ చరచర మున్నగునూర్ల కొలఁది మాటలను విమర్శించినచో పదార్థములకు దగిన స్వరస్థాపనము తెలుఁగు మాటలకమరియున్నదని పొడకట్టును. ఈస్వరస్థాపనమును ఈధ్వన్యనుకరణములును మన తెలుఁగు తేటగను శ్రావ్యముగను ఉండుటకు ముఖ్యకారణము లని యూహింపనగును.

దేశ్యపదములయందుఁ గొన్ని వాడుకలో లేని యర్థములతో నిఘంటువు (శబ్దరత్నాకరము) లోఁ జూపఁబడినవి. నింపాది,

నిఘంటువు ఆది అనియు, నవ్యార్థము అర్థమనియు దేశ్యవిశేష్య మనియు నిఘంటువు తెలుపును. కాని వాడుకలో నింపాదియన నిర్వ్యగ్రత యని గ్రహింపఁబడును. నింపాదిని నిర్వ్యగ్రతతోఁ జేర్చుట సరి యని తోఁచును. పంచపాత్రమునకు పంచపాత్రముల సమాహారమని నిఘంటువునందు వ్రాయఁబడెను. 'పఞ్చ విస్తారవచనే' యనుటచే పంచపాత్రమన వెడలుపు మూతిగల పాత్రమగును. పంచాననము వెడలుపునోరుగల సింహము. కంగారునకు యుద్ధము అను నర్థము "కంగారు కంగినగల నుదురము" అను ఆంధ్రభాషార్ణవము వాక్యము నుండి గ్రహింపఁబడెను. కాని వాడుకలో కంగారనఁగ కలఁత, కలవరము గాభరా దిగ్భ్రమ అని అర్థము. ఈ యర్థమున కనుగుణముగ కను కారు కంటికి వలుపు అను పదసందర్భ మమరియున్నది.

అసలు అనుమాట దేశ్యవిశేషముగను [illegible]సను మూలధనము అను నర్థములతోను నిఘంటువుదాహరించును కాని అసల్ అను మాట అరబ్బిలో వేఱు. బున్యాద్ (పునాదు) అనునర్థములుగలది. అసలు అనుమాట కవి ప్రయుక్తము కానట్లున్నది. బాకీ బదులును అన్యదేశ్యములే. అక్కసు అనుమాటకు, ఆగ్రహము అనునర్థమీయఁబడెను దేశ్యపదముగ గ్రహింపఁబడెను. కాని యీమాట అరబ్బీలో వైరము క్రోధము అనునర్థములు గలది. ఇది అన్యదేశ్యమే మంగలి యను మాట దేశ్యముగ చూపఁబడెను. కాని, శుభకార్యములయందు మంగళవాద్యములను సిద్ధపఱచుటయు క్షురకర్మయు నీజాతివారియుద్యోగము లగుటచేతను మంగలి శబ్దము మంగళశబ్దభవము కానోపును. వాద్యవికారమే బాజా అయ్యెను. భూతభవిష్యత్తుల నెఱిఁగించు ఎఱుకలవాండ్రకు ఈపేరు సార్థకముగనున్నది. వస్తువుల వెలకు దరకు మాఱుగ ధర యందురు. దరయనుమాట హిందీలో వెల యను నర్థముతో నున్నది. ఇది ఆంధ్రదేశ్యము అగునా? పూచి యనుటకు నిఘంటువు తొలి కూర్పునందు త్యాజ్యవిశేష మన్నయర్థము మాత్రము ఈయఁబడెను. బాధ్యత, కార్యము అనునర్థము లిటీవల చెప్పఁబడెను. పూచీకత్తు పూచీదారు అనుమాటలఁ బట్టి చూడఁగా పూచీ అన్యదేశ్యముగఁ గన్పట్టును. పేచి యనుమాట తొలిముద్రణమందు లేదు. రెండవ ముద్రణమునందుకిన్నడపుమాటగనుభారము, తంటా అనునర్థములతోను చూపఁబడెను. పేచీకోరు అని వాడుకలో (ఉత్తరప్రాంతములలో) నున్నది. అఱవములో పేచి యను మాట తమ్మళపేచి మున్నగుజంటలు వాడుకలోనున్నవి. తేడా యనుమాట తొలినిఘంటువులో లేదు; ఇటీవలికూర్పులో వైకృతముగను పెచ్చు అనునర్థము గలదిగను చూపఁబడెను.

ఇఁకఁ గేవలము వాడుకలో మాత్రము కనఁబడి గ్రంథస్థములు గానిమాటలను గొన్నిఁటిఁ జూతము. హాక్కు బాకి నగదు బదులు మున్నగు అన్యదేశ్యము లెన్నియో వ్యవహారములో నున్నవి. ఆస్తి స్థిరాస్తి చరాస్తి మున్నగువానిలోని ఆస్తి తత్సమముగ వ్యవ

హరింపఁబడుచున్నను సంస్కృతమున ఆస్తి యనుమాట కానరాదు. అస్తిమాన్ (ధని) అనుమాటయున్నందున ఆస్తి ధనపరముగ తీసికొనఁబడెను. ఉడికిపోయుట ఉక్కపోయుట అనునర్థములో ఘుమాయించుట అని ఉత్తర మండలములలో వాడఁబడును. ఇది గ్రీష్మము లేక ఘర్మముతో సంబంధించును. ప్రాకృతము ఘుమ్మాండీనికాఁపరము సార్లా లేదు. వీనితో వ్యవహారము ఎన్నఁడు సార్లాగా నుండదు. ఇట సార్లా యనఁగా తిన్నగ అని యర్థము. ఇది సరళశబ్దభవము. వానికి ఆటపై సరదా గాని చదువుపై సరదా లేదు. ఇట్లు సరదా అనుమాట అయిదాఱుజిల్లాలలో వినఁబడును. ఇది శ్రద్ధ అనుమాటయొక్క వికృతిరూపము. పంచ పంచకచ్ఛము బట్ట కటము, వాని ప్రావారము గావంచ గ్రామ్యవస్త్రము అగును. అసింటా జరుగు ఇసింటా రమ్ము అని తెలుఁగు దేశమం దెల్లెడల వినఁబడును. ఇందలి సింటా యనునది ఇంచుక అనునర్థముగల సుంత అను మాటయొక్క వికారమై యుండును. కసింత, కుసింత, కాస్త, కూస్త అనుమాటలలో ఈసుంత దాఁగియున్నదని తోఁచును. ఈసుంత యను మాట ఇసుమంత యనుమాటయొక్క మాఱు రూపముగ నున్నది. కాసంత, కాసు అంత అనియుఁ బొడకట్టును. వాఁడు బైతురా అన్నప్పుడు బైతు అనఁగ భీతుఁడని యర్థము. గామంచా యనుమాట హిందీలో వస్త్ర పర్యాయముగ నున్నది. కొల్లాయిగుడ్డ యెట్లు పర్పడెనో తెలియకున్నది. అఱవములో కొల్లాయిల్ అనఁగ పెరడు.

కొల్లాయిసీరు అన్నప్పుడు కొల్లాయి అను మాట కుజ్జాయి ([illegible]) అను అఱవమాటకు సంబంధించును. కుజ్జాయి అనఁగ గొట్టము. బల్లివానికు బల్లి బుట్ట బల్లి అమ్మాయి మున్నగువానిలోని బల్లి యనుమాటకు గతి కానరాకున్నది. ఉతనికి ఆసాహుకారు గొప్ప ఆసరాగా నున్నాఁడు అనునప్పుడు సాహుకారు అనఁగ సాధుకారుఁడు సజ్జనుఁడు అని అర్థము. ఆసరా అనఁగ ఆశ్రయము. ఎవ్వరిఆసరా లేకుండ జీవనము చేయుచున్నాడు. చిట్టిబాబు చిట్టితల్లి మున్నగువానిలోని చిట్టికి ద్విత్వటకార మెట్లువచ్చెనో తెలియదు. ఇది చిఱుశబ్దవికారమే. వానిధాటాకు ఆగలేము అనునప్పుడు ధాటా అనఁగ దెబ్బ, ప్రహారము అని భావము. (Dacoity) అను ఇంగ్లీషు మాటకూడ డాకా అను హిందీమాటకు సంబంధించినదే; పాగ ఉష్ణీషార్థములో హిందీలో నున్నది. ఇది కేవలము ఆంధ్రదేశ్యము కానేరదు. ఏమి హోమని పడుచున్నావు. అను చోట ఆము అహంభావమని కొందఱూహించిరి. కాని ఏహోమని ఆమని యనియు వసంతోత్సవసంభ్రమము దెలుపు ననియుఁ దోఁచును. భోగట్టా యనుమాట వృత్తాంతార్థములో ఉత్తరదేశమున నెక్కువగ వినఁబడును. ఈ భోగట్టాకు వ్యుత్పత్తి గానరాకున్నది. ధాగమును నర్థమిచ్చువాటిగా విదేశ పదము కాఁబోలును. కాటామీది బస్తాలు అనుచో కాటా బస్తా అనునవికూడ విదేశ పదములవలె నున్నవి. గందరగోళము అనునది గంధర్వకోలాహల మని కొందఱూ

హిందీకి. గాని కన్నడమందు గందరగోళి యను మాట దీనికి జేరును. భార్యాభర్తలకు సరిపడనపుడు "మనోవృత్తి"కి దావా వచ్చును. ఇట మనువృత్తి గోరుట యుక్తముగాని స్వైరవృత్తి కోరరాదు. పెందరాడె సాయంత్రము పెండ్లికి తర్లివచ్చుట అనుచో పెందలకడ, సాయంతనము తరలివచ్చుట అనునవి శిష్టరూపములు. ఆగిన్నె అక్కడపెట్టు అన్నప్పుడు అక్కడ వేసి పెట్టు అనుటకు అక్కడపెట్టు వచ్చెను. పితలాటకమనగ మోసము, పిత్తళము (ఇత్తడి) ను హాటకము (బంగారముగ) కట్టఁబెట్టుట. తక్కిరి బిక్కిరి యన తస్కరవిక్రయము. దొంగసొమ్ము వస్తున్యాయార్జితము కాదు గదా. తవ్వాయి అని వివాదార్థములో వాడఁబడు మాటకు మూలము తెలియదు. పనాదు, ఉజ్జాయింపు, పురమాయింపు, బత్తాయింపు మరమ్మత్తు, అఖోరించు, అత్తకోడలిని సాధించును. విస్నాటము, విస్నాకారము, కిచ్చాట్లు, ఎక్కాములు, అపసోపములు, అకపతడప, అవకతవక, అమాంతము, జంచనా, కసాలా, టాకీ, అనాడి, అపసంతి, నిఘాంతోపడు, సైరాణా, హేమాహేమి మున్నగు పలు మాటలు వ్యవహరింపఁబడు చున్నవి. కాని వీని స్వరూపములును గోచరములు గావు. సాదారకము తెమ్ము అనుచోట సాదా సాధారణకట్టుసంగ్రహరూపము. భరోసా అనఁగ ధైర్యము చెప్పుట. భద్రాశీయ మనుదానితో సంబంధముపై యనుమాట ఊపరి, ఊపర్ అను మాట వికృతిగ హిందీలో వ్యవహరింపఁబడు చున్నది. ఈమాట అటనములోఁ గాన్పింపదు. తద్భవమని తోఁచును. అశ్లీలపరిహారార్థము శబ్దగతి చిత్రచిత్రమార్గములం బోవును. చనిపోవుటలో చావు లేనేలేదు. చనుట పోవుటయు గమనార్థకములు తగులఁబెట్టుటలో నిప్పు లేనేలేదు. తగులునట్లు పెట్టుట అని మాత్రము పదములవల్ల స్పష్టము. నిప్పు జూహ్యము. గీఁపము ఘనమయినది. [illegible]ము నిండు కొన్నవి. తద్దినము దినవారములు. వానిపెద్ద దినము. రోజా మున్నగునవియు అశ్లీలమును వదలుట కేర్పడినరూపములు. నిజముసంతర్పణ, సంభావన, దాహము మున్నగుపదములు విపరీతార్థములతో తెలుఁగున వ్యవహరింపఁబడు చున్నవి. సంగతిసమాచారములు నిల్లు నడుచు, జరుగు, చెల్లుపడు మున్నగు క్రియలు తద్భవములనుకించిద్భిన్నార్థములనుఅయినట్లున్నవి.

ప్రపంచములోని యితరభాషలయందు వలెనే మన తెలుఁగునందుఁగూడఁ బదజాలము వృద్ధిక్షయములకునువ్యత్యయములకునులోనగు చున్నది. సజీవమగుభాష యెల్లప్పుడు నేకరూపముగ నుండదు. పదజాలమందే గాక ప్రత్యయాదిసందర్భములయందును గాఢ మార్పులను జెందుచుండును.

భాష నదివంటిది. నదీజలములచే నానావిధసస్యములు పండునటులు భాషాపదసామగ్రిచే భౌతికజ్యోతిషాదినానావిధశాస్త్రములు వృద్ధికి రావలెను. లేనిచో పదసామగ్రివలన నేమిలాభము? చరిత్ర, కృషి, వాణిజ్యము పరిశ్రమలు, నూర్లకొలఁది భౌతికశాస్త్రములు, ఇట్టి వేమియు మన ఆంధ్రవాఙ్మయమున లేవు. ఇది ఘోరమగు వాఙ్మయదారిద్ర్యము. ఇది తీఱిన గాని మనకు మేలు గలుగదు. దీనికి ముఖ్యమగువిధానము ఏమన

తెలుఁగు దేశమునం దన్నితరగతుల విద్యయు తెలుఁగున నేర్పఁబడవలయును. ఇదియే మృతప్రాయముగనున్న ఆంధ్రవాఙ్మయమునకు సంజీవి.

భాషానది శాస్త్రసస్యములనే గాక కవితారామములను బెంచును; జనులవైభవాభిలాషాపిపాసం దీర్చును; స్వవర్తనవశ్యం బగుచుండు లక్షణతటములకు లోనై అవాంతరములును బాహ్యములునగు వాగుపనదులసంగముచే బొంగుచు జగద్జ్ఞానాబ్ధిమార్గముగ సర్వకాలము చనుచుండవలెను.

"మనగోదావరి కృష్ణ పెన్నలకు సామ్యం బొప్ప నీ యాంధ్రభా
షనయు జ్యోతిషవైద్య వాస్తు ముఖ శాస్త్రజ్ఞాన సస్యంబులం
దనసంహృష్ట వచః ప్రణాళికలచేం బెంచుచుం గీర్తిపా
ర, నవప్రాభవ భావదీప్తకవితారామంబులం దన్పుచున్."

"జనతాగౌరవ వైభవైషణ పిపాసం దీర్చుచుం బూర్తిగా
ననయాలస్యమలాపనోదనపటుస్యందాత్మ నొప్పుచున్ స్వవ
ర్తన వశ్యంబగుచుండు లక్షణ తటాంతర్వ్యాప్తిచే నొప్పుచున్
స్వనదావాంతర బాహ్యవాగుపనదీ సంగంబునం బొంగుచున్
జనుచుండ న్వలె సర్వకాలము జగద్జ్ఞానాబ్ధి మార్గంబునన్."

ప్రణయమూర్తి

వేదుల సత్యనారాయణ శాస్త్రి, శతావధాని, (సాహితీసమితి)

ప్రణయమోహన గగనాంతరాళమందు
తారకలల్లార్చి శుభవాదమ్ముతోడ
ధన్యవాదంబు లాడు చాతకలతాంగి
నాకడనె నేర్చుకొనియె ఆనందగీతి.

ప్రణయ హృదయాను రాగ విభ్రమము వోలె
అమల తరమైన కాచపాత్రాంతరమున
వెలుగు దీపిక నల్లాడు శలభకాంత
నాకడనె నేర్చె ఆత్మార్పణంబు సుంత.

అని యూనని ప్రణయ పుష్పామృతంబు
అర్ధిహృది కన్నిమరుల తీవ్రాగ్ని గొలుప
తెలిసికొనలేని ప్రేమకై తేటి కలికి
నాకడనె నేర్చె విధురగానప్రసక్తి.

పలుక తెలియంగ తలపగా వలనుగాక
ఆత్మను దహించు ప్రణయ దుఃఖాగ్ని కొదిగి
నీలమై వంగి వాపోవు నింగినెలత.
నాకడనె నేర్చె ప్రణయ ప్రణామనిరతి.

అరుణరాగోదయోన్మీలితాంబుజంబు
చారుచంద్రకరస్మేర కైరవంబు
పవన పరిరంభపులకిత ప్రసవచయము
నాకడనె నేర్చె ప్రణయసంధానరక్తి.

గున్న క్రొమ్మావి చిగురాకు గుడిసెలోన
జిలుగుటెండలనును తెరం జీల్చివైచు
జీవతంత్రుల హృద్విపంచిక నదించి
వలపురాగాల దీయుకోయిల పడంతి
నాకడనె నేర్చె ఎడబాటునాటిపాట

నా ప్రణయగాన ఝురిజేని నాదములకు
విశ్వమె చలించి నిట్టూర్పు విడిచెనోయి!

శ్రీశైలక్షేత్రము

(గత సంచిక శేషము)

ఆఱవ శతాబ్దమునందు కాదంబరాజు మయూరవర్మ శ్రీశైలప్రాంతమును స్వాధీనము చేసికొనినటుల శిలాశాసనములు తెలుపుచున్నవి. తేవారమను ద్రవిడ కావ్యమునందు శ్రీశైల మాహాత్మ్యము వర్ణింపబడినది. తేవారమునుండి పద్యమునం డెండవ శతాబ్దమునందు హైహయ వంశరాజులు పాతాళగంగనుండి లింగశిలలను తెప్పించినటుల శాసనములు తెలుపుచున్నవి. కాకతీయరాజు ప్రతాపరుద్రదేవునకు సంబంధించిన శాసనములు దేవాలయమునందు గలవు. ఆ రాజన్యుని కాలమునందు ఆరసి మఠాధిపతి ఈశ్వరశివాచార్యుడును ధర్మకర్తలును గలిసి శ్రీశైలక్షేత్రపాలనమున కేర్పాటులను చేసినటులు శాసనములు తెలుపుచున్నవి. ఆ కాలమునందు క్షేత్రపాలనమునకు ౭౦ గ్రామము లుండెడివి. ఆ గ్రామములను నాంధ్రదేశమునందు గల రాజులు భక్తులు శ్రీమల్లికార్జునస్వామివారికి సమర్పించిరి. ప్రతాపరుద్రదేవుడు దేవాదాయమును క్షేత్రపాలనమునకై వినియోగపడునటు లేర్పాటును జేసెను. పదునాల్గవ శతాబ్దారంభమునందు వేమారెడ్డి భూపాలుడు పాతాళగంగకు సోపానంబులను గట్టించెను. ఈ సోపానంబులను పదునాలవ శతాబ్దాంతంబున కాదంబరాణి పిత్తలాంబ బాగుచేయించెను. అనవేమారెడ్డి తండ్రి యనంతరము వీరశిరోమండపమును నిర్మించినటులు శాసనములు తెలుపుచున్నవి. వీరశిరోమండపమునందు కొంగవీరులు భక్తిపరవశులై తమశిరములను బాహువులను జిహ్వలను బలిచేసి శివసాయుజ్యమును బడసినటులు గాథలు గలవు.


విజయనగరరాజులు శ్రీశైలక్షేత్రమును బాగుచేసినటులు శాసనములు తెలుపుచున్నవి. రెండవ హరిహరరాయడు ౧౪౦౫ సంవత్సరమునందు ముఖమండపమును గట్టించెను. వీరప్రతాపప్రౌఢదేవమహారాజు సకుటుంబముగ శ్రీమల్లికార్జునస్వామిని సేవించెను. పదియారవ శతాబ్దమునందు సాలువరాజులు పర్వతముమీదను నూతులను కోనేరులను గట్టించిరి. కృష్ణదేవరాయలసోదరుడు వీరనరసింహరాయుడు శ్రీశైలయాత్రను జేసెను. కృష్ణదేవరాయలు ప్రాగ్దేశవిజయయాత్రానంతరము విజయనగరాభిముఖుడై వెడలునపుడు శ్రీశైలమల్లికార్జునస్వామిని సందర్శించి భజియించెను. స్వామికి నగ్రహారంబుల నిచ్చెను. రథవీథియందు దిరుపార్శ్వములందును యాత్రికులకు సత్రములను గట్టించెను. శ్రీశైలమునకు బోవు మూటలమీదను సుంకమును దీసివేసెను. కృష్ణదేవరాయలసామంతుడు చంద్రశేఖరరాయడు బంగారునంది భృంగీశ్వరుల విగ్రహములను శ్రీశైలక్షేత్రమునకు

సమర్పించెను. ఆకాలమునందే శాంతలింగమను శివభక్తుడు రథమును గట్టించెను. యాత్రికులసౌఖ్యమునకై నీటికాలువను నిర్మించెను. శాంతలింగము శ్వేతాంబరజైనుల శిరచ్ఛేదనము చేసినటులు శాసనములు తెలుపుచున్నవి. శాంతలింగము లింగధారి బ్రాహ్మణుల కగ్రహారంబుల నిచ్చెను. గోపురములను గట్టించెను. శిథిలములైన మంటపాదులను బాగుచేయించెను. ముఖమంటపతోరణంబులకు బంగారుపూతను పూయించెను. మల్లికార్జునస్వామి కమూల్యములైన యాభరణములను సమర్పించెను.

రెడ్డిప్రభువులును, అక్కన్న మాదన్న మంత్రివర్యులును మల్లికార్జునస్వామి దేవళింబునకు బంగారుపూతను పూయించిరి. శ్రీశైలక్షేత్రమునకు నాలుగుదిశలనుండియును సోపానంబులను గట్టించిరి. అనాదినుండియును కులసంఘములు వృత్తిపన్నును వసూలుచేసి ఏటేటను మల్లికార్జునస్వామి కర్పితముచేయుట యాచారముగనుండెను.

శ్రీశైలరాజ్యము విజయనగర సామ్రాజ్యమునందొకభాగముగ నుండి సామంతరాజులపాలనమునందుండినటులు శాసనములు తెలుపుచున్నవి. తాలికోటయుద్ధముతో విజయనగరసామ్రాజ్య మస్తమించినపుడు శ్రీశైలక్షేత్రభాగ్యమును నస్తమింపజేయుట కుపక్రమించినది. శ్రీశైలప్రాంతమునకు మహమ్మదీయు లేలికలైరి. మల్లికార్జునస్వామికిని జంగమమఠములకును రాజులు భక్తులు సమర్పించిన యగ్రహారంబులను మహమ్మదీయప్రభువులు స్వాధీనముచేసికొనిరి. భోగభాగ్యవిజ్ఞానసహితమైన శ్రీశైలక్షేత్రము పాడుపడి జీవచ్ఛవమైనది. మహమ్మదీయుల వైరము శ్రీశైలమును నిర్మానుష్యముగ జేసినది. పదునెనిమిదవశతాబ్దమునందు మునవరుఖానుకాలమునందు శేషించిన ప్రజలు శ్రీశైలమును విడిచి ప్రాణములను దక్కించుకొనిరి. రోహిలాలు మహారాష్ట్రులు దేవాలయమును కొల్లబెట్టినటులు గాథలు తెలుపుచున్నవి. నాయకరహితమైన క్షేత్రమునకు చెంచులు రక్షకులైరి. చెంచువాండ్లు చేతికిచిక్కిన బంగారుపూతరేకులను విగ్రహములను నగలను తస్కరించి విక్రయించుట కుపక్రమించిరి. శేషించిన చిత్రలిఖితమైన రేకులను విగ్రహములను గాపాడుటకై వానిని సాహెబులకు కర్నూలునందేలము వేసినపుడు బ్రిటిషుప్రభుత్వాధికారులు పుష్పగిరిస్వామినుండి కొని చెన్నపురిమ్యూజియమునందు భద్రముచేసిరి. బ్రిటిషుప్రభుత్వాధికారులు ౧౮౪౧వ సంవత్సరమునందు పుష్పగిరి స్వాములవారిని శ్రీశైలక్షేత్రధర్మకర్తనుగ నియమించిరి. పుష్పగిరిస్వాములవారు శ్రీశైలక్షేత్రపాలనమును సంపూర్ణముగ బరిత్యజించిన విధము దేవాలయముల దుర్దశ చెప్పక చెప్పుచున్నది. మహావైభవము ననుభవించిన శ్రీశైలక్షేత్రమిపుడు పరమదుర్దశపాలైనది. క్షేత్రమునందు త్రాగుటకు నీరు లేదు. నిలుచుటకు స్థలము లేదు. క్షేత్రమంతయును నరణ్యమయమై పాడుపడినది. మహావైభవము ననుభవించిన శ్రీశైలనగర మిపుడు నిర్జనముగ నున్నది. మహాస్థలకును యోగుల

కును సిద్ధులకును శాస్త్రులకును భక్తులకును నారాధ్యులకును జంగములకును వాసస్థలమైన మహాక్షేత్ర మిపుడు ఘూకవ్యాఘ్రములకు వాసమై కృశించియున్నది. శ్రీశైలయాత్ర దుర్గమంబై భీకరంబై దురారాధ్యంబై దుస్సహంబుగ నున్నది. రాజులు భక్తులు కట్టించిన సోపానములు శిథిలములై ప్రయాణము దుస్తరమైనది. మార్గములు చెడినవి. మార్గమునందు నీటివసతులులేవు. విశ్రాంతి గృహములు లేవు. ఆహారము పుట్టదు. అయినను వేలకొలది యాత్రికులు శివరాత్రికిని వసంతనవరాత్రులకును సకల కష్టములను సహించుచు శ్రీ భ్రమరాంబా మల్లికార్జునులను భజించి తరించుటకై శ్రీశైలయాత్రను చేయుచున్నారు. అంబారాధకులు శివభక్తులు ధర్మాత్ములు శ్రీశైలక్షేత్రోద్ధరణమునకై వారి ... దలను విని యోగించి శ్రీ భ్రమరాంబా మల్లికార్జునుల యనుగ్రహమును బడయుదురుగాక!



తూర్పు ప్రాకారమునందు గల దేవళము

శ్రీశైలయాత్ర

శ్రీశైలక్షేత్రము ౨౦౦౦ అడుగుల ఎత్తు గల నల్లమలకొండలలోయయందు గలదు. క్షేత్ర ప్రస్థమును చేరుటకు అడుగులు ఎత్తుగల నగద్వారముల శ్రీశైలక్షేత్రము మంచి దశయం కాలమునందు ద్వారములు మూ యాత్రికులకు సౌఖ్యప్రదములై యుండును. స్వధర్మానుష్ఠాన మపుర పరధర్మ ప్రాబల్యముగల వర్తమాన కా సందా సౌకర్యము ించుట య విచిత్రము డదు. ఇపుడు శైలయాత్ర సము దుఃఖ యిష్ట మని శైలమునకు యిన వారల స్వానుభవము సదెలిసియున్న శ్రీశైల క్షే మునకు త్రి రాంతకము ద్వారము. ప్రా స్థులు సామాన్య ముగ సీమార్గ న యాత్రను చేయుదురు. యాత్రికులు బె వాడయందు రైలుబండి నెక్కి- వినుకొండ మనునందుగాని గుండ్లకమ్మ స్టేషనునందుగా గాజులపల్లి స్టేషనునందుగాని దిగవలయును. గుండ్లకమ్మయందు ప్రాతఃకాలమునం సుస్నాతులై భుజించి విశ్రమించుదురు. అచటనుండి

...పురము సాయంత్రము చేరుదురు. ...మునందు శివుఁనారాధించుచు రాత్రిని ...దురు. వేకువ లేచి జాముప్రొద్దెక్క... పురాంతకము చేరుదురు. త్రిపురాంత...ను గల పెద్దచెరువునందు స్నానము ...త్రిపురాంత కేశ్వరుని సేవింతురు. ...రాఁదగల దేవాలయము గోపుర మంటపములను గలిగి సంసేవ్యముగ ...ది. ఈ క్షేత్ర...ఆంధ్ర ...చరిత్రకు సం...చిన పెక్కు... ...సములు గల ...తటాకతీర ...ందు గల వి...లాక్షీ దేవిని ...యాత్రికులు సే...ంచుదురు. ఈ ...ాలయ నిర్మా...ము పల్నాటి ...రచరిత్రము ...ందు ప్రసిద్ధిని ...బడసినది. వీరనా...యుడు చిరకాల...ము త్రిపురాంత...కమునందు నివసిం...చుచుండెను. ఈ...

క॥ త్రిపురాంతకుఁ దర్శించిన
నపరిమితాశేషపాతకాదులు తొలఁగుఁ
విపులశుభంబులు పొందును
...పవర్గను నురాగ మపుడే కలుగున్.

అని శివనారాధ్యుఁడు పేర్కొని యున్నాఁడు. త్రిపురాంతకమునందలి తటాక తీరమునను త్రిపురసుందరిఆలయము గలదు. ఆ దేవాలయ ప్రాంతమునందు, చెరువునందు



తూర్పు ప్రాకారమునందు గల రాజవిగ్రహము

నీరు లేకపోయినను, నీరు నిలిచియుండును. త్రిపురసుందరి ఆపోలింగమైన జంబుకేశ్వరుని వలె నీటియందు తేలుచుండును. యాత్రికు లాతల్లి దర్శనమును జేసి పయనమున కుపక్రమింతురు.

యాత్రికులు భుజించి విశ్రమించి తిరిగి పయనమున కుపక్రమించుదురు. సాయంత్రము దిగువ మెట్టను గ్రామము చేరి యచట శంక...

...శ్వరుకు త్రిపురాంతకమునుండి త్రిపురాసుర సంహారమును జేసినందున నీస్థలము త్రిపురాంతక క్షేత్రమని యొప్పుచున్నది. ఈ త్రిపురాం... ...ముున

రుని సేవించి రాత్రిని గడుపుదురు. వేకువ లేచి శివనామస్మరణను జేయుచు మల్లికార్జునసందర్శనాభిలాషతో బయలు దేరుదురు. పదిగడియల ప్రొద్దెక్కిన వేళకు రెం...

డవమకాము చేరుదురు. ఇచట నొక
మంచి శివాలయము గలదు. ముఖమంటప
ములు ప్రాంగణములు ప్రాకారములు గలవై
భవమును జాటుచున్నవి. పరస భోజనాసం
తరము పర్వతోన్ముఖులయి సాయంత్రమునకు
జంగాలపల్లి చేరి చింతలతోపనందు బసచేయు
దురు. జంగాలపల్లి వరకును సామాన్యులు పాద
చారులై పోయినను శ్రీమంతులు బండ్ల
మీద పయనము చేయుదురు. జంగాలపల్లి
నుండి క్రమమైన శ్రీశైలయాత్ర యారంభ
మగును. జంగాలపల్లియందు యాత్రికులు
శ్రీశైలమును జేరుటకును గావలసిన యను
బంధారమునుగాని సామగ్రిని మోయుటకు
పనివాండ్ర నేర్పాటు చేయుదురు. మార్గ
మధ్యమున నేమియును దొరకదు. శ్రీమం
తులు, పేదలు, వృద్ధులు, బాలురు, స్త్రీలు,
పురుషులు, భక్తులు, భిక్షకులు కలిసి
మెలసి పరసనల్లాపములాడుచు పదములను
బాడుచు పాదచారులై శ్రీపర్వతారోహ
ణమున కుపక్రమించుదురు. పదిగడి
యలవేళకు పతముబావియను ప్రదేశము
నకు జేరుదురు. ఇచట నొక బావిమాత్రమే
గలదు. జనులు నీటికై పెనగులాడుదురు.
పరీతినో ఒంటెడు నీటినిదెచ్చి తోచిన చెట్ల
క్రిందను వంటకములను జేసి భుజించుదురు.
జాతివర్ణ భేదమును దృష్టిదోషమును పాటిం
పక యాత్రికు లనుకూలమైన స్థలములందు
వంటకొని తిని విశ్రమించుదురు. చెంచు
లన్నకబళములను వేడుచుందురు. వారి
యెదుటను బ్రాహ్మణులు భుజించుదురు. స్వ

కులస్థలరక్షితముతైన యాచార
వన్ని జాతులవారును మఱచి
యాత్రాచారముల నవలంబించుదురు
మైన వనభోజనమునకు శ్రీశైల
ముచ్చటగ నుండును. ఆచారములు
మాటుపడును. అకలిదప్పులయు ద్వైక
త్మారాముని వేధించుచుండును.
నానీమణుల యప్రతిమానమైన సహన
విస్మయమును గలిగించును. కోమలాం
మార్గాయాసమును పాటింపక యన్నపా
లను నతిలోభముగ నిషిద్ధముచేసి నతి
మును సార్థకము చేయుదురు. భోజనా
రము వెంటనే పరస పయనమగును. సూ
స్తమయ సమయమునకు పెద్దచెరు
మఠామును జేరుదురు. ఈ తటాకము
నాలుగువైపులను నెత్తయిన కొండలు
లుగ నున్నవి. ఒక దిక్కున మాత్రము వె
గలదు. శాఖగ్రస్తమైన ఈపెద్దచెరువ్రసం ద
బొట్టునీరైనను నిలువదు. యాత్రికులు
నెగడులను మంటబెట్టి నానిచుట్టును గుం
లుగ విశ్రమించుదురు. యాత్రార్థులు పద్యా
లను జదువుచు పాటలను బాడుచు పురాణ
లను బఠించుచు భజనలనుచేయుచు నిద్ర
పరవశులై రాత్రిని గడుపుదురు.

వేకువను లేచి కాలకృత్యములనుదీర్చి
పర్వతయాత్రకు బూనుకొందురు. శ్రీశైల
యాత్రయందు పూర్వద్వార మార్గమునండి
చుక్కలపర్వతారోహణప్రమకాము క్లేశభూ
యిష్టము. నల్లమలకొండ లిచటను ౨౮౦౦
అడుగులఎత్తున

...ల్లు ఎత్తుగ నేటవాలుగనుండి యాత్రి
...కైవి బరీక్షించుట కేర్పడినటులున్నవి.
...నెక్కుటకు రెండుగంటలు పట్టును.
...కులు కొంచెనెక్కుసరికి యలసి సొలసి
...ని విశ్రాంతి నభిలషించుచుదురు. నక్షత్ర
...ముమీాద నేవిధమైన పానీయములును
...వు. ధర్మాత్ములిచటను చలిపందిరులను
...ది యాత్రికులకు తాపోపశమనమును
...ట యవసరము. పండితారాధ్యచరిత్రము
...పాల్కురికి సోమనాథకవిచేసిన నక్షత్ర
...తారోహణవర్ణనము యాత్రావర్ణనము
...యముగ నున్నది.

...రుచిరాభ్రంకషమహాగ్రతతుల
...ఱలు నక్షత్రపర్వతమంత నెక్కి
...జేఁ బరిమితోత్కటి దాఁటఁగసాగి
...కమనీయసురదీర్ఘికానిత్యసంగ
మమునఁ గానఁదిరేఁగు మాడ్కి నెప్పారె
భోరన నేఁగుచోఁ బొంగుచు బింక
మారయఁగొంతద వ్వాలరి పారుచును

* * * *

తెప్పక యప్పురాతనతీర్థచరులు
చొప్పారు నుజ్జ్వలసోపానములుగఁ
ద్రొక్కుచు నక్కుచుఁ దొట్రిల్లుకొనుచుఁ
...క్కుచునొకార్లఁ జేతు లూఁదుచును
...గుచుఁ బ్రాఁకుచుఁ దొంగుచుఁ జనుచుఁ
...గుచునొండొరుఁ జేయూఁదికొనుచుఁ
...జేదుకో చేదుకో శ్రీగిరినాథ!
చేదుకో మల్లయ్య! చేదుకోమ్మనుచుఁ
జేదుకో చేదుకో శ్రీశైలనిలయ!
...ల్లయ్య! చేదుకోమ్మనుచుఁ
జేదుకో చేదుకో చేజేత నేఁడయ!
చేదుకో మల్లయ్య! చేదుకోమ్మనుచుఁ
గనికరపాటలు గట్టిపాడుచును
జనిచని చిందుల జతులకాడుచును
బరమోత్సవామృతపరిపూర్ణపుణ్య
తరపరిషద్వ్యానతతులు సంధిల్ల
శూలి శ్రీమల్లికార్జునుఁడు దయను
కూలరజ్జులఁ జేదుకొన వెడల్ క్రియను
గట్టురువడి నగాగ్రంబెక్కఁ బరస
యట్టిదకాకిట్లు హరుకృప లేక
చెచ్చెర యోజనోత్సేధమెట్లెక్క—
నచ్చు నక్షత్రపర్వతమునా నంత
నంతంతఁ దత్పథశ్రాంతులై పరస
కొంతవిశ్రమమంది గొబ్బునఁ జెలఁగి.

* * * *

జయజయజయజయ శరణమూ! యనుచు
పరఁగ లిగానకిట్లు లఖిలదేశముల
పరసయు నానందభరితమైన కవ
నరుదొంద నందులో నాంధ్రదేశంబు
పరసబంతులుగట్టి పాడుబెట్లసిన
నల్లవో! నల్లవో! నగరాజరాజ!
మల్లయా! మల్లయా! మహనీయ తేజ!
పరమపాతకకోట్లు భస్మమై పోలు
సిరిగిరి మల్లన్న! శరణన్నఁ జాలు
రాఁబోవ నెంతదూరంబైన నడవ
నేఁబోదుమల్లయ్య నేఁ జేటఁగొలువ

* * * *

పాతాళగంగాప్రవాహమెంతైనఁ
జూతునే మల్లికార్జున దేవదేవు

* * * *

సిరిగిరిశరణు శ్రీగిరినాథశరణు
సిరిగిరిమల్లయ్య శరణుశరణు
లనుచు నీ క్రియనుబ్బి యాడుచుఁ బాడు
చును బేర్చి పేర్చి యుత్సుకతఁ బైఁబడువ
చెన్నారమఱియట్లు కన్నడపరస
పన్నని కర్ణాటభాష సాంగముగ
అజగమదేవయ్య బిజమాదిరయ్య
నిజభావిదేవయ్య సిరిత్తిబన్ని

* * * *

సిరిగిరిమల్లయ్య శరణన్నరయ్య
పరమపాతకగళు పరిహారిసునను
మంగళమూరితి మల్లయ్యనాథ
సంగదబసవయ్య శరణన్నరయ్య
బసవన్న యిష్టార్థ ఫలకె హూంగిగను
పసరిసిమాడిభో బత్తిమల్లయగ
అనియిట్లు పాడుచు నాడుచుఁ బ్రీతి
పనుగొని కన్నడ పరస యేతేర
సరుదుగా నట్ల తానారదేశంపు
పరసమహారాష్ట్ర భాష పెంపార
మారరగోనకోన మజభాప్రమణరె
భాగవతేసరే భక్తితేమణరె
పురహరకరదూరి పురహాతేమణరె

* * * *

అలానిబద్ధసతానిగితాచే
మాలాసమర్పణ మల్లయ్యరాణ

* * * *

అంపిమహాభక్త యుత నెసమ్మెళి
యనుచుఁ జిందులు వెట్టి యాడుచుఁ బాడు
చును నారెపరసయుఁ జనుదేర మఱియు.
సరుదొందనట్లుల సరవదేశంబు
పరసయు ద్రావిడభాష సాంగముగ
అరుగులుగిరితెన్న ఆరసెబిరాన
సిరిగిరినిలయనే చిరనెలండవనె

* * * *

యేరేరుపీరనే యెల్లమల్లయనె
వేదియే దిస దిక్కు మాదియే చిపనె
చోదియే మల్లికార్జుననె యన్నవనె
యనుచుఁ జిందులు వెట్టి యాడుచుఁ బాడు
చును సర్వపరస యుత్సుకతఁ జేతేర
అరవిరిగాక యిట్లఖిలదేశముల
పరసయు సంస్కృతభాష పెంపార
ఆయాత పరిషదాయాహి సఖ! త్వ
మాయాహి సన్మార్గ మతిరథ సేన
ఆతపక్లాంతాసి హా మమరమశి

* * * *

శ్రాంతాసి కిం సఖ శైలశేఖరు
శ్రాంతిర్గతా పూర్వసంపీడనేన
జలజాక్షీ! యది పిపాసా తవ భవతి
కలశస్థపాదోదకం పిబస్వాదు

* * * *

మల్లికార్జున యశోమంజీతాశాంత
మల్లికార్జునదేవ మామేవపాహి
యనుచు సంస్కృతభాష సంతంత నెరపి
యనురక్తిఁ బాడుచు నాడుచు సంత

* * * *

..........మల్లికార్జును పురము
కడునొప్పి ముదలఁ గానంగనయ్యె
(పండితారాధ్యచరిత్రము-పంచమప్రకరణము)

చుక్కలపర్వతమునకును సీతిపసతి గల
యరిట్లకోన మఠామునకును రెండుక్రోశముల

దూరముగలదు. కడుడస్సిన పరస వేడెనిమిది గడియల ప్రొద్దెక్కునరికి మకాము చేరి స్నానమును జేసి వంటకములను జేసి భుజించుదురు. పూర్వ మీలోయయందు కదళీవనముండి యుండినను నిపుడు వంశవనము చూతవృక్షములు మాత్రముకలవు.

అరట్లకోననుండి యాత్రికులు సులభముగ శిఖరేశ్వరమునకు సాయంత్రికి జేరుదురు. శిఖరేశ్వరమునందు విభూతికుండమను చెరువు గలదు. శిఖరేశ్వరమునుండి మల్లికార్జున దేవాలయ శిఖరమును సందర్శించి యాత్రికులు పరమానందభరితు లగుదురు. "శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే" యను ప్రమాణ వాక్యము శిఖరేశ్వరమున కిన్వయించుచున్నది. ఇతరమార్గములద్వారా శ్రీశైల యాత్రను జేయువారందరును శిఖరసందర్శనమును జేసి యానందించుటయును ననుస్రుతాచారముగ నున్నది. శిఖరేశ్వరమునందు పరసను నీటివసతి బొత్తిగ లేదు. ధర్మాత్ములు పూర్వకాలమునం దిచట సుందరమైన మహాతటాకమును నిర్మించి నాలుగు దిశలను సోపానములను మంటపములను నిర్మించిరి. ఇపుడా తటాకము మట్టిపూడికతో నిండియున్నది. మెట్లు శిథిలము లగుచున్నవి. ధర్మాత్ములు శిఖరేశ్వర తటాకమును బాగుచేయించి యాత్రికులకు నీటివసదుపాయమును గలుగజేసి పుణ్యమును గట్టుకొని శ్రీశైలమల్లికార్జునుని దయకు పాత్రులగుదురుగాక!

శ్రీశైలయాత్ర

యాత్రికులు శిఖరేశ్వమునందు ప్రాతఃకాలమున శిఖరసందర్శనమును జేసి శ్రీశైలమునకు బయనమగుదురు. ఇరువదేండ్ల పూర్వమువరకును బంగారుపూతతో మెఱయుచుండెడి శ్రీశైలమల్లికార్జునాలయశిఖరమును శిఖరేశ్వరమునుండియును జూచుట సాధ్యముగ నుండెను. ఇపుడా బంగారుపూతగల శిఖరముపోయి సున్నము పూతగల తెల్లశిఖర మేర్పడినది. శిఖరసందర్శనము నామమాత్రావశిష్టముగ నున్నది. శిఖరేశ్వరమునుండి శ్రీశైలము చేరుట సులభముగ నుండును. దూరము అయిదుమైళ్లు మాత్రమే యుండును. యాత్రికులు చేరినవెంటనే ధూళిదర్శనమును జేసి ఏచెట్టునీడనో జీర్ణమంటపమునందో బసలనేర్పరచుకొని కాలయాపనముచేయుదురు.

శ్రీశైలమునకు దక్షిణద్వారము సంకి మంగలము. ఆ మార్గమునను వెళ్లెడియాత్రికులు గాజులపల్లి స్టేషనునందుగాని నంద్యాల స్టేషనునందుగాని దిగి బండ్లమీదగాని నడచిగాని వెల్గోడు, ఆత్మకూరు, కృష్ణాపురము మీదుగ నాగలూటి చేరుదురు. అక్కడనుండి పాదచారులై పెద్దచెరువు భీమునికొలనులందు మకాములను జేయుచు శ్రీశైలము చేరుదురు. నక్షత్ర పర్వతారోహణమువలె భీమునికొలను పర్వతారోహణమును మిక్కిలి ప్రయాసముగ నుండును కాని ఈ మార్గమునం దరణ్యమునందు నడిచెడి కాలము మూడు మకాములతో ముగియగలదు. ఇది మొత్తముమీద సుకరముగ నుండును.

పశ్చిమద్వారమునుండి వెడలెడివారు కర్నూలు మార్గమున యాత్రను జేయు

దురు. కర్నూలునుండి యాత్మకూరునకు జట్కా బండ్లమీదను బోవుటకు మంచిబాట గలదు. ఈమార్గమున బోయెడివారు సయితము నాగలూటి మార్గముననే పర్వతారోహణమును జేయవలసియుందురు.

ఉత్తరద్వారము మార్గమున నైజాము రాష్ట్రమునుండి వచ్చెడివారు కృష్ణానదిని దాటి రెండు మకాములలోనే శ్రీశైలమును జేరగలరు. కాని దుర్గమమైన యీ మార్గమున యాత్రికులు విశేషముగను శ్రీశైల యాత్రను జేయరు.

పూర్వ దక్షిణద్వారములకు నడుమగల మార్కాపురము మీదుగ శ్రీశైలమునకు బోవుట కొంతసుకరముగ నుండును. ఈమార్గస్థులు జంగము దిన్నెల, అరట్లకోనమీదుగ శిఖరేశ్వరము చేరుదురు. ఈమార్గము చుక్కల పర్వతమును శ్రీమునికొలనును బోలిన పర్వతారోహణక్లేశము లేక సుకరముగ నుండును.

శ్రీశైలయాత్రను జేయుట కష్టభూయిష్ఠముగ నున్నది. శ్రీశైలక్షేత్రము పర్వతారణ్యముల నడుమను గలదు. ఏమార్గమునను బోయినను 24 మైళ్లదూరమైనను పాదచారులై పోవలసిన యవసరము గలదు. అన్ని మార్గములందును పుణ్యక్షేత్రములు, దేవాలయములు చూడతగినవి కలవు. త్రిపురాంతకము, ఓంకారము, మహానంది, అహోబలము, ఆలంపురము మొదలగు పుణ్యతీర్థములు దివ్యవిభూతి విలసితములై సేవ్యములుగ నున్నవి. నాలుగు దిశలందును కొండల నెక్కుటకును, దిగుటకును సోపానము లమర్చబడినవి. యాత్రికులు నివసించుటకు మంటపములు, తటాకములు నిర్మింపబడినవి. ఇపుడు సోపానములు, మంటపములు, తటాకములు శిథిలములై శ్రీశైలయాత్రాసేవనము దుర్భరముగ నున్నది. శ్రీపర్వత పురాణమును, శ్రీశైల మాహాత్మ్యమును, కవుల వర్ణనలును, భక్తుల స్తోత్రములును, శాస్త్రజ్ఞుల ప్రశంసలును, శ్రీశైలక్షేత్ర ప్రతిభను, సంస్మరింప జేయుచున్నవి.

శ్రీశైలయాత్రను జేసినవారల కీవిషయ మనుభవసిద్ధము. వర్తమాన కాలమునందు యాత్రికులు సౌకర్యము లేవియును లేక మార్గమునందును పడెడిశ్రమ వర్ణనాతీతముగ నున్నది. అయినను ప్రతియేటను వేలకొలది యాత్రికులు మహాశివరాత్రికి శ్రీశైలయాత్రను జేసి కృతార్థు లగుచున్నారు. వర్తమానస్థితియందు శ్రీశైల క్షేత్రోద్ధరణము దుస్తరముగ గనిపించుచున్నను శ్రీమల్లికార్జునస్వామి యనుగ్రహము వలనను కాలాంతరమందీ మహత్కార్యము సాధ్యము కాగలదు.



శైవలిని

మక్కపాటి వేంకటరత్నము గారు

శ్రీకరంబు మహానంద శేఖరంబు
సకలలోకసమారాధ్య మకలుషంబు
సత్వసంయుత మోంకారతత్త్వ మెపుడుఁ
బ్రమదసంధాయి యగుగాత పాఠకులకు.
తమభవంబులు సార్థకత్వంబుఁ జెంద
భారతావనిఁ బుట్టొంది బహుళగ్రంథ
కర్తలై కీర్తిఁ గాంచిన కవిజనాళి
ప్రతిభలకుఁ జేలుమోడ్తు సంతతము భక్తి.
మంజులంబగు నొకనాఁటి సంజవేళ
బాలుఁ డొకఁడు భాగీరథీప్రాంతమందు
నీటు దళుకొత్తు లేమావితోఁటలోన
నిలిచి వినుచుండెఁ దన్మృదు నిస్వనంబు.
పశ్చిమాశాగతుం డైన పద్మబంధు
బంధురారుణసాంధ్యప్రభామనోజ్ఞ
విమలసౌవర్ణ లేపపృథ్వీతలంబు
కనులపండువు గాఁగను గానిపించె.
తాకినంతన నూత్న చైతన్య మొసఁగు
విమలగంగాతరంగవీచికార్ద్ర
శీకరాంబువు లల్లలఁ జేరవచ్చె
బ్రణయులోలాత్ముఁ డాపిల్లవాని పదము.
అతనిపాదప్రదేశంబు నంటియున్న
ప్రకృతిసుకుమారమగు లేఁతపచ్చికపయి
బాలిక యొకర్తు సాగిలఁబడి తదీయ
ముఖముఁ దిలకింపుచుండె సమ్మోదముతోడ.
రమణులకుఁ జూడ్కు లతిచంచలములు గాన
నా హరిణనేత్ర యొకసారి యాకసంబు
నొకట వనమంజులతయు వేఱొకటఁ దిరిగి
యతనిముఖమున దృష్టుల నాపుచుండె.
అపుడు గలకంఠుఁ డెఱక లల్లార్చుకొనుచు
గుజ్జులేమావికొమ్మపైఁ గూయుచుండి
మృదుమధురనిస్వనంబున మెల్ల మెల్ల
గీతములు పాడఁజొచ్చె సంగీతసరణి
చిగురులేమావికొమ్మపై మొగమువాంచి
ప్రణయమోహానసుధగీతిఁ బాడి పాడి
యంతఁ దన చిన్నిఱెక్క లల్లార్చుకొనుచు
గూఁడుఁ జేరంగఁ జనె నాదకోకిలంబు.
ఆధ్వనుల ననుకరించి కన్యాలలామ
శైవలిని యప్పుడు గాంగనిస్వనముతోడ
మృదుల మాత్మస్వరంబును మేళవించి
సలలితంబుగఁ బాడె మోదములు జిగుర్ప.
పాటఁ బాడుచు నాబాల పరమమృదుల
కరమునను దత్సమాద్యశకప్రసునము
తతులతో బాగుగా నొకదండఁ గూర్చి
ముఖముఁ బైకెత్తె నా జగన్మోహనాంగి.
ప్రణయులోలాత్ములైన యాపడుచువారి
యవిరళప్రేమపూర్ణ వాక్యామృతంబుఁ
గొంతసేపియుఁ దాఁ జవిగొనుట కేమొ
పరువులెత్తుట మాని నాతరుణమందు
విమలరసనిధి శ్రీజాహ్నవీ స్రవంతి.
అప్పుడుముద్దులుగారు నిజాననాబ్జ

మును బయికి నెత్తి కనులఱమోడ్చి యేమొ
యోజనము సేయుచుండె నాయువకుఁ డార
యనుసరించిన చిన్నారినైనఁ గనక.
పిల్లగాలికిఁ జివిపొంత మెల్ల మెల్ల
లలితముగ నాడుకొను గిసలయ మొకండు
ఘనతరాలోచనంబున మునిఁగియున్న
యాతనివృత్తికి నంతరాయం బొనర్చి.
చిత్తవృత్తికి భంగంబుఁ జేసినట్టి
కిసలయంబును గొనగోటఁ గిల్లి వైచి
పాదతలమున నున్న యాభవ్యమూర్తి
కమ్రవదనాంబుజంబుఁ గ్రేగంటఁ గనియె.
కనుటతోడన బాలికామణి ముఖాన
దివ్యమగు మదహాసచంద్రిక వెలార్చి
క్షోణితలమునఁ గేలూఁదుకొనుచు లేచెఁ
గుసుమదామ మొండొకచేత గునిసియాడ.
బాలకుని యాత్మగతమైన భావమేమొ
తెలియరాదేరికిని గాని తలనువంచి,
వచ్చియును రాని మీసపువరుసతోన
నేమిరామో నవ్వునవ్వె నొక్కింతతడవు.
లేచి తన మోహనాకారరేఖఁ జూచి
చెలువ చిన్నారి మోమునఁ గళలు దేర
ముద్దుఁగారెడి బాలుని మోము గాంచి
పూలమాలికతోఁ గరపుటము నెత్తి.
అస్రుజలములు రాలఁ గన్యాబల మ
కన్నులరమోడ్చి యాతని కంఠసీమఁ
దానుగూర్చిన మందారదామ మెట్లొ
జాఱవిడచెను మెల్ల హస్తములువడఁక.
బాలికాబాలకులు పరస్పర మదేమొ
కదలమెదలకయుండిరి క్షణము సేపు
చలనమెఱుఁగని నిర్వాతసమయమందు
లలితనవమాధవీరసాలములువోలె.
తోడనే వానిమెడ నూఁగులాడుచున్న
కుసుమదామంబుఁ దనమెడఁ జుట్టుకొనియె.
నుత్తరక్షణంబున దాని నూడఁదీసి
మఱల నాతనియురమున మేల్పఱచె నపుడ.
ఆకుసుమదామ మెవ్వరి యఱుతనుండఁ
దగినదియు నిర్ధరింపఁగాఁ దగక దీని
బృథుతరానందమున నెమరువెట్టుచున్న
గోప్రకొమ్మలఁ జుట్టె నాపూర్వదంప.
హృద్గతంబగు భావంబ దేమొకాని
బాలికామణి రెప్పవాల్పకయ వానిఁ
జూడసాగెను సోగవాల్చూపుతోడఁ
చిన్నవారి మనోవృత్తు లెన్నఁదరమె?
బాల్యయౌవనసీమావిభాగమైన
ప్రాయమున విలసిల్లెడి వారి నడుమఁ
బ్రేమబీజంబులకు సమావేశకములఁ
దఱచుగా నిట్టి కలహముల్ జరుగుచుండు.
అమృతశైత్యమాంద్యంబుల ననఁగిపెనఁగి
పుష్పాదుల సౌరభంబున దొప్పదోఁగి
యభినవానందజనకమందానిలంబు
లలనగతి వీవఁ జొచ్చె సంధ్యాప్రశాంతి.

భారతదేశ పరిశ్రమలు

భారతఖండమునందు గల 31,60,56,183 ప్రజలయందును వ్యవసాయపరిశ్రమాదులవలనను జీవించెడివారి క్రింది సంఖ్యలను బరిశీలించినపుడు రాటపుపరిశ్రమ ప్రయోజనము విశదముగాగలదు.

	భరతవర్షము	చెన్నరాష్ట్రము
వ్యవసాయవృత్తి	22,41,09,190	302,93,165
పరిశ్రమలు	33709071	4822059
వ్యాపారము	22445678	3290798
ఉద్యోగములు	5020571	589838
ఇతరవృత్తులు	30770723	3798298

అన్నివృత్తులందును వ్యవసాయము ప్రధానమైన వృత్తిగనున్నది. దేశమునందు 1000 యందును 709 మందికి వ్యవసాయము జీవనాధారముగనున్నది. 10,000 యందును 1049 మందికి పరిశ్రమలు జీవనాధారములుగనున్నవి. పరిశ్రమలయందు 10,000 యందును సగటున 270 మందికి నేతపరిశ్రమ జీవనాధారముగ నున్నది. వ్యవసాయవృత్తి విశాలమైన భరతవర్షమునకు సహజమైనవృత్తిగ నున్నది. ఆవృత్తియందును సగముమందికి పనిపాటలు జీవనాధారముగ నున్నవి. ప్రధానమైన వ్యవసాయవృత్తియందైనను ఆవృత్తినవలంబించెడి వారలకు బూర్తిగ పనిలేదు. సగటునను వ్యవసాయము చేసెడివారు 2¼ యకరముల భూమిని సాగుచేయుచున్నారు. ఈ పనిని చేయుటకుగాను సగటున సంవత్సరమునందు 150 దినములుమాత్రమే పని యోగపడుచున్నవి. ఆ దినములందైనను నిండుగ పనిజేసెడి దినములు 30 కి మించి యుండవు. ఈ స్థితియందు నిత్యదరిద్రము ననుభవించెడి రయితులకును వారిమీద నాధారపడి యుండెడివారికిని దారిద్ర్యోపశమనమునకు సాధనములను నిర్ణయించుటయె ప్రభుత్వధర్మమైనను అధికారుల దృష్టి ఆ విషయమునందు లగ్నముగాకున్నది. అధికారుల దృష్టియును శ్రీమంతుల దృష్టియును యూరపు రాజ్యముల కలహములకు మూలాంకురమైన మహాపరిశ్రమలమీదను లగ్నమగుచున్నది.

గత జనాభా లెక్కలు పరిశ్రమలస్థితిని విశదము చేయుచున్నవి. అన్నివిధముల పరిశ్రమాలయములు చేరి భరతఖండమునందు 15,603 కలవు. వానియందు 19,94,314 పురుషులు,6,86,81 స్త్రీలు, మొత్తము26,81,125 జనులు పనిచేయుచున్నారు. పరిశ్రమలపరిమితి వివరములును దీనియందు ప్రకటించిన పటము బోధించుచున్నది.

10,000 ను అధికముగను పనివాండ్రుగల పరిశ్రమలను తెలుపు పటము 1921

పరిశ్రమ	పనివాండ్రు
మోటార్ కార్ పరి	10,378
చర్మపరిశ్రమ	10,495
జనపనార ప్రెస్సులు	11,245
గ్యాస్, ఎలెక్ట్రిక్ పరిశ్రమ	11,707
సారా, లక్క-ఫ్యాక్టరీ పరిశ్రమ	13,156
ఉప్పును బాగుచేయు పరిశ్రమ	13,158
ఇత్తడి, సీనారేకు, రాగి పరిశ్రమలు	14,095
నూనెమిల్లులు	16,183
రబ్బర్ తోటలు	17,262
మాంగనీస్ గనులు	17,777
సున్నపుబట్టీలు	18,220
ఇనుము తయారుచేయు ఫౌండ్రీలు	18,242
నల్లమందు, పొగాకు, భక్ష్యములు తయారుచేయు ఫ్యాక్టరీలు	18,517
కంపపుకోత యంత్రాలయములు	20,646
నౌకానిర్మాణ, పోర్టుట్రస్టుయం॥లు	20,788
బంగారుగనులు	21,828
పంచదార ఫ్యాక్టరీలు	22,159
రాతిక్వారీలు, బలపపురాతిక్వారీలు	22,269
కిరసనాయిలుబాగుచేయు యంత్రాలయములు	25,470
ఇనుము, స్టీల్ పనులు	33,524
కాఫీతోటలు	39,449
ముద్రణాలయములు	40,304
పిండి, బియ్యము మరలు	49,378
ఇటిక, పెంకు ఫ్యాక్టరీలు	49,931
లోహముపనులు, ఇంజనీరింగ్ పనులు	76,026
ప్రత్తివిత్తులుతీసి ప్రత్తిని త్రొక్కుడు	82,182
[illegible]మిల్లులు	83,068
రైల్వేపనులు	112,582
బొగ్గుగనులు	191,564
జనపనారమిల్లులు	287,836
నూలువడకి నేతమి॥	350,670
[illegible]	[illegible]

ఈ పటము భారతదేశమందు 1921 సంవత్సరపు జనాభా లెక్కల ఆధారముచే సంగ్రహింపబడినది.

పరిశ్రమలయందు మొదటి పరిశ్రమ తేయాకు మొదలగు తోటల పరిశ్రమ. రెండవది దూది నేతపరిశ్రమ. ఇపుడు దేశమునందు 2889 దూదిపరిశ్రమకు సంబంధించిన యంత్రాలయములు గలవు. ఆ యంత్రాలయములయందు 6,16,019 జనులు పనిజేయుచున్నారు. యంత్రాలయములందు 1409 ప్రతిమరలు గలవు. నేతపరిశ్రమాలయములు 613 కలవు. వానియందు 251 పరిశ్రమాలయములు యంత్రాధారమునను 362 సామాన్యవిధమునను పనిజేయుచున్నవి. దూది యంత్రాలయస్వాములు ఫిబ్రవరి నెలయందు ప్రచురించిన లెక్కలీవిషయ పరిజ్ఞానమును విశదముచేయుచున్నవి.

భరతఖండమునందు 1923 వ సంవత్సరమునందు ఏప్రిలునుండి సెప్టెంబరు మాసాంతమువరకును 31,80,00,000 రతుల నూలు, 192000000 రతుల బట్టలు తయారుచేయబడినవి. తయారైన నూలునందు సగముభాగము 1-25 నంబరు వరకును జెందియున్నది. ఈ రకము నూలును రాటములందు సులభముగ తయారగుచున్నది. ఒక సెప్టెంబరు నెలయందు భరతఖండమునందు తయారైన సరకుల విలువ రూ 5,05,00,000 లదియును, దిగుమతియైన సరుకుల విలువ రూ 532,00,000 లదియును గలదు. ప్రతిసంవత్సరమును రూ 65,00,00,000 విలువగల బట్టలసరుకులు విదేశములనుండి దిగుమతి యగుచు దేశదారిద్ర్యమును వృద్ధిచేయుచున్నవి. ఈ ధనప్రవాహము నరికట్టుటయె భారతదేశపరిశ్రమల యభ్యుదయమునకు మొదటి సాధనముగనున్నది. ద్రవ్యము పరదేశముల పాలుగాకను దేశమునందు నిలిచియున్నప్పుడు పరిశ్రమ లప్రయత్నముగను వికసింపగలవు. ఈ ఫలప్రాప్తి కుపచరించెడి ప్రయత్నములన్నియును ప్రజాప్రభుత్వముల యాదరణమునకు పాత్రములగుచున్నవి.

విదేశములపాలగుచున్న ధనప్రవాహము నరికట్టుటకు వస్త్రయంత్రాలయములు సాధనములైనను యంత్రాలయముల నిర్మాణమునందును నిర్వహణము నందును గల సాధక బాధకములను పరిశ్రమచరిత్రమనంత ముఖములను ఘోషించుచున్నది. మహాయంత్రాలయములు గలుగజేసిన యార్థికదుర్న్యయములను ధర్మాత్ములు గ్రహించి ప్రతీకారముల నరయుచున్నారు. ధనస్వాములకును కర్మకారులకును ప్రవర్ధమాన మగుచున్న సంరంభము పాశ్చాత్యదేశములందు విప్లవరూపమును దాల్చిన విధమును రుష్యాసామ్రాజ్యమునందలి సోవియటుప్రవర్తనము విశదము చేయుచున్నది. ధనస్వాములకును కార్మికులకును పరివర్తమాన మగుచున్న సంరంభమునకు ఫలమును నిర్ణయించుట యసాధ్యమైనను కాలము కార్మికపక్షమునకు విజయమును సమకూర్పగల విధమును వ్యవహారములు ఋజువు చేయుచున్నవి. ఇపుడు బొంబయియందు వ్యాపించియున్న బట్టల యంత్రముల పనివాండ్ర సమ్మెకట్టు యంత్రాలయపద్ధతియందలి యనర్థములను విశదము చేయుచున్నది. మానవులు బొమ్మలవలె పనిజే

యుచు నాత్మస్తంభనమును జేసికొనుచున్నారు. కలహాకారణము పుట్టినపుడు వేలమంది పనిపాటులు లేకను పరితపించుచుందురు. వీరికి దోడుగను ప్రజలకు సంప్రాప్తమగు దుర్నయములును ననంతములు. అన్నిలోపములను నంగీకరించినను సకల జనులకును జీవనాధారము యంత్రాలయ పరిశ్రమలవలనను గలుగుట యసంభవము. ఇపు డింగ్లాండునందు 20,00,000 ప్రజలు పనిపాటులేకను పరితపించుచున్నారు. పరిశ్రమాయత్తములైన యూరపురాజ్యములకు పరిశ్రమలే జీవనాధారములని యంగీకరించినను వ్యవసాయాధారముగల భరతఖండమునకు పాశ్చాత్యవిధానమును బలవంతముగను నంటగట్టుట యనర్థదాయకము. ఈ విషయావలోకనమును జేయగల గాంధిమహాత్ముడు రాటపు ప్రయోజనము నైకకంఠ్యముగను లోకమునకు వెల్లడిచేసి యజ్ఞుల పరిహాసమునకు పాత్రుడగుచున్నాడు. కాని బాగుగ విషయమును విమర్శించినవారలకు మహాత్మునియుపదేశమునందలి సత్యము తెలియుచున్నది. అన్నము లేకను మాడుచున్నవానికి కొంత యాకలి యైనను తీరుట యుక్తముగదా? ప్రవృత్తియును లేకను ఆరుమాసముల కాలమును వ్యర్థముగను గడపెడి నిరుపేదలయిన 20 కోట్ల ప్రజలకు సహజమైనట్టియును అవసరమైనట్టియును రాటపు పరిశ్రమ తరణోపాయము గాదా ? పదికోట్ల ప్రజలు నెలకు నాలుగు రూప్యములవంతునను సంవత్సరమునకు 24 కోట్ల రూప్యములను గడించుట దేశాభ్యుదయమునకు మూలము గాదా? బట్టలకు నూలునకు పరదేశములకు బోవు ధనప్రవాహమునం దెంత దేశమునందు నిలిచిన దేశమున కంతయెలాభము. గతించిన మూడేండ్లయందును వేలకొలది జనులు రాటములవలనను బ్రతుకుచు గాంధిమహాత్ముని సంకీర్తనమును జేయుచున్నారు. ఆంధ్రదేశమునందు గావించిన మూడేండ్లయందు 15 లక్షల రూప్యముల ఖద్దరు నూలుబట్టలైనను సిద్ధమైయుండును. అందైదులక్షలు కూలికై వ్యయమైయుండును. ఇతరపరిశ్రమ లేవియును నిట్టి ప్రయోజనమును సమకూర్చి యుండవు. అయినను పాశ్చాత్యాధికారులకును వారి యనుచరులకును రాటపు పరిశ్రమను హేళనము చేయుట యాచారమగుచున్నది. అధికారవర్గపు హేళన మెటులున్నను గత జనాభా లెక్కలయందు వెనుకటి జనాభా లెక్కలందు లేని గాంధి చరకమును మగ్గములను జేర్చుట గొప్ప విశేషముగ నున్నది.

గతించిన జనాభా లెక్కలను వేసెడి సమయమునందు చేతిమగ్గముల లెక్కలు సయితము కొంతవరకు చేయబడినవి. ఆ లెక్కల ననుసరించి భిన్నరాష్ట్రములందు గల మగ్గముల సంఖ్య యిటులు తేలుచున్నది.

అజ్మీరు-మార్వార	1,587
ఆసాము	421,367
బెంగాలు	213,886
బీహారు అండు ఒరిస్సా	164,592
బర్మా	479,637
ఢిల్లీ	1,067
మదరాసు	169,403

విషయానుక్రమణిక

చిత్రములు

త్రివర్ణచిత్రములు:—మోహిని, శ్రీ రాధాకృష్ణులు.

సాధారణచిత్రములు:—భద్రాచల శ్రీ రామకల్యాణమహోత్సవ చిత్రములు తీయనితలపులు, బుద్ధగయ చిత్రములు ౨.

☞ విద్యానగరశాసనములు:—ఈ శాసనముల మూలము రాబోవు సంచికయందు ప్రకటింపబడును.

—సంపాదకుడు.

